సామెత గత వారంలోజుల్లో పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

3-10-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 244, పేజీలు : 10+6 వెల : 6.50

ముంబయిలో రూ. 1476 కోట్ల డ్రగ్స్ పట్టివేత

5లో

62.33 కోట్లకు పెరిగిన కరోనా వైరస్ కేసులు



ఆదివారం మైసూరులో భారీ వర్షంలో మాట్లాడుతున్న రాహుల్

## మైసూరు చేరుకున్న రాహుల్ యాత్ర

మహాత్ముడికి నివాళులర్పించి కొనసాగించిన కాంగ్రెస్ అగ్రనేత

జోరు వానలోనూ ముమ్మరంగా సాగిన యాత్ర

# రైతు భరోసాతో ఆసరా

- బహుళ ప్రయోజన కేంద్రాలుగా మార్చేందుకు రూ. 9093 కోట్లు
- వ్యవసాయ మార్కెటింగ్ శాఖపై సిఎం జగన్ సమీక్ష
- రైతులనుంచి కొనుగోలు చేసిన పంట ఉత్పత్తులకు 10 రోజుల్లోగా నగదు చెల్లింపు



**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయంలో పెట్టే పెట్టుబడి లాభాలను అందిస్తోందనే నమ్మకాన్ని రైతులకు కలిగిస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతు తన వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరను కలిస్తున్నామన్నారు. అవసరమైతే ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేస్తోందన్నారు. మార్కెటింగ్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులు సత్ఫలితాలను అందిస్తున్నాయన్నారు. వ్యవసాయం మన రాష్ట్ర పురోగతి కీలకమని సిఎం జగన్ పునరుద్ఘాటించారు. అంతటి ప్రాధాన్యత ఉన్న వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రయోజనం కల్పిస్తోందన్నారు. వ్యవసాయరంగాభివృద్ధికి సంబంధించి ఆయన సంబంధిత శాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రైతుభరోసా కేంద్రాల నుంచి వ్యవసాయ రంగంలో అభ్యున్నతి ఆరంభం కావాలన్నారు. రైతులు అత్యంత ప్రయాస పడి సాధించే అధిక వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉండాలన్నారు. రైతులకు సరైన ధర వచ్చే విధంగా అధికారులు నిరంతరం అ ప్రమత్తంగా ఉండాలన్నారు. ఏయేపంటలకు ఎంఎస్‌పీ లభించడం లేదో సమాచారం యాప్‌ద్వారా వస్తోందని వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. 10641 రైతుభరోసా కేంద్రాలు ద్వారా పంటలకు కనీస మద్దతు ధరలు లభిస్తున్నాయా ? లేదా అన్న అంశంపై సమాచారం కచ్చితంగా ప్రతి రోజు అధికారుల వద్ద కీలక సమాచారం ఉండాలన్నారు. ఆ సమాచార నివేదికలను అలర్ట్స్‌ను ప్రతి రోజు పరిశీలించాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు 10 రోజుల్లోగా సొమ్ము చెల్లింపు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

5811 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు. పంటలకు కనీస మద్దతు ధరలను ఇప్పటికే మనం ప్రకటించామన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్ళల్లో మద్దతు ధరల పోస్టర్లును ప్రదర్శించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఏ పంటకు ఏ మద్దతు ధర లభిస్తుందనే విషయంలో రైతుకు అవగాహన కలిగించాలన్నారు. వర్షాలు కారణంగా దెబ్బతిన్న వరి, వేరు శనగ, పత్తి వంటి పంటలను కొనుగోలు చేయడంలో రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు జారీ చేసారు. పత్తి రైతులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు. పంటలను అమ్ముకోవడానికి రైతులు ఇబ్బందులు పడుకున్నారు. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలన్నారు. ప్రత్యామ్నాయ మార్కెట్టును చూపించాలి, లేని పక్షంలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖా మంత్రి, సంబంధిత అధికారులతో ప్రతిరోజు సమీక్ష చేయాలన్నారు. రైతులకు అందుతున్న కనీస ≫2

## దుర్గమ్మకు సిఎం పట్టు వస్త్రాలు

### వైభవంగా మూలా నక్షత్రం నాడు దసరా వేడుకలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 2, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలను, పసుపు, కుంకుమలను ఆదివారం సమర్పించారు. మధ్యాహ్నం 3 గంటలకు దుర్గమ్మకు పట్టువస్త్రాలు తీసుకువచ్చిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ముందుగా ఆలయానికి చేరుకున్న సిఎంకు అక్కడ డిప్యూటి సిఎం, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టుసత్యనారాయణ, మంత్రి జోగిరమేష్, ఎమ్మెల్యేలు మల్లాదివిష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, నగర మేయర్ బాగ్యలక్ష్మి,లు స్వాగతించారు. పండితులు పూర్ణకుంభంతో అధికార స్వాగతం పలకగా ఆలయానికి చేరుకున్న సిఎంకు ఆలయ స్థానాచార్యులు పరివేష్టితం చేసి, అమ్మవారికి సమర్పించే పట్టువస్త్రాలను, పసుపు, కుంకుమలను సిఎం తలపైపెట్టుకుని ఆలయంలోకి ప్రవేశించి అక్కడ దుర్గమ్మకు సమర్పించారు. అంతరాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు లింగంబొట్ల శివప్రసాద్, ఇతర అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిఎంకు శ్రీ దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:**

దుర్గమ్మను శ్రీ సరస్వతి దేవి అమ్మవారిగా ఆదివారం రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, విజయవాడ ఎంపిలు కేశినేని నాని, నందిగం సురేష్, బాలశౌరి, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, కొడాలి వెంకటేశ్వరరావు, కె అనిల్‌కుమార్, కిలారు వెంకట రోశయ్య, ఎమ్మెల్సీలు తలసిల రఘురాం, మొండితోక అరుణ్‌కుమార్, కల్పలతా రెడ్డి, ఎండి రుహుల్లాలు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించిన తదుపరి వేదాశీర్వచనం ≫2



గాంధీ జయంతి సందర్భంగా మహాత్మునికి నివాళి అర్పిస్తున్న సిఎం జగన్

## పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

గాంధీజీ ఆశించిన గ్రామస్వరాజ్యాన్ని అమలు చేస్తున్నాం

శాస్త్రీజీ ఆశించిన రీతిలో వ్యవసాయం అభివృద్ధి

ఇద్దరు మహానేతలకు నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ, అక్టోబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎటువంటి సంక్లిష్టమైన పరిస్థితులైనా శాంతియుతంగా, సహనంతో పరిష్కరించుకునే శక్తిని మనకు మహాత్మాగాంధీ అందించారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలంతా అభ్యున్నతి సాధించినప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందనే సందేశ మిచ్చారన్నారు. మాటల కన్నా చేతలు ముఖ్యమన్న మహాత్ముని స్ఫూర్తితో ప్రజలంతా ముందుకు నడవాల న్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, మాజీప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పిం ≫2

## హైదరాబాద్‌లో ఉగ్రకుట్ర భగ్నం

జంటనగరాలలో బాంబుదాడులకు యత్నం

సిటీ పోలీసులకు చిక్కిన ముగ్గురు వాంటెడ్ ఉగ్రవాదులు

ఐఎస్ఐ ఉగ్రవాదుల నుంచి నిధులు, హ్యాండ్ గ్రనేడ్ల చేరవేత



పోలీసులు అరెస్టు చేసిన ఉగ్రవాదులు

**హైదరాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో బాంబు దాడులకు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పన్నిన కుట్రను సిటీ పోలీసులు భగ్నం చేశారు. దసరా ప ండగ వేళ జనసమూహం వున్నచోట హ్యాండ్ గ్రేనేడ్లతో దాడులు చేసి మారణహోం సృష్టించేందుకు కుట్ర పన్నిన ముగ్గురు ఉగ్రవాదులు ఈ సందర్భంగా పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి నాలుగు హ్యాండ్ గ్రేనేడ్లతో పాటు భారీగా నగదు, సెల్‌పోన్లను స్వాధీనం చేసుకున్నారు.

దేశ వ్యాప్తంగా ఉగ్ర దాడులకు పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) పన్నిన కుట్రలను భగ్నం చేసిన పోలీసులు ఈ క్రమంలో ఇతర ఉగ్ర సంస్థలతో పాటు వాటి సానుభూతిపరులపై నిఘా వుంచగా సిటీ పోలీసులకు ఆదివారం నాడు ముగ్గురు కరుడుగట్టిన ఐఎస్ఐ ఉగ్రవాదులు పట్టుబడ్డారు. మలక్‌పేట్‌లోని మూసారాంబాగ్‌కు చెందిన అబ్దుల్ జాహెద్ అలియాస్ మోటు (40), అదే ప్రాంతంలోని అక్బర్‌బాగ్‌కు చెందిన మహమ్మద్ సమీరుద్దీన్ అలియాస్ అబ్దుల్ సమీ (39), హుమాయూన్‌నగర్‌కు చెందిన మాజ్ హసన్ ఫారూక్ అలియాస్ మాజ్ (29) అనే ముగ్గురు ఉగ్రవాదులు జంట నగరాలలో దసరా పండగ వేళ నగరంలో జనం ఎక్కువగా వుండే ప్రాం తాలలో గ్రేనేడ్లతో దాడులు చేసి మారణహోమం సృష్టించాలని వ్యూహం రచించారు. ఈ ముఠాకు జాహెద్ నాయకుడు. ఇతనిపై అనేక ఉగ్ర కేసులున్నాయి. ఇందులో 2005లో బేగంపేట్‌లో అప్పట్లో వున్న సిటీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడి కేసు కూడా వుంది. ఈ కేసులో ఆత్మాహుతి బాంబర్‌గా వున్న బం గ్లాదేశ్‌కు చెందిన దాలిన్‌తో పాటు ఇతన్ని అడ్డుకున్న హోంగార్డు సత్యనారాయణ కూడా బలయ్యాడు. ఈ ఘటన అప్పట్లో సంచలనం రేపింది. దేశంలో పారా మిలటరీ, రక్షణ బలగాల కార్యాలయాలు మినహా శాంతి భద్రతల పోలీసు కార్యాలయాలపై ఈ తరహా దాడులు జరగడం అదే మొదటిసారి.

ఈ కేసులో జాహెద్ సహా అనేక మంది నిందితులున్నారు. కాగా ఈ ఘటన తరువాత జాహెద్ అరెస్టయి బెయిలుపై విడుదలై పారిపోయి అజ్ఞాతంలో వుంటూ పాకిస్తాన్‌లోని ఐఎస్ఐ ఉగ్రవాదులతో కలిసి హైదరాబాద్‌లో బాంబుదాడులకు కుట్రలు పన్నుతూనే వున్నాడు. ఈ క్రమంలో పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల నుంచి జాహెద్‌కు భారీగా నిధులతో పాటు హ్యాండ్ గ్రానేడ్లు అందాయి. ఈ గ్రానేడ్లను వాడి దసరా రోజున జంట నగరాలలో విధ్వంసం సృష్టించేందుకు జాహెద్ వ్యూహం రచించాడు. ఇందుకుగానూ తనకు నమ్మకంగా వున్న స మీయుద్దీన్, హాసన్ ఫారుక్‌లను ఎంచుకు న్నాడు. ఈఇద్దరుకూడా ఉగ్రవాదులే కావడం గమనార్హం. వీరికి కూడా పాక్‌లోని ఉగ్రవాదుల నుంచి దండిగా డబ్బులు అందాయి.

ఇదే సమయంలో పాక్‌లో రహస్యంగా వున్న హైదరాబాద్‌కు చెందిన ఉగ్రవాదులు షర్వతుల్లా ఘోరీ అలియాస్ సిద్దిఖీ, సిద్దిఖీ బిన్ ఉస్మాన్ ≫2

## పార్టీలో సంస్కరణలు నా లక్ష్యం: శశిథరూర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 2:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన అభ్యర్థులు మల్లిఖార్జున ఖర్గే, శశిథరూర్ ప్రచారం ముమ్మరం చేశారు. అందులో భాగంగా శశిథరూర్ ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చారు. కాంగ్రెస్ నేతలను కలువనున్నారు. తాజాగా ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ... ఇదేమీ యుద్ధం కాదని, తామీమీ శత్రువులం కాదని స్పష్టం చేశారు. ఇవి తమ పార్టీ భవిష్యత్తు కోసం జరుగుతున్న ఎన్నికలు మాత్రమేనని అన్నారు. ఖర్గే కాంగ్రెస్ పార్టీలోని టాప్-3 నేతల్లో ఒకరని తెలిపారు. అయితే ఖర్గే వంటి నేతలు పార్టీలో ఎలాంటి మార్పును తీసుకురాలేరని, ఉన్న వ్యవస్థలనే కొనసాగించడం తప్ప వారేమీ కొత్తగా చేయలేరని థరూర్ పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్న మార్పు నాతోనే సాధ్యం అంటూ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న అభ్యర్థుల మధ్య బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని అన్నారు.

ఇటీవల బ్రిటన్ ప్రధానిని ఎన్నుకునేందుకు కన్జర్వేటీవ్ పార్టీ అనుసరించిన విధానం తరహాలోనే సభ్యుల మనోగతాలను తెలుసుకోవాలని శశిథరూర్ సూచించారు. సంస్థాగత సిద్దాంతాలను తోడు ప్రభావవంతమైన నాయకత్వమే కాంగ్రెస్ పార్టీని సమర్థంగా నడిపించగలమని అభిప్రాయపడ్డారు. నెహ్రూ-గాంధీ కుటుంబీకులకు కాంగ్రెస్ శ్రేణుల హృదయాల్లో ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. ఈక్టోబర్ 17న కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి.

## దసపల్లా భూములపై రాజకీయం వద్దు

ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే న్యాయపరమైన చర్యలు

**విశాఖపట్నం, అక్టోబరు 2, ప్రభాతవార్త:** నగరంలోని దసపల్లా భూములపై రాజకీయ రంగు పులమొద్దు అని ఆ భూముల యాజమాని రాణి కమలాదేవి కుమారుడు దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ స్పష్టంచేశారు. రాజకీయపరమైన అవసరాల నేపథ్యంలో పలువురు చేస్తున్న ఆరోపణలతో తీవ్రంగా కలత చెందారని దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ తరుపున ఆయన న్యాయవాది ఎస్.ఆరుణ్‌దేవ్ స్పష్టంచేశారు. రాజకీయంగా లబ్ధిపొందేందుకు రాజకీయ పలుముకొని... కొంతమంది రాజకీయ ప్రముఖులను ఈ అంశంలోకి తీసుకొనిరావడం సమంజసం కాదని ఆయన స్పష్టంచేశారు. భూములకు సంబంధించిన అంశం కోర్టులో వుందని, కొంత స్థలంపై కోర్టు వివాదం నడుస్తుండగా, మరికొంత స్థలం క్రయ, విక్రయాలకు అనుకూలంగా వుందనిచ ఆ స్థలం థర్డ్ పార్టీకి విక్రయించినట్టు ఆయన స్పష్టంచేశారు. రాజకీయమైన రంగును పులుముతూ... మమ్ముల్ని నవ్వులపాలు చేస్తూ... రాజకీయంగా లబ్దిపొందాలని ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆ భూముల యాజమాని మహారాణి రాణి కమలాదేవి కుమారుడు దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ పేరిట ఆయన తరుపున ఆయన న్యాయవాది ఎస్.ఆరుణ్‌దేవ్ వివరించారు. విశాఖ నగరంలో దసపల్లా భూములకు చట్టబద్ధమైన, నిజమైన యజమానులైన దసపల్లా మహారాణి రాణి కమలా దేవి, ఆమె కుమారుడు దిగ్విజయ్ చంద్రదేవ్ భాంజ్ మాత్రమేనని వివరించారు. ఈ దసపల్లా భూములను సుప్రీంకోర్టు సైతం ప్రయివేటు భూములుగానే ప్రకటించినట్టు ఆయన పేర్కొన్నారు.

2015లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏపీ అడ్వకేట్ జనరల్ దసపల్లా రాణి కుటుంబసభ్యులకు, సన్నిహితులకు తెలియజేశారని, ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు కూడా తెలియజేసినట్టు వివరించారు. కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థులు స్వార్థ రాజకీయ పూరితంగా దాఖలు చేసిన వ్యాయజ్యాలు సైతం కోర్టు కొట్టి వేసిందని పేర్కొన్నారు. మహారాణి కమలాదేవికి అనుకూలంగా డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు నేపథ్యంలో... స్వార్థ రాజకీయ ప్రయోజనాల కారణంగా ఆస్తుల రిజిస్ట్రేషన్ చాలా కాలంగా నిలిచిపోయాయి. దసపల్లా కుటుంబం 1959 నుంచి తమ భూమిలో కొంత భాగాన్ని థర్డ్ పార్టీలకు విక్రయించడం.. దసపల్లా కుటుంబానికి చెందిన కొనుగోలుదారులు, దసపల్లా కుటుంబ సభ్యులు కలిసి మిగిలిన భూమిని నిషేధిత రిజిస్టర్ నుంచి డి-నోటిఫై చేయాలని ప్రభుత్వంతో అవిశ్రాంతంగా ఉద్యమించారు. దసపల్లా కుటుంబ సభ్యులు, వారి కొనుగోలుదారులు ఆ భూములను అభివృద్ధి చేసేందుకు అష్యూర్ డెవలపర్స్ ఎల్‌ఎల్‌పితో సంయుక్తంగా అభివృద్ధి ఒప్పందాలు కుదుర్చుకున్నాయని తెలియజేసుకుంటున్నాం. దసపల్లా కుటుంబానికి, ఇతర కొనుగోలుదారులకు ఏ రాజకీయ పార్టీతో కానీ, ముఖ్యంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి లేదా అతని కుటుంబ సభ్యులతో రాజకీయ సంబంధాలు మా భూములకు సంబంధించి లేవని, మా భూములకు సంబంధించి మాలో మేము రాజకీయ నాయకులు సంప్రదించలేదని స్పష్టచేస్తున్నట్టు న్యాయవాదిఎస్.ఆరుణ్‌దేవ్ స్పష్టం చేశారు.

దసపల్లా కుటుంబం, భూమిని కొనుగోలు చేసి ఇతర లావాదేవీలు పూర్తిగా వారి వ్యక్తిగత లావాదేవీలని, పేర్లను ప్రమేయం చేయవద్దని, జోడించవద్దని దసపల్లా భూముల యాజమానులు అభ్యర్తిస్తున్నట్టు వివరించారు. ఈ భూమికి ఏదైనా రాజకీయ రంగు అయినప్పటికీ కొన్ని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కారణంగా ఆస్తుల రిజిస్ట్రేషన్ చాలా కాలంగా నిలిచిపోయిందని వివరించారు. అష్యూర్ డెవలపర్‌లతో ఒప్పందం పూర్తిగా మా ఇష్టానుసారంగా, వాణిజ్యపరమైన పరిశీలనపై ఆధారపడి ఉంటుందని వివరించారు. ఎటువంటి ఒత్తిడి, బలవంతం కానీ లేదని పేర్కొన్నారు.

దసపల్లా కుటుంబానికి, ఇతర కొనుగోలుదారులకు ఏ రాజకీయ పార్టీతో, పార్టీలోని వ్యక్తులతో మాకు సంబంధం లేదని, వ్యక్తిగత లావాదేవీలు మా త్రమేనని తెలియజేసుకుంటున్నామని ఆయన వివరించారు. దసపల్లా భూములపై ఎటువంటి లావాదేవీలైనా.. మా వ్యక్తిగతమైనవి మాత్రమేనని రాణి కమలాదేవి కుమారుడు దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ స్పష్టంచేసినట్టు ఆయన న్యాయవాది ఎస్.ఆరుణ్‌దేవ్ స్పష్టం చేశారు.



## ఎదురు కాల్పుల్లో లష్కరే ఉగ్రవాది హతం

**శ్రీనగర్, అక్టోబరు 2:** జమ్ముకాశ్మీర్‌లో రక్షణ దళాలు గాలింపుచర్యలు ముమ్మరంచేసారు. దక్షిణ కాశ్మీర్‌లోని షోపియన్ జిల్లాలో బస్కుచరన్ ప్రాంతంలో మిలిటెంట్లు సంచరిస్తున్నారన్న నిర్దిష్టమైన సమాచారం అందడంతో గాలింపులు ముమ్మరంచేసారు. దీనితో మిలిటెంట్లు ఎదురపడిన జవాన్లపై కాల్పులకు తెగపడటంతో భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో లష్కరే తాయిబా ఉగ్రవాది చనిపోయాడు. మిలిటెంట్ షోపియన్ ప్రాంతంలోని నౌపోరా ప్రాంతానికి చెందిన నసీర్ అహ్మద్‌భట్ అని తేలింది. మిలిటెంట్ చనిపోయిన తర్వాత కూడా గాలింపుచర్యలు ముమ్మరంగా కొనసాగాయి. అయితే ఈమిలిటెంట్ స్థానికుడేనని, లష్కరేకు పనిచేస్తున్నట్లు తెలిపారు. అదనపు డిజిపి విజయ్‌కుమార్ మాట్లాడుతూ చనిపోయిన ఉగ్రవాది అనేక ఉగ్ర నేరాల్లో పాలుపంచుకున్నాడని, ఇటీవలికాలంలోనే ఒక ఎన్‌కౌంటర్‌ప్రాంతంనుంచి తప్పించుకున్నట్లు కూడా తెలిపారు. సంఘటన ప్రాంతంలో ఉగ్రసమాచారంతోపాటు ఆయుధ సామగ్రి, ఒక ఎకె 47 తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 62.33 కోట్లు

మరణాలు-65.50 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 3,364


మరణాలు - 7

**తెలంగాణలో**

తాజా కేసులు- 66

మృతులు -0



గాంధీజీ, శాస్త్రీజీలకు ఘన నివాళులు

ఆదివారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద మహాత్మా గాంధీజీకి, విజయ్ ఘాట్ వద్ద లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# అహింసను మించిన ఆయుధం లేదు

## మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళులర్పించిన గవర్నర్ హరిచందన్



మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలవద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ, అక్టోబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి**
అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆదరణీయమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. కేవలం భారతీయులే కాక ప్రపంచ వ్యాప్తంగా "అంతర్జాతీయ అహింసా దినోత్సవం"గా జరుపుకోవడం భారతీయులుగా మనకు గర్వకారణమన్నారు. ఆదివారం మహాత్మాగాంధీ 153వ జయంతి దివంగత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి 118వ జయంతి వేడుకలు రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. గవర్నర్ జాతిపిత గాంధీ, దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ సత్యం, న్యాయం పట్ల విశ్వాసంతో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. అహింసా మార్గంలో శాంతిని నెలకొల్పడానికి గాంధీజీ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన గొప్ప నాయకుడిని స్మరించుకోవడానికి, ఆయన కలలు కన్న భారతదేశ నిర్మాణం విషయంలో పునరంకితం కావడానికి జయంతి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మహాత్మాగాంధీ శాంతియుత పోరాటాలు ఉద్యమాల్లో భాగంగా 1930 నాటి ఉప్పు పన్నుపై దండి మార్చ్, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఆలంబనగా బ్రిటీష్ పాలకులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలన్న పత్తిడి తీసుకురాగలిగారన్నారు. స్ఫూర్తిదాయకమైన గాంధీజీ ఆలోచనల ఫలితంగానే లక్షలాదిమంది ప్రజలు స్వాతంత్ర్య ఉద్యమాలకు సమిధలుగా మారారన్నారు. గాంధీజీ తన చివరి శ్వాస వరకు దేశంలో సామాజిక సమస్యల నిర్మూలనకు కృషి చేశారని, కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలన, సమానత్వం, సామాజిక న్యాయం సాధన వంటి విషయాల్లో అలుపెరుగని పోరాటం చేశారని గవర్నర్ అన్నారు.
మరోవైపు లాల్ బహదూర్ శాస్త్రిజయంతిని ఈ రోజు కూడా జరుపుకుంటున్నామని, 'జైజవాన్ జై కిసాన్' అన్న శాస్త్రీజీ నినాదం మనందరి మనస్సులలో శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి సామాన్యులతో అత్యంత సన్నిహితంగా మెలిగిన నేపథ్యంలో ప్రజా జీవితం దేశ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి బలమైననాయకునిగా దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నప్పటికీ వినయంతో, మృదువుగా మాట్లాడేవారని గవర్నర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌పి సిసోడియా, రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రకుట్ర భగ్నం

అబ్దుల్ రఫీక్, ఆ బ్దుల్ హంజా అబ్దుల్ మజీద్‌లు జాహెద్‌కు సహకారం అందించారు. పాక్‌లో తలదాచుకున్న షద్దతుల్లా ఘోరీ, సిద్దిఖీ బిన్ ఉస్మాన్, అబ్దుల్ హంజాలు నగరంలో గత ంలో జరిగిన అనేక ఉగ్రదాడుల్లో నిందితులుగా వున్నారు. 2002లో దిల్‌సుఖ్ నగర్‌లోని సాయిబాబా దేవాలయం వద్ద జరిగిన బాంబు దాడి, 2005లో సిటీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడి, 2004లో సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ గణేష్ దేవాలయం వద్ద పేలుడుకు జరిగిన కుట్రలోనూ నిందితులుగా వున్నారు. దీంతో పాటు ముంబాయిలో జరిగిన ఉగ్ర దాడుల్లో కూడా వీరి పాత్ర వెలుగు చూసింది. కాగా హైదరాబాద్‌లో దసరా పండగ వేళ వరుస దాడులకు పన్నిన కుట్ర భ గ్నం అయిన తరువాత జంటులో కీలక నిందితుడుగా వున్న జాహెద్‌ను పోలీసులు విచారించగా అనేక విషయాలను వెల్లడించారు. పాకిస్తాన్‌లో వున్న షద్దతుల్లా ఘోరీ, సిద్దిఖీ బిన్ ఉస్మాన్, అబ్దుల్ హంజాలతో తాను నిత్యం మాట్లాడుతూనే వున్నానని, వారు తనకు ఆర్డీఎక్స్ ఉగ్రవాదులతో కలిసి భారీగా డబ్బులు పంపడంతో పాటు దస రా పండగ నాడు బాంబు దాడులకు పథకం రచించాలని ఆదేశించారని వెల్లడించారు. వీరి ఆదేశాలతోనే తాను తనతో సన్నిహితంగా వుండే సమీయుద్దీన్, మాజ్ హసన్‌లను ఉగ్రవాదులుగా భర్తీ చేశానని, వారికి కూడా డబ్బుల ఆశచూపి తనతో వుండేలా చేసుకున్నానని జాహెద్ తెలిపాడు.

# మైసూరు చేరుకున్న రాహుల్ యాత్ర

**మైసూర్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం 25వ రోజున మైసూర్ చేరుకుంది. ప్రస్తుతం కర్నాటకలో యాత్ర సాగిస్తున్న రాహుల్...జాతిపిత మహాత్ముడి జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం ఆయనకు నివాళులర్పించి ఆ తర్వాత ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1927లో కర్నాటక మైసూర్ జిల్లాలోని బాదనవాలులో గాంధీ సందర్శించిన ఖాదీ గ్రామోదయ కేంద్రంలో మహాత్ముడికి రాహుల్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాహుల్ ప్రసంగిస్తూ...గాంధీ సిద్ధాంతాన్ని పక్షించడం కేంద్రంలో అధికారంలో ఉన్నవారికి సులభంగానే ఉంటుంది. కానీ, ఆయన అడుగుజాడల్లో నడవడం మాత్రం కష్టమంటూ విమర్శించారు. జాతిపితను చంపిన సిద్ధాంతమే గడిచిన ఎనిమిదేళ్లుగా దేశంలో అసమానత్వం, విభజనవాదాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ ఆరోపించారు. దేశం కన్న గొప్పబిడ్డ గాంధీజని రాహుల్ అన్నారు. అహింస, ఐక్యత, సమానత్వం, న్యాయం ఆయన సిద్ధాంతమని రాహుల్ గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో భారత్ జోడో యాత్రను కొనసాగిస్తున్నామన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీ పోరాడినట్లే, మహాత్ముడిని చంపిన సిద్ధాంతంపై తాము యుద్ధం ప్రకటించామని రాహుల్ అన్నారు. సాయంత్రం కూడా రాహుల్ తన యాత్రను కొనసాగించారు. రాహుల్ యాత్ర మైసూర్ చేరుకున్న సందర్భంగా భారీ జన సమీకరణ జరిగింది. జోరున వర్షం కురుస్తున్నా రాహుల్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.
ఈ సందర్భంగా రాహుల్ 'భారత్‌ను ఐక్యం చేయకుండా మమ్మల్ని ఎవరూ అడ్డుకోలేరు. భారత్ వాణిని వినిపించకుండా మమ్మల్ని ఎవరూ అడ్డుకోలేరు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌కు సాగే భారత్ జోడో యాత్రను ఎవరూ అడ్డుకోలేరు' అంటూ హిందీలో ట్వీట్ చేశారు.

# పల్లెల అభివృద్ధి

వారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ గాంధీ కలలను సాకారం చేసే రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యస్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. దేశ,జాతీయ ఆర్థిక పరిపుష్టికి వ్యవసాయరంగం దోహదం చేస్తుందన్నారు.ఆ వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే రైతు క్షేమంగా ఉండాలని దివంగత ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఆశించారన్నారు,ఆయనను ఆదర్శంగా తీసుకుని వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం తీసుకువచ్చామని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో ఏర్పాటు చేసిన గ్రామసచివాలయ వ్యవస్థ,గ్రామ/వార్డు వాలంటరీ వ్యవస్థ అనుహ్య పాలనా మార్పులు తీసుకుని వచ్చిందన్నారు.ఇంటి ముంగిటకే ప్రభుత్వ పరిపాలన తరలివచ్చిందన్నారు.మన గ్రామాల్లో మన ఇంటి వద్దకే వచ్చి మన తలుపు తట్టి మనకు ఏ సహాయం కావాలన్నా కూడా వివక్షకు తావు లేకుండా, లంచాలకు తావులేకుండా మనకు మంచి చేస్తున్న గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ స్థాపించి అక్టోబర్ 2, గాంధీజయంతికి మూడేళ్ళు పూర్తయిందన్నారు.
గ్రామస్వరాజ్యం మన అందరికీ కూడా కళ్ల ఎదుటే కనిపించేవిధంగా వీరందరూ సేవలు చేస్తున్నారన్నారు. వీరి సేవలను అభినందిస్తూ ప్రజలంతా ఏక కాలంలో వారిని చప్పట్ల కొట్టి అభినందించడం సంతోషంగా ఉందన్నారు.ప్రజా సంబంధిత సేవలకు సంబంధించి ఇప్పటికీ అమలులో వున్న విధానాన్ని బట్టి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి.మండల కేంద్రాల్లోని తహసీల్దార్,మండల పరిషత్, వ్యవసాయ శాఖ,సహకార వ్యవస్థలపై ప్రజలు ఆధారపడాల్సి వచ్చేదన్నారు..
చిన్న ధృవీకరణ పత్రానికి సైతం వారాలు తరబడాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు..ప్రతి సచివాలయంలో 10మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అందుబాటులో ఉంటారన్నారు. సచివాలయాల ద్వారా పూర్తి పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ కార్యాలయాల్లో.అర్జీలు అందించిన 72గంటల్లో పూర్తయ్యే 10 సేవలను మొదట ఈ సచివాలయాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఈ సేవలను క్రమేపీ పెంచుతూ పూర్తి స్థాయిలో సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు...,ఈ కార్యాలయాల ద్వారా మరణ.జనన ధృవీకరణ పత్రాల నమూనాలను తక్షణం అందజేస్తారు .ప్రతిరోజు గ్రామ సచివాలయాల్లో స్పందన కార్యక్రమం కొనసాగుతుంది..అమ్మఒడి,ఆరోగ్యశ్రీ,రైతు భరోసా,పింఛన్లు,ఫీజు రీయింబర్స్‌మెంటు తదితర పథకాలకు సంబంధించిన సేవలన్నింటిని సచివాలయాల ద్వారా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సచివాలయాలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించిన క్రమంలో అవినీతికి ఆస్కారం లేకుండా ఈ కార్యాలయాల ద్వారా సేవలు అందుతాయని విషయాన్ని అధికారులు నిరూపిస్తున్నారు.ప్రతి గ్రామంలో,వార్డుల్లో జనాభాను అనుసరించి సచివాలయాలను ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు.
ఈ కార్యాలయాల పరిధిలో ఆయా పథకాల అమలుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఆయా సేవలకు సంబంధించి ఉద్యోగులకు విధి విధానాలు,బాధ్యతలకు సంబంధించి ఆహారాలు సమస్యలను,,శిక్షణను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అందిస్తున్నట్లు తెలిపారు.
కరోనా నియంత్రణ చర్యల్లోను,ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రయోజనదారుల దగ్గరికి చేర్చడంలో అసితర సాధ్యమైన రీతిలో వార్డు వాలంటీరులు పనిచేస్తున్నారన్నారు.ప్రజలకు ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా ప్రభుత్వం చేసిన వాగ్దానాల్లో 95శాతం పూర్తి చేసామన్నారు. గ్రామాల రూపురేఖలు మారుతున్నాయన్నారు.
పట్టణాలు,నగరాలకు దీటుగా అంతర్జాలం, డిజిటైజేషన్ వంటి సదుపాయాలు వచ్చాయన్నారు.గ్రామాలనుంచి కూడా వర్క్ ఫ్రం హోంను నిర్వహించుకునే అవకాశం తీసుకుని వచ్చామన్నారు. గ్రామాలో అత్యంత ఆధునిక వైద్యసేవలను అందించే రీతిలో విలేజ్ క్లినిక్ వ్యవస్థను అందు బాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రైతు భరోసా కేంద్రాలు దేశ చరిత్రలోనే నూతన అధ్యాయానికి నాంది పలికిందన్నారు.ఈ వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా మన ప్రభుత్వం కీలక సంస్కరణలు తెచ్చిందన్నారు.లాల్ బహదూర్ శాస్త్రికూడా రైతులు బాగుండాలని ఆశించారన్నారు.ఆ రీతిలోనే మనం వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.

# రైతు భరోసాతో ఆసరా

మద్దతు ధరలు,కొనుగోళ్లపై ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు.సీఎం యాప్ ద్వారా అందుతున్న డేటాపై డిస్కస్ చేయాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.మనం రైతు భరోసా కేంద్రాల అభివృద్ధికి రూ.9093 కోట్లు ఖర్చు చేస్తున్నామని ఆ పరిధిలో నిర్మిస్తున్న గిడ్డంగులు, శీతలగిడ్డంగులు ఏర్పాటు కావాలన్నారు.డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్స్ ,ఆక్వా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,అందుబాటులో ఉంచుతున్న వ్యవసాయ యంత్రపరికరాలు, ప్రొక్యూర్‌మెంటు సెంటర్లు,బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు,ఆక్వా బజారు, ప్రీసాసింగ్ ప్లాంట్లు, ప్రాసెసింగ్ ప్లాంట్లు,ఈ- మార్కెటింగ్ ప్లాట్‌ఫాంలతో బహుళ ప్రయోజనకరంగా రూపొందాలన్నారు.
రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజనకర కేంద్రాలుగా రూపొందించే దిశలో కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన జరగాలన్నారు.పై అన్ని రకాల పనులన్నీ కూడా ఏక కాలంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతి ప్రస్ఫుటంగా కన్పించాలన్నారు.గ్రామాల్లో ప్రీ ప్రాసెసింగ్ యూనిట్లు ముఖ్యమన్నారు. గిడ్డంగులతో సహా ఈ యూనిట్లు యుద్ధప్రతిపాదికన ఏర్పాటు కావాలన్నారు.ఇదే సందర్భంలో పేమెంటు గేటెడ్ సెక్యూరిటీ అత్యంత ముఖ్యమన్నారు.బయ్యర్లు,రైతుల మధ్య చెల్లింపులు సక్రమంగా ఉండేందుకు అనువుగా ఒక పటిష్ట విధానం ఉండాలని సీఎం జగన్ అధికారులకు మార్గదర్శనం చేసారు.
బయ్యరు ఆర్డర్ చేయగానే మూడు,నాలుగు రోజుల్లో పంటల విలువల అయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు.లాజిస్టిక్స్ ఉండాలని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసారు. చెల్లింపు చేయడానికి రైతులు ఇబ్బందులు పడకూడదన్నారు.అన్నింటికీ మించి క్వాలిటీకి పెద్దపీట వేయాలన్నారు. ప్రభుత్వం ఆ దిశలో చర్యలను పకడ్బందీగా తీసుకుం టుందన్నారు. గడిచిన వ్యవసాయ తరుణాల్లో రూ.3000కోట్ల ధరల స్థిరీకరణ నిధులతో ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు పంటలను కొనుగోలు చేసిందన్నారు.ఈ ఏడాది ధరల స్థిరీకరణ నిధికి రూ.3500కోట్లు కేటాయించింది. వ్యవసాయ ఉత్పత్తులన్నింటికీ కనీస గిట్టుబాటు ధర చెల్లింపు జరగాలన్నారు.రైతులు తమ పంటలు అమ్ముకోవడానికి ఇబ్బందులు పడే పరిస్థితులు ఇక మీదట ఉండవని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు.



దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించడానికి వెళుతున్న సిఎం జగన్

# పట్టు వస్త్రాలు

పలికారు. ఆదివారం మూలానక్షత్రం ఈ రెండు ఒకేమారు రావడంతో దుర్గమ్మ భక్తులు వెల్లువలా తరలివచ్చారు. శనివారం ఆలయం మూసివేసే సమయానికి భక్తులు రాత్రి నుండి క్యూలైన్ల లో కి చేరుకుని దుర్గమ్మను ఆదివారం దర్శించుకోటానికి సిద్ధంగా వచ్చేశారు. దాంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. ఉదయం 2 గంటలకు దర్శనాలు మొదలైనాయి. ముందుగా వివిఐపీలు, వివిఐపీలను అనుమతించి ఉదయం 3 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతించారు. భక్తులందరికి శీఘ్రంగా దర్శనం కలిగించడానికి దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, కలెక్టర్ ఢిల్లీరావు, ఇఒ డి భ్రమరాంబలు ఆలయం, క్యూలైన్ల పరిశీలిస్తూ ఎక్కడా జాప్యం లేకుండా దర్శనం కలిగేలా తగు చర్యలు తీసుకున్నారు. ఇక సిఎం పర్యటన వుండడంతో మధ్యాహ్నం 2.30 గంటలకు దర్శనాలు నిలిపివేసి, మరలా మధ్యాహ్నం 3.30 గంటలకు భక్తులను దర్శనాలకు అనుమతించారు. సిఎం పట్టువస్త్ర సమర్పణ విజయవంతంగా పూర్తవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

**దసరోజు ఆలయ ఆదాయం:**
దసరా నవరాత్రుల్లో ఆయిదవ రోజు శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం రోజు వివిధ సేవల టికెట్లు కొనుగోలు, ప్రసాదాలు అమ్మకాల ద్వారా రూ.60,59,248/-లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇవో దర్భముళ్ళ భ్రమరాంబ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**సిఎం పర్యటన వున్నప్పటికీ భక్తులకు శీఘ్రంగా దర్శనం: మంత్రి కొట్టు**
దుర్గమ్మను దర్శించుకోటానికి తరలివచ్చిన భక్తులకు ఒక్క గంటసేపు మాత్రమే ఆదివారం దర్శనాలు నిలిపివేశామని, సిఎం పర్యటన వేగంగా ముగించి సామాన్య భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేయడంతో భక్తులంతా హర్షం వ్యక్తం చేసినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి అయిన కొట్టు సత్యనారాయణ మీడియాకు తెలిపారు. ఆదివారం సాయంత్రం దేవస్థానం మీడియా పాయింట్లో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది భక్తజనానికి త్వరగా దర్శనమయ్యేలా తాము చేసిన ఏర్పాట్లు సత్ఫలితాలిచ్చాని సంతృప్తి వ్యక్తం చేశారు.

**ఉత్తమ ఏర్పాట్లు భేష్:బిజెపి రాజేంద్రనాథ్‌రెడ్డి**
దుర్గమ్మ ఆలయానికి దసరా సందర్భంగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వేగంగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయడాన్ని రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి అభినందించారు. సరస్వతి మాత అలంకారంలో ఆదివారం దుర్గమ్మను ఆయన దర్శించుకున్నారు. ఆయనకు దర్శనానంతరం తీర్థప్రసాదాలు, వేదాశీర్వచనం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి మెమెంటోలను అందజేశారు.

**దసరాల్లో అపశృతి:**
దుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఒక వృద్ధుడు ఆదివారం మధ్యాహ్నం క్యూలైన్లో వుండగా ఉన్నట్లుండి కుప్పకూలిపోయాడు. ఆయనను వెంటనే అధికారులు వైద్యశాలకు తరలించగా అక్కడ వైద్య బృం ఆయన మరణించినట్లు ధృవీకరించారని జిల్లా వైద్య శాఖాధికారిణి ఎం సుహాసిని వెల్లడించారు.

**క్యూలైన్లలో పడిగాపులు పడిన భక్తుల అగచాట్లు:**
దుర్గమ్మ దర్శనానికి 45 నిముషాలు మాత్రమే పడుతున్నట్లు మంత్రులు, అధికారులు ఆర్భాటంగా ప్రకటిస్తున్నప్పటికీ ఆదివారం కనీసం 5 గంటలు పట్టినట్లు దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు వెల్లడించారు.
క్యూలైన్లలో తమకు మంచినీరు, తదితర సౌకర్యాలందించనప్పటికీ 5.30 గంటలపాటు క్యూలైన్లోనే వుండాల్సి రావడంతో తామంతా పలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. మంత్రులు అధికారులు 45 నిముషాల్లోనే సామాన్యునికి దర్శనం అన్నమాటలు నమ్ముకుని వచ్చిన తమకు ఇంత ఆలస్యమవుతుందని ముందుగానే తెలిస్తే కనీసం ఏమన్నా ఆహారం తెచ్చుకునేవారమంటూ ఆవేదన వ్యక్తం చేశారు.



శ్రీవారి ఆలయంలో భక్తితో ధ్వజస్తంభానికి మొక్కుతున్న సిజెఐ జస్టిస్ లలిత్

# అందరికీ శుభాలు కలగాలి

## శ్రీవారి దర్శనంలో సుప్రీం సిజెఐ జస్టిస్ లలిత్

**తిరుమల,అక్టోబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ తెలిపారు. రెండు రోజుల తిరుమల సందర్శనలో ఆదివారం ఉదయం జస్టిస్ లలిత్ దంపతులు ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఎవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. తొలుత ఆలయంలో ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సు లందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.
టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలు, చిత్ర పటాన్ని అందించారు. ట్రిప్టిచ్‌తో రూపొందించిన శ్రీవారి ఫోటోఫ్రేమ్‌ను ప్రత్యేకంగా బహూకరించారు. సిజెఐ జస్టిస్ లలిత్ వెంట ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిజె జస్టిస్ ప్రశాంత్ కుమార్‌మిశ్ర ఉన్నారు.

# వారం - వర్జ్యం

**3-10-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, రాత్రి హస్త
అష్టమి మ.3-36; పూర్వాషాఢ రా.12-25
వర్జ్యం ఉ.11-01 ల 12-30
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

# వార్తాఫలం

**మేషం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. చిరు వ్యాపారులకు పోటీ అధికం.

**వృషభం:** దేవాలయాలు సందర్శిస్తారు. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం.

**మిథునం:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదాయానికి మించిన ఖర్చులు.

**సింహం:** ఉద్యోగులకు అదనపు ఆదాయం లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**కన్య:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. భూ వివాదాలు తీరుతాయి.

**తుల:** సాహస నిర్ణయాలు అమలు. ఆకస్మిక సంఘటనలు జరిగే సూచనలున్నాయి.

**వృశ్చికం:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల విషయంలో జాగ్రత్త.

**ధనుస్సు:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**కుంభం:** స్త్రీ సామర్థ్యానికి తగిన గుర్తింపు లభిస్తుంది. తీర్థ యాత్రలు చేస్తారు.

**మీనం:** చిరకాల వాంఛ నెరవేరుతుంది. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, [illegible]

3-10Pg3exHMNWJQE:Layout 1 10/3/22 12:19 AM Page 1



# అరుదైన వ్యాధి చికిత్సకోసం సిఎం జగన్ ఉదారత

## చిన్నారి హానీ వైద్యానికి రూ.కోటి మంజూరు

## మొదటి విడతగా రూ.10లక్షల విలువ చేసే 13 ఇంజక్షన్లు అందజేసిన కలెక్టర్



**అమలాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం నక్కా రామేశ్వరానికి చెందిన కొప్పాడి రాంబాబు నాగలక్ష్మి దంపతులకు చెందిన రెండున్నర సంవత్సరాల చిన్నారి హానీకి గాకర్స్ వ్యాధి చికిత్స కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రూ.కోటి బడ్జెట్ కేటాయించారని కలెక్టర్ తెలిపారు. చిన్నారి హానీకు పుట్టుకతో ఈ వ్యాధి వచ్చిందని ఈ వ్యాధి మూలంగా లివరు పనిచెయ్యదని జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లా తెలిపారు. ఆదివారం స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద జిల్లా కలెక్టర్ పాప తల్లి దండ్రులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా సరఫరా చేసిన 13 ఇంజక్షన్లను చిన్నారి తల్లి దండ్రుల కు అందజేశారు. ఇటీవల గోదావరి వరదలు మూ లంగా వరద ప్రాంతాల సందర్శనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వారిని కలవడానికి ఆ దంపతులు ప్లేకారు ప్రదర్శించి కాన్వాయ్‌ని ఆపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికు ఆ దంపతులు పాపకు అనా రోగ్యంగా ఉందని మీరే సహకారం అందించాలని కోరారని, ఆయన వెంటనే స్పందించి అక్కడి కక్కడే ప్రభుత్వ ఉన్నతాధికారులు, వైద్యాధికా రులను జిల్లా కలెక్టర్‌ని సంప్రదించి వైద్య సహాయం అందించాలని ఆదేశించారని ఆ మేరకు గత రెండు నెలలుగా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. అవి మంజూరు కావడంతో పాటు పాప హానీ భవిష్యత్తు కోరకు మొత్తం ముఖ్యమంత్రి రూ.కోటి బడ్జెట్ కేటాయించారని కలెక్టర్ తెలిపారు. ఈ గాకర్స్ వ్యాధి నివారణ కోరకు రాష్ట్ర ప్రభుత్వం 52 ఇంజక్షన్లను మంజూరు చేసి ప్రస్తుతం 13 ఇంజక్షన్లను స్థానిక ప్రాంతీయ ఆసుపత్రికి పంపడం జరిగిందన్నారు. ఈ ఇంజక్షన్ ఖరీదు రూ.1,25,000 రాయితీలో రూ.74వేలకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి ఉచితంగా ఇప్పించడం జరిగిందని ఈ ఇంజక్షన్ అమెరికాలో తయారవుతుందని ఇప్పటి వరకూ రూ.1008,000లు విలువ చేసే ఇంజక్షన్లను ప్రభుత్వం ద్వారా ఉచితంగా సరఫరా చేశారని తెలిపారు. ఈ ఇంజక్షన్ 15 రోజులకు ఒకమారు రెగ్యులర్‌గా పాపకి ఇవ్వాలని, పాప భవిష్యత్తు ఎడ్యుకేషన్ పరంగా కూడా ముఖ్యమంత్రి స్పందించి ఉదారంగా సహకారం అందించారన్నారు. పాప భవిష్యత్తుకు కూడా ప్రణాళికను రచించడం జరుగుతోందన్నారు. పింఛన్ ఇప్పించేందుకు కూడా చర్యలు చేపట్టామన్నారు. దేశంలో ఈ వ్యాధి చాలా అరుదుగా సంక్రమిస్తుందని దేశవ్యాప్తంగా ఇటువంటి వ్యాధితో బాధపడుతున్న వారు 14మంది ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి వైద్యం ఇప్పటివరకూ అందించలేదని తొలుతగా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి వద్ద ఈ తరహా వ్యాధి నివారణ చర్యలు ఆరంభమయ్యాయన్నారు. శరీరంలో జీవక్రియలు జరగడానికి లివర్ అనేది చాలా ముఖ్యమని ఇది జీవితాంతం ఉండిపోతుందని ప్రతీ నెల రెండు పర్యాయాలు అందించాల్సి ఉందన్నారు. పాప తండ్రి కొప్పాడ రాంబాబు తన స్పందన తెలియజేస్తూ ముఖ్య మంత్రి వర్యులను కలవగానే ఎంతో ఉదారంగా స్పందించి ఎంత ఖర్చు అయినా ఫర్వాలేదు నేను ప్రభుత్వపరంగా ఆదుకుంటానని భరోసా కల్పించారన్నారు. భరోసా ఇచ్చిన రెండు నెలల్లో వైద్య సేవలు ఆరంభంకావడం ఎంతో సంతోషంగా ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ వివిపి నాయుడు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మశ్రీ రాణి, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శంకర్రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సిహెచ్ భరత్ లక్ష్మీ, స్థానిక ప్రజాప్రతినిధులు చెల్లుబోయిన శ్రీనివాస్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



# అశేష భక్తులకు గరుడసేవ

## సంతృప్తికర దర్శనంపై ఆనందం!

## శ్రీవారిసేవకుల, పోలీసుల,ఉద్యోగుల సేవలు అభినందనీయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:**దసరా సెలవులు, వారాంతం, ఏడుకొండల్లో అంగరంగవైభవంగా జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజు శనివారం రాత్రి గరుడవాహనసేవ విజయవంతంగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించింది. పదిరోజుల పక్కా ప్రణాళికలు, కార్యాచరణతో టిటిడి ఉద్యోగులు, తిరుపతి జిల్లా పోలీసుయంత్రాంగం, టిటిడి నిఘాభద్రత విభాగం సమన్వయంతో పనిచేయడంతో 3లక్షల మంది భక్తులకు గరుడవాహన వీక్షణం ప్రశాంతంగా చేయించారు. సాధారణంగా ఏడుకొండలపై 70వేలమంది భక్తులు పెరిగితేనే అటు స్వామివారి దర్శనం ఇటు వసతి సదుపాయం గగనంగా మారుతుంది. టిటిడి అధికారులు తలలుపట్టుకునే పరిస్థితి ఎదురవుతుంది. అలాంటిది ఒక్కసారిగా 3.50లక్షలమంది భక్తులు కిటకిటలాడినా చిన్నపాటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడం టిటిడి పనితీరు అభినందనీయం. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో గంటలుగంటలు నిరీక్షించినా ,ప్రతి భక్తునికి శ్రీవారిసేవకులు, పోలీసులు, టిటిడి నిఘాభద్రత సిబ్బంది, ఉద్యోగులు చక్కటి సేవలందించి అన్నప్రసాదాలు, తాగునీరు, టీ అందించి భక్తుల మన్ననలు అందుకున్నారు. సాధారణరోజుల్లో రోజుకు 90వేల మంది నుంచి లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమల కొండపై 4లక్షలమందికి సేవలుచేయడం టిటిడికి పెద్ద క్లిష్టమైన సమస్యకాదు....అయితే శనివారం దసరా సెలవులు ,ఆపై గరుడసేవరోజు విచ్చేసిన అశేషభక్తులకు నిరంతరాయంగా సకల సదుపాయాలు కల్పించడం వెనుక టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, సివిఎస్ఓ నరసింహకిశోర్ తమతమ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ స్వయంగా పరిశీలించారు. గరుడవాహనసేవను విజయవంతం చేసి భక్తులకు సకల సేవలందించిన టిటిడి అధికారులు,సిబ్బంది, పోలీసు,స్కౌట్స్ గైడ్స్, శ్రీవారిసేవకుల సమిష్టి పనితీరును టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి,తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి పత్యేకంగా అభినందించారు. శనివారం మధ్యాహ్నానికే 4లక్షలమంది భారీసంఖ్యలో భక్తులు తిరుమలకొండపైకి తరలిరావడం, మాఢవీధుల్లోని గ్యాలరీల్లో దాదాపు 2లక్షలమంది భక్తులు వుండటం, వెలుపల మరో 50వేలు, కొండపై మరో 50వేల వరకు పలుచోట్ల వేచివున్న భక్తులకు సకల సౌకర్యాలు, సేవలందించారు.

# బాలుర విజేత చిత్తూరు, బాలికలు విశాఖి



మొదటి స్థానం సాధించిన చిత్తూరు,వైజాగ్ బాల బాలికలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరిగిన మూడు రోజుల ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఆదివారం ఫైనల్ మ్యాచ్‌లలో చిత్తూరుజిల్లా బాలురు విజేతలు కాగా బాలికల విభాగంలో విజేతగా విశాఖ జిల్లా విజేతలుగా నిలిచారు. ఆదివారం సాయంత్రం విజేతలకు కప్‌లు, ప్రైజ్‌మనీ అందించారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు విజేతలకు బహుమతులు అందించారు.

**ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లు**

శ్రీకాళ హస్తిలో మూడు రోజుల పాటు ఉత్కంఠభరి తంగా సాగిన మ్యాచ్‌లు ఆదివారంతో ముగి సింది. మ్యాచ్‌లు జరిగిన మూడు రోజులు వర్షం భయభ్రాంతుల్ని చేసింది. ఉత్కంఠభరితంగా సాగిన పోటీలు సజావుగా సాగాయి.13జిల్లాల నుంచి సుమారు 500 మంది క్రీడాకారులు హాజరయ్యారు. 8వ ఇంటర్‌డిస్ట్రిక్ట్ పోటీలను సమర్థవంతంగా నిర్వహించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహాకారంతో నిర్వహించారు.ఆదివారం సాయంత్రం ఫైనల్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి.ఇటు బాలురు అటు బాలికల ఫైనల్ పోటీలు క్రీడాకారుల ఉత్సాహ భరితంగా సాగాయి. శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మ్యాచ్‌లను తిలకిస్తూ సాగించారు.

**బాలుర పోటీలో చిత్తూరు విజేత**

ఇక్కడ జరిగిన 13జిల్లాల పోటీల్లో బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా విజేతలయ్యారు. వారికి కప్‌తోపాటు నగదు బహుమతి రూ.10 వేలు అందించారు. క్రీడాకారులు, విజేతల హర్ష ధ్వనాల మధ్య శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అందించారు.కాగా రన్నర్‌గా ప్రకాశం జిల్లా క్రీడాకారులు, మూడవ స్థానంలో విశాఖ, నాల్గవ స్థానం కృష్ణాజిల్లా క్రీడాకారులు గెలుపొందారు. వారికి బహుమతులతోపాటు కప్పులను అందించారు.

**బాలికల విభాగం విజేతలు విశాఖ**

శ్రీకాళహస్తిలో జరిగిన 8వ ఇంటర్‌డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో బాలికల విభాగం విజేతలుగా మూడవ సారి విశాఖ పట్టణానికిచెందిన టీం గెల్చుకున్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో వరుసగా మూడవ సారి మొదటి బహుమతిని గెల్చుకున్నారు.వారికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి కప్‌తోపాటు ప్రైజ్‌మనీ రూ.5వేలు నగదును అందించారు. కాగా ద్వితీయ స్థానంలో నెల్లూరుజిల్లా టీం బహుమ తులు అందుకున్నారు.ఇక మూడవ స్థానంలో తూర్పు గోదావరిజిల్లా నిలిచింది. నాల్గవ స్థానంలో విజయనగరం క్రీడాకారులు నిలిచారు. వారికి బహుమతుల్ని అందించారు.

## కొండపై కొనసాగుతున్న దసరా సెలవుల రద్దీ

**తిరుమల,అక్టోబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగింపుకు చేరుకున్న సమయంలో దసరా సెలవులు, పెరటాసిమాసం రద్దీతో భక్తులతో కిటకిటలాడుతోంది. శుక్రవారం నుంచే భక్తులరద్దీ విపరీతంగా పెరిగింది. దసరా సెలవులు కొనసాగుతుండటంతోబాటు బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. వైకుంఠం-2లో 32కంపార్టుమెంట్లలో భక్తులు నిండిపోయి సర్వదర్శనానికి భక్తులు14గంటలు నిరీక్షిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులకు నిరంతరాయంగా శ్రీవారిసేవకులు అన్నప్రసాదాలు, టీపంపిణీచేస్తున్నారు. ఆదివారం సాయంత్రంవరకు 48వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

# శ్రీకాళహస్తిని క్రీడల హబ్‌గా తీర్చి దిద్దుతాం:మధుసూధన రెడ్డి



ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** క్రీడాకారులు, కళాకారుల, సంప్రదాయాలకు నిలయమైన పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తినీ క్రీడల హబ్‌గా తీర్చి దిద్దుతామని ఇక్కడ అద్భుతమైన స్టేడియంను నిర్మిస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. మూడు రోజుల పాటు ఇక్కడ జరిగిన రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం సాయంత్రం ముగిసాయి.

ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు అతిధులను రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు విజయశంకర్‌రెడ్డి స్వాగతం పలికారు. సభకు జిల్లా అధ్యక్షుడు న్యాయవాది వెంకటస్వామి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి వెంకటరావు, శాప్ డైరెక్టర్ వీరరాఘవరెడ్డి, జిల్లా కార్యదర్శి బాలాజి,తమిళనాడుకు చెందిన దేవనాథ్‌న్‌యాదవ్, ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ శ్యాం రాయల్, మున్నారాయల్, అర్కాట్ శంకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ నేడు రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణకు శాసన సభ్యుని ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు.ఆయన చొరవే లేకుంటే ఈ పోటీలు నిర్వహిం చలేమన్నారు. అంతేకాక నియోజకవర్గంలోని పలు పారిశ్రామిక నిర్వాహాకులు సహాయం అందించారని వివరించారు.ఛాంపియన్ షిప్ పోటీల నిర్వహణకు సహాకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

**దేశ పేరు ప్రతిష్టల కొరకు పోటీ పడాలి:**

ముఖ్యఅతిధి దేవనాధన్ యాదవ్ మాట్లాడుతూ తాను పలు క్రీడల పోటీలకు సంబంధించి అధ్యయనం చేసానరి అయితే తల్లిదండ్రులు, క్రీడాకారులు చదువులతో పాటు ఉద్యోగవకాశాల కోసం మాత్రమే కృషి చేస్తున్నారన్నారు. క్రీడాకారుల్లో రాష్ట్ర జాతీయ స్థాయి ఖ్యాతి కోసం పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఉద్యోగాల కోసం పోటీలకు స్వస్తి చెప్పాలని పిలుపు నిచ్చారు.అయితే ఇక్కడ పోటీలను తిలకించానని క్రీడాకారుల్లో గెలవాలనే కసి ఉందన్నారు.అయితే గెలుపు ఓటములు తాత్కాలికమన్నారు. నేడు ఓడిన వారు రెపు గెలవవచ్చునన్నారు.

**అద్భుతమైన స్టేడియం నిర్మిస్తాం:**

బాల్‌బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు సంబందించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ క్రీడలకు నిలయమైన శ్రీకాళహస్తి మంచి క్రీడా నిలయమని, దివ్యక్షేత్రమని, పుణ్యక్షేత్రమని ఇక్కడ అద్భుతమైన స్టేడియం నిర్మించుటకు ప్రభుత్వం నుంచి నిదులు సాధిస్తామన్నారు. ఇప్పటికే శాప్‌ను ఇక్కడస్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. టెన్నిస్ పోటీలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడనుంచి ప్రారంభమయ్యా యన్నారు. అలాంటి ఖ్యాతి గాంచిందన్నారు. ఇక్కడి పోటీల్లో అంతర్జాతీయ స్థాయి క్రీడా కారులు పాల్గొనటం విశేషం అన్నారు. శ్రీకాళహస్తికి ఇంటర్‌డిస్ట్రిక్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు రాష్ట్ర అసోసియేషన్ అవకాఃశం కల్పించటం అభినందనీయం అన్నారు. ఇక ఇక్కడ పోటీలు నిర్వహించటం క్రీడాకారులకు ఆరోగ్యంతో పాటు ఆధ్మాత్మిక చింతన అలవడుతుందని వివరించారు. పోటీలు అన్నది ప్రతిభకు గీటు రాయి అన్నారు. నేడు గెలిచినంత మాత్రాన శాశ్వతం కాదని ఓడిన వారు వెనుకబడదరని గుర్తించుకోవాలన్నారు. గెలుపు ఓటములు దైవాదీనాలన్నారు. మనం ఇతర రాష్ట్రాల మీద గెలవాలనే దృక్పథం ఉండాలని ఎంఎల్‌ఏ సూచించారు. శ్రీకాళహస్తీ శ్వరాలయానికి మంచి చైర్మెన్‌ను నియ మించాము.

మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నా టకల్లో కూడా మంచి పేరు సంపాదించారన్నారు. శ్రీకాళహస్తిలో టెన్నిస్‌పోటీల నిర్వహణకు ప్రయత్నిస్తున్నామని వివరించారు.ఈ పోటీలకు గోపి,చంద్ర, చెంచు రత్నం, రవి,పురుషోత్తం, టీసు,నరేష్, పిఇటిలు కిషోర్, కుమార్, చెంగల్ రాయులు, వెంకటముని తదితరులు సహక రించారు.



## జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ వీఆర్వోల సంఘ అధ్యక్షుడిగా రాంబాబు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:**రాష్ట్రంలో వీఆర్వోల కారుణ్య నియామకాలకు జీవో 658 ఇవ్వడం పట్ల సీఎం జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావులకు రాష్ట్ర రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు కృతజ్ఞతలు తెలిపారు. జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో వీఆర్వోల సంఘం డివిజన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ స్థాయి సంఘ ఎన్నిక నిర్వహించారు. జంగారెడ్డిగూడెం డివిజన్ అధ్యక్షుడిగా అడపా రాంబాబు (కొయ్యలగూడెం), కార్యదర్శిగా ఎస్‌కె.బాజ్జీ (జంగారెడ్డిగూడెం), ఉపాధ్యక్షుడిగా ప్రవల్లిక (కామవరపుకోట) జి.పుల్లారావు (టి.నర్సాపురం), కోశాధికారిగా మడకం సురేష్ (బుట్టాయగూడెం), సంయుక్త కార్యదర్శిగా జి.జెన్నిఫర్ (పోలవరం), కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రాంబాబు, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా ఏలూరు డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మిరియాల నారాయణ, నర్సాపురం డివిజన్ అధ్యక్షుడు సత్తిబబు, ఏలూరు జిల్లా నాయకులు రవి, అజయ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌వి.సుబ్బారావు, జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షుడు గెల్లా బాబూరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరాజు అభినందిస్తూ వీఆర్వోలు తీవ్రమైన పని ఒత్తిడితో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి కృషి చేస్తానని, లేకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని తెలిపారు. గ్రేడ్-2 వీఆర్వోలకు రెండేళ్ళు పూర్తి కావడంతో షరతులతో సంబధం లేకుండా వెంటనే ప్రొహిబిషన్ డిక్లేర్ చేసి, పే-స్కేలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశానికి డివిజన్‌లోని 10 మండలాలకు చెందిన వీఆర్వోలు పాల్గొన్నారు. జిల్లాల పునర్విభజన జరిగిన తర్వాత ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం డివిజన్‌కు ఎన్నికలు జరగడం ఇదే ప్రథమం. డివిజన్ అధ్యక్షుడు అడపా రాంబాబు, కార్యదర్శి బాజ్జీ, కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

## భార్యా దాసుడు కాదు.. భుజాలపై ఎక్కించుకుని అలిపిరి మెట్లపై

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగా భక్తులు తమ మొక్కుల్లో భాగంగా కాలినడకన తిరుమల మెట్లెక్కి రావడం జరుగుతుంది. అయితే ఏకంగా ఓ వ్యక్తి తన భార్యను భుజాలపై మోసుకుని మెట్లదారిలో కొంతదూరం నడవడం విశేషం. ఆదివారం మధ్యాహ్నం ఈ ఆశ్చర్యకర సంఘటన చోటుచేసుకుంది. తూర్పుగోదావరిజిల్లా కడియం కడియపు లంకకుచెందిన లారీ ట్రాన్స్‌పోర్టు యజమాని వీరవెంకటసత్యనారాయణ (సత్తిబాబు),తన భార్య లావణ్యను భుజాలపై ఎక్కించుకుని 70మెట్లు ఎక్కాడు.అయితే ఇదేదో మొక్కుబడి కాదు, సరదాగా తన భార్యకంటే వేగంగా మెట్లెక్కడంతో మాట కోసం ఇలా చేశాడు. తోటి నడకదారి భక్తులను ఆశ్చర్యపరిచాడు. వీరికి 24ఏళ్ళ క్రిందట వివాహమైంది. ఇద్దరు కుమార్తెలకు వివాహం చేసిపంపారు. వెంకన్న దర్శనానికి వస్తూ సరదా సవాల్‌తో ఇలా భుజాలపై ఎక్కించుకని కొంతదూరం నడవడటం ప్రత్యేకతగా మారింది.

# ప్రజాస్వామ్యంలో శత్రువులు ఉండరు

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఘన స్వాగతం పలుకుతున్న బీజేపీ శ్రేణులు

**రేణిగుంట, అక్టోబరు 2 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ప్రత్యర్థులు ఉంటారే తప్ప శత్రువులు ఉండరని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ఉప రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు పూర్తి చేసుకుని సొంత ఊరు వెళుతూ ఆదివారం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో ఆయన అభిమానులు బీజేపీ నేతలు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఆయనపై పుష్పవర్షం కురిపించారు. అభిమానుల అభిమానానికి పరవశించిపోయిన వెంకయ్యనాయుడు వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విమానాశ్రయం పోర్టికోలో విలేకరులతో మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సంతృప్తికరంగా నిర్వర్తించామన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణ అంకితభావంతో పని చేస్తే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుందన్నారు. తన 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు హుందాతనంగా, క్రమశిక్షణతో క్రమశిక్షణతో ప్రవర్తించి ప్రజా సమస్యల పట్లస్పందిస్తూ అర్థవంతమైన చర్చలు జరిపినప్పుడు ప్రజాస్వామ్యం మరింత గొప్పగా ఉంటుందన్నారు. ప్రభుత్వం తప్పు చేసేప్పుడు ప్రశ్నించవచ్చని, నిరసన తెలియ చేయవచ్చని అయితే అవి ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు తమ పార్టీ కార్యకరర్తలు క్రమశిక్షణతో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. రాజకీయాల్లో నిజాయితీగా ఉండడం కోసం అందరూ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండాలన్నారు. రాజకీయాల్లో రుజువర్తన, నైతిక ప్రవర్తన కట్టుబడి ఉండాలన్నారు. ఈ బాధ్యతలు పూర్తిగా రాజకీయ పార్టీలపై ఉందన్నారు. రాజకీయాల్లో విలువలు తగ్గకుండా నిజాయితీగా వ్యవహరించాలన్నారు. దీని వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందన్నారు. ప్రపంచంలో అతి పెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశం భారతదేశం అన్నారు. నియామ నిబద్ధతలకు కట్టుబడి ఉండాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నానన్నారు. గెలిచిన ప్రజాప్రతినిధులు హుందాగా ఉండాలని ఓడినవారు ఓర్పుతో ఉండాలన్నారు. ప్రజాప్రతినిధులు గెలిచిన ఓడిన వారు శత్రువులు కారని ప్రజాస్వామ్యంలో వారంతా ప్రత్యర్థులుగా అభివర్ణించారు. అనంతరం ఆయన భారీ కాన్వాయ్‌తో నెల్లూరు బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికిన వారిలో బీజేపీ రాష్ట్ర మంత్రి కాకని గోవర్ధన్‌రెడ్డి, కోస్తా జిల్లాల ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు బీడీ బాలాజీ, పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రీ జయంతి

**సచివాలయం. అక్టోబర్ 2. ప్రభాతవార్త:**మహాత్మాగాంధి, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహాత్మాగాంధి, మాజి ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రీ చి త్రపటాలకు పూలమాలలు వేసి పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ అహింసే ఆయుధంగా బ్రిటీష్ ప్రభుత్వాన్ని గడగడలాడించి, దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన మహానీయులు మహాత్మాగాంధి అన్నారు. జైజవాన్, జైకిసాన్ అనే నినాదంతో దేశ అభివృద్ధిలో లాల్ బహుదూర్ శాస్త్రీ ప్రముఖపాత్ర వహించారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని తీసుకువచ్చే దిశగా గ్రామసచివాలయాలు ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజలకు చేరువ చేసిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మహానీయులు సూచించిన బాటలో నడుస్తూ, భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం సీఎం జగన్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మాజి మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని తీసుకువచ్చిన నాయకుడు సీఎం జగన్ అన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణామూర్తి మాట్లాడుతూ అహింసను ఆయుధంగా చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవచ్చునని నిరూపించిన మహానీయుడు మహాత్మాగాంధి అన్నారు. దేశ రాజకీయాలలో నిబద్ధతతో పని చేసిన వ్యక్తి లాల్ బహుదూర్ శాస్త్రీ అన్నారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధి ఆశయబాటలో అందరూ పయనించాలన్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధి అహింసతో దేశ స్వాతం త్ర్యాన్ని సముపార్జించారన్నారు. దేశానికి ప్రధానమం త్రిగా మంచి పరిపాలన అందించిన నిబద్దత గల నేత లాల్ బహుదూర్‌శా స్త్రీ అన్నారు. ఈ కార క్రమంలో ఎమె ల్సీ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీత, ఎమ్మెల్యే మద్దాళి గిరి, వ్యవసాయ మిషన్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, నవరత్నాల ప్రోగ్రామ్ వైస్ ఛైర్మన్ నారాయణమూర్తిలతో పాటు పలువురు పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

3-10Pg4 :Layout 1 10/3/22 12:14 AM Page 1



వార్త


నిలకడ లేని మనసున్నవారు ధర్మమార్గాన్ని అనుసరించలేరు.

–రోజర్

# జాప్యానికి ఉక్రెయిన్ మూల్యం!

ప్రపంచదేశాధినేతల్లో సామ్రాజ్యవాదం, విస్తరణ కాంక్ష మరింతగా పెరుగుతోంది. నిన్నమొన్నటివరకూ చైనాను మాత్రమే ఈ కోణం నుంచి చూసాం. సరిహద్దుల్లో కొద్దికొద్దిగా ముందుకువస్తూ ఆప్రాంతాలను చివరకు తమవిగా ప్రకటించుకుంటూ చైనా అక్కడే తిష్టవేసి శాశ్వత స్థావరాలను నిర్మించుకుంటున్న సంగతి తెలిసిందే. ఇపుడు అదే కోవలోకి తన చిరకాల మిత్రదేశం రష్యా చేరుతోంది. ఒకప్పుడు యుఎస్ఎస్ఆర్‌గా వెలుగొందిన సోవియట్ రష్యాను మళ్లీ పాతపద్ధతిలోనే పునర్నిర్మించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ శ్రీకారం చుట్టినట్లు కనిపిస్తోంది. 2014లోనే ఇందుకు సంబంధించి క్రిమియాపై దాడిచేసి ఆ ప్రాంతాన్ని సోవియట్ భూభాగంగా ప్రకటించిన రష్యా ఈ ప్రాంతానికి నేరుగా వెళ్లేమార్గం కూడా ఏర్పాటు చేసుకున్నారు. అందుకు అనుగుణంగానే గడచిన ఏడునెలలుగా చిన్న దేశం అయిన ఉక్రెయిన్‌పై నిర్వహిస్తున్న దండయాత్రలో తన పరిధిలోకి వచ్చిన నాలుగు కీలక నగరాలను సోవియట్ భూభాగంలో చేరినట్లు ప్రకటించారు. అంతేకాకుండా ఎవరు ఈ భూభాగంపై దాడులు చేసినా రష్యా భూభాగంపైనే దండయాత్ర చేసినట్లు పరిగణిస్తామని, ప్రతిగా కఠిన ప్రతిఘటన ఉంటుందని కూడా హెచ్చరించడం చూస్తే పుతిన్‌లో కూడా సామ్రాజ్యవిస్తరణ కాంక్ష రగులుతోంది. పాత రష్యా కూటమి దేశాలను మళ్లీ చేర్చుకుని అమెరికాకు ధీటుగా అత్యంతశక్తివంతమైన ప్రపంచదేశంగా తీర్చిదిద్దుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు ఉక్రెయిన్‌నుంచే ఆయన శ్రీకారం చుట్టినా నాటో సైనిక కూటమి నుంచి అందుతున్న అప్రతిహత సహకారంతో ఉక్రెయిన్ అలుపెరగని పోరాటం చేస్తోంది. నాటోలో తమకు ఇప్పటికైనా నేరుగా సభ్యత్వం ఇవ్వాలని అప్పుడే రష్యా చర్యలను కట్టడి చేయగలుగుతామని ఉక్రెయిన్ దేశ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలన్‌స్కీ మరోసారి నాటో కూటమికి ప్రతిపాదనలు చేసారు. జాప్యం జరిగేకొద్దీ ఉక్రెయిన్ భారీ మూల్యం చెల్లించే స్థితికి చేరుతుందని, అయినా ప్రాణాలకు సైతం తెగించి పోరాడి తమ భూభాగాన్ని రక్షించుకుంటామని ఆయన ప్రకటించారు. ఇవేమీ పట్టించుకోని పుతిన్‌మాత్రం నాలుగు ప్రధాన నగరాలు డోనెట్స్క్, లుహాన్స్క్, ఝపోరిఝియా, ఖెర్సన్ ప్రాంతాలను తమ దేశంలో విలీనం చేసుకున్నారు. యూరోపియన్ కూటమిలోని 27 దేశాలు ఈ ఏకపక్ష దండయాత్రను నిష్కర్షగా ఖండించాయి. ఏడు దేశాల కూటమి జి7లోని బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, అమెరికా దేశాలు, యూరోపియన్ కూటమి ఉన్నతస్థాయి ప్రతినిధి కూడా ఈ దండయాత్రను, స్వాధీనాన్ని నిర్ద్వందంగా ఖండించాయి. అయినా కూడా పుతిన్ వెనక్కి తగ్గలేదు. తన ఏకపక్ష నిర్ణయంతోనే ఈ ప్రాంతాలపై సైనిక చర్యకు దిగితే రష్యా రక్షణ చర్యలు చేపడుతుందని స్పష్టంచేయడం చూస్తే ఉక్రెయిన్ మొత్తాన్ని ఆయన బలవంతంగా అదుపులోకి తెచ్చుకునే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇప్పటికైనా ఉక్రెయిన్ యుద్ధం మాని తమతో సంప్రదింపులకు రావాలని, లేనిపక్షంలో భారీ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరికలు కూడా చేసారు. ఈ ఏకపక్ష నిర్ణయాలకు ప్రతిగా యూరోపియన్ కూటమి రష్యా నుంచి ఎగుమతులపై ఆంక్షలు ప్రకటించింది. ఏడు వందల కోట్ల డాలర్ల విలువైన ఎగుమతులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతోపాటు రష్యా చమురుపై ధరలపరిమితులు విధించింది. ఇప్పటికే అమెరికా రష్యాపై అనేక ఆంక్షలు ప్రకటించింది. రష్యా నుంచి ఆయుధ కొనుగోళ్లు చేయవద్దని కూడా ఇతర ప్రపంచదేశాలకు పిలుపునిచ్చింది. అసలు పుతిన్ ముందున్న లక్ష్యం ఏమిటి? ఉక్రెయిన్‌ను స్వాధీనం చేసుకోవడం ద్వారా ప్రపంచదేశాలకు ఇచ్చే సంకేతాలేమిటి? ఉక్రెయిన్‌ను పూర్తిగా వశపరుచుకునే ప్రక్రియను నాటో కూటమి ప్రతిఘటిస్తుందా? నాటో విస్తరణ లక్ష్యం ఎంత వరకూ వచ్చింది. నాటో సభ్యత్వం ఉక్రెయిన్‌కు ఇవ్వడంలో నాటో ఎందుకు తాత్సారం చేస్తోంది? ఇవన్నీ జవాబులేని ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. ఇపుడు నాటో చేస్తున్న జాప్యానికి ఉక్రెయిన్ మూల్యం చెల్లించుకుంటోంది. నాటో దేశాల్లో సభ్యత్వం ఇవ్వకూడదన్న ఆంక్షలతోనే పుతిన్ ఉక్రెయిన్‌పై దండయాత్రకు పూనుకున్నారు. ఇప్పటికి రెండుసార్లు దరఖాస్తు చేసుకున్నా ఉక్రెయిన్ నాటోలో చేరలేకపోయింది. పరోక్షంగా మద్దతును మాత్రమే పొందగలుగుతోంది. ఇప్పటికే యుద్ధం కారణంగా 2 లక్షల కోట్ల డాలర్లవరకూ ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ నష్టపోయిందని నిపుణులు తేల్చారు. ఉక్రెయిన్‌పై మరింత ప్రతీకార చర్యలకోసం రష్యా మిలిటరీ ప్రత్యేక టార్చర్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసాయి. వివిధ పద్ధతుల్లో యుద్ధనేరస్తులను భౌతికంగా నిర్వీర్యంచేసే ప్రక్రియను చేపట్టి ఆదేశ ప్రజలను మరింత భయపెట్టే చర్యలకు పాల్పడుతోంది. ఈ సంఘటనల నేపథ్యంలోనే ఇపుడు రష్యా భూభాగంలోకి చేరిన క్రిమియాకు నేరుగా వెళ్లేందుకు వీలుగా అక్కడ సరిహద్దుల్లో ఉన్న ప్రధాన నాలుగు నగరాలను తమ భూభాగంలో కలిపేసుకుంది. ఈ ప్రాంతాలు మళ్లీ ఉక్రెయిన్ అదుపులోకి రావాలంటే ఉక్రెయిన్ తన యుద్ధతంత్రాన్ని మరింత విస్తరించక తప్పదు. తద్వారా ఇప్పటికే స్మశానంగా మారిన ఆ దేశంలో మరింతగా రక్తపుటేరులు ప్రవహించక తప్పదు. ప్రపంచ శాంతి, సామరస్య వాతావరణం పెంపొందించాలని పాటుపడే అగ్రరాజ్యాలు తమ రక్షణరంగ వాణిజ్యాన్ని పక్కనపెట్టి ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను ప్రత్యక్షంగా ఎదుర్కొంటే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభించదని చెప్పవచ్చు. ఈలోపు రష్యా మరిన్ని ప్రాంతాలను తమలో కలిపేసుకున్నా ఆశ్చర్యపోనవసరంలేదు.

పదుగురు తలవంచే చోట మనమూ తలవంచటం వినయ లక్షణం.



పుల్లర్

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలాకష్టమైన పని.



సిసిరో

# ప్రజావాక్కు



## గో సంరక్షణ చట్టం తీసుకురావాలి

**గో సంరక్షణ** కోసం రాష్ట్ర ప్రభుత్వం గుడికో గోమాత కార్యక్రమాన్ని ప్రారంభించడం ముదావహం. రాష్ట్రంలోని మఠాలు, వంశపారపర్యపర్యవేక్షణ ఆలయాలు, లేదా పాఠశాలలకుతితిది, రాష్ట్రప్రభుత్వం సంయుక్తంగా సదరు కార్యక్రమం ద్వారా దేశవాళీ ఆవుదూడలను ఉచితంగా అందించే సదరు బృహత్తర కార్యక్రమం గోవులసంతతి అభివృద్ధికి నిస్సందేహంగా తోడ్పడుతుంది. హైందవ ధర్మంలో ఆవుకు తల్లిస్థానం ఇచ్చారు. గోసంతతి సుభిక్షంగా ఉన్నప్రాంతాలలో అష్టఐశ్వర్యాలు అభివృద్ధిచెంది ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలంలో గోసంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ముసలి, అనారోగ్యంతో ఉన్న ఆవులకు ప్రత్యేక వైద్యసదుపాయం అందించాలి. కళేబరాలకు గోవులను తరలించడాన్ని నిషేధిస్తూ గోసంరక్షణ చట్టం తీసుకురావాలి.

**-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం**

## ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కాదా?

**ఆంధ్రప్రదేశ్‌లో** ఉద్యోగులను, ఉపాధ్యాయులను జైళ్లలో పెడుతున్నారంటూ తెలంగాణా రాష్ట్రమంత్రి హరీష్‌రావు వ్యాఖ్యానించగా, అలాంటిదేమి లేదని మన విద్యాశాఖమంత్రి సెలవిచ్చారు. అయితే గతంలోకూడా తెలంగాణ మంత్రులు ఆంధ్రాలో కరెంటు లేదని, రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంది. రాజధానే లేదంటూ పలు వ్యంగ్య వ్యాఖ్యానాలు చేశారు. వాటిలో నిజం లేకపోలేదు. ఇలాఎవరైనా సామాన్యులు సోషల్ మీడియాలో పోస్టులుపెడితే వారిపై పోలీసు కేసులు పెట్టి చిత్రహింసలకు గురి చేయడం చూస్తున్నాం. మరి అవే చట్టాలు పక్క రాష్ట్రాల మంత్రులు చేస్తే వర్తించవా? ఇదెక్కడి ద్వంద్వ నీతి?

**-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా**

## కాంగ్రెస్ అవినీతి ఎక్కడ!

**కాంగ్రెస్ పార్టీ** నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అధికారాన్ని అడ్డుపెట్టుకుని కోట్లరూపాయలు సంపాదించుకున్నారనిబిజెపినాయకులు అదేపనిగా విమర్శిస్తుంటారు. ప్రజల మనసులలో ఈ మాటలు నాటుకుపోయేలా చేస్తుంటారు. అధికారం కోసంప్రజలను మాయచేస్తుంటారు. ఇన్ని చేస్తున్నవారు కాంగ్రెస్ హయాంలో అవినీతికి పాల్పడినది ఎంత మంది? వారుఎవరు? ఎమ్పిలా, ఎమ్మెల్యేలా, మంత్రులా, అనేది తెలుసుకోలేకపోతున్నారు. అవినీతిఎక్కడ జరిగింది? ఎలా జరిగింది? ఎప్పుడు జరిగింది అనేదికూడా తెలుసుకోలేకపోతున్నారు. కాంగ్రెస్‌పట్ల ప్రజలలోఉన్న అనుమానాలను తీర్చలేకపోతున్నారు.

**-బి.పెంటయ్య, హైదరాబాద్**

## మహిళా వాక్కుల్ని గౌరవించే సుప్రీం తీర్పు

**వైవాహిక** స్థితితో సంబంధంలేకుండా మహిళ చట్టబద్ధంగా అబార్షన్‌పై నిర్ణయం తీసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుఅభినందనీయం. ఇంతవరకూ 20నుంచి 24 వారాల గర్భాన్ని విచ్ఛిత్తి చేసుకునే హక్కు అవివాహితులకు లేదు. ఒక్క వివాహితులకు, ఆరోగ్యపరమైన అవసరాలు ఉన్నవారికే పరిమితమైన హక్కు అని అందరికీ కల్పించడం ద్వారా మహిళకున్న నిర్ణయాధికారాన్ని సుప్రీంసమర్థించింది. చట్టపరమైన అడ్డంకుల్ని తొలగించింది. తద్వారా తన శరీరంపై, గర్భధారణ పట్ల తన స్వీయాధికారంపైమహిళ నిర్ణయం తీసుకోవచ్చు. దేశంలో జరిగే అబార్షన్లలో సగభాగందొంగచాటుగా, సరైన వైద్యనిపుణుల పర్యవేక్షణ లేకుండా జరుగుతున్నాయి. చట్టం ఒప్పుకోని సమయం లోవక్రమార్గంలో జరుగుతున్న వీటివల్ల తల్లిప్రాణాలకు ముప్పు ఎక్కువ కావడమే కాకుండా అవమానభారం, ఆర్థికభారం వారిపై పడుతుంది. ఇప్పుడీ తీర్పు ద్వారా అలాంటి సంఘటనలు కూడా తగ్గుతాయి. గర్భవిచ్ఛిత్తికై నిర్ణయించుకున్న వంచితులైన మైనర్ బాలికల పేర్లు, అవివాహితల పేర్లు బహిరంగపరిచే అవసరం వైద్యులకు లేనందున వారి వివరాలు గోప్యంగా ఉండివారి హక్కు పరిరక్షించబడుతుంది.

**-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం**

## ఒక్కసారి ఆలోచించండి

**తమ కోరికలు** తీర్చినందుకు దేవుడికి మొక్కలు పేరిట ధనాన్ని హుండీలో వేస్తున్న వారు, అలా చేస్తే నిజంగా దేవుడు సంతోషిస్తాడా అని ఒక్కసారి ఆలోచించాలి. ఆ డబ్బులతో పేదవారికి అన్నంపెట్టి వారి కడుపు నింపితే అప్పుడు నిజంగా దేవుడు సంతోషిస్తాడు అని తెలుసుకోవాలి. అంతేకాదు దేవుడికి ఏ కానుకలు అవసరం లేదని ఆ ధనంతో ఏ జీవి ఆకలి తీర్చినా ఆ భగవంతుడు మిక్కిలి ఆనందించి వారిపై తన చల్లనిచూపు ప్రసరింపచేస్తాడు అని గ్రహించగలగాలి.

**-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్**

## వైఫల్యాల బాటలో సంక్షేమ పథకాలు

**పేదలకు** లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాలు అనేకం వైఫల్యాల బాటలో ఉన్నాయి. ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు ఒకవ్యక్తికి నెలకుఆరుకిలోల చొప్పున దొడ్డు బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నారు. రకరకాల కారణాలతో వీటిని నల్ల బజారులో కిలోకు పదినుండి ఇరవై రూపాయల వరకు విక్రయిస్తూ వారికినచ్చిన ఖరీదైన బియ్యంకొనుగోలు చేసి వినియోగించుకుంటున్నారు. అలాంటి పక్షంలో ప్రభుత్వం ఉచిత బియ్యం సరఫరా చేసి ప్రయోజనం ఏమిటి?

**-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా**

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆహార భద్రతకు భరోసా ఏది?

***ఆహార ధాన్యాల ఉత్పత్తి చేసే వ్యవసాయరంగానికి తక్కువ నిధులు మంజూరు చేస్తూ, కమర్షియల్ లాభసాటి వ్యాపారానికి ఎక్కువనిధులు మంజూరు ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయాలి. ఆహార భద్రతా చట్టం అందరికీ ఆహారం అందించడమేకాదు. అన్ని విష యాల్లో భాగస్వామ్యం అని గ్రహించాలి. ముఖ్యంగా భవిష్యత్‌లో భారత్‌లో ఆహార కొరత నివారించడానికి ప్రజలందరూ, ప్రభుత్వా లు పటిష్ట ప్రణాళికలు రూపొందించుకుని యుద్ధప్రాతిపదికన కదలాలి. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని అభివృద్ధిపరచడానికి బడ్జెట్లో నిధులు మంజూరు చేయాలి. రైతు లకు అండగా నిలవాలి. రైతులే దేశానికి విధాతలు అని తెలియ చేయాలి. భారతదేశాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దాలి.***

**ఐ.పి.రావు**

కరోనాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలవటంతోపాటు ఆహార ద్రవ్యోల్బణాన్ని కూడా సృష్టించింది. దీనికితోడు ప్రస్తుతం కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం పుండుమీద కారం చల్లినట్లు వ్యవసాయరంగాన్ని అతలాకుతలం చేసింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి, మార్కెట్, సరఫరా గొలుసును గందరగోళంతో ముంచెత్తింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆహార సమస్యలు పెరుగుతున్నాయి. అందరికీ ఆహారం అందని ద్రాక్షవలే ఉండబోతోంది. మానవుని మనుగడనే ప్రశ్నార్థకం చేయనుంది. చాలా అప్రమత్తంగా ఉంటూ, చాకచక్యంగా ఈ సమస్యల నుండి ఈ సమాజం బయటపడాలి. భవిష్యత్తు తరాలకు ఆహార నిల్వలు సమకూర్చాలి ఇదే ప్రపంచదేశాలకు, దేశాధినేతల భుజస్కంధాలపై ఉన్న తక్షణ కర్తవ్యం. ప్రస్తుతం 93శాతం పేద మధ్యతరగతి దేశాలు, 89 శాతం మధ్య ఉన్నతివర్గ దేశాలు ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారని పలు నివేదికలు చెబుతున్నాయి. ఈ 2022 ఏప్రిల్-జూన్ నెలల మధ్యకాలంలో ఐదు శాతం ఆహార ద్రవ్యోల్బణం చవిచూసాం. 2022 ఆగస్టు ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం సుమారు 23 దేశాలు ఆహార ధాన్యాల ఎగుమతులపై నిషేధం విధించారు. మరో ఏడు దేశాలవారు ఆహార ధాన్యాల ఎగుమతులపై ఆంక్షలు, నిబంధనలు విధించారు. వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం (డబ్ల్యూ.ఎఫ్.పి) నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 345 మిలియన్ల జనాభా 82 దేశాల్లో ఆహార లేమితో బాధపడుతున్నారు అని తెలిపారు. ఇది మరింత ముదిరి ఈ సంవత్సరం సెప్టెంబర్ నాటికి మరో 20 దేశాలు మరింతగా ఆహార సంక్షోభంలోకి నెట్టవేయబడతాయి అని తెలిపారు. నగరీకరణ పట్టణీకరణ పేరులో గ్రామాల్లో ప్రజలు అందరూ పట్టణాలకు వలస వెళ్లడం, వాతావరణ మార్పులు, వ్యవసాయరంగాన్ని సంక్షోభంలో పడేశాయి. అభివృద్ధి చెందుతున్న, అధిక జనాభా కలిగిన మనలాంటి దేశానికి ఈ ఆహార భద్రత విషయంలో భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే 'ఫుడ్ అండ్ అగ్రికల్చర్' సంస్థ నివేదిక ప్రకారం భారతదేశంలో సుమారు 189 మిలియన్ల జనాభా పోషకాహారం లోపంతో బాధపడుతున్నారు అని తెలిపింది. ఇదే అభిప్రాయాన్ని ఇటీవల మన నేషనల్‌కుటుంబ ఆరోగ్య సర్వే కూడా పలు విషయాలు బహిర్గతం చేసింది. ప్రపంచంలోనే అతి ఎక్కువ మంది మనదేశంలోనే పోషకాహారం లోపంతో బాధపడుతున్నారు అని తెలిపింది. ఉత్పత్తి సరఫరా ప్రకారం నేటికీ మనదేశం వ్యవసాయరంగంలో అగ్రస్థానంలో ఉంది. అయినా 60 శాతం వంటనూనెలు, 35 శాతం పప్పుదినుసులు దిగుమతి చేసుకుంటున్నాం. ఇదే విచిత్రం. మిగులు ఉత్పత్తి లేకుండా దేశం అభివృద్ధి సాధించలేదు. ఆహార భద్రతకు భరోసా ఇవ్వలేదు అని పాలకులు గ్రహించాలి. అనగా ఎగుమతులు పెరిగి దిగుమతులు తగ్గాలి. భారత్‌లో సేద్యం చేయడం ఖరీదుగా మారింది. సన్నచిన్నకారు రైతులు ఆర్థికంగా చితికిపోవడం, పెట్టుబడులు పెరిగిపోవడం, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ఉప



యోగించలేకపోవడం, భూసారం తగ్గటం వలన వ్యవసాయం భారంగా మారింది. పంట దిగుబడి తక్కువగా ఉండుట గమనార్హం. 1991-2011 మధ్యకాలంలో సుమారు 14 మిలియన్ల మంది వ్యవసాయరంగాన్ని విడిచిపెట్టడం జరిగింది. కొందరు తమ భూములను కౌలు రైతులకు ఇవ్వడం జరిగింది. దీనికి కారణం ఆర్థిక ఇబ్బందులు, వలస కార్మికుల సమస్యలు. భవిష్యత్తులో ఆహార ధాన్యాల కొరత మనదేశానికి పెను సవాలుగా పరిణమిస్తున్నాయి. రాబోయే కాలంలో ఇండియా జనాభా 150 కోట్లు, 200 కోట్లు పెరిగే పరిస్థితుల్లో అందరికీ మూడు పూటలా ఆహార ధాన్యాలు సమకూర్చడం నిజంగా పెద్ద సవాల్. ఇకనుంచైనా ప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడానికి పలు నిర్ణయాలు తీసుకోవాలి. కొవిడ్ నియంత్రణకు ఎంత శ్రమపడ్డారో అంతకంటే ఎక్కువగా ఆహార భద్రత అందరికీ కల్పించుటలో ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. అప్పుడే భారత్ 'అన్నపూర్ణ' అనే పేరు సార్థకం చేసుకుంటుంది. అమెరికా తరువాత ఇండియాకు 1.56 మిలియన్ల స్క్వేర్ కిలోమీటర్ల సాగు విస్తీర్ణం ఉంది. అయితే వసతులు కొరత వెంటాడుతూనే ఉంది. ముందుగా కనీస మద్దతు ధర ఇవ్వడం ద్వారానే వ్యవసాయం పరిపూర్ణ అభివృద్ధి సాధించదు అని గ్రహించాలి. నేటికీ 70 శాతం జనాభా వ్యవసాయరంగంలో ఉపాధి పొందేవారు ఉండగా వీరిలో 82 శాతం మంది సన్నచిన్నకారు రైతులు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలి. ఆర్థిక సహకారం రైతులకు ఇవ్వాలి. సబ్సిడీలు రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వడం సమంజసం. నకిలీల బెడదలు తొలగించాలి. విత్తనాలు, ఎరువులు, విద్యుత్, వ్యవసాయ పనిముట్లు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవాలి. సకాలంలో అందరికీ అందివ్వాలి. పంటమార్పిడి విధానం ప్రోత్సహించాలి. భూసార పరీక్షలు నిర్వహించాలి. ఖరీఫ్‌తో సమానంగా రబీలోనూ సమానంగా పంటలు పండించే విధంగా లక్ష్యం నిర్దేశించాలి. రబీ కాలంలో నాలుగోవంతు భూమినే సాగు చేయుట గమనార్హం. వ్యవసాయంపైపెట్టే ఖర్చులు కూడా 2010-11లో 11 శాతం ఉండగా 2019-20 నాటికి 9.5శాతం తగ్గింది. ఇదే అమెరికాలో అయితే 33శాతం, ఇటలీలో 43శాతం ఉంది. ఆదాయం పెరుగుదలకు, అప్పులు ఇవ్వడానికి ప్రభుత్వాలు ముందుకు వస్తున్నాయి. కానీ ప్రొడక్షన్ విషయంలో డబ్బులు ఖర్చు చేయడం లేదు. అదే మత్స్యరంగం అభివృద్ధికి 73 శాతం, యానిమల్ అజబెండరికి 26 శాతం ఎక్కువగా నిధులు మంజూరు చేశారు. అనగా ఆహార ధాన్యాల ఉత్పత్తి చేసే వ్యవసాయరంగానికి తక్కువ నిధులు మంజూరు చేస్తూ, కమర్షియల్ లాభసాటి వ్యాపారానికి ఎక్కువనిధులు మంజూరు ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయాలి. ఆహార భద్రతా చట్టం అందరికీ ఆహారం అందించడమేకాదు. అన్ని విషయాల్లో భాగస్వామ్యం అని గ్రహించాలి. ముఖ్యంగా భవిష్యత్‌లో భారత్‌లో ఆహార కొరత నివారించడానికి ప్రజలందరూ, ప్రభుత్వాలు పటిష్ట ప్రణాళికలు రూపొందించుకుని యుద్ధప్రాతిపదికన కదలాలి. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని అభివృద్ధిపరచడానికి బడ్జెట్లో నిధులు మంజూరు చేయాలి. రైతులకు అండగా నిలవాలి. రైతులే దేశానికి విధాతలు అని తెలియచేయాలి. భారతదేశాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దాలి. ●

# పొంచి ఉన్న ఆర్థిక మాంద్యం

**మేకిరి దామోదర్**

భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో ఉండేది. కానీ నేడు ద్రవ్యోల్బణం పెరిగి రూపాయి మారక విలువ డాలర్‌తో పోల్చితే గణనీయంగా పతనమవుతుంది. సుమారుమూడు దశాబ్దాల కాలం నాడు ఒక డాలర్ రూ. 21 పలికేది. 2014 ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టిన నాటికి అది కాస్త 63 రూపాయలకు చేరింది. నేడు ఒక్కో డాలర్ 81 రూపాయల స్థాయి తాకుతుండడం గగ్గోలు పుట్టిస్తుంది. ఇలా రూపాయి విలువ ఇదివరకు ఎప్పుడూ లేని స్థాయికి క్షీణించింది. దీనితో దేశీయంగా స్టాక్ మార్కెట్లో భారీ పతనం, ఎఫ్ఐఐలు తరలిపోవడం, విదేశీ మారకం విలువల్లో తగ్గుదల, వాణిజ్యలోటు పెరుగుదల మొదలగు పరిణామాలు రూపాయి విలువను పతనానికి దారితీస్తున్నాయి. ఇది రూపాయి చరిత్రలోనే ఆల్‌టైం కనిష్టం కావడం గమనార్హం. ఇలానే పాలకులు ఉదాసీనంగా వ్యవహరిస్తే మహామాంద్యానికి చేరువ అవుతున్నామా అనిపిస్తుంది. భారత ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలతో మందగమనం ప్రారంభమైంది. పెద్ద నోట్ల రద్దు, జిఎస్టీ అమలు వంటి చర్యలు ఆర్థికరంగం జోరుకు కళ్లెం వేశాయి. అదే సమయంలో కరోనా విజృంభించి దేశ ఆర్థికాన్ని పాతాళానికి నెట్టింది. ఆ తర్వాత రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మరింత కుంగదీసింది. దీనితో ధరలు పెరిగి సామాన్యుని జీవనం పెనుభారంగా మారింది. కారణంగా అధిక ద్రవ్యోల్బణంతో ఏం కొందామన్నా, ఏం తిందామా అన్న భరించలేని భారమైంది. అన్ని రకాల వస్తువులు, సేవలు, ధరలు పెరిగి చుక్కలు నడుతున్నాయి. దీనితోపాటు తినుబండారాలు, కూరగాయలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగినాయి. అంతేకాదు మూడేళ్లలో స్టీల్, సిమెంట్, ఇసుక ధరలు 50 శాతం పెరిగినాయి. స్కూల్, కాలేజీల ఫీజులు, పాలు, పండ్లు, పప్పు, ఉప్పు బియ్యం నూనెలు కూరగాయలు నిత్యవసరాల అన్నింటి ధరలు ఆకాశానంటుతున్నాయి. ధరల నియంత్రణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేయడంతో ప్రజల బతుకులు గాలిలో దీపంగా మారింది. మరోవైపు స్టాక్ మార్కెట్లో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. ధరల భారంతో పేద, మధ్య తరగతి వారి కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పేద, గొప్ప వ్యత్యాసం లేకుండా అందరి ఆకలి తీర్చేది అన్నం. కానీ నేడు ఆ బియ్యం ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. గత



రెండునెలల కింద క్వింటాల్ ధర 4200గా బియ్యం ధర రూ. 5200వరకు చేరింది. ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని బియ్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి మార్కెట్‌ను శాసిస్తున్నారు. నూనెల ధరలు మార్చిలో లీటరు ధర 133 దాకా ఉండేది. మే నెల వచ్చేసరికి వాటికి రూ. 195 నుండి 200వందలవరకు చేరింది. నేడు కొంత తగ్గినప్పటికీ ఇంకా తగ్గాల్సి ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ 2014లో సిలిండర్‌ధర రూ.399 ఉండేది. ప్రస్తుతం అది 1130 చేరింది. గ్యాస్ సిలిండర్ ధర కొన్నాళ్లుగా అసాధారణ స్థాయిలో పెరుగుతూ వస్తుంది. ఇది చాలదన్నట్లు కేంద్ర ప్రభుత్వం 'మూల్గే నక్కపై తాటిపండు'లా గ్యాస్ రాయితీని వెనక్కి తీసుకుంది. నామమాత్రంగా రూ.40 రూపాయలు మాత్రమే రాయితీ ఇస్తుంది. రాష్ట్రంలో కరెంటు ఛార్జీలు కూడా పెరిగాయి. ఇంతకుముందు 50 యూనిట్లలోపు కరెంటు వాడి 87రూపాయల వరకు చెల్లించేవారు. ఇప్పుడు 150 రూపాయల వరకు కట్టాల్సివస్తుంది. స్కూల్ ఫీజులు 50 శాతం వరకు పెంచారు. ప్రైవేట్‌పాఠశాలలు, కళాశాలలో కరోనా కాలంలో కుదేలై వారు ఫీజులను గణనీయంగా పెంచారు. ఈ కట్టలేని వారు ప్రభుత్వపాఠశాలలో వాళ్ల పిల్లలను చేర్పిస్తున్నారు. దీనికితోడు పుస్తకాలు, ఆటో, బస్సు ఛార్జీలు కూడా గణనీయంగా పెరిగినాయి. అలాగే నిర్మాణ భారం కూడా పెరిగిపోయింది. మూడు ఏళ్ల కిందట ప్రతి చదరపు అడుగుకు రూపాయలు వెయ్యి ఉండగా, అది ఇప్పుడు 1600 రూపాయలకు చేరింది. అలాగే స్టీల్, సిమెంట్, ఇసుక ధరలు 50 శాతం పెరగడంతో ఆ మేరకు పెంచక తప్పలేదని నిర్మాణదారులు అంటున్నారు. రిజిస్ట్రేషన్ విలువ కూడా ప్రభుత్వాలు గణనీయంగా పెంచాయి. కొత్త ఇల్లు కట్టలేరు, ఇంటి జాగలు కొనలేరు. ఇంటి అద్దె రేట్లు కూడా పెరిగినాయి. వీటికితోడు సర్కారి దోపిడీ అంతే లేదు. టాక్సీలు, సెస్సులు, సర్చార్జీల రూపంలో అన్నింటిపై వసూలు చేస్తున్నారు. మద్యం ధరలు పెంచారు. ట్రాఫిక్ నిబంధన పేరుతో బాదుడు శృతిమించుతుంది. ఇలాధరల విజృంభణతో బతుకుబండి అమాంతం తలకిందులై సాధారణ జనం అల్లాడిపోతున్నారు. ధరల స్థిరత్వంపై ఆర్‌బిఐ ద్రవ్యక్రమశిక్షణపై ప్రభుత్వం దృష్టికేంద్రీకరించాలి. రూపాయి బలపడాలంటే వస్తు ఉత్పత్తి, సేవలరంగాల్లో మనదేశం అంతర్జాతీయస్థాయి అందుకోవాలి. విదేశీ చెల్లింపులకు సంబంధించి మిగులు స్థాయిలోనే దిగుమతులు జాబితాను కనిష్టస్థాయికి కుదించాలి. ఈ ద్రవ్యోల్బణాన్ని, నిరుద్యోగాన్ని, ఉపాధి లేమిని సాధ్యమైనంత మేరకు నియంత్రించాలి. రూపాయి క్షీణతతో పెరిగే రుణభారం మనదేశానికి ఎంతమాత్రం ఆర్థికపరంగా క్షేమంకాదు. రూపాయి విలువబలపడితేనే మన దేశ ఆర్థిక రంగం కోలుకుంటుందనే ఆర్థిక నిపుణల సూచలన మేరకు ప్రతికూలతలు, ప్రతిబంధకాలను అధిగమిస్తూ ప్రభుత్వం వెంటనే శాస్త్రీయ, ప్రణాళిక బద్ధ కార్యాచరణతో నిపుణులు సూచన మేరకు దిద్దుబాటు చర్యలకు పూనుకోవాలి. ●

# నేతల వరాలు ప్రజలకు శాపం కారాదు!

**బి. లలితానంద ప్రసాద్**

ఏ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి అయినా సమిష్టికృషి అవసరం. సాంఘిక చైతన్యం తప్పనిసరి. తద్వారానే సమస్త వనరుల సంపూర్ణ సద్వినియోగం జరిగేది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కొనుగోలుశక్తి, జీవన ప్రమాణాలు పెరిగేది. ఇందుకు మన పొరుగు రాష్ట్రం తమిళనాడు ప్రత్యక్ష సాక్ష్యం అన్నది జగమెరిగినది. అందుకు పూర్తి భిన్నంగా ఉండుటవిభక్తి, అవిభక్త మనరాష్ట్రం ఉండటం సర్వజన విదితం. ఇది మరోసారి తాజాగా నిరూపితమవుతుంది. ఎంతో గట్టిపోటీలో సొంత ప్రభుత్వం ఉన్న కర్ణాటక రాష్ట్రాన్నికాదని, ఎన్నో సదుపాయాలు ఉన్న ఇతర దక్షిణాది రాష్ట్రాలనీకాదని కేంద్రం మన రాష్ట్రానికి 'బల్క్ డ్రగ్ పార్క్' కేటాయించడం హర్షనీయం. అయితే కొందరు రాజకీయ జీవులు, ఆర్థిక జీవులు, సాంకేతిక జీవులు కలగలసి, విడివిడిగా, పరస్పరం మమేకమై పలు రూపాల శంకుల లేవనెత్తడం, అనుమాన బీజాలు నాటడం, సందేహాలు గుప్పించడం వారి సహజ నైజానికి నిలువెత్తు నిదర్శనం. వారు ఎల్లవేళలా మానవతా హృదయంతో అందరి శ్రేయస్సును మనసారా కోరే సాంస్కృత్ జీవులకు అతీతంగా అన్నింటా వక్రంగా, క్రూరంగా ఆలోచిస్తుంటారు. అంతా అలాగే ఉండాలని, ఉంటారని ఆశిస్తారు. పైగా కొంతకాలంగా రకరకాల సంకుచితత్వంలతో నిండిన ఊబిలో కొందరి మేధస్సు కూరుకుపోయి ఏకపక్షంగా కోరిన వారి సేవలో తరిస్తోంది. 'మేక వన్నె పులి' లాగ వీరు ప్రజల పేరుతో స్వీయ రాగద్వేషాల విషాన్ని విరజిమ్ముటకు నిరంతరం ప్రయత్నిస్తుంటారు. వీరి కారణంగా ఆయా ప్రాంతాల ప్రజల సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, దీర్ఘకాల, బహుళ ప్రయోజనాలకు తీవ్రంగా ఎప్పటికీ కోలుకోలేనంతగా విఘాతం కలుగుతుంటుంది. వీరిని ప్రభుత్వం, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండి ఎల్లవేళలా గమనిస్తుండాలి. స్వీయరక్షణతో కార్యాచరణకు పూనుకోవాలి. తమతమ రక్షణ, శాశ్వత ప్రయోజనాలు ప్రస్తుత రాబోవు తరాల కోసం కాపాడుకోవాలి. కేవలం ప్రత్యర్థులనే కారణంతో వారి వాదనను పూర్తిగా కొట్టిపారేయకూడదు. ఎంత పాక్షికమైనా వారి వాదనలో అభిప్రాయాలలో వాస్తవాలు ఉంటే వాటిని తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజా ప్రయోజనాల పరిరక్షణ ఏ ఒక్కరి గుత్తసొత్తుకాదని గ్రహించాలి. వాస్తవాల్ని అంగీకరించాలి. వారు చెప్పే ప్రమాదాలకు నిజంగా అవకాశం ఉంటే వాటి నివారణకు, నిరోధానికి తొలి నుండి సంపూర్ణంగా జాగ్రత్తలు గైకొనాలి. వారు ఎవరుఅన్నది కాదు ముఖ్యం. చెప్పేదానిలో నిజాయతీ వాస్తవం ఎంత అనేది కీలకం. ప్రజల ప్రాణాల కన్నా మించినది ఏదీలేదు. ఉండదు, ఉండకూడదు. దీనికి సంబంధించి అనేక భయాలు కాలుష్యాలకు సంబంధించినవిగా ఉన్నాయి. వాటిని సంబంధితులు తప్పనిసరిగా నివృత్తి చేయాలి. విజ్ఞతతో కూడిన నిర్ణీత కాలప్రణాళిక, కార్యాచరణ, సమీక్ష, నిరంతరం పర్యవేక్షణతో, పారదర్శకతతో మెరుగుదల ఉండాలి. విశ్వస్థాయిలోప్రపంచ అనుభవాన్ని, పరిణామాల్ని, పర్యవసానలను తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. ఎక్కడ ఎలాంటి రాజీలకు సర్దుబాటుకు తావివ్వరాదు. ఈ సందర్భంలో విమర్శకులను అంతా గుర్తు చేసుకోవాల్సింది. గతంలో చెర్నోబిల్ అణుప్రమాదం అనంతరం ఘోరాతిఘోరదారుణాలు అన్నీ తెలిసి ఉండి మన దేశం అమెరికాతో అణు ఒప్పందం ఏర్పర్చుకోవడం జగద్వితం. అలాగే భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో తరతరాలుగా బహురూపాల పీడనకు గురవుతున్న అక్కడి ప్రజల గోడు మన ఉన్నత న్యాయస్థానాల ఉక్కుగోడల ఉపరితలాన్ని స్పృశించలేకపోవడం, దశాబ్దాలుగా గడుస్తున్నా సభ్యసమాజం జనులంతా అప్పటి హృదయవిదారక దారుణాలు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. విలువల బేరీజులకు సామాన్య ప్రజల ప్రాణాల కన్నా మానవతా రహిత సంపన్నుల లాభార్జనలే మిన్నగా రూపుదాల్చడం అత్యంత విచారకరం. రాష్ట్రానికి సంబంధించి ఇటీవల కేంద్రం కేటాయించిన బల్క్‌డ్రగ్ పార్క్ విషయంలో ప్రముఖంగా వెల్లడవుతున్న ఆందోళన కాలుష్యానికి సంబంధించినది. ప్రజల ప్రాణాలను కాటువేయగల కాలుష్య విషయంలో ఎలాంటి రాజీ లేకుండా సమస్త ముందు జాగ్రత్తలు గైకొనాలి. లేకుంటే ఇప్పుడు 'వరం' అనుకుంటున్న ఈ బల్క్‌డ్రగ్ పార్క్ రాబోయే రోజుల్లో శాపం కాగలదు. అలా కాకుండాచూడాల్సిన సంపూర్ణ బాధ్యత ప్రభుత్వానిది. అందులోను సంబంధిత యంత్రాంగంది. ఇక్కడ డ్రగ్ కర్మాగారాల్లో నిర్మాణం నుండి అత్యాధునిక ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అన్ని రకాల కాలుష్యం నివారణకు, లేక వీలైనంతగా తగ్గింపునకు ప్రయత్నించాలి. మిగతా ఫ్యాక్టరీలకు మించి వీటిలో ముడిపదార్థం నుండి తుది పదార్థం వచ్చేలోపు కాలుష్యం కలిగించే విసర్జకాలు అనేకం ఉంటాయి. అవి అవిభాజ్యం. వీటి కారణంగా తయారీ నిలిపివేస్తే ప్రపంచమంతా వాటి తయారీ నిలిచిపోతుందనే కనీసఅవగాహన అవసరం. ఈ అత్యవసరాలు లేకుంటే మానవాళి అస్తిత్వమే ప్రశ్నార్థకం అవుతుంది. కొవిడ్ కాలంలో ప్రపంచ ప్రజానీకం అందరికీ ఈ విషయం బాగా అవగతమైంది. కాలుష్య కారణంగా పరిశ్రమలు అందునా ప్రాణావసర మందులవి వద్దనడం, జీర్ణం కాదని తినరాదనడం, ఉపద్రవాలతో పంటలు పండవని విత్తులు నాటొద్దనడం లాంటిదే. వీటన్నింటి రీత్యా మందుల తయారీలో వీలైనంతగా పలురకాల కాలుష్యాల తగ్గింపు, నిల్వ, విడుదల, వగైరా ప్రక్రియల్లో అన్నివిధాల తటస్థీకరణ జరిపి జనావాసాలకు సుదూరంగా విడుదల చేయాలి. భూగర్భజలాలు ఏమాత్రం కలుషితం కాకుండా చూడాలి. నదులు, సముద్రంలోకి విడుదల చేసే వాటి వలన అక్కడ జలచరాలకు హాని కలగరాదు. పారిశ్రామిక కాలుష్యం నుండి ప్రజల ప్రాణాలను కాపాడటంలో తమ కర్తవ్య నిర్వహణ, విద్యుక్తధర్మం నెరవేర్చడంలో ప్రలోభాలకు అతీతంగా ఉండాలి. అన్నివిధాలా తమ అస్తిత్వలక్ష్యాన్ని అకింతభావంతో నిర్వర్తించాలి. పారిశ్రామికవేత్తల కాసుల పంటల కన్నా, వారి ద్వారా పొందే నిధుల గుట్టల కన్నా ఈ పార్కు తీరప్రాంతంలో రావడంతో కొన్ని సౌలభ్యాలు ఉంటాయి. మరికొన్ని ఇబ్బందులు ఉంటాయి. మొదటి వాటిని సంపూర్ణంగా వినియోగించుకోవాలి. రెండో వాటిని అధిగమించడానికి అన్నివిధాలా ప్రయత్నించాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ అక్కడిప్రజల ప్రాణాలకు, అందరికీ తిండి పెట్టే పొలాలకు, పంటలకు ఏ రూపంలోనూ ఏమాత్రం హానిజరగనివ్వరాదు. వ్యతిరేకులు, ప్రత్యర్థులు అనే పేరుతో ప్రతిదీ తిరస్కరించనవసరం లేదు. వాటిల్లో నిజాయితీతో కూడిన వాస్తవిక ప్రాతిపదికపై ప్రజా శ్రేయస్సు రీత్యా నిష్కల్మషంగా వచ్చిన వాటిని అన్ని విధాలా పరిగణనలోకి తీసుకొని అవసరమైనచోట తగురీతిలో సవరించుకోవాలి. దీర్ఘకాలంలో అవి అందరికీ మేలు చేస్తాయి. బహుళ ప్రయోజనాలనిస్తాయి. నిజమైన విలువైన సలహాలు పాటించగలిగితే అవి ఇచ్చిన వారికన్నా పాటించిన వారే ప్రయోజనం పొందుతారు. ఈ విజ్ఞత పాలకులలో ఏ మేరకు ఉంటే ఆ సమాజం అంతగా సర్వతోముఖాభివృద్ధి చెందుటకు ఎక్కువఅవకాశాలు ఉంటాయి. ●

3-10Pg5:Layout 1 10/3/22 12:13 AM Page 1



# గాంధీజీ ఆదర్శాలకు పునరంకితం

**●153వ జయంతి సందర్భంగా ఘన నివాళి ● రాజ్‌ఘాట్‌ను సందర్శించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, కాంగ్రెస్ అధినేత్రి సోనియా**



**న్యూఢిల్లీ:** మహాత్మాగాంధీ జీవితాదర్శాలైన శాంతి, సమానత్వం, మత సామరస్యానికి మనమందరం పునరంకితమవుదామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. మహాత్ముడి 153వ జయంతి సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ఆమె ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య అమృత్ మహోత్సవాల వేళ జరుపుకుంటున్న ఈ జయంతికి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని ముర్ము అన్నారు. గాంధీజీ కలలుకన్న ఆదర్శాలు సాకారం కావడం కోసం మనమంతా కృషి చేయాలని ఆమె సూచించారు. అక్టోబర్ 2న జన్మించిన మరో ప్రముఖ నేత,మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రికి కూడా రాష్ట్రపతి నివాళులర్పించారు. విజయ్‌ఘాట్‌లోని శాస్త్రి సమాధి వద్ద పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. జైజవాన్, జైకిసాన్ నినాదాలిచ్చిన శాస్త్రీజీ హరిత విప్లవం, శ్వేత విప్లవంలో కీలక పాత్ర పోషించారని ముర్ము గుర్తు చేశారు.

**గాంధీజీకి నివాళిగా దేశీయ ఉత్పత్తులు కొనాలి : ప్రధాని మోడీ :** ప్రధాని మోడీ కూడా రాజ్‌ఘాట్‌కు వెళ్లి మహాత్ముడికి నివాళులర్పించారు. గాంధీజీకి నివాళిగా ఖాదీ, దేశీయ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. మహాత్ముడి ఆదర్శాలకు అనుగుణంగా జీవించాలన్నారు. లాల్ బహదూర్‌శాస్త్రికి కూడా ప్రధాని నివాళులర్పించారు. నిరాడంబరతకు శాస్త్రీజీ పెట్టింది పేరని, దేశ చరిత్రలో కీలక సమయంలో ఆయన పటిష్ట నాయకత్వం అందించారని ప్రధాని గుర్తు చేశారు.

గాంధీజీ,లాల్‌బహదూర్‌శాస్త్రీజీలకు నివాళులర్పించినవారిలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జునఖర్గే, కేంద్రమంత్రులు, ఇతర పార్టీల నేతలున్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా ప్రస్తుతం కర్నాటకలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మైసూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని మహాత్ముడికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాహుల్ వెంట సీనియర్ నేత డికె శివకుమార్‌సహా ఆ రాష్ట్ర కాంగ్రెస్ నేతలున్నారు.

**నేటి ప్రపంచ సవాళ్లకు ఆయన మార్గమే పరిష్కారం : ఐరాస ప్రధాన కార్యదర్శి గుటెర్రస్**

మరోవైపు గాంధీ జయంతిని ఏటా అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటెర్రస్ మహాత్ముడి ఆదర్శాలను గుర్తు చేసుకున్నారు.

గాంధీ బాటలో అహింసా మార్గాన్ని అనుసరిస్తూ ప్రపంచవ్యాప్తంగా శాంతిసాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పుడే యావత్ ప్రపంచం ఇప్పుడు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగ మించగలదని ఆయన అన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3364, మృతులు 7
## దేశంలో మొత్తం బాధితులు 4,45,94,487

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3364 కేసులు నమోదయ్యాయి. 7 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,94,487కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,28,370 మంది కోలుకోగా 39,293 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,673కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.73 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,21,873కి చేరగా,79,70,493మంది వరకు కోలుకున్నారు.1,48,346 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 68,05,661కి చేరింది.అందులో 67,22,898మంది కోలుకున్నారు.71,158 మంది మరణించారు. కర్నాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,64,979కిచేరింది.అందులో40,21,860మంది కోలుకున్నారు. 40,284 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,83,613కి చేరింది.అందులో35,40,100మందికోలుకున్నారు. 38,047మంది మరణించారు.



## ముంబయిలో 1476 కోట్ల డ్రగ్స్ పట్టివేత

**ముంబయి,అక్టోబరు 2:** భారతలోమరోసారి భారీ ఎత్తున డ్రగ్స్ పట్టుబడ్డాయి. నవీ ముంబయిలో 198 కిలోల హైప్యూరిటీక్రిస్టల్ మెథాంపెటమైన్ తొమ్మిదికిలోల హైప్యూరిటీ కొకైన్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మాదకద్రవ్యాల విలువ 1476 కోట్లరూపాయలుంటుందని అంచనా వేసారు. ఈ మత్తు ఉత్పత్తులను వాలెన్సియాకు విదేశీ కమలా ఫలాల బాక్సుల్లో ఉంచి అక్రమ రవాణాచేస్తున్నారు. ఈ హైప్యూరిటీ డ్రగ్స్ తీసుకున్నవారికి ఆమత్తు 12 గంటలవరకూ ఉంటుందని నిపుణులు చెప్తున్నారు. దక్షిణాఫ్రికానుంచి భారత్‌కు ఈ మత్తు ఉత్పత్తుల అక్రమ రవాణాచేస్తున్నట్లు అధికారులు అనుమానం. ఈ డ్రగ్స్‌ను దిగుమతిచేసుకున్న వ్యక్తిని డిఆర్ఐ అధికారులు అరెస్టుచేసారు. అతడికి సహకరించిన కస్టమ్స్ హౌస్ ఏజెంట్‌కోసం స్థానిక నార్కోటిక్స్ నెట్‌వర్క్ సభ్యుల కోసం అధికారులు, దర్యాప్తు ఏజెన్సీలు విస్తృత గాలింపు చేపట్టారు.

## సమస్యలు,సవాళ్లు అధిగమించేందుకు కేడర్ సిద్ధం కావాలి
### చైనా కమ్యూనిస్టు మహాసభలకోసం అధ్యక్షుడు జిన్‌పింగ్ దిశానిర్దేశం



**బీజింగ్, అక్టోబరు 2:** భవిష్యత్తులో భారీ సవాళ్లు, మరింత సంక్లిష్ట పరిస్థితులనుఅధిగమించేందుకు చైనా కమ్యూనిస్టు పార్టీ కేడర్ సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. పార్టీ సభ్యులు తమ ప్రయాణంలో సంయమనం, సమైక్యతను పాటించి పట్టుదలతో ముందుకు పోవాలని కోరారు. ఈనెలలోనే చైనా కమ్యూనిస్టుపార్టీ మహాసభలను జరుగనున్నందున పార్టీకేడర్‌ను సమాయత్తం చేసేందుకు జిన్‌పింగ్ ఇవ్వదలచిన సందేశం ఇచ్చారు. చైనా నేషనల్‌డే సందర్భంగా పార్టీ జర్నల్ క్విషిలో ప్రచురితం అయిన వ్యాసం ప్రకారంగా ఇన్ని రోజుల ప్రయాణంలో చివరి మైలువరకూ కూడా సవాళ్ళ సమస్యలే ఎక్కువ ఉన్నాయని జిన్‌పింగ్‌చెప్పినట్లు తెలుస్తోంది. మన ప్రయాణంలో ఎదురయ్యే భారీ అడ్డంకులన్నిటినీ అధిగమించి వివాదాలనుపరిష్కరించుకోవాల్సిన తరుణం ఆసన్నం అయిందని, కొత్త చరిత్రాత్మక నిర్ణయాలతో మరిన్ని భారీ సంఘర్షణలకు సిద్ధం కావాల్సి ఉందని అన్నారు. ఐదేళ్లకోసారి జరిగే చైనా కమ్యూనిస్టుపార్టీ మహాసభల నిమిత్తం జిన్‌పింగ్ సౌత్‌చైనా మార్నింగ్‌పోస్ట్‌లో సంపాదకీయం కూడా రాసారు. 96 మిలియన్ల సభ్యత్వం ఉన్న కమ్యూనిస్టుపార్టీ మహాసభలు ఈ అక్టోబరులోనే జరగనున్నాయి. ఇదే సమావేశాల్లో జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికవడం లేదా చైనాకమ్యూనిస్టుపార్టీకి శాశ్వత అధ్యక్షుడుగానూరావడం అధ్యక్షుడి ప్రధాన లక్ష్యంగా ఉన్న సంగతి తెలిసిందే. అదే జరిగితే పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ తర్వాత పదేళ్ల మించి అధికారంలో ఉన్న ఏకైక నేతగా జిన్‌పింగ్ నిలుస్తారు. ఇటీవలే తైవాన్‌పైనా వైఖరికి అటు అమెరికా, ఇటు యూరోపియన్ యూనియన్, జపాన్‌లు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తుండటంతోపాటు సైనిక చర్యను అడ్డుకుంటామని తైవాన్‌కు భరోసా ఇవ్వడం, దేశీయంగా కూడా పలు ఒత్తిళ్లు ఎదురవుతుండడంతో జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్షఎన్నికకావడం ఆయనకు సవాలుగా మారింది. జిన్‌పింగ్‌చేపట్టిన జీరో కొవిడ్‌పాలసీతో దేశీయంగా ఆర్థిక మందగమనం చోటుచేసుకుంది. పాతవిధానాలు, పిడివాదం, మూస విధానాలకు మళ్లీ వెళ్లేప్రశ్నేలేదని జెండాలుమార్చే పద్ధతులు అలవాటులేదని ఆదివారం కేడర్‌నుద్దేశించి జిన్‌పింగ్ హితబోధచేసారు. రాజకీయ వ్యవస్థను మార్చే విప్లవాత్మక భావజాలంతోనే ముందుకుపోవాలని జిన్‌పింగ్ కమ్యూనిస్టుపార్టీ కేడర్‌కు దిశ నిర్దేశంచేసినట్లు తెలుస్తోంది. 2012 లో అధికారంలోకి వచ్చినప్పటినుంచి జిన్‌పింగ్ అవినీతి వ్యతిరేక జాతాను కొనసాగించారు. పదిలక్షలమందికిపైగా ప్రభుత్వ సిబ్బంది, టాప్ మిలిటరీ అధికారులు డజను కుపైగా శిక్షలు లోనయ్యారు. ఈ విధానంతోనే జిన్‌పింగ్ తన పార్టీ, ప్రభుత్వంపై పట్టును పెంచుకోగలిగారని, మిలిటరీపైనా తన పట్టును కొనసాగించగలుగుతున్నారని పరిశీలకులు అంటున్నారు. ఐదేళ్లకోసారి చైనా కమ్యూనిస్టుపార్టీ సమావేశాలు జరగడం సహజమే అయినా ఈసారి జరిగే సమావేశాల నాయకత్వ మార్పుకోసం జరుగుతున్నట్లుగా ఉండబోతుందనీ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. చైనా ప్రీమియర్ లీ కెఖియాంగ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల మరింతగా కృషిచేసి ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచాలని కోరారు. జిన్‌పింగ్ తర్వాత రెండో స్థానంలో ఉన్న కీలకమైన ప్రతినిధి కావడంతో ఆయనను సైతం చైనా ప్రభుత్వంలో మంచి పట్టుంది. కెయాంగ్‌మాట్లాడుతూ చైనా ఆర్థిక వ్యవస్థ ఇపుడు అనేక కష్టాలు,సవాళ్లను ఎదుర్కొంటున్నదని, సమయం మనకోసం ఆగదని, మనమే అన్ని నివారణ చర్యలకు ఉపక్రమించాలని, ఆర్థికవ్యవస్థ స్థిరీకరణ ముఖ్యలక్ష్యంగా పనిచేయాలనిసూచించారు.

## ఉక్రెయిన్ అధ్యక్షుడు స్వస్థలంలో రష్యా డ్రోన్‌దాడులు



**క్యీవ్, అక్టోబరు 2:** ఉక్రెయిన్‌పై తన దండ యాత్రను కొనసాగిస్తున్న రష్యా తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు స్వస్థలం క్రివీరిహ్‌పై ఆత్మా హుతి డ్రోన్లతో దాడులునిర్వహించింది. లైమాన్ నగరాన్ని రష్యాదళాలనుంచి ఉక్రెయిన్ సైనికులు తిరిగి తమ అధీనంలోకి తీసుకోవడంతో ఇపుడు రష్యా మరింతగా రెచ్చిపోతోంది. లైమాన్‌నగరం కీలకమైన రవాణా హబ్‌గా నిలిచింది. దీనితో ఇపుడు తమ స్వాధీనంనుంచి తిరిగి ఉక్రెయిన్ పట్టులోకి వెళ్లిపోవడంతో రష్యాకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఉక్రెయిన్‌లోని నాలుగు ప్రాంతాలను తమభూభాగంలోనివేనని ఎవ్వరు దాడులుచేసినా రష్యాపై దాడులుచేసినట్లుగానే పరిగణిస్తామని అధ్యక్షుడు పుతిన్ చెప్పిన తర్వాత 24 గంటల్లోనే లైమాన్ నగరాన్ని స్వాధీనంచేసుకుని ఉక్రెయిన్ దళాలు తమ పట్టును మరింత పెంచుకున్నాయని తెలుస్తోంది. లైమాన్ నగరంలో ఉక్రెయిన్‌పతాకం ఎగురుతోందని, మరో వారంరోజుల్లో మరికొన్ని నగరాల్లో ఉక్రెయిన్‌పతాకాలు కనిపిస్తాయని, డాన్‌బాస్‌పైనా ఉక్రెయిన్‌పతాకం ఎగురుతుందని అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్‌స్కీ తెలిపారు. కాగా ఆదివారం ఉక్రెయిన్ అధ్యక్షుడు స్వస్థలంలోని పాఠశాలపై ఆత్మాహుతి డ్రోన్‌దాడిజరిగిందని, ఈ మంటలను సకాలంలోనేఆర్పివేసినట్లు ఆప్రాంత గవర్నర్ వెల్లడించారు. రష్యా తన దాడులను జపోరిఝియాపైనే కేంద్రీకరించిందని తెలిపారు. రష్యాకు చెందిన ఆయుధడిపోపై దాడిని చేసామని, చెర్నిహివ్‌లో ఉన్న ఈ ఆయుధడిపో ధ్వంసంతో రష్యాకు భారీ నష్టం కలిగించగలిగినట్లు ఉక్రెయిన్‌మిలిటరీ వెల్లడించింది. రెండు ఎస్300 యాంటి ఎయిర్‌క్రాఫ్ట్ బ్యాటరీలను కూడా నాశనంచేసింది. రష్యా స్వాధీనంచేసుకున్న ప్రాంతాలపై ఉక్రెయిన్ మళ్లీ పట్టు సాధించి తిరిగి స్వాధీనంచేసుకోవడంతో రష్యాకు ఆగ్రహం పెంచింది. మరింత ఉద్రేకానికి లోనయింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌కు పెరుగుతున్న ఈ మద్దతు అంతా అమెరికా పర్యవేక్షణలోనే జరుగుతోందని రష్యాను మరింత నాశనం చేయాలన్న కుట్రతోనే అమెరికా వ్యవహరిస్తోందని విమర్శించారు. పశ్చిమదేశాలన్నీ ఒక్కటయినా రష్యా తన సార్వభౌమత్వ పరిరక్షణకు అవసరమైతే అణుదాడులకుసైతం సిద్ధం కావాల్సి వస్తుందని మరోసారి ఆయన హెచ్చరికలుచేసారు.

## ఆప్‌ను ఓడించేందుకు ఒక్కటైన కాంగ్రెస్, బిజెపిలు
## గుజరాత్‌లో ఆప్ అధినేత కేజ్రీవాల్

**అహ్మదాబాద్, అక్టోబరు 2:** గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలోకి వస్తే గోవుల పరిరక్షణకోసం రోజుకు 40 రూపాయలుచొప్పున చెల్లిస్తామని, పాడిలేని పశువులకోసం కొత్తగా షెల్టర్ ఏర్పాటుచేస్తామని ఆమ్ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్ వెల్లడించారు. హిందూ ఓటర్లను ఆకట్టుకునేందుకు గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ పలు హామీలు కుమ్మరిస్తున్న సంగతి తెలిసిందే. బిజెపి, విపక్ష



కాంగ్రెస్‌పార్టీలు ఆప్ ఓట్లను చీల్చేందుకు ఇపుడు రాష్ట్రంలో ఒక్కటి అయ్యాయని ఇంటెలిజెన్స్ నివేదికలే స్పష్టంచేస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికల నంతరం తమ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని వెల్లడించారు. ఢిల్లీలో తాము ప్రతి గోవుకు రోజుకు 40 రూపాయలు చెల్లిస్తున్నామని, ఢిల్లీ ప్రభుత్వం 20 రూపాయలు, మున్సిపల్‌కార్పొరేషన్ 20 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఆప్ గుజరాత్‌లో అధికారంలోకి వస్తే రోజుకు ఒక్కొక్క గోవుకు 40 చొప్పున చెల్లిస్తామన్నారు. పశువులకోసం గోశాలలు ఏర్పాటుచేస్తామని ప్రతిజిల్లాలోను పాడి ఇవ్వని పశువులకు కూడా గోశాలలునిర్మిస్తామన్నారు. దీనివల్ల గోవులు రోడ్లపై తిరగడం తగ్గుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో గోసరంక్షణకు ఆప్ ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. గోశాలలకోసం ప్రభుత్వం హామీ ఇచ్చిన 500 కోట్ల నిధులను విడుదలచేయడంలో జరుగుతున్న జాప్యంపై షెల్టర్ నిర్వాహకులు చేపట్టిన నిరసనలపై ఆప్ అధినేత స్పందించారు. తాను భోజనంచేసిన ఆటోడ్రైవర్ తాను బిజెపికే మద్దతిస్తానన్న వ్యాఖ్యలపై వ్యక్తులను పార్టీల ఆధారంగా వివక్ష చూపించలేనని అదివారి స్వేచ్ఛ అని ఆయన అన్నారు. వారు కాంగ్రెస్ అయినా బిజెపి అయినా వారు తనను డిన్నర్‌కు ఆహ్వానించారని, అందువల్లనే పార్టీ రహితం గానే ఆలోచించి తాను వారి ఇంటికి వెళ్లానన్నారు. వారి స్వేచ్ఛకు అనుగుణంగా ఏపార్టీకి అయినా వారు ఓటువేయవచ్చన్నారు. నేనెవ్వరినీ మీరేపార్టీకి ఓటువేస్తారని అడగలేదన్నారు. అధికారంలోకి వచ్చిన మరుసటిరోజునుంచే అన్ని వర్గాలప్రజల సంక్షేమానికి పనిచేస్తామని ఎలాంటి వివక్ష ఉండబోదన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఇపుడు గుజరాత్‌లో ఒక్కటిఅయ్యాయని, ఆప్‌ను ఓడించే లక్ష్యంతోనే పనిచేస్తున్నాయన్నారు. గుజరాత్‌లో బిజెపి ఆప్ ఓట్లను సంగ్రహించేందుకు కాంగ్రెస్‌పార్టీకి బాధ్యతలు అప్పగించిందన్నారు. ఇంటెలిజెన్స్ నివేదికలు వచ్చిన తర్వాతనుంచే బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు వణుకు ప్రారంభం అయిందని, రెండు పార్టీలు ఒక్కటయ్యాయని, రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నాయన్నారు. 182 మందిసభ్యులున్న గుజరాత్ అసెంబ్లీలో కాంగ్రెస్‌పార్టీకి ఈసారి పదిస్థానాలకు మించి రావన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరూ బిజెపిజేబులోని మనుషులేనన్నారు. అవసరమైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తుందని, మరికొందరిని అలా స్టాకులో పెట్టుకుందని ఎద్దేవాచేసారు. దేశం మొత్తం ఇపుడు ఇదే జరుగుతోందని దుయ్యబట్టారు. ప్రధానిమోడీ ప్రారంభించిన 20వేల కోట్ల ప్రాజెక్టులు కాంట్రాక్టర్లు, మంత్రులకే లాభం చేకూరుతుందని, ప్రజలకు కానేకాదని అన్నారు. ప్రజలకు మంచి విద్య, ఉపాధి, విద్యుత్ వ్యయంలో తగ్గింపు, సురక్షిత మంచినీరు, ద్రవ్యోల్బణంనుంచి ఊరట కలిగించాలని కోరుతున్నారని, ఢిల్లీ పంజాబ్‌లలో మేం చేసి చూపించామని, గుజరాత్‌లో కూడా చేపట్టిన విజయం సాధిస్తామన్నారు.

## ఆర్థికవ్యవస్థ స్థిరీకరణకే నా తొలిప్రాధాన్యం:
## బ్రిటన్‌ప్రధాన మంత్రి లిజ్‌ట్రస్



**లండన్, అక్టోబరు 2:** ప్రభుత్వ వ్యయపరిమితులు పెరిగిపోతుండటం, పౌండ్ కనిష్టస్థాయికి తాకినందున్రబిటన్ ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణకు తాను అత్యంత ప్రాధాన్యతనిస్తానని బ్రిటన్ కొత్తప్రధాన మంత్రి లిజ్‌ట్రస్ వెల్లడించారు. బిబిసి టివితో జరిగిన చిట్‌చాట్‌షోలో ఆమె మాట్లాడుతూ కేబినెట్ మంత్రులకు ప్రభుత్వం పన్నుల్లో ఉన్న టాపరేట్‌ను రద్దుచేస్తామన్న సమాచారం ఇవ్వలేదని, బడ్జెట్‌కు సంబంధించిన రూపకల్పన, తీసుకునే నిర్ణయాలు కొన్ని గోప్యంగానే జరుగుతాయని ఆమె పేర్కొన్నారు. అయితే తాము చేపట్టే ఆర్థిక స్థిరీకరణ చర్యలకు మార్కెట్లనుంచి ప్రతికూల స్పందన కూడా అతితక్కువగానే ఉండేటట్లు చూస్తామని అన్నారు. కన్సర్వేటివ్‌పార్టీ వార్షిక సదస్సు సందర్భంగా మొదటిరోజు లిజ్‌ట్రస్ మాట్లాడుతూ ఆర్థికవ్యవస్థ స్థిరీకరణకు అత్యంత ప్రాధాన్యతనిస్తానని, ఆర్థికవృద్ధి ప్రణాళికపైనే తాను కొనసాగుతానని, ఇన్వెస్టర్లు, ఆర్థికవేత్తలు విమర్శలు చేసినా అదనపు వ్యయంకోసం ప్రస్తుతం బిలియన్లకొద్దీ పౌండ్లను కేటాయింపులు జరిపినా కొన్ని వివరాలు మాత్రమే ఇవ్వడంపై వచ్చిన ప్రశ్నలకు ఆమె స్పందించారు. వారి ఆందోళనను అర్థంచేసుకోగలనని, మేం ప్రకటించిన ప్యాకేజికే తాను కట్టుబడి ఉన్నానని, సత్వరమే అమలుకు సైతం బాధ్యత తీసుకుంటానన్నారు. అయితే ఇందుకు క్షేత్రస్థాయినుంచి మంచి ప్రణాళికను అమలు చేయాల్సి ఉందన్నారు. తన కేబినెట్‌లోని కీలక మంత్రులకు టాప్‌రేట్‌టాక్స్ రద్దుపై ముందస్తు సమాచారం లేదన్న ప్రశ్నలపై ఆమె మాట్లాడుతూ ఈ నిర్ణయం తమ ఆర్థికమంత్రి క్వాసీ క్వార్టెంగ్ తీసుకున్నారని, ట్రెజరీ ఛాన్సలర్ తీసుకున్న నిర్ణయం అని ఆమె తెలిపారు. బడ్జెట్లను రూపకల్పన చేసే సమయంలో వాటిని అత్యంత గోప్యతతో కూడిన విధానంలో రూపొందిస్తారని లిజ్‌ట్రస్ వెల్లడించారు.

## ఇరాన్ హిజబ్ నిరసనల్లో ఇప్పటివరకూ 92 మందిమృతి

**టెహ్రాన్,అక్టోబరు 2:** మెహసా ఆమిని మృతిసంఘటనను పురస్కరించుకుని ఇరాన్‌దేశవ్యాప్తంగా ఎగిసపడిన నిరసనల్లో ఇప్పటివరకూ 92 మంది చనిపోయారు. ఇరాన్ నైతికత పోలీసులు అరెస్టుచేసిన మహసా అమినిని దారుణంగా హింసించడంతో ఆమె చనిపోయింది. నార్వే కేంద్రంగాపనిచేస్తున్న ఇరాన్ మానవహక్కుల ఎన్‌జిఒ ఆదివారం మొత్తం 92 మంది చనిపోయారని ప్రకటించింది. ఇరాన్‌ప్రభుత్వ అకృత్యాలపై అంతర్జాతీయ సమాజం విచారణచేయాల్సిన అవసరం ఎంతో ఉందని సంస్థ డైరెక్టర్ మహమూద్ అమిరి మోఘద్దమ్ వెల్లడించారు. అంతకుముందు 83 మంది చనిపోయారని, రానురాను నిరసనలు మరింత ఉధృతం అవుతుండటంతో అణిచివేత కార్యాచరణలో పోలీసులు చేపట్టిన దమనకాండలో 92 మంది ఇప్పటివరకూ చనిపోయినట్లు మహమూద్ అమిరి తెలిపారు. హిజబ్ నిబంధనల ప్రకారం వదులుగా ఉన్న దుస్తులు ధరించి పూర్తిగా శిరస్సును కూడా కప్పి వేసుకోవాలని ఆవిధమైన వస్త్రధారణమాత్రమే అనుమతిస్తామని ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై ఇరాన్‌మహిళలనుంచి తీవ్రస్థాయి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. మోహసా అమిని మృతితో ఇపుడు ఈనిరసనలు దేశవ్యాప్తంగా ఎగిసిపడుతున్నాయి.

# తిరుమల బ్రహ్మోత్సవాలు



## హనుమంతునిపై 'వేంకటాద్రిరాముడు'

**తిరుమల,అక్టోబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** అంజనాద్రీశుడు శ్రీవేంకటేశ్వరుడు ఆదివారం ఉదయం ప్రియదాసభక్తుడైన ఆంజనేయుడిపై వేంకటాద్రిరాముడుగా దర్శనమిచ్చాడు.ఏడుకొండల్లో అంగరంగవైభవంగా జరుగుతున్న సాలకట్లబ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు ఆదివారం ఉదయం మలయప్పస్వామి విశేషఅలంకారభూషితుడై వాహనమండపం వద్దకు వేంచేపు చేశారు. ఇక్కడ వేద మంత్రోచ్చరణల నడుమ స్వామివారిని హనుమంతవాహనంపై అధిరోహింపజేశారు. ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాఢవీథుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. భక్తులు ఆదపమొక్కులవాడా..గోవిందా..వేంకట రమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు.

**భగవంతుని వాహనంమోసిన సిజెఐ లలిత్:** దేశఅత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు ప్రధాన న్యాయమూర్తి అయినా భగవంతుని చెంత సేవకుడిగానే జస్టిస్ యుయు లలిత్ దంపతులు భక్తితో హనుమంతవాహనాన్ని భుజాలపైమోశారు. దైవముందు సేవకులుగా అనందపరవశుల య్యారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్‌దంపతులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్‌మిశ్ర దంపతులు, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు,బోర్డుసభ్యులు పోకలఅశోక్‌కుమార్,నందకుమార్,ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు,డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు,పేష్కార్ శ్రీహరి,విజిఒ బాలిరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



## ఉభయదేవేరులతో స్వర్ణరథంపై శ్రీనివాసుడు

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడు, భక్తులకు కొంగుబంగారంగా నిలిచిన ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆదివారం సాయంత్రం తనకెంతో ఇష్టమైన స్వర్ణరథంపై ఉభయదేవేరులతో కలసి ఊరేగారు.కలియుగవైకుంఠమ్‌లో జరుగుతున్న శ్రీవేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు సాయంత్రం బంగారుదేవుడు స్వర్ణాభూషితఅలంకృతుడై ధగధగమెరిసే ఆభరణాలతో బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. సంధ్యాసమయంలో చల్లటిగాలులు వీస్తుండగా స్వర్ణరథోత్సం ఒక విశిష్టమైన వాహనం. స్వర్ణమయమైన రథం ఆలయం వద్దనుంచి బయలుదేరింది. ఈ స్వర్ణరథోత్సవంలో కల్యాణకట్టమిరాశీదారులు సమర్పించిన ఒక సువర్ణఛత్రాన్ని తొలుత రథంపై అలంకరించారు. భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు. దారుకుడు ఆయన సారధి. ఈ రథంమీద పయమినిస్తూన్న శ్రీమలయప్పస్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు లాగారు. స్వర్ణరథంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పోకలఅశోక్‌కుమార్,నందకుమార్,ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, మహిళా భక్తులు పాల్గొన్నారు.



## గజవాహనంపై గోవిందుడు దర్శనం

**తిరుమల,అక్టోబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలదేవుడు ఆదివారం రాత్రి గజవాహనాన్ని అధిరోహించి మాఢవీధుల్లో భక్తులకుదర్శనమిచ్చాడు. శ్రీవారి సాలకట్లబ్రహ్మోత్సవాలలో ఆదివారం రాత్రి గజవాహనంపై గజరాజరక్షకుడు అభయమిచ్చాడు. రాజులకు విజయచిహ్నంగా గజాలపై యుద్ధాలకు వెళతారు.అంతటి శక్తివంతమైన గజాన్ని దేవదేవుడు వాహనంగా చేసుకుని గజేంద్రమోక్షకుడు దర్శనమివ్వడం శుభకరం. రాత్రి 7గంటలకు అర్చకులు కర్పూరహారతులిచ్చి వాహనం బయలుదేరింది. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవిసుబ్బారెడ్డి దంపతులు,ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## 62.33 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్ కేసులు
### 65.50 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు స్వల్పంగాపెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఆదివారంనాటికి కరోనా కేసులు 62.33 కోట్లకుపైగా నమోదుకాగా 65.50 లక్షలమంది చనిపోయారు. మరో 39,485 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.32కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.36 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.77 కోట్లమందికికరోనాసోకి 19.21 లక్షలమంది చనిపోయారు. మరో 9324 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.19 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.64 కోట్లమందికి కరోనాసోకి 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 8091 మంది పరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 11.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.68 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19కోట్లమందికికరోనాసోకితే వారిలో 14.80లక్షలమంది మృతిచెందారు. మరో 10,696 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.42 కోట్లకుపైగా నమోదు కాగా మరో 43.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 64.11కోట్లకుపైగాబాధితులుంటేవారిలో 13.30 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,03,633 మంది ఇప్పటికీ వైరస్‌తో ఉన్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం కరోనాబాధితులు 1.26 కోట్లకుపైగా ఉంటే వారిలో 2,57,633 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాకుండా మరో 4.02 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.24 కోట్లమందికి కరోనాసోకి 20,973 మందిచనిపోయారు.రికవరీలు 1.22కోట్లకు పైగా ఉన్నాయి. మరో 1.36లక్షల మంది ఇప్పటికీ ఆందోళనకర పరిస్థితుల్లోనే ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఈ దేశాలనుంచి నివేదికలు వెళ్లాయి.

3-10Pg6exHMNWJQE:Layout 1 10/3/22 12:20 AM Page 1





# విశాఖలో భీమ జ్యుయెలరీ

## సినీనటి నిక్కీ గల్రానిచే ప్రారంభం

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబర్ 2, ప్రభాతవార్త:** బంగారం, వజ్రాలు కొనాలనుకునేవారికి శుభవార్త ప్రముఖ ఆభరణాల సంస్థ భీమ జ్యూయలరీ స్టోర్ తన సరికొత్త షోరూంను ఆదివారం విశాఖలో ప్రారంభించారు. ఆశీలమెట్ట సంపత్ వినాయక గుడి రోడ్డు వేమనమందిరం దరి లాంఛనంగా ప్రారం భించింది. ముందుగా జ్యోతి ప్రజ్వలనా కార్యక్రమం సినీనటి నిక్కీ గల్రాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ముఖ్యఅతిధులు మాట్లాడుతూ భీమ గ్రూప్ దక్షిణ భారతదేశం, యు.ఎ.ఐ లలో 50 వరకు షోరూమ్‌లను కలిగివుందన్నారు. బెంగళూరు, మంగుళూరు, ఊడిపి, హాసన్ షియోగ, త్రివేండ్రం, నాగర్‌కోయిల్, మధురై, అడోర్, మర్తనదం, అతింగల్, సేలం, కాసరాగాడ పోతిన్‌కోడ్, తిరున్‌వెల్లి, పతనమ్‌తిట్ట, విజయవాడల్లో సో ట్రూర్స్ ఉన్నాయన్నారు. వివిధ ప్రాంతాలు, తరాల అభిరుచులకు అనుగుణంగా ఆధునిక ట్రెండ్స్ ప్రకారం, భీమ తమ ఆభరణం స్వచ్ఛత యొక్క ఉన్నత ప్రమాణాలైన 916 హాల్ మార్క్‌ను కలిగి ఉంటుందన్నారు. చైన్స్, గాజులు, ఆభరణాలు, డిజైనర్‌వేర్, వజ్రాలు, బంగారం, వెండి ఆభరణాలను నిష్కలంకమైన పనితరంతో సమకాలిన, సాంప్రదాయ డిజైన్స్‌ను భీమ అందిస్తుందన్నారు. మా ఖాతాదారుల జీవితంలోని ప్రతి దశలోనూ పాపాయి కడియాల నుంచి మంగళకరమైన మంగళ సూత్రం వరకు భీమ ఒక ముఖ్య భూమికను పోషిస్తున్నందుకు మాకు చాలా గర్వంగా ఉందని డాక్టర్ బి.గోవిందన్ తెలిపారు. వివిధ ప్రాంతాల అభిరుచులకు అనుగుణంగా ట్రెండ్స్ ప్రకారం భీమ తన ఆభరణాలను స్థిరంగా రూపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాలు సంస్థ ప్రతినిధులు గాయిత్రి సుహాస్, ఎంఎస్ సుహాస్, దీపా కపూర్, సుదీర్ కపూర్, ఆర్తీ గురురాజ్, గురురాజ్, జయ, శివన మేనేజర్ కృష్ణభాస్కర్, వివిధ సంస్థల ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు కేంద్రానివి: స్టిక్కర్లు వైఎస్సార్సీవి

## జనం గమనిస్తున్నారు: ప్రజాపోరు ముగింపు సభలో సిఎం రమేష్

**శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** మూడేళ్లుగా అంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ కట్టుబడి పని చేస్తున్నారని అయితే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తాము అందిస్తున్న పథకాలకు తమ స్టిక్కర్లు అంటించుకుంటూ ఫోజులు కొడుతూ తామే అభివృద్ధి చేస్తున్నామని బజా బజాన దారుణమని రాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్ అన్నారు. రాష్ట్రంలో 14రోజుల పాటు నిర్వహించిన 'ప్రజాపోరు' కార్యక్రమాలు ఆదివారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండం వాంపల్లిలో ముగించారు. ఈ మేరకు రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ భారి ఎత్తున కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఈ సభకు ముఖ్యఅతిధిగారాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రదాని నరేంద్రమోదీ సుపరిపాలనలో అంధ్ర రాష్ట్రానికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వాటిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకాలన్ని తామేఅమలుచేస్తున్నట్లు ప్రజల్ని మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర నుంచి రాష్ట్రాభివృద్ధికి నిధులు అందిస్తున్నా తమ పబ్బం గడుపుకొనుటకు తామే అందిస్తున్నట్లు కలరింగ్ ఇస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రం అందిస్తున్న ఉచిత బియ్యంను కూడా నిలిపివేసి పేదల కడుపు కొట్టి అక్రమంగా సంపాదనలతో వారి జేబులు నింపుకకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ఈ ముఖ్య మంత్రి చేసిందేమి లేదన్నారు. అలాగే ఒక్క అవకాశం అంటూ గద్దెనెక్కి నేడు ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. నవరత్నాల పేరుతో పథకాలంటూ పేదలకుపది రూపాయలు అందిస్తూ మద్యం ద్వారా వేలు జేబులు నింపుకుంటున్నారు. రాష్ట్రంలో వైకాపా నాయకులు దోపిడికి అలవాటు పడి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. పోలీసులను తమ జేబు రుమాలుగామార్చుకొని ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు తమ బాధ్యతల్నిఎరిగి పరిపాలించాలని కోరారు. పోలీసు అధికారులు రక్షక భటులమనే వాస్తవాన్ని విస్మరించకూడదన్నారు. అక్రమ కేసులు బనాయిస్తున్న అదికారులు రాబోవు రోజుల్లో తప్పక మూల్యం చెల్లించుకుంటారని విమర్శించారు.



బహిరంగ సభలోమాట్లాడుతున్న సిఎం రమేష్

**శ్రీకాళవాస్తి నియోజకవర్గంలో అన్ని అక్రమ వ్యాపారాలే:** శ్రీకాళహస్తి నియోజకవర్గం దివ్యక్షేత్రం ఇక్కడ భక్తిభావం చోటు చేసుకుంటుంది. అలాంటి దివ్యక్షేత్రంలో నేడు ఆరాచక పాలన సాగుతుంది. ఇసుక, ఎర్రచందనం అక్రమరవాణా విచ్చల విడిగా సాగుతుందని తనకు ఈ దివ్యక్షేత్రంలో ఎంతో సన్నిహిత సంబంధం ఉంది. అయితే నేడుపోలీసులను తమ తాబేదార్లుగామార్చుకొని పాలకులు పబ్బం గడుపుకుంటున్నారని కాని వారి ఆగడాలకు చివరి రోజులు వచ్చాయని ధ్వజమెత్తారు. అధికార పార్టీకి తొత్తులుగామారి ప్రతి పక్షాల పై అక్రమకేసులు బనాయిస్తున్న పోలీసులు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని సిఎం రమేష్ విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు వైకాపా తగిన గుణపాఠం చెబుతున్నారని కొన్ని నియోజకవర్గాల్లో డిపాజిట్లు కోల్పోయే పరిస్తితి ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ కుమార్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, నియోజకవర్గ బిజెపి నాయకులు కాసరంరమేష్, అబ్బూరి పుల్లయ్యనాయుడు, గాండ్ల శివకుమార్, కుమార్‌నాయుడు, ధర్మయ్య యాదవ్, తిరుపాల్‌నాయుడు, మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, బాలాజి, బొబ్బిలి రెడ్డి, వేదాంకృష్ణయ్య, బొక్కసం యుగందర్ తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి అధినేత వస్తున్నా మీకోసం పాదయాత్రకు 10యేళ్లు

**మంగళగిరి, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు 2012లో చేసిన వస్తున్నా మీకోసం పాదయాత్రకు నేటితో 10ఏళ్ళు పూర్తియిన సందర్భంగా పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు అధినేతను హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిశారు. నాటి పాదయాత్ర విశేషాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల కోరిక మేరకు చంద్రబాబు కేక్ కట్ చేశారు. 2012అక్టోబర్ 2వ తేదీన ప్రారంభమైన వస్తున్నా మీకోసం పాదయాత్ర 208రోజుల పాటు సాగింది. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు 63ఏళ్ళ వయస్సులో చంద్రబాబు నాయుడు 2817కిమీ మేర పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా పార్టీనేతలు పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబును ఆయన నివాసంలో కలిశారు. కార్యక్రమంలో మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, చంద్రదండు ప్రకాష్ నాయుడు సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# మహాత్ముని మార్గం సదా ఆచరణీయం

## రైల్వేలో ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి, ముగిసిన స్వచ్ఛ భారత్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ త్యాగనిరతి వల్లే నేడు మనం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నామని, డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ 153వ జయంతి, స్వచ్ఛత పక్షోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమాల ఆదివారం స్థానిక డిఆర్ఎం కార్యాలయ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా డిఆర్ఎం రమణారెడ్డి ఆంగ్లములోను, అదనపు డిఆర్ఎం మురళీ కృష్ణ హిందీ భాషల్లో, స్వచ్ఛతను నిత్యం పాటిస్తామని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞచేయించారు. అనంతరం డిఆర్ఎం రమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఏటా సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మహాత్మాగాంధీ ఆశించిన స్వరాజ్యం, సుపరిపాలనలు అందించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలోరైల్వే అధికారులు శీతల్ బన్సల్, జయశంకర్‌చౌహాన్, డాక్టర్ మురళీ, మోహన్, ప్రశాంత్‌కుమార్, బాలాజీ కిరణ్, మల్లికార్జున, వామన మూర్తి, సుదర్శనరెడ్డి, గంగరాజు, ప్రశాంత్ క్రిష్ణసాయి, కిశోర్‌కుమార్, రామస్వామినాయక్, మధుసూధన్‌రావు, ఎస్ఎస్ఈలు శివప్రసాద్‌రెడ్డి, నీలకంఠప్రసాద్, డి.శ్రీనివాసులు, వెంకటేష్ నాయక్, హరికృష్ణ, ఆయా విభాగాల సంబంధిత అధికారులు, సిబ్బంది, రైల్వే పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పర్యవరణ పరిరక్షణను పాటిస్తానని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞచేయిస్తున్న డిఆర్ఎం రమణారెడ్డి

# రైల్వే సిబ్బందికి 78 రోజుల బోనస్

## ఒక్కో కార్మికుడికి రూ.17,951ల చొప్పున గుంతకల్లు డివిజన్ పరిధిలో నేటి నుంచి పంపిణీ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న అర్హులైన సిబ్బందికి 2021-22 ఆర్థిక సంవత్సరానికిగాను రైల్వే శాఖ 78 రోజుల ఉత్పాదకతతో కూడిన బోనస్ మంజూరు చేసింది. నిబంధనల ప్రకారం ఒక్కో కార్మికుడు రూ.17వేల 951ల బోనస్‌ను పొందనున్నట్లు వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్యరైల్వే జోన్ పరిధిలో బోనస్ ప్రక్రియను పూర్తి చేసిన డివిజన్‌గా గుంతకల్లు రైల్వే డివిజన్‌రికార్డు నమోదు చేసింది. డివిజన్ పరిధిలో మొత్తం 151 బిల్ యూనిట్‌లలో పనిచేస్తున్న 13వేల305 మందిసిబ్బందికి సంబంధించి, రూ.23 కోట్ల02లక్షల52వేల750 రూపాయల బోనస్‌ను, సెలవు దినమైన ఆదివారం కూడా పర్సనల్, అకౌంట్స్ విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబులుతమ తమతమ కార్యాలయాల్లోనేఉండి, స్వయంగా పర్యవేక్షిస్తు కేవలం ఆరు గంటల స్వల్పకాల వ్యవధిలో బోనస్ బిల్లులను ఆమోదించి ఇందుకు సంబంధించిన చెక్కులను కార్మికుల బ్యాంకు ఖాతాలుగల బ్యాంకులకు పంపించారు. దీంతోదక్షిణ మధ్య రైల్వే జోన్ పరనిధిలో బోనస్ ప్రక్రియను కేవలం ఆరు గటల స్వల్ప కాల వ్యవధిలో పూర్తి చేసిన తొలి డివిజన్‌గా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోనే గుంతకల్లు రైల్వే డివిజన్ రికార్డు నెలకొల్పింది. రైల్వే సిబ్బంది సోమవారం నుంచి తమ తమ ఖాతాలున్న బ్యాంకుల ద్వారా తమ బోనస్‌ను పొందునట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# లారీ ఆటో ఢీ: ఒకరు మృతి,మరొకరికి తీవ్ర గాయాలు

**మాడ్గుల,అక్టోబరు 2, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని నాగర్జునాసాగర్ ప్రదాన రహదారిపై ఆగివున్న లారీని ఆటో డీ కొని ఒకరు మృతి చెం దారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. సిఐ కృష్ణ మోహన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కూబ్య తాండ పంచాయితీ పరిధిలోని మాన్య తాండాకు చెందిన నేనావత్ లాలూ, మంజులలు హైదరాబాదులో కూలి పని చేస్తూ జివనం సాగించేవారు. దసరా పండగ కోసం తమ సొంత గ్రాయానికి వస్తుండగా కొలుకులపల్లి సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మంజుల (28)మృతి చెందింది. లాలూనాయక్‌ను చికిత్సకోసం హైదరాబాద్‌కు తరలించారు. మంజుల మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కృష్ణమోహన్ తెలిపారు.





వేదాద్రిలో గడప గడపకు కార్యక్రమంలో ప్రభుత్వం అమలుచేసిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

# పేదరికం ఏ ఒక్కరి చదువుకు ముగింపు కాకూడదు

## ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం కారణంగా ఏ ఒక్కరి చదువు ఆగిపోకూడదని, విద్యకు, ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇస్తున్న ప్రాధాన్యత దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వటంలేదని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో ఆదివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నరు. గ్రామంలోని ఎంబిబిఎస్, ఎండి విద్యార్థి భూక్యా సునీల్ చదువు నిమిత్తం జగనన్న విద్యాదీవెన ద్వారా రూ.17.25 లక్షలుమంజూరుకాగా అలాగే ఇతర సంక్షేమ పథకాల ద్వారా రూ.2.53 లక్షలు మొత్తం రూ.19.80 లక్షలను వీరికుటుంబం లబ్ధిపొందినట్లు ఉదయభాను వెల్లడించారు. అమ్మఒడి, విద్యాదీవెన విద్యారంగంలో అమలవుతున్న విశిష్ట పథకాలన్నారు. విద్యార్థులకు ఈప్రభుత్వం చేదోడుగా ఉంటుందని పునరుద్ఘాటించారు. ఈకార్యక్రమంలో మండల, గ్రామస్థాయి వైఎస్ఆర్‌సిపి నాయకులు కూడా పాల్గొన్నారు.



రాంకో సిమెంట్స్‌ను సందర్శించి, ఇంటర్‌షిప్‌లో వాగ్దేవి మహిళా కళాశాల బిఎస్‌సి కెమిస్ట్రీ విద్యార్థినులు.

# రాంకో సిమెంట్స్‌లో వాగ్దేవి ఇంటర్న్‌షిప్

**జగ్గయ్యపేట,అక్టోబర్ 2ప్రభాతవార్త :** ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు పట్టణమైన ఎన్‌టిఆర్ జిలా జగ్గయ్యపేట ప్రాంతంలోని రాంకో సిమెంట్స్‌లో వాగ్దేవి మహిళా కళాశాల విద్యార్థినులు డిగ్రీ నూతన విధానంలో భాగంగా శనివారం ఇంటర్‌షిప్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీలో నూతన విద్యా విధానాన్ని నిర్ధేశిస్తూ జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా ఈవిద్యాసంవత్సరం నుండి ఏపి ఎస్‌సిహెచ్‌ఇ కృష్ణా విశ్వవిద్యాలయం వారు డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులు ఎనిమిది వారాలు ఇంటర్‌షిప్‌ను సమీపంలోని పారిశ్రామిక సంస్థల్లో చెయ్యాలని సూచనలు జారీచేశారు. వాగ్ధేవి కళాశాల బిఎస్‌సి కెమిస్ట్రీ విద్యార్థినులు ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీని సందర్శించి ఎంసిఎల్ హెచ్‌ఆర్ సాయి ద్వారా ఉత్పత్తి, క్వాలిటీ కంట్రోల్, రీసైక్లింగ్, తదితర విధానాలగురించి తెలుసు కున్నారు. కార్యక్రమంలో వాగ్దేవి కళాశాల కరస్పాం డెంట్ బుస్సా సరిత, సీనియర్ అధ్యాపకులు అబ్బాస్ అలీ, కంప్యూటర్ అధ్యాపకులు లింగరాజు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లల్లో అరకొర కాస్మొటిక్స్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** క్రాప్ వేయించుకోలేక, తలకు రాసుకు నేందుకు నూనె లేక, స్నానం చేసేందుకు సబ్బు లేక, పళ్లు తోముకునేందుకు పేస్ట్ లేక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు దయనీయ పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. చింపిరి జుట్టు, అపరిశుభ్రతతో విద్యార్థులు కొట్టుమిట్టాడు తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిదేళ్లు అయినా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఇచ్చే కాస్మొటిక్ చార్జీలు మాత్రం పెరగ లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 14 ఏళ్ల క్రితం పెంచిన చార్జీలనే ఇప్పటికీ అమలు చేస్తున్నారు.

ప్రతీ ఏటా కాస్మొటిక్ రేట్లు, ముఖ్యంగా కరోనా తరువాత భారీగా వాటి ధరలు పెరిగాయి. అయితే ఇందుకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లల్లో ఇచ్చే కాస్మొటిక్ చార్జీలను పెంచకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో గత ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే కాస్మొటిక్ చార్జీలకు బదులుగా కాస్మొటిక్ కిట్లు అందించాలని గతంలో మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. అయితే ఈ ప్రతిపాదనలు అటకెక్కాయి. కాస్మొటిక్ కిట్లు ఇవ్వకపోయినా, కనీసం కాస్మొటిక్ చార్జీలను అయినా పెంచుతారని ఆశించిన విద్యార్థులకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. చివరి సారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 సంవత్సరంలో కాస్మొటిక్ చార్జీలను అప్పటి ప్రభుత్వం పెంచింది. ఓ వైపు ధరలు భారీగా పెరిగినా అప్పటి నుండి వీటిని సవరించ లేదు. ప్రస్తుతం బాలికలకు నెలకు 75 రూపాయలు, బాలురకు 50 రూపాయలను ఇస్తున్నారు. అది కూడా మూడు, నాలుగు నెలలకు ఒకసారి ఇస్తుండటంతో పెరిగిన ధరలతో అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు.

> **తీవ్ర ఇబ్బందుల్లో విద్యార్థులు**
>
> **ఇప్పటికీ 14 యేళ్ల క్రితం చార్జీలే దిక్కు**
>
> **అమలుకాని సౌందర్య సాధనాల కిట్**

ప్రస్తుత ధరలకు అనుగుణంగా విద్యార్థినులకు నెలకు కనీసం 450 రూపాయల నుండి 500 రూపాయలు, బాలురకు నెలకు 300 రూపాయల నుండి 350 రూపాయల వరకూ కాస్మొటిక్ చార్జీల కింద చెల్లించాల్సిన అవసరం ఉందని సంక్షేమ శాఖలకు చెందిన అధికారులే చెబుతున్నారు. అరకొర చార్జీలతో స్నానం సబ్బులు, దుస్తుల సోపులు, టూత్ పేస్టు, బ్రెష్‌లు వంటి వాటిని కొనలేని పరిస్థితి ఉందని అంటున్నారు ఇక కొబ్బరి నూనె, టాల్కం పౌడర్లు, షాంపూలు, బాలికలకు శానిటరీ నాప్కిన్లు, బాలురకు ప్రతీ నెలా క్షవరం వంటి వాటి ఖర్చులకు ఈ సొమ్ము సరిపోవడం లేదు. క్షవరం చేయడానికే 100 రూపాయలకు పైగా తీసుకుంటున్నారు. మరోపక్క కాస్మొటిక్ చార్జీలు పెంచకపోవడంతో శానిటరీ నాప్కిన్లు కొనలేక తరగతులకు హాజరు కాలేక దుమ్మా కొట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని బాలికలు వాపోతున్నారు.

# డబుల్‌బెడ్ ఇళ్ల పేరిట 150 మందికి బురిడీ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), అక్టోబరు 2, ప్రభాతవార్త:** డబుల్ బెడ్ ఇళ్లు ఇప్పిస్తామని 150 మందిని మోసం చేసిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం ఏజీ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మియాపూర్ న్యూహాఫీజ్‌పేట్, ప్రేమ్‌నగర్‌కు చెందిన పండరి బాలరాజు(29), మీర్‌పేట్ వరలక్ష్మీనగర్‌కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ పావని రాజు(47)తో కలిసి డబల్‌బెడ్ రూమ్‌లు ఇప్పిస్తామని సుమారు 150మంది వద్ద డబ్బులు వసూలు చేశారు. డబల్‌బెడ్‌రూమ్‌కు రూ.70వేల నుంచి లక్ష రూపాయలు, వ్యక్తిగత ఇంటి గురించి లక్ష రూపాయల నుంచి రూ.1.50 లక్షల వరకు వసూలు చేశారు. వీరు హౌసింగ్ సొసైటీ ఉద్యోగి అయినా ఆనంద్‌కిషోర్‌తో కలిసి మోసానికి పాల్పడ్డారు. పలు బస్తీలకు చెందిన వారిని టార్గెట్ చేసి వారిని నమ్మబలికి ఈ ముగ్గురు మోసానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. చాలా రోజుల నుంచిడబల్‌బెడ్ రూమ్ కానీ, వ్యక్తిగత ఇల్లు కానీ ఇచ్చే విషయంలో ఎటువంటి ప్రయోజనం కనిపించలేదు.

# కంచి పీఠాధిపతుల సమక్షంలో గోపూజచేసిన టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎం ఎల్ఏ శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య) పెద్దాపురం లలిత బ్రాండ్ రైస్ వారి ఆహ్వా నంతో ఆదివారం కంచి శంకరపీఠాధిపతులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామివారి సమక్షంలో గోపూజ నిర్వహించారు.

అనంతరం స్వామివారి ఆశీస్సు లు స్వీకరించారు. మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాంసుబ్బారావు, వ్యాపార ప్రము ఖులు శ్రీరాం రామ్మూర్తి, పెనుగొండ సతీష్, పెనుగొండ రాజీవ్, శ్రీరాం కృష్ణ పవన్, శ్రీరామ్ నాగేశ్వరరావు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్న వేళ శ్రీస్వామివారి కరుణా కటాక్షాలు లభించటంపట్ల రాజగోపాల్‌స్వామివారికి కృతజ్ఞతాపూర్వక నమస్సులు సమర్పించారు.



కంచి శంకరపీఠాధిపతులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామివారి సమక్షంలో గోపూజ చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్


# దసరా పర్వదినం తర్వాత ప్రచారం ఉధృతం

## మునుగోడులో జాతీయ పార్టీ తరుపునే పోటీ

## సర్వేలన్నీ టిఆర్ఎస్‌కే అనుకూలం: తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 2:** దసరా తర్వాత మునుగోడు ప్రచారాన్ని ఉధృతం చేయాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన మంత్రి జగదీశ్ రెడ్డితో సమావేశమయ్యారు. ఏ క్షణమైనా మునుగోడు ఉప ఎన్నిక షెడ్యూల్ రావచ్చని సిఎం కెసిఆర్ చెప్పారు. సర్వేలన్నీ టిఆర్ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయని, ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేణులు కోరారు. టిఆర్ఎస్ పేరు మార్చుకుని నూతనంగా ఏర్పాటు చేయబోయే జాతీయ పార్టీ తరఫున అభ్యర్థిని మునుగోడు ఎన్నిక బరిలోకి దింపుతామని చెప్పారు. ఈసారి మునుగోడు బరిలో మూడు జాతీయ పార్టీలు ఉంటాయని వ్యాఖ్యలు చేశారు. మునుగోడులో అన్ని వర్గాలు టిఆర్ ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.









# విద్యాలక్ష్మిగా శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారు

అల్లిపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

నగరంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములు భాగంగా ఆదివారం ఉదయం శ్రీ అమ్మవారు శ్రీ విద్యాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తదుపరి శ్రీచక్రనవవర్ణార్చన లక్ష్మీహోమం జరిగింది. అలంకరణ దాత పి.లక్ష్మి, అమ్మవారికి అలంకరించిన పట్టు చీరలు దాతు లక్కీ షాపిగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సమర్పించారు. అనంతరం శ్రీ అమ్మవారికి లడ్డూలు పూజ నిర్వహించారు. శరన్నవరాత్రులు సందర్భంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 5వరకు రోజుకోక అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చేదరు ఈసమయంలో భక్తులకు గర్భాలాయ ప్రవేశం లేదు, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు సోమవారం గజలక్ష్మిగా గాజులు అలంకారములో అమ్మవారు దర్శనమిచ్చేదరు అని తెలిపారు. ఆదివారం ఉదయం విశాఖ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహాణాధికారిణి కె శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు ఏం ధనలత, బి వెంకటరత్నం, బి అనురాధ, ఎస్ సతీష్, వి మారుతిప్రసాద్, ఎస్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ప్రత్యేక ఆహ్వానితులు జి ప్రకాష్, ఆలయ సహాయ కార్యనిర్వ హాణాధికారి వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో భీమ జ్యూయలరీ ప్రారంభం

### జ్యూయలరీ షోరూంను ప్రారంభించిన సినీ నటి నిక్కీ గల్రాని





అల్లిపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

బంగారం, వజ్రాలు కొనాలనుకునేవారికి శుభవార్త ప్రముఖ ఆభరణాల సంస్థ భీమ జ్యూయలరీ స్టోర్ తన సరికొత్త షోరూంను ఆదివారం విశాఖలో ప్రారంభించారు. ఆశీలమెట్ట సంపత్ వినాయక గుడి రోడ్డు వేమనమందిరం దరి లాంఛనంగా ప్రారంభించింది. ముందుగా జ్యోతి ప్రజ్వలనా కార్యక్రమం సినీనటి నిక్కీ గల్రాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈనేపథ్యంలో ముఖ్యఅతిధులు మాట్లాడుతూ భీమ గ్రూప్ దక్షిణ భారతదేశం, యు.ఎ.ఇలలో 50 వరకు షోరూమ్‌లను కలిగివుందన్నారు. బెంగళూరు, మంగుళూరు, ఊడిపి, హాసన్ షియోగ, త్రివేంద్రం, నాగర్‌కోయిల్, మధురై, అడోర్, మర్తనదం, అతింగల్, సేలం, కాసరాగాడ పోతిన్‌కోడ్, తిరున్‌వెల్లి, పతనమ్‌తిట్ట, విజయవాడల్లో స్టోర్స్ ఉన్నాయన్నారు. వివిధ ప్రాంతాలు, తరాల

మిగతా 9లో

## పరిశుభ్రంగా బీచ్ పరిసరాలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున




ప్రభాతవార్త, విశాఖపట్నం

సాగర తీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టం సూచన మేరకు ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, స్థానిక ప్రజలు, ఎన్‌జిఓల సంస్థల ప్రతినిధులు, అధికారులు జోడుగుళ్ళ పాలెం బీచ్‌లో ఆదివారం ఉదయం రెండు గంటల పాటు బీచ్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో నగరంలోని సముద్ర తీర ప్రాంతాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని ప్రతి నెల మొదటి ఆదివారం విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి రోజు టూరిస్టులు విశాఖలోని వివిధ బీచ్ ప్రాంతాల్లో సందర్శిస్తుంటారని, వీరికి సింగిల్ యూజ్ట్ ప్లాస్టిక్ వినియోగించకుండా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ సిబ్బంది, పలు ఎన్‌జిఓ సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల సిబ్బంది హాజరయ్యారు.

## జగన్ పాలనతో గ్రామ స్వరాజ్యం

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 2

ప్రభాతవార్త

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి సాకారం చేశారని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడిం చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే విప్లవాత్మక రీతిలో శ్రీకారం చుట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ మూడేళ్ళ పూర్తి చేసుకుందని చెప్పారు. ఈ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థతో రాష్ట్రంలోని కుగ్రామాల్లో సైతం స్పష్టమైన మార్పు కనిపిస్తోందని చెప్పారు. సచివాలయ వ్యవస్థ అమలు కోసం ఒకేసారి నాలుగు లక్షల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలను ఈ ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. క్షేత్రస్థాయి నుంచిపై స్థాయివరకు అవినీతి, పక్షపాతం తావులేకుండా సంక్షేమ పథకాల అమలు చేస్తుందన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పట్ల సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉదార నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. సర్వీస్ నిబంధనలకు సడలించి ప్రొబేషన్ ఖరారుకు ముందు చనిపోయిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల కుటుంబీకులకు కారుణ్య నియామకాల్లో అవకాశం కల్పించేందుకు ఆమోద ముద్ర వేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా పరిశుభ్రమైన టాఫ్ పది నగరాలు జాబితాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచిమూడు నగరాలు వైజాగ్ విజయవాడ, తిరుపతిలకు స్థానం దక్కడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి ఉందని ఆయన చెప్పారు.

# దసపల్లా భూములపై రాజకీయం వద్దు

### ఈ భూములకు రాజకీయ రంగు పులమొద్దు

### ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే న్యాయపరంగా కోర్టు ధిక్కార చర్యలుంటాయి : దసపల్లా భూముల వారసులు స్పష్టత

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

నగరంలోని దసపల్లా భూములపై రాజకీయ రంగు పులమొద్దు అని ఆ భూముల యాజమాని రాణి కమలాదేవి కుమారుడు దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ స్పష్టంచేశారు. రాజకీయపరమైన అవసరాల నేపథ్యంలో పలువురు చేస్తున్న ఆరోపణలతో తీవ్రంగా కలత చెందారని దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ తరుపున ఆయన న్యాయవాది ఎస్.ఆరుణ్‌దేవ్ స్పష్టంచేశారు. రాజకీయంగా లబ్దిపొందేందుకు రాజకీయ పలుముకొని... కొంతమంది రాజకీయ ప్రముఖులను ఈ అంశంలోకి తీసుకొనిరావడం సమంజంసం కాదని ఆయన స్పష్టంచేశారు. భూములకు సంబంధించిన అంశం కోర్టులో వుందని, కొంత స్థలంపై కోర్టు వివాదం నడుస్తుండగా, మరికొంత స్థలం క్రయ, విక్రయాలకు అనుకూలంగా వుందనిచ ఆ స్థలం థర్డ్ పార్టీకి విక్రయించినట్టు ఆయన స్పష్టంచేశారు. రాజకీయమైన రంగును పులుముతూ... మమ్మల్ని నవ్వులపాలు చేస్తూ... రాజకీయంగా లబ్దిపొందాలని ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆ భూముల యాజమాని మహారాణి రాణి కమలాదేవి కుమారుడు దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ పేరిట ఆయన తరుపున ఆయన న్యాయవాది ఎస్.ఆరుణ్‌దేవ్ వివరించారు. విశాఖ నగరంలో దసపల్లా భూములకు చట్టబద్ధమైన, నిజమైన యజమానులైన దసపల్లా మహారాణి రాణి కమలా దేవి, ఆమె కుమారుడు దిగ్విజయ్ చంద్రదేవ్ భాంజ్ మాత్రమేనని వివరించారు. ఈ దసపల్లా భూములను సుప్రీంకోర్టు సైతం ప్రయివేటు భూములుగానే ప్రకటించినట్టు ఆయన పేర్కొన్నారు. 2015లో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏపీ అడ్వకేట్ జనరల్ దసపల్లా రాణి కుటుంబసభ్యులకు, సన్నిహితులకు తేలియజేశారని, ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు కూడా తేలియజేసినట్టు వివరించారు. కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థులు స్వార్థ రాజకీయ పూరితంగా దాఖలు చేసిన వ్యాయజ్యాలు సైతం కోర్టు కొట్టి వేసిందని పేర్కొన్నారు. మహారాణి కమలాదేవికి అనుకూలంగా డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు నేపధ్యంలో... స్వార్థ రాజకీయ ప్రయోజనాల కారణంగా ఆస్తుల రిజిస్ట్రేషన్ చాలా కాలంగా నిలిచిపోయాయి. దసపల్లా కుటుంబం 1959 నుంచి తమ భూమిలో కొంత భాగాన్ని థర్డ్ పార్టీలకు విక్రయించడం.. దసపల్లా కుటుంబానికి చెందిన కొనుగోలుదారులు, దసపల్లా కుటుంబ సభ్యులు కలిసి మిగిలిన భూమిని నిషేధిత రిజిస్టర్ నుంచి డి-నోటిపై చేయాలని ప్రభుత్వంతో అవిశ్రాంతంగా ఉద్యమించారు. దసపల్లా కుటుంబ సభ్యులు, వారి కొనుగోలు దారులు ఆ భూములను అభివృద్ధి చేసేందుకు అష్యూర్ డెవలపర్స్ ఎల్ఎల్‌పితో సంయుక్తంగా అభివృద్ధి ఒప్పందాలు కుదుర్చుకున్నాయని తెలియజేసుకుంటున్నాం. దసపల్లా కుటుంబానికి, ఇతర కొనుగోలుదారులకు ఏ రాజకీయ పార్టీతో కానీ, ముఖ్యంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి లేదా అతని కుటుంబ సభ్యులతో రాజకీయ సంబంధాలు మా భూములకు సంబంధించి లేవని, మా భూములకు సంబంధించి మాలో మేము రాజకీయ నాయకులు సంప్రదించలేదని స్పష్టచేస్తున్నట్టు న్యాయవాది ఎస్.ఆరుణ్‌దేవ్ స్పష్టంచేశారు. దసపల్లా కుటుంబం, భూమిని కొనుగోలు చేసి ఇతర లావాదేవీలు పూర్తిగా వారి వ్యక్తిగత లావాదేవీలని, పేర్లను ప్రమేయం చేయవద్దని, జోడించవద్దని దసపల్లా భూముల యాజమానులు అభ్యర్తిస్తున్నట్టు వివరించారు. ఈ భూమికి ఏదైనా రాజకీయ రంగు అయినప్పటికీ కొన్ని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కారణంగా ఆస్తుల రిజిస్ట్రేషన్ చాలా కాలంగా నిలిచిపోయిందని వివరించారు. అష్యూర్ డెవలపర్‌లతో ఒప్పందం పూర్తిగా మా ఇష్టానుసారంగా, వాణిజ్యపరమైన పరిశీలనపై ఆధారపడి ఉంటుందని వివరించారు. ఎటువంటి ఒత్తిడి, బలవంతం కానీ లేదని పేర్కొన్నారు. దసపల్లా కుటుంబానికి, ఇతర కొనుగోలుదారులకు ఏ రాజకీయ పార్టీతో, పార్టీలోని వ్యక్తులతో మాకు సంబంధం లేదని, వ్యక్తిగత లావాదేవీలు మా త్రమేనని తెలియజేసుకుంటున్నామని ఆయన వివరించారు. దసపల్లా భూములపై ఎటువంటి లావాదేవీలైనా.. మా వ్యక్తిగతమైనవి మాత్రమేనని రాణి కమలాదేవి కుమారుడు దిగ్విజయ్ చంద్ర దేవ్ భంజ్ స్పష్టంచేసినట్టు ఆయన న్యాయవాది ఎస్.ఆరుణ్‌దేవ్ స్పష్టం చేశారు.

# గాంధీ ఆశయాలే మార్గదర్శకాలు

### జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని



విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ ఆశయాలే మనకు మార్గదర్శకాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఉదయం జీవీఎంసీ ఎదుట వున్న వారి విగ్రహాలకు ఆమె మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విడదల రజని మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమానికి చేసిన సేవ ఈ పుడమి ఉన్నంతవరకు జనుల మదిలో వుంటోందని కొనియాడారు. నేడు స్వేచ్ఛగా మనం జీవిస్తున్నామంటే ఆ మహానుభావుల త్యాగఫలమేనని వివరించారు. సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం అహింసా మార్గాల ద్వారా ప్రజలను ఉత్తేజపరిచి స్వాతంత్ర ఉద్యమం వైపు తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి అని, బ్రిటీష్ వారి ఆయుధాలకు భయపడకుండా అనేకసార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. అనంతరం నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ, అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ, జాతిపిత మహాత్ముడి ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాల్సి న అవసరం వుందని, విశాఖ నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నాల్గో ర్యాంకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు మాట్లాడుతూ, మహాత్ముడి త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలమని, ఆయన ఆశయ సాధనకు నగర ప్రజలు సహకారంతో స్వచ్ఛ సర్వేక్షణ్-22లో నాల్గో స్థానం దక్కడం సంతోషాన్ని ఇచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, విఎంఆర్‌డిఎ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, విశాఖ-కాకినాడ పెట్రోకారిడార్ మౌళిక సదుపాయాలకల్పన సంస్థ ఛైర్‌పర్సన్ చొక్కాకుల లక్షీ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ బాటలో నడవాలి

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి, ప్రభాతవార్త

మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను అందరూ అనుసరించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టంశెట్టి పిలుపునిచ్చారు. గాంధీజీ, శాస్త్రిజీల జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు ఇరువురికీ జ్యోతిప్రజ్వలన చేసి ఆయన అంజలి ఘటించారు. కలెక్టర్ రవిపట్టంశెట్టి మాట్లాడుతూ వారి బాటలోనే మనము మన వంతుగా ప్రజా సేవా చేయాలని చెప్పారు. గాంధీజీ నాయకత్వంలో స్వాతంత్ర్యం సాధించడం మూలంగా నేడు మనం స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం పాలన సచివాలయాల వల్ల సాద్యమవుతుందన్నారు. అదేవిధంగా ఆయన ఆశాయాలలో స్వచ్ఛత పరిశుభ్రత మనం తప్పక పాటించాలన్నారు. పేదల అభివృద్ధికి దేశ సంక్షేమానికి ఆయన చూపిన మార్గంలో స్పందన కార్యక్రమానికివచ్చిన పేదలకు న్యాయం చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్‌ల జయంతి కలెక్టర్ కార్యాలయంలో జరుపుకోవడం ఆనందంగా వుందన్నారు. వారిని స్పూర్తిగా తీసుకొని మనం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి ఏ శ్రీనివాసరావు కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగన్‌తోనే సాధ్యం

### ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు వెల్లడించారు. ఆదివారం అనకాపల్లి జిల్లా పరిధి దేవరాపల్లి మండలంలోని తామరబ్బ పంచాయతీ శివారు గ్రామాలైన కొత్త బొడ్డపాడు, పాత బొడ్డపాడు, కొత్త ముకుందాపురం, పాత ముకుందాపురం, పాలవు కోడలబు గ్రామాల్లో జరగిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంత ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శివారు ప్రాంతానికి రోడ్డు సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేసి, తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నామని గ్రామస్తులకు బూడి ముత్యాలనాయుడు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురికి నూతనంగా మంజూరైన పెన్షన్లను అందజేశారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో మండలం వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బూరె బాబురావు, ఎమ్మార్వో, మండల, గ్రామ స్థాయి అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## అందరికీ అందుబాటులో ఉచిత వైద్యం

### జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని



ప్రభాతవార్త, విశాఖపట్నం

రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని జిల్లా ఇంచార్జి, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం జీవీఎంసీ పరిధిలో తూర్పు, దక్షిణ, ఉత్తర నియోజకవర్గాల్లో పలు చోట్ల నూతనంగా నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబులతో కలిసి ఆమె ప్రారంభించారు. ముందుగా జీవీఎంసీ 11వ వార్డు బాలాజీ నగర్‌లో 98 లక్షలతో నూతనంగా నిర్మించిన వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం, 13వ వార్డులో శ్రీకృష్ణాపురంలో 102 లక్షలు, తోట గరువులో 104.50లో ఎన్‌యుహెచ్ ఎం నిధులతో నూతనంగా నిర్మించిన వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. అదే విధంగా దక్షిణ నియోజకవర్గం 41వ వార్డు రైల్వే న్యూకాలనీలో 103.50 లక్షల వ్యయంతో నిర్మించిన వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అదే విధంగా ఉత్తర నియోజకవర్గంలో 49వ వార్డు ఎస్ఆర్ నగర్‌లో 99.90 లక్షలు, 53 వార్డు శివనగర్‌లో 99.98లక్షలు 43వ వార్డు నరసింహానగర్‌లో 23.88 లక్షల ఎన్‌యుహెచ్‌ఎం నిధులతో నూతనంగా నిర్మించిన వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె వైయస్సార్ స్పెషల్ హౌసింగ్ స్కీమ్ కింద హుద్ హుద్ తుఫాన్ నిర్వాసితులకు ముడసర్లోవలో 1536 లోల పిఎంఎవై నిధులతో నిర్మించిన 320 ఇళ్ళను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో నూతనంగా 42 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు కాగా, ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన భవనాల్లో యుపిహెచ్‌సీలను ప్రారంభించి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఉచిత వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, విఎంఆర్‌డిఎ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్‌కుమారి, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, జిల్లా వైద్యాధికారి, కె.విజయలక్ష్మి, కార్పొరేటర్లు, పలువురు వైద్యాధికారులు, మున్సిపల్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# వెనుకబడిన కులాల సంక్షేమానికి నిరంతర కృషి చేస్తున్న మంత్రి కారుమూరు వెంకటనాగేశ్వరరావు

## అభినందనీయుడు యాదవ ఉద్యోగ, యువజన, రాజకీయ సమాఖ్య నాయకుడు పిన్నింటి ఆదిమూర్తియాదవ్

అల్లిపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త




వెనుకబడిన వర్గాల సంక్షేమంతో పాటు యాదవ్ కుల అభ్యున్నతికి నిరంతరం పాటుపడే వ్యక్తి రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు యాదవ్ అని యాదవ ఉద్యోగ, యవజన రాజకీయ సమాఖ్య రాష్ట్ర నాయకుడు పిన్నింటి ఆదిమూర్తి యాదవ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా.గుంటుబోయిన రవికుమార్, డిసిఎంఎస్ చైర్పర్సన్ పల్లా చిన్నతల్లి కొనియాడారు. రాష్ట్రపౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరావు యాదవ్ జన్మదిన వేడుకలు యాదవ్ ఉద్యోగ యువజన రాజకీయ సమాఖ్య రాష్ట్ర నాయకుడు పిన్నింటి ఆదిమూర్తి యాదవ్ ఆధ్వర్యంలో నగరంలో పలు సేవా కార్యక్రమాల మధ్యఅత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంపత్ వినాయక ఆలయం వద్ద మంత్రి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గుడి ఆవరణలో కొబ్బరికాయులు కొట్టారు. ఆదిమూర్తి యాదవ్ మాట్లాడుతూ బిసి నాయకుడుగా అంచలంచాలుగా ఎదిగి వెనుకబడిన కులాలతో పాటు యాదవ్ కులసాధికారతకు నిరంతరం కృషి చేస్తున్న కారుమూరి నాగేశ్వరావు జన్మదిన వేడుకను పురస్కరించుకొని ప్రేమసమాజంలో అన్నదానం, లయన్స్‌క్లబ్‌లో రక్తదాన కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ఫైనాన్స్‌కార్పొరేషన్ డాక్టర్ గుంటుబోయిన రవికుమార్,డిసిఎం ఎస్ చైర్మర్సన్ పల్లా చిన్నతల్లి మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల ఆశజ్యోతిగా యాదవ్ నిరంతరం వారి సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వంలో ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మొల్లి అప్పారావు, ముివ్వల లక్ష్మిసురేష్, ఎపి స్టేట్ మార్కెట్‌కమిటి డైరెక్టర్ తోనంగి వెంకటరమణి, యాదవ్ ఉద్యోగ సంఘం జనరల్ సెక్రటరీ పల్లా మహేష్, అఖిల భారత యాదవ్ మహాసభ విశాఖ, శ్రీకాకుళం, అధ్యక్షులు నమ్మి అప్పల సత్యనారాయణ, యాదవ్ బర్ల తవిటయ్యయాదవ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కృష్ణ డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి కార్యక్రమాలు

అల్లిపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ 153వ జయంతి, లాల్‌బహుదూర్ శాస్త్రి 118వ జయంతి సందర్భంగా డా.విఎస్ కృష్ణ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.ఐ.విజయబాబు బాపూజీకి లాల్ బహుదూర్ శాస్త్రికి నివాళులుర్పించారు. అహింసే ఆయుధంగ బ్రిటీష్ పాలకులను గడగడలాండించి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకోచ్చిన గాంధీజీ జీవిత చరిత్ర యావత్ ప్రపంచానికే ఆదర్శనీయమని అన్నారు. ఇలాంటి ఒ వ్యక్తి ఈ భూప్రపంచం మీద రక్తమాంసాలు గల శరీరంతో మనుగడ సాగించారంటే ముందు తరాల వారు నమ్మలేకపోవచ్చు అన్నారు. భారతదేశ రెండవ ప్రధాన మంత్రి , భారతదేశ స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్రధారి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు లాల్‌బహుదూర్ శాస్త్రి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డా.పి లత, అకడమిక్ కోఆర్డినేటర్ డా.పి లత, జాతీయ సేవాపథకం పివోలు డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, డా.వి రత్నభారతి,డా.వి సుధీర్, డా.టి శామ్యూల్ దేవిడ్ రాజ, స్టాఫ్ క్లబ్ అధ్యక్షుడు డా.సిహెచ్ విష్ణుమూర్తి తదితరులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలు



అల్లిపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ ప్రకృతి చికిత్సాలయం, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో ప్రకృతి చికిత్సాలయం మహారాణిపేట ఆవరణలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూపాకుల రవికుమార్, డా.ఎస్ లక్ష్మీనారాయణ లు ముందుగా గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా డా.ఎస్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రకృతి చికిత్సకు వైభవం తెచ్చినది గాంధీజీ అని అన్నారు. ఆర్ రవికుమార్ మాట్లాడుతూ జై జవాన్, జై కిషాన్ అనే నినాదముతో శాస్త్రీ దేశ ప్రజలకు మార్గదర్శి అయినారు అని అన్నారు. ఈకార్యక్రమంలో డా.ఎస్ లక్ష్మీ, ఎస్ మహేష్, ఎస్ చాతుర్య, క్షీరాబ్ధి దుతి, గేదెల శ్రీహరి, డి రాజ్‌కుమార్, జి రాము, రమణ, బంగారమ్మ, కొండమ్మ, రామారావు, శ్రీదేవి, చరణ్, జగదీష్, మంగ తదితరులు పాల్గొన్నారు.

# సిఐడి అధికారుల వ్యవహార శైలి సిగ్గుచేటు

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, ప్రభాతవార్త

రాష్ట్రం పరువు తీస్తున్న ఏపీ సిఐడి అధికారుల వైఖరిపై అనుబంధంగా ప్రతిపక్షాలపై దమనకాండ సాగిస్తున్నారని మాజీ శాసనమండలి సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు ఘాటుగా విమర్శించారు. ఐటిడిపి రాష్ట్ర అధ్యక్షులు చింతకాయల విజయ్ ఇంటిపై సిఐడి అధికారులు హల్ చల్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి చిన్నపిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసి వేధిస్తున్నారని వారిని ఒత్తిడి తీసుకొచ్చి నానా హంగామా చేశారని హైకోర్టులో జడ్జిలను మొట్టికాయలు పెట్టిన వీరు పనితీరు మారలేదని మండిపడ్డారు. గత మూడున్నర సంవత్సరాలుగా సిఐడి అధికారుల పనితీరు పరిశీలించినట్లయితే తెలుగుదేశం పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని జగన్‌రెడ్డి ఆదేశాలతో అక్రమ కేసులు బనాయిస్తూ కోర్టు తీర్పులు వ్యతిరేకంగా వస్తున్నప్పటికీ వారు పనితీరులో మార్పులు రావట్లేదని అధికార పార్టీకి కొమ్ము కాస్తూ వారి కనుసన్నల్లో పనిచేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సొమ్ముతో హైకోర్టు జడ్జిలు పైన చంద్రబాబు నాయుడు పైన టీడీపీ పార్టీ మహిళా నాయకులు పైన సభ్యసమాజం సిగ్గు దించుకునే విధంగా అసభ్యపోస్టులు పెడుతున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వైసీపీ ప్రభుత్వం అండతో సిఐడి అధికారులు చెలరేగిపోతున్నారని నాగజగదీష్ వ్యాఖ్యానించారు.

# రైల్వే స్టేషన్లకు పూర్తి భద్రత

## జిల్లా ఎస్పీ గౌతమిశాలి

అనకాపల్లి, ప్రభాతవార్త



ఆర్‌ఆర్‌బి ఫలితాల ప్రకటనలో జాప్యాన్ని నిరసిస్తూ ఆదివారం దేశవ్యాప్తంగా వివిధ రైల్వే స్టేషన్లు రైల్వే ట్రాక్‌ల వద్ద ఆర్‌ఆర్‌బి ఔత్సాహికులు రైల్ రోకో నిర్వహించే అవకాశం ఉన్నందున అందోళన సమయంలో రైల్వే ఆస్తులకు నష్టం కలగకుండా జిల్లా ఎస్పీ ఎం.ఎస్ గౌతమిశాలి ఆదేశాలు మేరకు జిల్లా పోలీసు సమన్వయంతో అనకాపల్లి, ఎలమంచిలి, రేగుపాలెం, నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్ నందు, ఇతర రైల్వే ఆస్తులు, రైల్వే ట్రాక్ వద్ద అదనపు ఎస్పీ (క్రైమ్స్) బి.విజయభాస్కర్, అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ ఇన్ఛార్జి డీఎస్పీ పి శ్రీనివాసరావు అనకాపల్లి టౌన్ ఎస్‌హెచ్‌ఓ మోహన్‌రావు, ఎస్సై రామకృష్ణ, ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్, ఎస్సై అమ్మన్‌రావు, ఎలమంచిలి టౌన్ పిఎస్ ఎస్సై సన్యాసినాయుడు, ఎలమంచిలి రూరల్ పిఎస్, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు, ఎస్సై ప్రసాదరావు, ఎస్ రాయవరం పిఎస్ తదితర అధికారులు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన ముందుజాగ్రత్త చర్యలలో భాగంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారు.

# డా.ఎమ్.వి.వి.ఎస్ మూర్తి వర్ధంతి

రుషికొండ, అక్టోబర్ 2, ప్రభాతవార్త



గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ (గీతం) విద్యాలయాన్ని స్థాపించి చదానికి స్ఫూర్తిదాయక ఎమ్‌వివిఎస్ మూర్తికి మహాత్మాగాంధీ స్ఫూర్తి అని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి నాలుగవ వర్ధంతి సభలో ప్రముఖులు వెల్లడించారు. గీతం ఆవరణలోని డా.ఎమ్‌వివిఎస్ మూర్తి విగ్రహం వద్ద నివాళులర్పించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి పారిశ్రామిక రాజకీయ విద్యారంగాలలో డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. జీవితంలో విజయాలను, అపజయాలను సమానంగా స్వీకరించడం కష్టపడే తత్వం డాక్టర్ ఎమ్ వి వి ఎస్ మూర్తి నుంచి నేర్చుకోవాలని సూచించారు. ఎంత కష్టం అయినా గాంధీ మార్గంలో డా.ఎమ్‌వివిఎస్‌మూర్తి సాగించిన ప్రయాణాన్ని గీతం కొనసాగిస్తుందన్నారు కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్ గంగాధరరావు గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ్, గీతం ప్రొ వైస్ ఛాన్సలర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రొ-వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ బి గీతాంజలి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ ఎమ్ వి వి ఎస్ మూర్తి కుటుంబ సభ్యులు వివిధ కళాశాల డీన్‌లు ప్రిన్సిపాల్స్ ఎమ్ వి వి ఎస్ మూర్తికి నివాళులర్పించారు.

# గాంధీ అహింసామార్గం ద్వారానే ప్రపంచ శాంతి

## గాంధీ 153వ జయంతిలో గీతం అధ్యక్షుడు

రుషికొండ, అక్టోబర్ 2, ప్రభాతవార్త



వంద సంవత్సరాల క్రిందటి కంటే నేటి ప్రస్తుత యుద్ధ వాతావరణంలోనే గాంధీ అహింసా మార్గానికి అధిక ప్రాధాన్యత ఉందని, గాంధీ మార్గమే ప్రపంచానికి శాంతియుత పరిష్కారాలు చూపగలదని గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన మహాత్మాగాంధీ 153వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గాంధీ మార్గం సత్యం, ధర్మం, అహింసలపై ఆధారపడిందని ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపగలిగిన శక్తి గాంధీ మార్గానికి ఉందని పేర్కొన్నారు. గాంధీ చూపిన సత్యం ధర్మం అహింసను మనస్ఫూర్తిగా ఆచరింస్తే సమాజంలో విలువలు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్ గంగాధరరావు, గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి గీతాంజలి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద సంస్థలో వైభవంగా దేవీ నవరాత్రి మహోత్సవాలు

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



వన్‌టౌన్, 39వ వార్డు పరిధిలో వున్న శ్రీస్వామి వివేకానంద సంస్థలో దేవీ నవరాత్రి మహోత్సవాలు గత నెల 26వ తేదీ నుంచి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం సరస్వతి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. విద్యార్థుల కోసం సరస్వతిదేవికి ప్రత్యేక పూజలు జరిపించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు సరస్వతి పూజలో పాల్గొని జ్ఞానాన్ని ప్రసాదించాలని, విద్యలతల్లిని వేడుకున్నారు. వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, రౌండ్ టేబుల్ సేవా సంస్థ మక్సూద్ అహ్మద్, భరత్, రవి, డాక్టర్ కళ్యాణ్ చేతులమీదుగా విద్యార్థులకు పుస్తకాలు, ప్లాంక్‌లు, స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, రౌండ్ టేబుల్ సేవా సంస్థ మక్సూద్ అహ్మద్ తదితరులు జాతిపిత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. వృద్ధులకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీచేశారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఘనంగా ప్రారంభమైన దసరా మహోత్సవాలు

## ముఖ్యఅతిథిగా హాజరైన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డా.నరసింగరావు



పాడేరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

పాడేరు మెయిన్ రోడ్డు వద్ద దసరా మహోత్సవాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఘనంగా ప్రారంభం అయ్యాయి. ముందుగా శ్రీ దుర్గాదేవి విగ్రహాన్ని సు ంద్రుపుట్టు శ్రీ సాయిబాబా ఆలయం నుంచి మందుగుండు సామాగ్రి కాల్చుతూ, పూజా సామాగ్రితో భక్తులతో భారీ ఊరేగింపుగా మెయిన్ రోడ్డు మీదుగా అంబేద్కర్ జంక్షన్ వరకూ నిర్వహించి అక్కడ నుంచి మెయిన్ రోడ్డులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్దకు విగ్రహాన్ని తీసుకువచ్చారు. దుర్గాదేవి విగ్రహాన్ని మండపంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాప్రతిష్ట కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఎపిమెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి విగ్రహ పటిష్టతకు కావలసిన పసుపుకుంకుమ, గాజులు, కొబ్బరికాయ అరటిపండ్లు తదితరపూజా సామాగ్రిని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శిరస్సుపై పెట్టుకొని ఊరేగింపుగా వచ్చి మండపంలో ప్రత్యేక పూజలో తన భర్త డా.నరసింగరావుతో పాల్గొన్నారు. దసరా మహోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాడేరు సర్పంచ్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వెయ్యాకులు సత్యనారయణ, ప్రధానకార్యదర్శి యాదగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గంగపూజారి శివకుమార్, సహాయ కార్యదర్శి కూడి రామ్‌నాయుడు, బొజ్జనాగు, పచ్చరవీంద్ర, పచ్చబుజ్జి అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# గాంధీజి విగ్రహానికి వినతిపత్రం అందజేసిన టిడిపి శ్రేణులు



పాడేరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

గ్రామ పంచాయితీలకు సంబందించిన 14,15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం మళ్లించినందుకు నిరసనగా పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆద్వర్యంలో మహాత్మగాంధీజి జయంతి సందర్భంగా పాడేరు మెయిన్ రోడ్డులో ఉన్న గాంధీజి విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేసారు. అంతకుముందు గాంధీజి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు రాజమండ్రి నారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుళ్లి సుబ్బారావు, స్థానిక సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, గంగపూజారి శివకుమార్, ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, బుద్దజ్యోతి కిరణ్, కొట్టగుళ్లి రమేష్‌నాయుడు, భీంబాబు, డి.బుజ్జి, చిట్టిబాబు, మర్ల మణి, బూరెడ్డి నాగేశ్వరరావు, బొడ్డేటి వరలక్ష్మి, కుమారి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీ జన్మదిన వేడుకలు



మాకవరపాలెం అక్టోబరు 2 ప్రభాతవార్త

జాతి పిత మహాత్ముని జీవితమే నేటి తరానికి మార్గదర్శికంగా తీసుకోవాలని మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం లక్ష్మణకుమార్ అన్నారు. అదివారం మండల రెవిన్యూ కార్యాలయం సమీపంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాళలు వేసి ఘన నివాళి అర్పించారు. మాకవరపాలెం అర్యవైశ్య సంఘం వర్తక సంఘం సంయుక్త అధ్వర్యంలో గాంధీజీ జన్మదిన వేడులకు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మాకవరపాలెం ఆర్యవైశ్యసంఘం సభ్యులు కట్టారామారావు దంపతులచే గత 13 సంవత్సరాలు క్రితం గాంధీజీ విగ్రహ సమర్పణతో పాటు ఆవిష్కరణ జరిగింది. అప్పటినుంచి అర్య, వైశ్య వర్తసంఘం ఆధ్వర్యంలో ప్రతీఏటా మహాత్మాగాంధీ జన్మదిన వేడుకలు ఘణంగా నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఆదివారం మాకవరపాలెం ప్రధాన రహదారిలో సంఘ సభ్యులు గ్రామపెద్దలు విద్యార్థులు భారీర్యాలీ నిర్వహించారు. ప్రధానంగా గాంధీజీ చిత్రపటం పట్టుకొని భారీర్యాలీగా వెళుతూ రఘుపతి రాఘవ రాజారాం-పతీతపావన సీతారాం అంటూ నెమ్మదిగా పాడుతూ జరిగే ర్యాలీ చూపరులకు సైతం అకట్టుకుంది. గాందీజీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం సీనియర్ సభ్యులు పూసర్ల సర్వేశ్వరరావు గాందీజీ విగ్రహ సమర్పణ ఆవిష్కరణకు అధ్యులైన ఆర్యవైశ్యసంఘం సీనియర్ సభ్యులు కట్టారామారావు ఉపసర్పంచ్ రాము చేతుల మీదగా గాంధీజీ పూలమాళలు వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రాము మాట్లాడుతూ మండల పరిషత్ సముదాయం ప్రధాన రహదారి అనుకొని మహాత్ముని విగ్రహం ఏర్పాటుచేయలన్న తలంపుతో విగ్రహ సమర్పణతో పాటు అవిష్కరించి రామారావు దంపతుల ఆదర్శనీయులన్నారు. మాకవరపాలెం అర్యవైశ్య వర్తసంఘం వారు ప్రతీఏటా ఈ కార్యక్రమం నిర్వహించి వారు దేశభక్తి చాటుతురన్నారు. కార్యక్రమంలో గాంధీజీ జీవితంపై పలువురు ఉపన్యసించారు. కార్యక్రమంలో అయ్యన్నమాష్టారు ప్రకాష్ రుత్తల జమ్మిలు తదితరులు గాంధీజీ విగ్రహానికి పైలమాళలు వేసి ఘణనివాళి అర్పించారు.

# శాంతి, అహింసా మార్గాలే యువతరానికి ఆదర్శం

మాకవరపాలెం అక్టోబరు 2 ప్రభాతవార్త



గాంధీజీ చూపించిన శాంతి, అహింసా మార్గాలను నేతి యువతరం పాటిస్తూ వారి భావితరాల భవిషత్ రూపొందించుకోవాలని తామరం సర్పంచ్ గొంతిన చెల్లారత్నం పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం మహాత్మగాంధీ జన్మదినం సందర్భంగా తామరం సచివాలయ ఆవరణలో ఉన్న అయన విగ్రహానికి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన గొంతిన హరిబాబు వైస్, ఎంపిపి రుత్తల లక్ష్మితో కలిసి గాంధీజీ విగ్రహానికి పూల మాళలు వేసి ఘణనివాళి అర్పించారు. పెద్దలు హరిబాబు మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని గాంధీజీ అనాడే పిలుపునిచ్చిన విషయం ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇటువంటి మహనీయుల జన్మదినం వేడుకలు నిర్వహించడం వారు చేసిన త్యాగాలు నేటి యువతరానికి మార్గదర్శికంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాలదొర గ్రామపెద్దలు శ్రీధర్ దొర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భవానీ మాలదారణ భక్తులకు భారీ అన్న ప్రసాదకార్యక్రమం

## అన్నప్రసాద కార్యక్రమానికి విశేష స్పందన



పాడేరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజలు ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో శ్రీ మోద కిరణ్ మణి కంఠ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్‌కుమార్ మరియు ఆలయకమిటీ ఆధ్వర్యంలో భవానీ మాలదారణ చేసిన భక్తులకు భారీ అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు, ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు ముఖ్యఅతిధులుగా హాజరై ప్రారంభించారు. అన్నప్రసాద కార్యక్రమానికి భవానీ మాలధారణచేసిన వందలాది మంది భక్తులు హాజరై భిక్ష చేసారు. అలాగే భవానీ భక్తులతో పాటు పట్టణంలో ఉన్న ప్రజలు అన్న ప్రసాదం స్వీకరించడానికి వేలాది మంది హజరు కావడంతో అన్న ప్రసాద కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. అన్న ప్రసాద కార్యక్రమంలో శ్రీ మోద కిరణ్ మణి కంఠ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, బొడ్డుముకుంధరావు, ఉప్పలవెంకటరత్నం, బాలన్న, శివరాత్రి నాగేశ్వరరావు, ఆర్‌కె రాజు, సిద్దినాతి కొండలరావు, దాసరి ఈశ్వరరావు, కారందేముడు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజి జయంతి

## జాతిపిత గాంధీజి విగ్రహానికి వినతిపత్రం

పాడేరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా పాడేరు మెయిన్ రోడ్డు వద్ద ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గాంధీజి విగ్రహానికి సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టగుళ్లి సుబ్బారావులు పూలదండులు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకు సంబందించిన 14,15వ ఆర్థిక సంఘం నిధులు దారిమళ్లించి పంచాయితీల అభివృద్ధికి విఘాతం కలిగించేలా చేస్తున్నందుకు ప్రభుత్వ చర్యలకు నిరసనగా మహాత్మగాంధీ విగ్రహానికి పంచాయితీలకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని గాంధీజి విగ్రహానికి వినతి పత్రాన్ని పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు, పాడేరు సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుళ్లి సుబ్బారావు, ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, వార్డు మెంబర్లు కొట్టగుళ్లి రమేష్‌నాయుడు, వరలక్ష్మి, అమరావతి, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడతడే'అన్నీ'.. ఇప్పుడెవరూ పట్టించుకోలేదతడ్ని

## పార్టీనేతల పలకరింపుకునోచని అనారోగ్య' తెలుగు తమ్ముడు'

కొయ్యూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త



ఒకప్పుడు పార్టీలో ఎంతో చురుకైనపాత్ర పోషించి, నేతలనోళ్లలో ఆడిన తెలుగు తమ్ముడు ఇప్పుడు అనారోగ్యంపాలై రోజులతరబడి మంచంపట్టినా పార్టీనేతల కనీస పలకరింపుకు కూడా నోచుకోలేకపోతున్నాడు. కార్యకర్తల సంక్షేమమే తమ ధ్యేయంగా చెప్పుకునే తెలుగుదేశంలో ఒకప్పుడు చురుకైన పాత్రపోషించిన మండలంలోని చీడిపాలెంపంచాయితీ, చీడిపాలెం గ్రామానికిచెందిన టిడిపికార్యకర్త కాకూరు వెంకన్న సుమారు రెండేళ్లగా అనారోగ్యంతో ఇంటికే పరిమితమయ్యాడు. ఆరోగ్యం బాగున్నప్పుడు పార్టీబలోపేతంకోసం అహర్నిశలు పాటుపడ్డ కార్యకర్త వెంకన్నను ఇప్పుడు పలకరించే టిడిపినాయకుడే కరువయ్యాడు. వ్యక్తిగత ఉనికికోసం ఎప్పుడూ గ్రూపుతగాదాలకే పరిమితమైఉండే నియోజకవర్గస్థాయి టిడిపినేతలు అనారోగ్యంపాలైన టిడిపికార్యకర్త కాకూరువెంకన్నవైపు ఒక్కసారైనా చూస్తే బావుండునని పార్టీలోని పలువురు సహచరకార్యకర్తలు, పార్టీ అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# 'పాలన' చేతకాకే వైసిపి ప్రభుత్వ కక్షసాధింపు చర్యలు

## జిసిసి మాజీ చైర్మన్, టిడిపి నేత ఎంవివిప్రసాద్ ధ్వజం



కొయ్యూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

'వెనకటికొకడు 'నీళ్ల'మోయలేక..'కాళ్ల'వంకర' అన్నాడన్నచందంగా ప్రస్తుతం సిఎంజగన్ పాలన సాగుతోందని, పాలనచేతకాక ప్రతిపక్షాలపై కక్షసాధింపుచర్యలకు దిగుతూ దిగజారుడుతనంగా వ్యవహరిస్తున్నారంటూ జిసిసిమాజీచైర్మన్, టిడిపిఎస్టీసెల్‌రాష్ట్రనేత ఎంవివిప్రసాద్ ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-ఐటిడిపి అధ్యక్షుడుగా ఉన్న టిడిపినేత చింతకాయలవిజయ్‌కు చెందిన హైదరాబాదులోని ఇంటిలోనికి సిబిఐఅధికారులు దౌర్జన్యంగా ప్రవేశించి, పసిపిల్లలను సైతం భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఐటిడిపి అధ్యక్షుడుగా ఉన్నంతమాత్రాన సోషల్‌మీడియా ఇచ్చిన ట్రోల్స్ అన్నింటికీ చింతకాయల విజయ్‌ను బాధ్యుడు చేయడం సరికాదన్నారు. గతంలో ప్రభుత్వవైఫల్యాలను ఎత్తిచూపితే వెంటనే ప్రభుత్వాధినేతలు ఆ వైఫల్యాలను సరిచేసేవారని, కాని ప్రస్తుత వైసిపిప్రభుత్వహయాంలో తప్పులు ఎత్తిచూపినవారిపై తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏ గ్రామంలోనూ అభివృద్ధిపనుల ఊసేలేదని ప్రసాద్ అన్నారు. తప్పులు ఎత్తిచూపినవారిపై తప్పుడుకేసులు పెడుతూ ప్రతిపక్షాల నోరుమూయించాలనుకోవడం రాజకీయాల్లో మంచి సాంప్రదాయం కాదన్నారు. అలాగే రాజ్యాంగం ప్రసాదించిన వ్యవస్థలను వ్యక్తిగతకక్ష సాధింపులకు వినియోగించుకోవడం రాజ్యాంగవిరుద్ధమన్నారు. ప్రస్తుత వైసిపిప్రభుత్వ పాలనతీరును ప్రజలు గమనిస్తున్నారని, సరైనసమయంలో సరైనరీతిలో గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపినేత ఎంవివిప్రసాద్ అభిప్రాయపడ్డారు.

# అహింసావాది, జాతిపిత మహాత్మాగాంధీ

## మంపలో ఎంపిపి బడుగు రమేష్ - పలుచోట్ల గ్రామసభలు

కొయ్యూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త



దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఎందరో మహానుభావుల్లో జాతిపిత, అహింసావాదియైన మహాత్మాగాంధీ అగ్రగణ్యుడని, అతన్ని స్మరించుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతీఒక్కరిపైఉందని ఎంపిపి బడుగురమేష్ అభిప్రాయపడ్డారు. ఆదివారం గాంధీజయంతి సంధర్భంగా మండలంలోని పలుగ్రామసచివాలయాల్లోనూ, ఇతరచోట్ల జాతిపిత స్మరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులోభాగంగా మంపలో ఏర్పాటుచేసిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిపి గాంధీచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అటుపై మాట్లాడుతూ సత్యం, అహింస ఆయుధాలుగా చేసుకుని సహాయనిరాకరణ, ఉప్పుసత్యాగ్రహం వంటి ఉద్యమాలు నడిపి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుడు గాంధీజీ అంటూ కొనియాడారు. ఆయన నడిచిన అహింసాయుతబాటలో నడిస్తే మంచిసమాజం ఏర్పడుతుందన్నారు. గ్రామస్వపరిపాలన గాంధీతో ఆలోచనలతోనే రూపుదిద్దుకుందన్నారు. అటుపై గ్రామసచివాలయంలో పంచాయితీసమస్యలను, వాటి పరిష్కారమార్గాలను చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ త్రినాథ్‌పడాల్, వాసు, కొండబాబు, వీరబాబు, పోలోజుసత్తిబాబు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. మండలంలోని డౌనూరులో సర్పంచ్ పొట్టికభవాని, పొట్టికపోతురాజు, సురేష్‌పట్నాయక్, సచివాలయసిబ్బంది పాల్గొనగా, కంతారంలో గాడిసత్యనారాయణ, షేక్‌అమ్మాజి, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు. కొండగోకిరిలో గోకిరియువచైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతిలో మురళీకృష్ణ, స్వామి, రాజేష్, దానియేల్‌రాజు పాల్గొనగా కొయ్యూరులో వైసిపినేతలు లాలంశేఖర్, నర్సింహమూర్తి నేతృత్వంలో గాంధీవిగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించగా, యు.చీడిపాలెంలో సర్పంచ్ దడాలరమేష్, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంతో గాంధీ జయంతి జరపగా, చిట్టింపాడులో సర్పంచ్ నేమానినూకాలమ్మ, జెడ్పీటిసి వారానూకరాజు, ఎంపిటిసి బిడిజానఅప్పారావు, సచివాలయ సిబ్బంది జయంతి నిర్వహించగా మూలపేటలో సర్పంచ్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గాంధీజయంతి వేడుకలు జరిపారు.

# మహాత్మా.. మా పంచాయితీ నిధులు మాకిప్పించండి

## గాంధీవిగ్రహానికి వినతినిచ్చి నిరసన తెలిపిన టిడిపి నేతలు, సర్పంచులు



కొయ్యూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మహాత్మా.. మీరైనా స్పందించి రాష్ట్రప్రభుత్వం అడ్డగోలుగా లాక్కున్న పంచాయితీనిధులను తిరిగి పంచాయితీలకు ఇప్పించాలంటూ'టిడిపినేతలు గాంధీ విగ్రహానికి వినతినిచ్చి వినూత్నంగా నిరశన తెలిపారు. ఆదివారం గాంధీజయంతి సంధర్భంగా కొయ్యూరులో ముందుగా గాంధీవిగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన టిడిపినేతలు, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, సర్పంచ్‌లు మాకాడబాలరాజు, వెంకటలక్ష్మి, పీటాసింహాచలం, టిఎన్‌టియుసి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి అనిశెట్టిచిరంజీవి, మేడిబోయినచక్రరావు అటుపై గాంధీ విగ్రహానికి వినతినందించారు. సిఎంజగన్ లాక్కున్న పంచాయితీనిధులను తిరిగి పంచాయితీలకు ఇప్పించి గ్రామాల్లో గ్రామస్వపరిపాలన సాధనకు సహకరించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపినేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖలో భీమ జ్యూయలరీ ప్రారంభం







7వ పేజీ తరువాయి

అభిరుచులకు అనుగుణంగా ఆధునిక ట్రెండ్స్ ప్రకారం, భీమ తమ ఆభరణం స్వచ్ఛత యొక్క ఉన్నత ప్రమాణాలైన 916 హాల్ మార్క్‌ను కలిగి ఉంటుందన్నారు. చైన్స్, గాజులు, ఆభరణాలు, డిజైనర్‌వేర్, వజ్రాలు, బంగారం, వెండి ఆభరణాలను నిష్కలంకమైన పనితనంతో సమకాలిన, సాంప్రదాయ డిజైన్స్‌ను భీమ అందిస్తుందన్నారు. మా ఖాతాదారుల జీవితంలోని ప్రతి దశలోనూ పాపాయి కడియాల నుంచి మంగళకరమైన మంగళ సూత్రం వరకు భీమ ఒక ముఖ్య భూమికను పోషిస్తున్నందుకు మాకు చాలా గర్వంగా ఉందని డాక్టర్ బి.గోవిందన్ తెలిపారు. వివిధ ప్రాంతాల అభిరుచులకు అనుగుణంగా ట్రెండ్స్ ప్రకారం భీమ తన ఆభరణాలను స్థిరంగా రూపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాలు సంస్థ ప్రతినిధులు గాయిత్రి సుహాస్, ఎంఎస్ సుహస్, దీపా కపూర్, సుదీర్ కపూర్, ఆర్తీ గురురాజ్, గురురాజ్, జయ, శివన మేనేజర్ కృష్ణభాస్కర్, వివిధ సంస్థల ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.





## హనుమంత వాహనంపై వేంకటాద్రి రామునిగా శ్రీమలయప్పస్వామి

అల్లిపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



శ్రీవారి సాలకట్ల బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం శేషాచలాదీశుడు శ్రీరాముని అవతారంలో ధనుస్సు, బాణం, ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చాడు, వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తుల అడుగడుగునా కర్పూరహారతలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతు వాహనం భగవత్ భక్తిప్రాప్తి హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు



రామాయాణంలో మారుతి స్థానం అద్వితీయ చతుర్వే నిష్ణాతుడుగా నవవ్యాకరణ పండితుడుగా లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన హనుమంతుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శన మిచ్చారు. గురుశిష్యులై శ్రీరామ హనుమంతులు తత్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్యావాహకరూపంలో ఈ ఇరువురినీ చూసిన వారికి వేదాలతత్వం ఒనగూరుతుంది వాహన సేవలలో శ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీ చిన్నజీయర్ స్వామి, సుప్రీంకోర్డు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్, ఎపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్ దేశ మొట్టమొదటి మాజీ రాష్ట్రపతి రామ్‌భరణ్ యాదవ్‌ను కలిసిన వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



ప్రపంచ ప్రఖ్యాత గాంచిన ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపు పొందిన నేపాల్ దేశ రాజధాని ఖాట్మండ్‌లో గల పసుపతి నాథ్ ఆలయాన్ని విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఆదివారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివుడు పశుపతి నాథ్‌గా వెలుగొందిన ఎంతో విశిష్టత గల ఈ ఆలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని వంశీకృష్ణ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా నేపాల్ దేశ మొట్టమొదటి మాజీ రాష్ట్రపతి రామ్‌భరణ్‌యాదవ్‌ను ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేపాల్ ప్రపంచంలో పర్యాటకులను ఆకర్షించే ప్రాంతమని నేపాల్ ప్రజలు ఎంతో స్నేహ పూరిత స్వభావం కలిగి ఉన్నారని అన్నారు. లోయలు, నదులు, సెలయేళ్ళు పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రాలతో ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర నియోజకవర్గం పరిధిలో మూడు నూతన డా.వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం

అల్లిపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో నూతనంగా నిర్మించిన డా.వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యుపిహెచ్‌సి) విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, 43వ వార్డు కార్పొరేటర్ పి ఉషశ్రీ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగింది. 49వ వార్డు ఎస్ఆర్ నగర్‌లో 99 లక్షల 90వేల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన డా.వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 53వ వార్డు శివనగర్‌లో 99 లక్షల 98వేల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన డా.వైఎస్ఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 43వ



వార్డు శ్రీనివాస్‌నగర్ దాడి రమణమూర్తి కళ్యాణ మండపంలో 23 లక్ష 88వేల రూపాయలు వ్యయంతో నిర్మించిన డా.వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య క్రేంద్రం ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ రెహ్మాన్, వికెపిసిపిఐఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, డిఎంహెచ్ఓ కె విజయలక్ష్మి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, కంటిపాము కామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్ రెయ్యి వెంకటరమణ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు సీనియర్ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, మాజీ కార్పొరేటర్లు, జివి రమణి, బులుసు జగదీష్, బాక్సర్ రాజు పోతు సత్యనారాయణ, రవి, గుజ్జు వెంకటరెడ్డి, కెపి రత్నాకర్, జీవీఎంసీ అధికారులు, అనుబంధ సంఘాలు అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్ నియామకాలకై దరఖాస్తుల ఆహ్వానం

పిఎంపాలెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

కమిషనర్, వైద్య ఆరోగ్య శాఖా, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల అనుసరించి మెడికల్ ఆఫీసర్ కాంట్రాక్ట్ పద్ధతిపై రూల్ ఒఫ్ రిజర్వేషన్ నిమామకంలు జరుపుటకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని ఆసక్తిగల అభ్యర్థులు వారి దరఖాస్తుతో పాటు వారి విద్యా ధృవపత్రాలతో పాటు ఒక జెరాక్స్ కాఫీ ఈనెల 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి కార్యాలయం విశాఖపట్నం వారికి సమర్పించవలెనని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆరిలోవలో వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్లు ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని

ఆరిలోవ, అక్టోబర్ 2, ప్రభాతవార్త



కార్పొరేటర్ ఆసుపత్రిలకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డి ధ్యేయమని ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం తూర్పు నియోజకవర్గం పరిధిలోగల 11వ వార్డు బాలాజీనగర్, 13వ వార్డు ఆరిలోవ కాలనీ నందు ఎన్ యు హెచ్ యమ్ నిధులతో నూతనంగా నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రానికి జిల్లా ఇంచార్జు, రాష్ట్ర వైద్యశాఖ మం త్రివర్యులు విడదల రజని, నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి, విఎంఆర్డీఏ చైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, జిల్లా కలెక్టర్ డా॥. ఏ. మల్లిఖార్జున, జీవీయంసీ కమిషనర్ పి. రాజాబాబు, వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత కలిసి వైఎస్సార్ హెల్త్ క్లినిక్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రజని మాట్లాడుతూ అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవసరాల మేరకు అన్ని రకాల మందులను, వైద్య సేవలను పేదలకు అందుబాటులో ఎ ౦ దు ౦ చ డ వే ప్ర భు త్వ లక్ష్యమన్నారు. ఈ ప్రాంత ప్రజలందరూ ఆరోగ్య కేంద్రంలో అందించు వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు.


వార్త

# రిపోర్టర్లు కావలెను

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ

రిపోర్టర్లు కావలెను

విశాఖపట్నం సిటీ, పెందుర్తి, కశింకోట, హుకుంపేట రిపోర్టర్లు కావలెను. అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-10-2022 గురువారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312


## మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కన్నబాబు

ఎలమంచిలి, అక్టోబర్ 2, ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు.వి.రమణమూర్తి (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ)లు అచ్చుతాపురం మండలం మార్టూర్ గ్రామంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మార్టూరు గ్రామంలో భవాని భక్తులు ఏర్పాటుచేసిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో అచ్చుతాపురం మండలం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భవాని భక్తులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం



ఆరిలోవ, అక్టోబర్ 2, ప్రభాతవార్త

జీవీయంసీ 12వ వార్డు పెదగదిలి స్మశాన వాటిక ప్రాంగణంలో ఆదివారం శ్రీకృష్ణ యువజన సేవ సంఘం అధ్యక్షులు బొట్ట అప్పలరాజు ఆధ్వర్యంలో సుమారు 30 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ హాజరయ్యారు. అనంతరం ఆమె చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, సన్మానవాటిక అభివృద్ధికి గ్రామ అధ్యక్షులు బొట్ట అప్పలరాజు తన సొంత నిధులతో మొక్కలు నాటుతుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట సేవాధళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, వంశీకృష్ణ యువసేన ధూళీ రఘు, కంబాల సూరిబాబు, కడుపుట్ల అప్పారావు, బొట్ట రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును అమ్ముకోవద్దు

### -అహింసా విధానంతో బంగారు భవిష్యత్ - మీడియాకు లక్ష్మణ రేఖ లేదు : -హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వి.ఈశ్వరయ్య



అల్లిపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

సమాజంలో వ్యవస్థలు మారాలంటే ప్రతిఒక్కరూ వారికి కేటాయించిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని అలా కాకుండా ఓట్లను అమ్ముకుంటే అభివృద్ధి కుంటిపడుతుందని హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి ఏపీ ఉన్నత విద్యామండలి మోనటరింగ్ కమిటీ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య అన్నారు. ఆదివారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్‌క్లబ్ వైజాగ్ జర్నలిస్టు ఫోరమ్ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంయుక్త ఆధ్వర్యంలో జస్టిస్ ఈశ్వరయ్యకు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సమకాలీన అంశాలపై విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం ఉత్తర భారతదేశంలో ఓటు్లు అమ్ముకునే అరాచకాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రజలకు మంచి విద్య వైద్యం అందించాల్సిన బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అన్నారు. సత్యంనాయ్యం, ధర్మం, అహింసా పద్దతులను పాటించడంతో రానున్న తరాల వారికి బంగారు భవిష్యత్ ఉంటుందని హింసను ప్రొత్సహిస్తే సమాజం అన్నివిధాలా పాడైపోతుందన్నారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్ని పతనమయ్యే స్థితికి చేరాయని భారతదేశం మాత్రం అభివృద్ధి దిశగా ఎయనిస్తుందన్నారు. మీడియాకు ఎవరూ నియంత్రించలేరని ఇప్పటికే ఈ విషయాన్ని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. విజ్ఞత పాటించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మీడియాపైనే ఉందన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున అందరికీ ఉపయోగపడేరీతిలో సందేశాన్నిచ్చిన ఈశ్వరయ్యకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సామాజానికి దగ్గరగా ఉండే వ్యక్తులతో మీట్ ది ప్రెస్‌లు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే గాంధీ జయంతి రోజున జస్టిస్ ఈశ్వరయ్యను ఘనంగా సత్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపిత ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ విశాఖ జిల్లా ప్రతినిధి బి కె రామేశ్వర వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యవర్గ సభ్యులు పి వరలక్ష్మి, ఎంఎస్ఆర్ ప్రసాద్, ఇరోతి ఈశ్వరరావు, దొండా గిరిబాబు, సనపల మాధవరావుతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం ముగింపు

పిఎంపాలెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం, జిల్లా శిక్షణ కార్యక్రమంనందు గత పది రోజుల నుండి 6, 7 మాడ్యూల మీద అర్బన్ ఆశా కార్యకర్తలకు శిక్షణ నిర్వహించారు. ఈ ముగింపు శిక్షణయందు ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డా। విజయలక్ష్మి పాల్గొని ఆశాకార్యకర్తలు అందరూ కూడా మాతృయ మరణాలు, శిశు మరణాలు తగ్గించాలని, ప్రతీ బుధవారం, శనివారం వ్యాధి నిరోధక కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలియజేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని ప్రతీ శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిరంతరం చేస్తూ వ్యాదులు రాకుండా చూడాలని ప్రతీ మొదటి మంగళవారం ఆశాకార్యకర్తల సమావేశమునకు విదిగా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఓ సత్యవతి, హెచ్ఇఓ ధర్మేంద్ర, సిహెచ్ఓ వై.స్వర్ణలత, హెల్త్ ఎడ్యూటర్‌లోఈ్మ, డిసియం వి.మణికుమారి, డిఇఓ వినయ్, ఆశాకార్యకర్తలు, పాల్గొన్నారు.

## 63వ వార్డులో పేదవారు కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న పేదవారికి 45 మందికి ఆపరేషన్

అల్లిపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



63వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు కంటి సమస్యలతో చాలామంది పేదవారు వార్డులో ఇబ్బంది పడుతున్నారని గమనించి వెంటనే ఏటీఆర్ ట్రస్ట్ ద్వారా 45 మందికి ఆపరేషన్ చేయించిన ఆడారి ఆనంద్‌బాబు ఆదివారం గాంధీ జయంతి సందర్భంగా వార్డు ఇంచార్జి పిలక రామ్మోహన్ రెడ్డి, వార్డు అధ్యక్షులు సోమాధులు సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో 70మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఆనంద్‌బాబు వచ్చిన రెండు నెలల కాలంలోనే మా గ్రామానికి సొంత నిధులతో ఇంత మంచి సహాయం చేసినందుకు మా గ్రామం తరపున ప్రజలు అందరూ కూడా రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపీ నాయకులు కొట్నాల రవి, బొద్దు దుర్గారావు, కేబుల్ రాజు, కమార్‌స్వామి, నరసింహమూర్తి భానోజీరావు, శంకర్, నిర్మలానంద్, అనిల్, నీలా పాత్ర, శశి, కాకర రవి, కిషోర్‌కుమార్, సూరాడపెంటారావు, రమణ మూర్తి వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా నియోజకవర్గం నాయకులతో సమీక్షా సమావేశం

### ఎలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు



ఎలమంచిలి, అక్టోబర్ 2, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలం కొండకర్ల వద్ద గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్లు నమోదు కార్యక్రమానికి సంబంధించి నియోజకవర్గం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎలమంచిలి శాసనసభ్యులు యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమాకుమారి, మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పిటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల మండల పార్టీ అధ్యక్షులు, అభిమానులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడికి ఘననివాళి

### మంత్రి చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ

ఆరిలోవ, అక్టోబర్ 2, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు ఆరిలోవ ఆఖరిబస్టాండ్ నందు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు విడదల రజని, నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి, విఎంఆర్డీఏ చైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల కలిసి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం ఆరోగ్యశాఖ మంత్రి రజని చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, బొని శివరామకృష్ణ, స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు పొందిన ఆడారి ఆనంద్‌కుమార్

### తదుపరి అన్నసంతర్పణ కార్యక్రమం

అల్లిపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



పారిశ్రామిక ప్రాంత వార్డు కార్పొరేటర్లు గులిగిందల లావణ్య, పుర్రే పూర్ణ సురేష్ ఆలయ కమిటీ చైర్మన్ పిళ్ళా శంకర్రావు ఆహ్వానం మేరకు గాజువాక డిపో ఏరియా నందు వేంచేసియున్న శ్రీ దుర్గాదేవి అమ్మవారిని దర్శంచుకుని ఆడారి ఆనంద్‌కుమార్ పండితుల ఆశీస్సులు పొందారు అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 60వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు పివి సురేష్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ ఆహ్వానం మేరకు హనుమాన్ నగర్ సంజీవయ్యకాలనీలో దుర్గాదేవిని దర్శించుకుని అన్నసంతర్పణ



కార్యక్రమాన్ని ప్రారంభించారు. 61వ వార్డు కొణతాల సుధాజగనో్మహన్‌రావుతో కలిసి జనతా కాలనీ శ్రీ దుర్గా దేవిని దర్శించుకోవడం జరిగింది. 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏకెసి కాలనీలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి వేడుకలు సందర్భంగా దుర్గాదేవిని దర్శించుకుని అన్నసంతర్పణ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్యస్టాండింగ్ కమిటీ మెంబర్ పివి సురేష్ 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధాజన్మోహన్‌రావు ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, 58వ వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణ, 59వ వార్డు ఇంచార్జి రేవళ్ల సత్యనారాయణ, అయితంశెట్టి గోపి, ఆలయ కమిటీ చైర్మన్ పిల్లా శంకర్రావు, కమిటీ సభ్యులు పెద్దఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు తరముల కుటుంబ సభ్యుల అపూర్వ కలయిక

**అరకులోయ, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



అరకువేలి లూథరన్ మిషన్ - బెంజిపూర్ లూథరన్ దేవాలయంలో ఆదివారం ఆరాధన లో ఐదు తరాల వారసులు పాల్గొన్నారు. సుమారు నూట ఇరవై సం.ల చరిత్ర గల బెంజిమన్ దాస్ వారసులు ఈ ఆదివారం కలుసుకున్నారు. ఎంతో దూర ప్రాంతంలో స్థిరపడిన కుటుంబసభ్యుల ఐక్యత, అభివృద్ధి, ఆశీర్వాదం కొరకు రెవ.బి.ఇ.సంజీవ్ కుమార్ డైరెక్టర్ దేవుని సందేశం అందించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కుటుంబ సభ్యులు హేమంత్ కుమార్ దాస్, శాంతి భూషణ్ రాజ్, అనంచంద్ దాస్, సతీష్ చంద్ర దాస్, ప్రియాంక దాస్, విజయనిర్మల, ఫ్లోరెన్స్ ప్రశాంతి, సుప్రియ, శామ్యూల్ దాస్, ప్రేమ్ కుమార్, హర్ష, శ్రేయష్, సంజయ్, మేరీ మణి, రాజా ప్రసన్న, వెరోనిక, ప్రతాప్ చంద్ దాస్ శునేమి, చిన్నారులు పాల్గొన్నారు. దేవుని సన్నిధిలో కృతజ్ఞత ఆరాధన ప్రార్థనలు చేశారు.

## ఘనంగా మహత్మ గాంధీ జయంతి

**పి.ఎం.పాలెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



మహత్మ గాంధీ జయంతి సందర్భంగా చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిళ్లా సూరిబాబు, పి.వి.జి.అప్పారావు, పిళ్లా లక్ష్మణ, పీస రామారావు, జగుపిల్లి అప్పారావు, జగుపిల్లి నరేష్, పిళ్లా అప్పన్న, పిళ్లా అప్పారావు, వానపిల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతీ దేవీ అలంకారంలో దుర్గమ్మ

**పి.ఎం.పాలెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

దేవీ శరన్నవరాత్రులలో భాగంగా కొమ్మాది అష్టలక్ష్మి దేవాలయంలో ఏడావ రోజు సరస్వతీ దేవీ అలంకారంలో పూజలు నిర్వహించి, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర స్వామి భక్తులచే పూజలు చేయించారు.

## ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

**అరకులోయ, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా మహనీయుల చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ జాతిపిత గాంధీ స్వతంత్ర సాధనకు ఎంతో కృషి చేశారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత మాట్లాడుతూ అహింసే గాంధీ ఆయుధం అన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ జై జవాన్.. జైకిసాన్ అని నినాదించిన శాస్త్రి, గాంధీ అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలన్నారు. ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, పి.సుందరిరాణి, ఎన్.నాగేశ్వర రావు, బి.గుర్రయ్య, ఎం.అనితా కుమారి, ఎస్.రాజు, కె.గోపాలకృష్ణ, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు పాల్గొన్నారు.

## నూతన మద్యం షాపుల అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ : ఐద్వా

**అరకులోయ, అక్టోబర్ 2 ప్రభాతవార్త**




రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎక్సైజ్ పాలసీ ద్వారా నూతన మద్యం షాపులకు అనుమతి ఇస్తూ జీవో నెం667ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఐద్వా రాష్ట్ర నాయకులు వి.వి.జయ తెలిపారు. ఎక్సైజ్ పాలసీ ద్వారా ఇప్పటివరకు 2934 మద్యం షాపులు కొనసాగు తాయని వాటికి అదనంగా టూరిస్ట్ ప్రదేశాలలో కూడా షాపులకు అనుమతి ఇవ్వడాన్ని గిరిజన మహిళా సంఘం (ఐద్వా) తీవ్రంగా వ్యతిరేకిస్తుం దని తెలిపారు. తక్షణం జీవోను వెనక్కు తీసుకోవాలని గిరిజన మహిళా సంఘం డిమాండ్ చేస్తుందని తెలిపారు. మండల కమిటీ మెంబర్ పి.రుక్మిణి, మోనిమా, అప్పలమ్మ, సంధ్య, చంప, భాను పాల్గొన్నారు.

## మహాత్ముడికి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఘన నివాళి

**పాడేరు, అక్టోబర్2, ప్రభాతవార్త**



జాతి పిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా పాడేరు మెయిన్ రోడ్డు వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్ముడు అహింసా మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం కోసం ఎలాంటి పోరాటం చేశారు. ఆయన చేసిన ఉద్యమాలు చారిత్రలో ఎందుకు లిక్కించబడిందన్న విషయాలను పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి వివరించారు ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నరసింగ రావు, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, సర్పంచ్‌లు సీదరి రాంబాబు, లకే పార్వతమ్మ, ఉపసర్పంచ్ సత్య నారాయణ, ఎంపిటిసి లకే రామకృష్ణ పాత్రుడు, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, నరసింహా మూర్తి, వ్యవసాయ శాఖ జిల్లా సలహామండలి అధ్యక్షులు ఎం సరస్వతి, సీనియర్ నాయకులు ఎస్వీ రమణ, కన్నాపాత్రుడు, సూరిబాబు, ఊర్వశీ రాణి, సుశీల, నాగేంద్ర పాల్గొన్నారు.




## రక్తదాన శిబిరం ప్రారంభం

**పాడేరు, అక్టోబర్2, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా పాడేరు హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్‌లో గాంధీ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ రోణంకి రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేస్తున్న స్థానిక యువత వివరాలను తెలుసుకుని పాడేరులోనే రక్తంశుద్ధి చేయుటకు కావలసిన ఎక్విప్మెంట్స్ వాటిలో పనిచేసే ఉద్యోగులను నియమించి నట్లయితే రక్తం కొరకు విశాఖపట్నం వెళ్ళవలసిన అవసరం లేదని ఈవోతో వివరించడం జరిగింది. రక్తహీనతతో బాధపడే ఆదివాసి బిడ్డలకు ఉపయోగపడే రక్తం కొరకు ఎంతైనా సహకరించగలరని సానుకూలంగా పిఓ స్పందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా వైస్ చైర్మన్ సోనాయి గంగరాజు, ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, ట్రెజరీ టి.అప్పారావు. పాలకవర్గ సభ్యులు మటన్ సూర్యనారాయణ, జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, డా.విజయ పాలకవర్గ సభ్యులు లోహిత జయలక్ష్మి సింహాచలం పాల్గొన్నారు.

## ఆదివాసీ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**పాడేరు, అక్టోబర్2, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ అధ్యక్షులు బూడిదే చిట్టిబాబు ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 53వ జయంతిని పురస్కరించుకొని పాడేరు మెయిన్ రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజు నాయుడుచే జాతీయ జెండా ఎగురవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికి జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షులు సూర్ల సావిత్రి, గాల్లోంగి లక్ష్మీకొండమ్మ, ప్రధాన కార్యదర్శి బి.సూర్యకళ, జిల్లా సభ్యురాలు కిల్లో ఊర్వశి రాణి, జిల్లా కోశాధికారి రంధి చిన్నయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుళ్లి సుబ్బారావు, వంతల కుమారి శెట్టి బాలన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బొంజునాయుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రసాదించిహక్కులు చట్టాలు పరిరక్షణకై రేపటి నుండి జిల్లా నాలుగు మూలలు పర్య టించి రాజకీయాలకు అతీతంగా ఆదివాసులకు సంక్ర మించిన చట్టాలు రాయితీ రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలపై, ఆదివాసీ ప్రజలకు అవగానా కల్పించే కార్యక్రమం చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీకి సంబంధించిన 14,15వ ఆర్థిక సంఘ నిధులు రాష్ట్ర ప్రభుత్వం మళ్లింపులపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు అసంతృప్తి వ్యక్తం చేశారు.

## గ్రామ సచివాలయం ఏర్పాటు విప్లవాత్మకమైన మార్పు

### మహాత్మా గాంధీజీ కలల కన్న గ్రామ స్వరాజ్యంగా దిశగా అడుగులు వేసిన తొలి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి : ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి





**పాడేరు, అక్టోబర్2, ప్రభాతవార్త**

గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు అనేది దేశ చరిత్రలోనే విప్లవాత్మకమైన మార్పు అని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. గాంధీజీ కలల కన్న గ్రామ స్వరాజ్యం దిశగా దేశంలోనే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అడుగుల వెయ్యగలిగారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గాంధీ జయంతిని పరిష్కరించుకొని ఆంధ్రప్రదేశ్‌లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి మూడేళ్ళు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞత సభను పాడేరు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రసంగిస్తూ గ్రామ సచివాలయ వ్యవస్థ వలన పరిపాలన మరింత సులభతరం అయిందని ప్రజల దగ్గరకి అధికారులు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆమె అన్నారు. గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేసేందుకు ఈ గ్రామ సచివాలయ వ్యవస్థ ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. రాజకీయ నాయకులతో సంబంధం లేకుండా ప్రజలకు ఏ అవసరం వచ్చినా వారే నేరుగా సచివాలయాల ద్వారా వారి అవసరాలను తీర్చుకోగలుగుతున్నారని ఇది నిజంగానే గొప్ప విప్లవమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సచివాలయం వ్యవస్థ ద్వారా 1,60,000 మందిని సచివాలయ ఉద్యోగులుగాను, నాలుగు లక్షల మందికి వాలంటీర్లు గాను ఉద్యోగ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. ఇటువంటి కృతజ్ఞతాభినందన సభను ఏర్పాటు చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చెప్పారు. గ్రామ సచివాలయాలు కేంద్రంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలకు అందిన సంక్షేమ ఫలాల వివరాలు తెలియజేయటమే కాకుండా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తగు కార్యాచరణ రూపొందించారని, దీని ద్వారా సచివాలయానికి రూ.20 లక్షలు కేటాయించారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి గుర్తుచేశారు. ఎంపీపీ రత్నకుమారి, డి.గొందూరు సర్పంచ్ రాంబాబు, కాడేలి సర్పంచ్ బసవన్నదొర, వంతాడ పల్లి సర్పంచ్ మాదెల రమణమ్మ, మాజీ ఎంపీపీ ఎస్.వి రమణమూర్తి, పాడేరు ఎం.పి.డి.ఓ సాయి నవీన్, సచివాలయ ఉద్యోగుల యూనియన్ ప్రెసిడెంట్ లకే నాని పాత్రుడు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకి ఘన నివాళులు

**పాడేరు అక్టోబరు 2 ప్రభాతవార్త**



జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి దినోత్సవం సందర్భంగా వారి చిత్రపటాలకు కలెక్టర్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ కార్యాలయంలో ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల కృష్ణ ఆదివారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పీఓ మాట్లాడుతూ బాపూజీ ఆలోచనలు, సిద్ధాంతాలు ఆచరణీమన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం అధికారులు, ఐటిడిఏ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతిపితకి ఘన నివాళి

**జి.మాడుగుల, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

జి.మాడుగుల గ్రామంలో జాతిపిత స్వర్గీయ గాంధీ జయంతిని మండల తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నిర్వహించారు. అలాగే గాంధీ ఆచరించిన త్యాగాలను, అహింస మార్గాలను గుర్తుచేశారు. రాష్ట్ర ఎస్టిసెల్ ఉపాధ్యక్షుడు ఎస్.చిట్టిబాబు, మండల అధ్యక్షుడు వి.కొండలరావు, ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం, ఎస్.నాగబ్బాయి, కె.కొండబాబు, జి.భాస్కర్ రావు, బాబురావు, కొండలరావు, కె.భీంబాబు, ఎల్.రామకృష్ణ, వెంకట్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీక్షలు చేపట్టిన భవానీ భక్తులు

**నక్కపల్లి, అక్టోబరు 2 ప్రభాతవార్త**



ఈ ఏడాది భవానీ దీక్షా విరమణల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమైంది. గత నెలలో నక్కపల్లి మండలం లోని అనేక గ్రామాల్లో వందల సంఖ్యలో భక్తులు భవానీ దీక్షలు చేపట్టారు. మండల, అర్థమండల దీక్షలు పూర్తయిన భవానీ దీక్షాపరుల్లో చాలా మంది ఆదివారం నుంచి దీక్షా విరమణల కోసం విజయవాడ బయల్దేరి వెళ్లారు. ఆయా గ్రామాల్లో గురుభవానీల ఆధ్వర్యంలో దీక్షాపరులు అమ్మవారి బంధాలు ధరించి ఇంద్రకీలాద్రికి పయనమయ్యారు. నక్కపల్లి మండలం ఉపమాక దుర్గాదేవి ఆలయం వద్ద గురుభవానీ దవరసింగి రాంబాబు దీక్షా పరులకు బంధాలు కట్టారు.

## విజయవంతంగా సాగుతున్న భవానీల ఉచిత భిక్ష



**నక్కపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నక్కపల్లి టి.సుబ్బరామి రెడ్డి కళ్యాణ మండపంలో గత నెల 23 నుంచి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో భవానీ దీక్షాపరులకు ఏర్పాటు చేసిన ఉచిత భిక్ష కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఆదివారం పాటిమీద గ్రామానికి చెందిన రావి చిన్నా సుమారు 300 మంది భవానీ దీక్షా పరులకు భిక్ష ఏర్పాటు చేశారు. ముందుగా అమ్మవారికి గురుభవానీ దవరసింగి రాంబాబు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భిక్షదాత రావి చిన్నాను వీసం రామకృష్ణ దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

## నక్కపల్లి హైస్కూల్‌లో సందడిచేసిన పూర్వవిద్యార్థులు

**నక్కపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



ప్రతీ ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనం లోనే ఉంటాయి. తాము ఆనాడు చదువుకునే రోజులు, చేసే అల్లరి, వారితో కలిసి ఆడిన ఆటలు, అవన్నీ ఒక మధురమైన క్షణాలు. మళ్ళీ అవన్నీ గుర్తుకు తెచ్చుకుంటూ 2001-2002లో చదువుకుని ఇరవై ఒక్క సం.లు తరువాత నక్కపల్లి హైస్కూల్ వేదికగా తమకు విద్యాబోధన చేసిన గురువులు, తమతో చదువుకున్న స్నేహితులు, సమక్షంలో ఆదివారం వీరంతా కలుసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రోజంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ముందుగా తమకు చదువు నేర్పిన గురువులు శ్రీపాద సత్యదేవ శర్మ, నాగలక్ష్మి, యాజ్ఞవల్క్య శర్మ, గాయత్రీదేవి, డి.వి.డి.ప్రసాద్, సుందరరావు, డ్రాయింగ్ మాస్టారు శేషాచార్యులు, నాగేశ్వరరావు, త్రినాథరావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, వరలక్ష్మి, సుభాకర రావుల ఆశీస్సులు పొందారు. అనంతరం వారిని జ్ఞాపిక, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ వాట్సాప్ వేదికగా గత ఆరు నెలలనుండి ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నామన్నారు. తమ గురువులను సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదిలావుండగా ఇదే పాఠశాలలో చదువుకుని ఇక్కడే తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతల ద్వారా మౌళిక వనరులను సమకూర్చి సహకరిస్తున్న ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులను పూర్వవిద్యార్థుల తరపున ఘనంగా సత్కరించారు. పాఠశాలకు రూ.12000లు విలువచేసే మైక్ సెట్‌ను పూర్వవిద్యార్థులు బహూకరించారు. కాశింశెట్టి నాగేశ్వరరావు, నీలిఅశోక్, బొడ్డు శ్రీనివాసరావు, దయానంద్, దిలీప్, ముద్దా సన్నీ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి

**నర్సీపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని వైబి అగ్రహారం గ్రామంలో సర్పంచ్ కోసూరు విజయ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ విజయ మాట్లాడుతూ బ్రిటిష్ వారితో పోరాడి దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహాత్ముడు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వెయ్యడం చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పంచాయితీ కార్యదర్శి షేక్ హుస్సేన్ వైస్ సర్పంచ్ నూతి నానాజీ వాలంటీర్లు స్వచ్ఛ రాయబార్లు పాల్గొన్నారు.

## మాడుగుల మోదమ్మ ఆలయానికి పోటెత్తిన జనం

**మాడుగుల అక్టోబర్ 2 ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం మాడుగుల ప్రాంత ప్రజల ఇలవేల్పు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తజనం పోటెత్తారు. ఆదివారంతో పాటు శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న తరుణంలో మూలపూజ పురస్కరించుకొని భవానిమాల ధరించిన భక్తులు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చి అమ్మను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జాతరను తలపించే విధంగా భక్తులు రావడంతో ఆలయానికి కిలోమీటర్ల దూరం వరకు రాకపోకలు స్తంభించిపోయాయి. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ విధంగానే భక్త జనం రాగా సాయంత్రం కూడా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.



## 30న డాగ్‌షో

**మాధవధార, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

విశాఖ కెన్నెల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 30 అక్టోబర్ ఎంజిఎం గ్రౌండ్స్‌లో జరుపబడుతున్న 5వ, 6వ ఛాంపియన్షిప్ డాగ్‌షో పోస్టర్‌ని విఎంఆర్‌డిఎ చైర్మన్, విశాఖ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కరమని విజయనిర్మలచే ఆవిష్కరించబడినది. విఎంఆర్‌డిఎ కూడా కో స్పాన్సర్‌గా వ్యవహరించునని చైర్మన్ తెలియచేసారు. ఈ డాగ్ షోకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, వెస్ట్ బెంగాల్, వివిధ రాష్ట్రాల నుంచి 50 జాతులు, సుమారుగా 300 శునకాలు పాల్గొంటాయని నిర్వాహకులు తెలియచేశారు. సెక్రటరీ కృష్ణ, కోశాధికారి నారాయణ రెడ్డి, సురేష్, శ్రీనివాస్ (వాసు) సంతోష్ పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**తగరపువలస,అక్టోబర్2ప్రభాతవార్త**



బీజేపీ విశాఖ పార్లమెంటరీ జిల్లా ఎస్.సి మోర్చా అధ్యక్షులు కోడూరు సంజీవరావు ఆధ్వర్యంలో తగరపువలస కూడలి లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వారికి నివాళులు అర్పించారు. సంజీవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరానికి వెన్నెముకైన జాతి ప్రజలను ఏకం చేసిన అహింసావాది గాంధీ అన్నారు. మండలం అధ్యక్షులు శీరపు రామలక్ష్మి, జిల్లా ఓబీసీ మోర్చా సెక్రటరీ పార్వతి, జిల్లా విశాఖ పార్లమెంటరీ ధార్మిక సెల్ అధ్యక్షుడు వాయునందనరావు, ధార్మిక సెల్ యువ మోర్చా సాయి, సుదర్శన్, బాబీ, సత్యనారాయణ రెడ్డి, రాము, భరత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.వైఎస్ఆర్ 1వ వార్డ్, గాంధీ బొమ్మ వీధిలో ఉన్న గాంధీ విగ్రహానికి పిఎసిఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పందిరి విజయ్, తమ్మిన అశోక్, గిడుతూరి మురళి, విజయ సారధి, తమ్మిన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ములగపూడిలో గడపగడపకి మన ప్రభుత్వం

**నర్సీపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



నర్సీపట్నం శాసనసభ్యులు ఉమాశంకర్ గణేష్ ఆదివారం ములగపూడి గ్రామంలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ వారి చిత్రపటానికి పూలమాల వేశారు. గ్రామంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేశారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ ప్రజలను మహిళలను పేరుపేరునా పలకరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ సాగిన లక్ష్మణామూర్తి, జెడ్పిటిసి సభ్యురాలు కాపారపు అప్పలనరస, వైస్ ఎంపీపీలు పైల సునీల్, మైనం నాగగోపి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పైల పోతురాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లోకుల యాదగిరిరావు, మండల విద్యాశాఖ అధికారి టి.అమృత్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఏఈఈ విద్యుత్ ఏఈఈ, మండల స్థాయి అధికారులు పార్టీ సీనియర్ నాయకులు శెట్టి నూకరాజు, వర్రే సత్యనారాయణ, సబ్బవరపు వెంకునాయుడు, మంకు సాంబమూర్తి, కాళ్ళ సత్యనారాయణ, సిద్ధ బత్తుల రమణ, స్వర్ణ యోగి, రెడ్డి సత్యనారాయణ, ముత్తా శివాజీ, గోడపర్తి అచ్చియ్య నాయుడు, ఎంపిటీసీ సభ్యుడు తమరాన లావాకృష్ణ సర్పంచ్ మార్తి నాగమణి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సిరిసిపల్లి నర్సింగరావు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు పిఎసిఎస్ అధ్యక్షులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**యలమంచిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. యలమంచిలి పట్టణ రైల్వే స్టేషన్ రోడ్డు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సబ్ జైలు, మున్సిపల్ కార్యాలయాలలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి, చిత్రపటాలకు యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, ఎంపీపీ గోవింద్, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వినోద్ బాబు(ఇన్‌చార్జ్ ఆర్ఐఓ) సబ్ జైలు ఎస్సై కనకరాజులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ డి ఈ వీరయ్య, మ్యానేజర్ ప్రభాకర్‌రావు, మున్సి పల్ వైస్ ఛైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, మండల వైసీపీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, పలువురు కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పిల్లా త్రినాథ్, ఆర్య వైశ్య సంఘ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి : బిజెపి కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు రామకృష్ణ

**చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని చింతపల్లి పాత బస్టాండ్ కూడలి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు ఆదివారం ఘన నివాళులు అర్పించారు. ఆ పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు సల్ల రామకృష్ణ ముందుగా జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. చింతపల్లి బీజేపీ యూవ మోర్చా మండల అధ్యక్షులు, దేపూరు సోమలింగం, మండల కార్యదర్శి మాతే లక్ష్మణరావు, గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు గొర్లె సోమేశ్ కుమార్ పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సరస్వతి అమ్మవారి పూజ

**యలమంచిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న దుర్గా నవరాత్రులలో భాగంగా మూలా నక్షత్రం ఆదివారం సరస్వతి దేవి అలంకారాలతో పలు ఆలయాలు, పందిళ్లలో వేద పండితులు, పురోహితుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పుస్తకం, పెన్నులని అందజేశారు. పూజ అనంతరం ఆయా కమిటీ తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. అమ్మవారి భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలతో వ్యక్తి మృతి

**యలమంచిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో శనివారం రాత్రి శరకణం భద్రరావు(36) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు టౌన్ ఎస్సై వై.అమన్ రావు తెలిపారు. ఈ ఘటనపై ఎస్సై తెలిపిన వివరాల యలమంచిలి మున్సిపాలిటీ పాతవీధికి చెందిన శరకణం భద్రరావు అనే వ్యక్తి తన భార్య యొక్క తండ్రి శస్త్రచికిత్స చేయించుకున్నందున చూడటానికని పుట్టింటికి కొడుకుతో కలిసి వెళ్ళింది. గత 15 రోజులుగా పాటుగా మద్యం సేవిస్తూ సరిగ్గా ఆహారం తీసుకోనందున కడుపునొప్పితో బాధపడుతున్న భద్రరావు ఆర్థిక సమస్యలు కూడా అధికమవ్వడంతో శనివారం రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారన్నారు. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రమాదవశాత్తు చనిపోయిన కార్యకర్తకు కోరాడ నివాళి

**భీమునిపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గ పరిధి జీవీఎంసీ రెండో వార్డ్ సంఘీవలసలో యాక్సిడెంట్‌లో చనిపోయిన కార్యకర్త గనగల ధనరాజ్ 11 రోజుల దినం కార్యక్రమానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు తో పాటు రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు రెండో వార్డు లీగల్ సెల్ అధ్యక్షులు సోడిపల్లి జయ శంకర్ సాయి యువత అధ్యక్షుడు దుర్గారావు, రెండో వార్డ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవిగా దుర్గాదేవి

**భీమునిపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాలలలో దుర్గా దేవి నవరాత్రుల్లో భాగంగా మూలా నక్షత్రం సరస్వతీ దేవి అవతారం సందర్భంగా శ్రీ సరస్వతి అమ్మవారికి తాటితూరు కుమ్మరి వీధి శాలివాహన యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించటం జరిగింది. జాతిపిత మహాత్మాగాంధిగారి జయంతి సందర్భంగా గాందీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాలివాహన యువజన సేవా సంఘం రి.నెం:2918/99 సభ్యులు తాటిపూడి త్రినాథ్, రమణ, రామకృష్ణ, కొండల రావు, అప్పలరాము, పైడిరాజు, శ్రీను, నాగరాజు, సంతోష్, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆడారి వంశ వృక్ష పుస్తకావిష్కరణ చేసిన ఆడారి ఆనంద్

**యలమంచిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



పట్టణంలో ఆడారి వీరునాయుడు విగ్రహం వద్ద శనివారం నాడు విశాఖ డెయిరీ వైస్ చైర్మన్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారిల చేతుల మీదగా వంశ వృక్ష పుస్త కాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పుస్త కాన్ని స్వర్గీయ ఆడారి రామచంద్రుడు ఎన్నో సంవత్సరాలు శ్రమించి వంశ సభ్యులు అందరి ఫోటోలను సేకరించి ఒక గ్రంథంలా పుస్తకాన్ని తయారు చేశారన్నారు. మాజీ జెడ్పిటిసి ఆడారి శ్రీధర్(చిన్నా), బొడ్డేటి సురేష్, ఆడారి వెంకట్, మల్ల శివ మల్ల జగన్ ఆడారి రాధాకృష్ణ సుందరపు, ఆడారి వంశీకులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వంలో కుంటుపడిన గిరిజనాభివృద్ధి
## మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

పాడేరు, అక్టోబరు 2, ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వం పాలనలో గిరిజనాభివృద్ధి పూర్తిగా కుండిపడి పోయిందని టిడిపి ప్రభుత్వం హాయాంలో జరిగిన అభివృద్దే తప్పా వైసిపి ప్రభుత్వంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి విమర్శించారు. హెల్త్‌యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో ఐదు రోజులుగా పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఆదివారం దీక్షలు ముగింపు సందర్భంగా గిడ్డిఈశ్వరి ప్రసంగించారు. నియోజకవర్గంలో టిడిపి బలోపేతం అవుతుందని చెప్పడానికి ఈదీక్షలకు వచ్చిన స్పందనే నిదర్శనం అని ఈశ్వరి అన్నారు. పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులంతా కృషి చేసి 2024 ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేయడానికి శ్రమించాలని గిడ్డిఈశ్వరి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు రాజమండ్రినారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి పోలుపర్తి గోవిందరావు, టిడిపి నాయకులు గబ్బాడ సింమాచలం, కోడా వెంకట సురేష్‌కుమార్, చిట్టిబాబు, కొట్టగుల్లి రమేష్‌నాయుడు, సుబ్బలక్ష్మి, వరలక్ష్మి, మణి, సమిరెడ్డి నాగబ్బాయి, డప్పోడిబుజ్జి, భీంబాబు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి పైనుంచి దూకి యువకుడు ఆత్మహత్య



గోపాలపట్నం, అక్టోబరు 2, ప్రభాతవార్త

స్థానిక ఒక ప్రయివేటు ఆసుపత్రి పై అంతస్థు నుంచి దూకి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులందించిన వివరాల మేరకు... స్థానిక కొత్తపాలెంకు చెందిన దాడి సంతోష్(25) తల్లితో నివాసముంటున్నాడు. మద్యంకు విపరీతంగా బానిసైన సంతోష్ గత కొంత కాలంగా తీవ్ర అనారోగం పాలయ్యాడు. ఇటీవల గుండె సంబంధిత వ్యాధులకు కూడా గురయిన సంతోష్ పచ్చకామెర్ల వ్యాధి బారిన పడ్డాడు. దీంతో సంతోష్ తల్లి శనివారం స్థానిక ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించింది. అయితే అదే రోజు రాత్రి తల్లితో పాటు రూంలో పడుకున్న సంతోష్ ఉదయం లేకపోవడంతో ఆసుపత్రి సిబ్బంది గాలించారు. కిటికీ నుంచి కిందకు దూకి సంతోష్ ఆత్మహత్యకు పాల్పడినట్టు గుర్తించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే సంతోష్ మృతి చెందినట్టు గుర్తించారు. సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోపాలపట్నం సబ్ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. కాగా ఆసుపత్రిని ఇటీవలే నిర్మించడం, కిటికీలకు గ్రిల్స్ ఏర్పాటు చేయకపోవడం వల్లే సంతోష్ దానిని నుంచి దూకి ఆత్మహత్య పాల్పడినట్టు తెలుస్తుంది.

# మద్యం బెల్టుషాపులపై దాడి - అక్రమ మద్యం పట్టివేత

గొలుగొండ అక్టోబర్ 2, ప్రభాతవార్త

అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న బెల్టు దుకాణాలపై ఎక్సైజ్‌శాఖ అకస్మిక దాడులు నిర్వహించినట్లు విశ్వనియ సమాచారం? గాంధీ జయంతి సందర్భంగా అధికారులు దాడులు చేయడం మరింత అచ్చర్యాన్ని కలిగిస్తుంది. గ్రామాల్లో బెట్టు గుకాణాలు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. చోద్యం, ఎఎల్ పురంలో వ్యక్తుల దుఖాణాలపై అదికారులు దాడులు జరిపి అక్రమంగా కల్గిఉన్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ షాపుల్లోకి ప్రభుత్వ షాపుల ద్వారా అమ్మకాలు జరగుతన్న మద్యం గుట్టలుగా అక్రమంగా ఏలా తరలివస్తుందో అధికారులే చెప్పాలి. అయితే ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు అధికారుల తీరును ఏక్కడా పోంతన లేదు బెల్టు షాపులు అన్ని గ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్నట్లు అధికారులకు తెలిసే జరుగుతుదని బహిరంగ ప్రచారం.

# దుర్గ ఉత్సవాలు సందర్భంగా భారీ అన్నసమారాధన
## ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

అగనంపూడి ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అగనంపూడి పునరావాస కొలని పెదమడక సూది కొండపై వెలసి ఉన్న మాత భవాని ఆలయంలో శ్రీ కనకదుద్గమ్మ ని దర్శనం చేసుకుని అండమాన్ కొండయ్యవలస లో బిఎంజీ యూత్ ఏర్పాటు చేసిన విజయదుర్గ ని దర్శనము చేసుకున్నారు. నిర్వాహకులు పల్లా శ్రీనివాసరావుని సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సంప్రదాయానికి భక్తి భావానికి ప్రతీక శ్రీ దుర్గా ఉత్సవాలని శ్రీ దుర్గా దేవి ఆశీస్సులతో ప్రజానీకం సుఖ సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, 85వ వార్డు టిడిపి అధ్యక్షుడు కర్రీ దసెంద్ర, విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం కార్యదర్శి గంతకోరు అప్పారావు, స్థానిక టీడీపీ నాయకులు మేడిశెట్టి శ్రీనివాసరావు, పలక అచ్యుత్, వద్దాది శ్రీనివాస్, అండిబోయిన మంగరాజు, శ్రీ దుర్గా ఉత్సవ నిర్వాహకులు బల్ల పైడిరాజు, కరణం లక్ష్మి, బిఎంజి యూత్ భక్తులు విశేషంగా మహా అన్నసమారాధన లో పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి... గండి బాబ్జీ
## గాంధీ విగ్రహం వద్ద భారీగా తరలివచ్చిన తెలుగుదేశం శ్రేణులు

జ్ఞానాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త



హెల్త్ యూనియర్సిటీకి ఎన్టిఆర్ పేరును మార్చుడంపై తెలుగుదేశం బారీ ఆందోళన చేపట్టింది. గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహం నుంచి ఆందోళనలో దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జి గండి బాబ్జీ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు భరత్ పాల్గొని కొద్దిసేపు ఆందోళన నిర్వహించి అనంతరం దీక్ష చేపట్టిన నాయకులకు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాబ్జీ మాట్లాడుతూ మహిళాలోకానికి ఎవరైనా కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన నందమూరి రామారావు పేరును తొలగించి రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాధికారానికి పాల్పడినట్లు తెలిపారు. ఆరోగ్య యూనివర్సిటీని కూడా రాజకీయానికి వాడుకోవడాన్ని ఆయన మండిపడ్డారు. రైతుల పాత్రాయాలను రాష్ట్ర ప్రజల దృష్టి మరల్చడానికి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేరును సాకుగా వాడుకోవడం అన్యాయమన్నారు. హెల్త్ యూనివర్సిటీ పేరును తిరిగి పెట్టేవరకు తెలుగుదేశం పార్టీ ఆందోళన కొనసాగిస్తూ చేస్తూనే ఉంటుందన్నారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును పెట్టి తీరుతామన్నారు. వైఎస్సార్ పార్టీ నాయకులు కూడా దీనిపై పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు. మీ ముఖ్యమంత్రికి మంచి బుద్ధి ప్రసాదించాలంటూ దుర్గమ్మను వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని 34వ వార్డు అధ్యక్షులు వాసుపల్లి రామ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్షా శిబిరానికి భారీ స్థాయిలో తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు. 38, 39, 41, 42 వార్డులకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు దీక్షలో పాల్గొన్నారు. పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ నియమితులైన దళిత విల్లూరు చక్రవర్తి, 35వ వార్డు అధ్యక్షులు బొట్ట రాము, 41వ వార్డు టిఎన్టియుసి నాయకులు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్... 600 రోజుల ఆందోళన
## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వర్షంలోను భారీ ర్యాలీ
## ఎంఎల్ఏ ధర్మశ్రీ, టిడిపి సీనియర్ నాయకులు భరత్, సిపిఎం నర్సింగరావు

జ్ఞానాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త



స్టీల్‌ప్లాంట్ ... ఆందోళనకు 600వ రోజు ... రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపై భారీ వర్షంలో ర్యాలీ నిర్వహించారు. బిజెపి మినహా టిడిపి, వైఎస్సార్, సిపిఎం, సిపిఐ, జనసేన వివరకు ఆప్ ఆద్మీ పార్టీ కూడా ఆందోళనలో బాగమైంది. మోడి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడానికి కుయుక్తులు పన్నుతోంది. దీనికి తగ్గట్టు కేంద్రంలో వకవక పనులు నడుస్తున్నట్టు తెలుస్తుంది. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా విశాఖ ఉక్కు ... ఆంధ్రుల హక్కు అంటూ ఆందోళనలు మొదలయ్యాయి. ఈ ఆందోళన ప్రారంభమై అక్టోబర్ 2 నాటికి 600 రోజులు పూర్తయ్యాయి. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం పార్క్ హోటల్ నుంచి రామకృష్ణ బీచ్ వరకు భారీ ర్యాలీని కార్మిక వర్గం నిర్వహించింది. వరుణుడు ఒక్కసారి వర్షిస్తున్న ... మేము గర్జిస్తున్నా .. పోరాట ర్యాలీ నిలుపలేదు. భారీ వర్షంలో తడుస్తునే కార్మికులు పెద్దగా మోడీకి వ్యతిరేకంగా , కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు. ర్యాలీ అనంతరం రామయ్యపట్నంబీచ్‌లో కార్మికులు ఉద్దేశించి టిడిపి సీనియర్ నాయకులు భరత్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఎట్టి పరిస్థితిలో ప్రైవేటు రంగానికి వెళ్లకుండా నిలువరించాల్సిన బాధ్యత అన్ని పార్టీలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ చోడవరం ఎంఎల్ఏ ధర్మశ్రీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా ఆలోచిస్తున్నట్టు తెలిపారు. విశాఖ ఉక్కు ... కార్మికుల హక్కు .. ఎంతో మంది త్యాగాలమూర్తుల ఫలితాన్ని ప్రైవేటుకు ఎలా అప్పగిస్తారంటూ మోడిని ప్రశ్నించారు. విశాఖను స్టీల్‌ప్లాంట్‌కరికి విడదీయలేని బంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం వామపక్ష పార్టీలన్నీ సుదీర్ఘపోరాటాలు చేస్తున్నాయన్నారు. జిల్లాలోని అన్ని పార్టీలు ప్లాంట్ ఉనికి కాపాడేందుకు ఎంతో శ్రమిస్తున్నట్టు తెలిపారు. మోడి ప్రభుత్వం లాభాల్లో ఉన్న పరిశ్రమను ప్రైవేటుకు అప్పగించే కుటియత్నం చేయడం తెలుగు రాష్ట్రానికి చేసిన ద్రోహంగా పేర్కొన్నారు. ప్లాంట్ పరిరక్షణ కోసం ఏర్పాటైన అఖిల పక్షం ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటం 600 రోజులకు చేరిందన్నారు. ఎంతకాలమైనా పోరాటం చేసి స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుంటామన్నారు. కార్మికులందరూ ముక్త కంఠంతో కేంద్ర వ్యతిరేక నినాదాలు చేస్తూ గర్జించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు నజీర్, వైస్సార్ పార్టీ మంత్రి రాజశేఖర్, ఇతర పార్టీల నుంచి కార్మిక నాయకులు శ్రీను, వాసు, రాజగోపాల్, ముఖేష్, సత్యనారాయణ, స్టీల్‌ప్లాంట్ కార్మికులు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యం కోసం పాటుపడదాం

గొలుగొండ అక్టోబర్ 2, ప్రభాతవార్త



దేశానకి పట్టికోమ్మలు గ్రామాలని అనాడే మహత్మాగాంధీ అన్నారని..గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడదామని జెడ్పిటీసీ సుర్ల వెంకట గిరబాబు అన్నారు. గాంధీ జమంతి వేడుకలు చీడిగుమ్మల హైస్కూల్లో నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా స్మరిస్తు అహింసా, శాంతిని సన్మార్గంగా ఏంచుకోని స్వాతత్ర్యయం సాదించారని అన్నారు. అయన చూపిన మార్గం ఏప్పటికీ మరువకూడదని గ్రామాలను దేశానికి పట్టుకోమ్మలుగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే మాజీ ప్రదాని లాల్‌బహుధూర్‌శాస్త్రి జమంతి పురష్కరి ంచుకోని కోని అయన అందించిన సేవలు కోనియాడారు. అనతంతరం మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరు నడిచేలా చూడాలన్నారు. అలాగే గ్రామానికి తమవంతు సహకాం అందించి ప్రగతి పదంలో నడిపించాలని అన్నారు. అలాగే మండలంలో పాతకృష్ణాదేవి సచివాలయంలో సర్పంచ్ పందిరి సత్యంనాయుడు గాంధీ చిత్రపటాని పూలమాలవేసి నివాళులు అర్పించారు. కోత్తమల్లంపేట గ్రామ సచివాయంలో సర్పంచ్ పోలిరెడ్డి రాజుబాబు సిబ్బందితో కలిసి గాంధీ జయంతి నిర్వహించారు. పప్పుశెట్టిపాలెంలో సర్పంచ్ మారిరెడ్డి విజయలక్ష్మి, రామకృష్ణనాయుడు సిబ్బందితో కలిసి సచివాయంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, వార్డు మెంబర్లు, ఎంపిటీసీలు పాల్గోన్నారు.

# గాంధీజికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ధర్మశ్రీ



చోడవరం, అక్టోబరు 2, ప్రభాతవార్త

చోడవరంలో వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కోఆపరేటివ్ కాలనీలో ఇందిరాపార్కు లో వున్న గాంధీ విగ్రహానికి గాంధీ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు. అలాగే సూపర్ బజార్లో వున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. ఈ సందర ్బంగా గాంధీ గారు చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బైనాకుమారి ఈశ్వరరావు, పంచాయతీ వార్డు మెంబర్ కందర్ప మాధురి శంకర్, వైసీపీ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ పంచాయతీ మెంబర్ ఒరుగంటి నెహ్రూ బాబు, ఎక్స ఎంపీటీసీ గునూరు ప్రభాకర్, ధర్మతేజ కార్పొరేషన్ అధినేత సత్తి రెడ్డి ఈశ్వరరావు, నీలాచలం మూర్తి, గునూరు సోమేశ్వరరావు, మారులోతు వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మహాసరస్వతి అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

చోడవరం, అక్టోబరు 2, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరంలో ప్రఖ్యాతి గాంచిన శ్రీ విజయ కనకదుర్గమ్మ వారి ఆలయంలో శరన్నవరాత్రి 7వ రోజు సందర్భంగా ఆదివారం అమ్మవారు శ్రీ సరస్వతిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జాము నుంచి అమ్మవారికి పంచామృతములు, సహస్ర కలములు తోను శ్రీ సూక్త పూర్వకముగా కుంకుమ అభిషేకాలు, అనంతరం వేద పండితుల చే సరస్వతి హోమం నిర్వహించినట్టు దేవస్థానం ప్రధాన అర్చకులు పి.శివకుమార్ శర్మ తెలిపారు. నవరాత్రుల్లో దుర్గాదేవి ఏడో అవతారమైన శ్రీ సరస్వతిదేవి మూల నక్షత్రం రోజున విద్యార్థులు, ఉద్యోగార్థులు, యువత మనోభీష్టానికి కార్యదక్షికి ధైర్యానికి తేజస్సుకు ప్రతీక అని ఆలయ అర్చకులు తెలియజేశారు. మోటారు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 75ఏళ్లకు పైబడి పాత బస్టాండ్ ఆవరణలో స్థాపించిన శ్రీ విజయ కనకదుర్గాదేవి ఆలయంలో నిర్వహించే ఆధ్యాత్మిక దైవిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చోడవరం, మాడుగుల, చుట్టుపక్కల అనేక గ్రామాల నుంచి భక్తులు ఇక్కడకు విశేషంగా తరలివస్తారని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

చోడవరం, అక్టోబరు 2, ప్రభాతవార్త

చోడవరం వాకర్స్ క్లబ్ భవనంలో క్లబ్ అధ్యక్షులు గుప్త కార్యదర్శి రాధాకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి కోకా రాంబాబు, సిరికి దేవానంద్ ప్రతి రాజశేఖర్ పూలమాలలు వేశారు. పలువురు వక్తలు గాంధీ గారిని ఉద్దేశించి మట్లాడారు. అనంతరం వాకర్స్ క్లబ్ సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. కార్యక్రమంలో ఒరుగంటి రాంబాబు, టీవీ రమణ, మండల శ్రీరామ్మూర్తి సుదీర్, సార్వతీసం, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు కోసం గాంధీ విగ్రహానికి వినతిపత్రం

గొలుగొండ అక్టోబర్ 2, ప్రభాతవార్త

ఎఎల్ పురంలో పారిశుధ్య కార్మికుల అధ్వర్యంలో గాందీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత 18నెలలుగా వేతనాలు అందలేదని గాంధీ విగ్రహనికి వినతపత్రం ఇస్తు నినాదాలు చేసారు. మేజర్ పంచాయితీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు అందాల్సిన వేతనాలు అందక పోవడంలో గాంధీ జయంతి వేడుక రోజున విన్నూతనంగా వినతిపత్రం అందజేసారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా అకలు కేకలు పట్టవా అంటూ అవేధన చెందారు. తమ సమస్యలను పరిష్కర్చిగలని ఈ సందర్భంగా కోరారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి



అగనంపూడి, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ 153వ జయంతి సందర్భంగా అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రులు కమిటీ చైర్మన్ బంధం అప్పలరాజు, గ్రామ పెద్దలు పిల్ల కొండలరావు, అక్కరాజు వెంకటరమణ, నెల్లి శ్రీనివాసరావు, మాడుగుల నర్సింగరావు బలిరెడ్డి శ్రీను ఎం వి రమణ, వంకర రాము, సీరాశెట్టి బాబ్జి, బుజ్జి దానబాలు, పైడికొండ కొలిపాక అప్పారావు, విందుల వరహాలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక యువకుడి ఆత్మహత్య

ఆరిలోవ, అక్టోబర్ 2, ప్రభాతవార్త



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పెదగదిలిలో నివాసముంటున్న చిన్నా గణేష్(20) అనే యువకుడు కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక శనివారం సాయంత్రం తన ఇంట్లో ఎవరులేని సమయంలో రేకుల షెడ్డు ఐరన్‌రాడ్డుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టు మార్టం నిమిత్తం కెజిహెచ్ ఆసుపత్రికు తరలించారు. ఈ కేసు ఆరిలోవ సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు ఆద్వర్యంలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# రూ. కోటితో వైఎస్సార్ క్లినిక్
## 41వ వార్డులో క్లినిక్‌ను ప్రారంభించిన మంత్రి రజనీ, ఎంఎల్ఏ వాసుపల్లి
## తక్కువ సమయంలో నిర్మితమైన వైఎస్సార్ క్లినిక్ ఏర్పాటుపై ముఖ్యమంత్రికి ధన్యవాదాలు చెప్పిన కార్పొరేటర్ పూర్ణిమ

జ్ఞానాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త



సుమారు కోటి రూపాయలతో నిర్మించిన పేదల ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య మంత్రి విడదల రజనీ, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, దక్షిణ నియోజక వర్గం ఎంఎల్ఎ వాసుపల్లి గణేష్‌కుమార్‌లు ప్రారంభించారు. దక్షిణ నియోజకవర్గం 41వ వార్డు పరిది న్యూకాలనీ సుబ్బలక్ష్మీనగర్‌లో కోటి మూడు లక్షలతో నిర్మితమైన అర్బన్ క్లినిక్ వెస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను వార్డు కార్పోరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ ప్రత్యేక



శ్రద్ధతో ఏర్పాటు చేయడాన్ని మంత్రి, ఎంఎల్ఎలు ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి రజనీ మాట్లాడుతూ జీవియంసి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధను కనబర్చుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో పేదల ఆరోగ్యంపై చాలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ మహానగరంలోని అనేక వార్డుల్లో వైఎస్సార్ క్లినిక్‌ల ఏర్పాటు జరుగుతుందన్నారు. దక్షిణ నియోజకవర్గం పరిదిలో ఈ క్లినిక్ ఏర్పాటు చేయడం ఎంతో శుబపరిణామన్నారు. అనేకమంది పేద ప్రజల ఆరోగ్యదిత్యా యుద్ధ ప్రాతిపదికన తక్కువ సమయంలో నిర్మాణం చేపట్టి ప్రజలకు అందించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిస్థితులను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవియంసి కమీషనర్ రాజాబాబులు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఈ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో 42వ వార్డు కార్పోరేటర్ ఆళ్ళ లీలావతి, వైఎస్సార్ సీనియర్ నాయకులు వేలంగినిరావు, అన్నపూర్ణ, దేవి, శ్యాంసుందర్, చిరంజీవి, భవాని, జాన్ రాజాన శ్రీను, కళ్యాణ్ తదతరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆలయంలొ సరస్వతి పూజలు

మాడుగుల, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మాడుగులలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజున ఆదివారం అమ్మవారు సరస్వతి దేవి అవ తారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు సరస్వతి పూజలు విడివిడిగా నిర్వహించారు. మూలపూజ ప్రశ్నించుకొని ఆలయ కమిటీ వారు విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు రబ్బర్లుతో కూడిన పౌచులను అందజేశారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# రీజియన్ చైర్మన్ శ్రీనివాస్‌కు మహాత్మగాంధీ పురస్కారం

మాడుగుల అక్టోబర్ 2 ప్రభాతవార్త

వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్, మాడుగుల ఉపసర్పంచ్, రైల్వే బోర్డు మెంబర్ అయిన శ్రీనాథ్ శ్రీనివాసరావుకు మహాత్మ గాంధీ పురస్కారం లభించింది. మహాత్మ గాంధీ జయంతి పుష్కరించుకుని ఆదివారం మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో ఆదరణ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పురస్కార్ వేడుకల్లో సొసైటీ ప్రతినిధులు ఈ అవార్డు అందజేశారు. వాసవి క్లబ్ తరఫున గత ఐదేళ్లుగా ఆయన అందిస్తున్న సేవలతోపాటు, గ్రామ ఉపసర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, రైల్వే బోర్డు మెంబర్గా ప్రయాణీకులు సమస్యలను పరిష్కరించడంలోనూ తీసుకుంటున్న శ్రద్ధను గుర్తించిన ఈ సొసైటీ 2022 మహాత్మ గాంధీ జాతీయ ఎచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపిక చేశారు. అతని సత్కరించి అవార్డు అందజేశారు. అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రతినిధి డా.సిఎస్ కుమార్, చోడవరం క్లబ్ ఉప గవర్నర్ ఎస్.మధులకు కూడా ఈ అవార్డులు లభించాయి. దీంతో జిల్లా గవర్నర్ ఎస్ శ్రీనుతో పాటు వివిధ వాసవి క్లబ్‌ల ప్రతినిధులు వారికి అభినందనలు తెలియజేశారు.

# గాంధీకి ఘన నివాళి

భీమునిపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

గాంధీ జయంతి సందర్భంగా జీవీఎంసి 1వ వార్డు గాంధీ బొమ్మ సెంటర్లో వున్న గాంధీ విగ్రహానికి తమ్మిన నర్సింగ్ ఆధ్వర్యంలో పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు చేతులు మీదుగా పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పందిరి విజయ్, తమ్మిన అశోక్, గిడుతూరి మురళి, విజయ సారధి, తమ్మిన ఆంజనేయులు, తమ్మిన సూరిబాబు(పులి), లెంకా రమేష్, గూడేల నాని పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకలతో గ్రామ సభలు

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) అక్టోబర్ 2 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో దామనపల్లి, మంచుల పంచాయితీలలో గాంధీ జయంతి వేడుకల ు పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కొన్ని గ్రామాల ప్రజలు వినతి పత్రాల ద్వారా సమస్యను స్థానిక నాయకులకు తెలియజేశారు. ఆ సమస్యలు పరిష్కారమయ్యేలాగా చర్యలు చేపడతామని ప్రతి ఒక్కరిని అభివృద్ధి పథంలో నడిపించడమే మన రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రజలెవరు చింతించాల్సిన అవసరం లేదని గ్రామ గ్రామాల అభివృద్ధికి కచ్చితంగా సహకరిస్తామని అన్నారు. వైఎస్ఆర్సిపి మీద బురదల్లే కార్యక్రమాలు ఇతర పార్టీ నాయకులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్కరి సమస్యను నేను ఎప్పటికప్పుడు పరిష్కారం దిశగా ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్లు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ గిరిజన మహిళలకు శిక్షణ

చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 2 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ ప్రేరణ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ గిరిజన మహిళలకు శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడునని చింతపల్లి ఎస్ఐ మహమ్మద్ ఆలీ తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పి సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు టాటా టెక్నాలజీయస్ సంస్థ నందు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తారన్నారు. శిక్షణ కాలము 7 నుండి 12 రోజులు ఉంటుందని, ఇంటర్ పాస్అయ్యి ఉండాలని, గ్రూపు ఏదైనా అలాగే 20,21,22, సంవత్సరంలో ఉత్తీర్ణత అయిఉండాలని, 18 సం.ల నుండి 21 సం.ల గిరిజన మహిళల అర్హులు అని తెలిపారు. నెలకు సుమారు రూ.17000 వేలు జీతంతో పాటు ఉచిత వసతి, రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈశిక్షణ అనకాపల్లి జిల్లా ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల అచ్చుతాపురంలో ఇస్తారని ఆసక్తి గల గిరి మహిళలు దగ్గరలో ఉన్న పోలీసు స్టేషను ను సంప్రదించాలన్నారు. వివరాలు నమోదు చెయించుకొన్న అభ్యర్థులు 8-10-22, చింతపల్లి నందు, 10న రంపచోడవరంలో టాటా టెక్నాలజీయస్ట్ కంపెనీ తరపున ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.

# మహోన్నత వ్యక్తి మహాత్మ గాంధీ

నర్సీపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన జాతిపిత మహాత్మా గాంధీజీ, దేశానికి రెండవ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించి మహోన్నత సేవలు అందించిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమం నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సైకిల్‌పై మక్కువతో49 కి.మీ ప్రయాణం

చింతపల్లి (నర్సీపట్నం)అక్టోబర్ 2 ప్రభాతవార్త



సైక్లింగ్ మీద మక్కువతో నర్సీపట్నం నుండి చింతపల్లి 49 కిలోమీటర్ల ప్రయాణం చేసినట్లు పెదిరెడ్ల గౌతమ్ నరేంద్ర మహర్ష చెప్పాడు. ఆదివారం నర్సీపట్నం నుండి ఉదయం 5గం.కు బయలుదేరి చింతపల్లి 8 గం.కు చేరుకొన్నాడు. ఎక్కాడా ఆగకుండా సైక్లింగ్ చేశాడు. కొంత సేపు వర్షం కారణంగా ప్రతికూల పరిస్థితులు ఎదురైనా తన గమ్యస్థానం చేరుకోవడంపై చింత పల్లి ప్రజలు గౌతమ్‌కు అభినందనలు తెలిపారు. ఇంతకీ ఈ గౌతమ్ ఇటీవల మృతిచెందిన చింతపల్లి టి.వి.5 రిపోర్టర్ పెదిరెడ్ల నాగేశ్వరరావు కుమారుడు.

# గరుడ వాహనంపై స్వామి వారి రాత్రి తిరువీధి సేవ



## ఘనంగా జరిగిన వసంతోత్సవం

నక్కపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీకల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవములలో భాగంగా ఏడవ రోజు ఆదివారం సాయంత్రం స్వామి వారి గరుడ వాహనంపై గ్రామ తిరువీధి సేవలో వసంతోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయంలో ఉదయం నిత్య కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత బాలభోగ నివేదనలు విశేష హోమాలు నిర్వహించిన తర్వాత సుదర్శన పెరుమాళ్లను చిన్న పల్లకిలో వేంచేపు చేసి తిరువీధి సేవతో ఆలయంలోనూ గ్రామంలోనూ అష్టదిక్పాలకులకు బలిహరణలు పూర్తి చేశారు. అనంతరం శాత్తుమొరై, తీర్థ గోష్టి ప్రసాద వినియోగం జరిగింది. తరువాత ద్రవిడ వేద దివ్య ప్రబంధ పారాయణ, రాజభోగం నివేదన తీర్థ గోష్టి నిర్వహించారు. సాయంత్రం ఆస్థాన మండపంలో స్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయ అర్చకులు వేంచేపు చేసి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, బ్రహ్మ సహిత సప్త ఋషులు ఆవాహన నిర్వహించారు. తరువాత వసంతోత్సవంలో భాగంగా స్వామి వారి ఉత్సవమూర్తులను గరుడవాహనంపై వేంచేపుచేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. దీనిలో ముందుగా ఆలయ అర్చకులు స్వామి వారి దగ్గర పూజలు నిర్వహించిన వసంతం జలాన్ని భక్తులపై ప్రోక్షణ చేయగా పలువురు భక్తులు స్వామి వారి తిరువీధి సేవలో ఒకరిపై ఒకరు వసంతం జల్లుకుంటూ స్వామి వారి తిరువీధి సేవలో పాల్గొన్నారు. తరువాత శ్రీ సుదర్శన్ పెరుమాళ్లను పల్లకీలో వేంచేపు చేసి తిరువీధి సేవతో ఆలయంలోనూ గ్రామంలోనూ అష్టదిక్పాలకులకు బలహరణలు నిర్వహించారు. అనంతరం గోదావరి అమ్మవారి సన్నిధిలో లక్ష్మి సహస్రనామ కుంకుమార్చన ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి ప్రసాద వినియోగం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటి వేంకట శేషాచార్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం విజయవాడ కార్యాలయం ఏ.ఈ.ఓ. దొరస్వామి, సూపరింటెం డెంట్ మునిమోహన్ స్వామి ఇనస్పెక్టర్ సందీప్, సిబ్బంది నవీన్, మహేష్ గ్రామానికి చెందిన నండూరి రాజగోపా లాచార్యులు, యు.వి.శ్రీనివాసరావు, రేజేటి శింగరాచార్యులు, దవరశింగి సన్యాశిరావు, సిద్ద బత్తుల కృష్ణ, శివాలయం చైర్మన్ చెరుకూరి వేంకటేశ్వర రావు, పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో ఉదయం పురాణ ప్రవచనం సాయంత్రం అన్నమయ్య ప్రాజెక్టు, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు వారి సంయుక్త ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, కోలాటాలు నిర్వహించారు.

# వర్షం పడితే చిత్తడే

యలమంచిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో జలాలు వీధి 24వ వార్డు పరిధిలో రోడ్డు వర్షం పడితే చెరువుల తయారవుతుంది. ప్రధానంగా యాదాద్రి కాలువ ఈ వీధి వెనుక భాగం నుండి వెళ్తుంది. దీనికి పై నుండి జలాల వీధి కాలువ ఉండాలి కానీ కిందకు దిగుభాగం ఉండడంతో ఆ కాలువ వర్షపు నీరంతా ఈ వీధిలోకి వచ్చేస్తుందిఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేసినా ఎవరు స్పందించడం లేదు. అధికారులు స్పందించి వర్షపు నీరు పోవుటకు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

## ఘనంగా అఖండ దీపారాధన

**దేదీప్యమానంగా ప్రకాశించిన విజయదుర్గాదేవి ఆలయ ప్రాంగణం -దీపారాధనకు భారీగా తరలి వచ్చిన భక్తులు -దుర్గమ్మ పాహిమాం అంటూ మార్మోగిన మధురవాడ -సోమవారం అన్న సమారాధన కార్యక్రమానికి ఏర్పాట్లు**

మధురవాడ రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



చిమ్మ చీకట్లో శ్రీ విజయదుర్గా దేవి ఆలయ ప్రాంగణం కాంతులీనింది. పట్టపగలును తలపించే రీతిలో దీప కాంతుల మధ్య దేదీప్యమానంగా ప్రకాశించింది. భారీగా తరలివచ్చిన భక్తులతో జాతరను తలపించింది. దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన అఖండ దీపారాధన కార్యక్రమంలో మధురవాడ దీప కళను సంతరించుకుంది. పది వేల ప్రమిదలతో అఖండ దీపారాధన కన్నుల పండువగా సాగింది. దీపం వేద రూపం అని దీపారాధన వల్ల గృహానికి కాంతి, దేహానికి శాంతి అందుతాయని దీపం అజ్ఞా నాంధకారాన్ని పారద్రోలి, జ్ఞానజ్యోతిని ప్రసాదించి, సకల దేవతల అనుగ్రహాన్ని చేరువ చేస్తుం దని ప్రతి హిందువు యొక్క విశ్వాసం. ఈ ఆలోచనతోనే ప్రతియేటా ఆశ్వీయుజ మాసంలో శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అఖండ దీపారాధన కార్యక్రమాన్ని చేపట్టారు.

**దేదీప్యమానంగా ప్రకాశించిన విజయదుర్గాదేవి ఆలయ ప్రాంగణం..**

దుర్గమ్మ.. పాహిమాం.. పాహిమాం అంటూ భక్తులు భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు. మధురవాడ టైలర్స్ కోలనీలో వేంచేసి యున్న శ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి అఖంగా దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పది వేల ప్రమిదలతో అఖండ దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ దేవతామూర్తులైన విఘ్నేశ్వరుడు, దుర్గమ్మ, శివలింగం, హనుమాన్, ఆది శేషు, ఓం కారం, స్వస్తిక్‌తో పాటుగా వివిధ రకాల చిత్రాలను పూలతో ఏర్పాటు చేసి దీపాలు వెలిగించారు. దీపాల వెలుగులో ఆలయం శోభాయమానంగా మారింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని అమ్మవారి నామస్మరణతో దీపాలు వెలిగించారు. ఓ వైపు దీపాల వెలుగులు మరో వైపు విద్యుత్ దీపాలంకరణతో శ్రీ విజయదుర్గా దేవి ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా ప్రకాశించింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్, బంగారు అశోక్, తెంటు అజయ్ కుమార్, తెంటు మాధవి, ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.ఏ కార్యవర్గ సభ్యులు ఎల్లజిరావు, వైసీపీ నాయకులు శివా రెడ్డి, అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సోమవారం అన్న సమారాధన కార్యక్రమానికి ఏర్పాట్లు**

శ్రీ విజయ దుర్గ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. పలు రకాల రుచికరమైన వంటకాలను తయారు చేయించి అమ్మవారికి నైవేద్యం గావించి భక్తులకు వడ్డించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## గాంధీ జయంతి వేడుకలు



మధురవాడ రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త

పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మధురవాడలో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఆదివారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూరి ప్రకాష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సిద్ధాంతాలను, సేవలను కొనియాడారు. పౌర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బాబ్జి నాగేశ్వరరావు పాపారావు అప్పన్న ఆశాస్వరూప్ ఆశాజ్యోతి డా.రమేష్ కరీం బ్రిక్ శ్రీను వంటాకు శ్రీనువాసరావు యలమంచిలి నారాయణరావు బాగారా ప్రకాష్ పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల కలయిక



పద్మనాభం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

పద్మనాభం మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో రెసిడెన్షియల్ స్కూలు శాంతినికేతన్‌ను 1978లో స్థాపించడం జరిగింది. ఆదివారం 1978 నుండి 2005 వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఈ ప్రాంగణంలో కలవడం జరిగింది. ప్రస్తుత కార్పొరేట్ పాఠశాల అందిస్తున్న విలువలకు రాజీ పడకుండా ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా న్యాయవాదులుగా కలెక్టర్లుగా ఇంజనీర్లుగా చార్టెడ్ అకౌంట్‌లుగా తయారు చేసిన కీర్తి ఈ పాఠశాలకు దక్కింది. శాంతినికేతన్ వ్యవస్థాపకులు ఎస్.నారాయణరావు విద్యార్థులు అందిస్తున్న ఆర్థిక సహాయ సహకారాలను కొనియాడారు. ఉత్తరాంధ్ర నుంచి విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## గాంధీ మహాత్ముని జీవిత విశేషాలు విద్యార్థులు తెలుసుకోవాలి

పద్మనాభం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



గాంధీ మహాత్ముని జీవిత విశేషాలను ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు కంటుబోతు రాంబాబు చెప్పారు. మండలంలోని అనంతవరం జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశ నాయకుల విశేషాలను తెలుసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన చెప్పారు. మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## భారీ అన్న సంతర్పణ

పద్మనాభం అక్టోబర్ 2 ప్రభాతవార్త

పద్మనాభం మండలం కోరాడ పంచాయితీలో దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆదివారం భక్తులకు భారీ అన్న సంతర్పణ కోరాడ లక్ష్మణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ కే రాంబాబు వైస్ ఎంపీపీ కే మంజు గెద్ద పేట వాస్తవ్యులు గెద్ద ప్రసాదు స్థానిక నాయకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలను తీసుకొన్నారు. సర్పంచ్ కోరాడ లక్ష్మణ అమ్మ ఆశీస్సులు భక్తులకు ఉండాలని కోరారు.

## ఘనంగా గాంధీ జయంతి



పద్మనాభం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

గాంధీ జయంతి సందర్భంగా భీమిలి నియోజకవర్గ పరిధిలో గల పద్మనాభం మండలంలో పద్మనాభం గ్రామం కొండమెట్ల దగ్గర ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ విగ్రహానికి పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీనాయుడు చేతులమీదుగా పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఎంపీటీసీ లక్ష్మీ మాట్లాడుతూ గాంధీ లాగా దేశభక్తి కలిగి ఉండాలని అహింస మార్గంలో నడ వాలని చెప్పారు. పద్మనాభం గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ దేవిగా శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు



పి.ఎం.పాలెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువైయున్న శ్రీ పంచముఖ ఆంజనేయ శ్రీ షిర్డీ సాయినాథ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో నవరాత్రి 7వ రోజు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమై అమ్మవారికి పంచామృత సుగంధ జలాభిషేకములు ప్రత్యేకంగా మహాకుంభాభిషేకం ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారిని శ్రీ సరస్వతీదేవిగా అలంకరించడం జరిగింది. సూర్య నమస్కారాలు, సహస్ర కుంకుమార్చనలు, ప్రత్యేకంగా హోమం జరిపించడం జరిగింది. నీరాజన మంత్రపుష్పం, ప్రసాద వితరణ చేయడం జరిగింది. చంద్రంపాలెం వాస్తవ్యులు పిల్లా పోతరాజు, లక్ష్మి దంపతులు, పిల్లా సూరి పాత్రుడు, సత్యవతి దంపతులు, పిల్లా వెంకటరమణ అమ్మాజీ దంపతులు ఆర్థిక సహాయంతో ఆలయ ప్రాంగణంలో మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో సుమారు ఐదు వేల మంది పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయిప్రియా గార్డెన్ వాస్తవ్యులు జిక్కుల శ్రీధర్ మాలతి దంపతులు, అయ్యప్పనగర్ వాస్తవ్యులు కరణం బాల సుబ్రహ్మణ్యం, రజని దంపతులు ధన సహాయంతో అమ్మవారికి రవ్వ కేసరి, శనగలు నైవేద్యం ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా సాయంత్రం కుంకుమార్చనలు, నీరాజన మంత్ర పుష్పం, పురాణ ఇతిహాసల నుండి స్వస్తులు మొదలగు పూజా కార్యక్రమాలు జరిపించడం జరిగింది. పూజా కార్యక్రమాలు కోవిడ్ నిబంధనలు పాటించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేయడం జరిగింది. భీమిలి నియోజకవర్గం వై.సి.పి.ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, భీమిలి కోర్టు ఎ.పి.పి మరుపిల్లి చిన్నయ్య పాత్రుడు, ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసనంద సరస్వతి స్వామీజి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త పిల్లా కృష్ణంనాయుడు, అన్నదాతలు పిల్లా పోతరాజు, పిల్లా సూరి పాత్రుడు పిల్లా వెంకటరమణ ప్రధాన కళశ ఏర్పాటు చేసిన బావిశెట్టి సత్యనారాయణ, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు ఎస్.ఎస్.మూర్తి, పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్కవరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీస మణి, కమిటీ సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పొట్నూరి హరికృష్ణ, దుర్గాశి శోభన్ బాబు, ఎస్.ఆర్.బాబు, గూడేల రాజు, కేననకుర్తి అప్పారావు, బైపిల్లి సురేష్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోండి

పాడేరు, అక్టోబరు 2 ప్రభాతవార్త

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. జిల్లాలో పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఈనెల 1వ తేదీన అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నోటిఫికేషన్ విడుదల చేసింది. శనివారం నుండి పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. డిగ్రీ విద్యార్హత కలిగిన వారు ఓటు నమోదు చేసుకోవడానికి ముందుకు రావాలని అధికారులు సూచిస్తున్నారు. దరఖాస్తులు స్వీకరణకు నవంబరు 7వ తేదీ వరకు గడువును పొడిగించారని నవంబరు 23న ముసాయిదా జాబితాను ప్రకటిస్తారు. నవంబరు 23 నుండి డిసెంబరు 24 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. పునఃపరిశీలన చేసి డిసెంబరు 30న తుది జాబితాను విడుదల చేస్తారు. పట్టభద్రులు ఎన్నికలకు ఓటరుగా నమోదు చేసుకోవాలంటే నవంబరు ఒకటో తేదీ నాటికి మూడేళ్ల డిగ్రీ పాసై ఉండాలని లేదా ఏదైనా గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి డిగ్రీ లేదా సమానమైన విద్యార్హత కలిగి ఉండాలని సంబంధిత గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో సాధారణ నివాసితులై ఉండాలని గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుకు ఫారం 18లో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తులు తహశీల్దార్, ఎంపిడిఇ, ఎంఈఓ, కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## వెన్నెలమ్మ తల్లికి సారె సమర్పణ

జి.మాడుగుల, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలంలో కే కోడపల్లి పంచాయితీ బంధ వీధి గ్రామంలో ఆదివారం భవానీల ఆధ్వర్యంలో వెన్నెలమ్మ తల్లికి ఘట్టాలను సారె సమర్పించారు. మాదిగ డప్పులతో, దుర్గమ్మ నామస్మరణలతో గ్రామస్తులు అందరూ కలిసి వెన్నెల అమ్మవారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవానీలు గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా బాపూజీ జయంతి

జి.మాడుగుల, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం సింగర్భ పంచాయితీ గ్రామ సచివాలయంలో మహాత్మా గాంధీ జయంతిని నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ జాతిపిత అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కొరాపల్లి పంచాయితీలో గాంధీ జయంతిలో సర్పంచ్ మసాడ రాజులమ్మ, వార్డు నంబర్ సచివాలయం స్టాఫ్ వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డెక్కన్ కెమికల్స్ కంపెనీ లారీ అడ్డుకున్న నామవరం గ్రామస్తులు

పాయకరావుపేట అక్టోబర్ 2 ప్రభాతవార్త



డెక్కన్ కెమికల్ కంపెనీకి వెళ్లే లారీని నామవరం గ్రామానికి చెందిన కొంతమంది ఆదివారం అడ్డుకున్నారు. నామవరం హైవే నుంచి డెక్కన్ కెమికల్ కంపెనీ వరకు కంపెనీ యాజమాన్యం కంపెనీ వాహనాలు వెళ్లేందుకు గాను వెడల్పాయిన రోడ్డును నిర్మించింది. రోడ్డు నిర్మించే సమయంలో నామవరం వద్ద కాలవకు ఆనుకుని ఉన్న పల్లా గణేశ్ అనే వ్యక్తికి చెందిన ఇంటి గోడ పడిపోయింది. అదేవిధంగా పైపులైను విరిగిపోయి గత 15 రోజులుగా ఎస్సీ కాలనీకి నీటి సరఫరా నిలిచిపోయింది. వర్షం ఎక్కువగా వస్తే కాలువ పొంగి కాలువ పక్కన ఉన్న ఇంటి మీదకు వచ్చే ప్రమాదం ఉందని ఇంటికి సంబంధించిన వారు ఎంత చెప్తున్నా కంపెనీ పట్టించుకోవడం లేదు. కాగా ఆ ఇంటికి సంబంధించిన గణేష్ కుటుంబ సభ్యులు డెక్కన్ కెమి కల్ సంబంధించిన లారీని కదలకుండా అడ్డుకుని ఇంటి గోడ నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు వదిలే ప్రసక్తే లేదని అన్నారు. అదేవిధంగా గ్రామస్థులు కూడా ఆందోళన చేపట్టారు. దీంతో దక్కన్ కంపెనీ ప్రతినిధి సూర్యనారాయణ రాజు వచ్చి గ్రామ సర్పంచ్ కురందాసు శివ ఆధ్వ ర్యంలో మంచి నీటికి ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు గోడ కూలిపోయింది. కుటుంబ సభ్య లతో మాట్లాడారు. గోడ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని, అలాగే పైప్‌లైన్ నిర్మా ణ పనులు కూడా త్వరితగతిన చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తుల ఆందోళన విరమించారు.

## ఫుడ్ పాయిజన్.. భవానీ భక్తులకు, గ్రామస్తులకు అస్వస్థత



పాయకరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ఫుడ్ పాయిజన్ జరిగి మండలంలోని గోపాలపట్నం గ్రామానికి చెందిన 30 మంది భవానీ భక్తులు, గ్రామస్తులు అస్వస్థకు గురయ్యారు. అస్వస్థకు గురైన భక్తులు తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దసరా సందర్భంగా మండలంలోని పలువురు భక్తులు భవానీ మాలలు ధరించారు. మాల ధరించిన భక్తులు రోజుకు ఒక ఇంటా అల్పాహారం తింటూ ఉంటారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి గోపాలపట్నం గ్రామానికి చెందిన రామవరపు రమణ అనే భవాని భక్తుడు, భవానీ మాల ధరించిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అల్పాహారంలో భాగంగా ఇడ్లీ తిన్న భక్తులు ఫుడ్ పాయిజన్ జరిగి శనివారం రాత్రి 10 మంది వాంతులు విరేచనాలతో చికిత్స నిమిత్తం తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. వారు డిశ్చార్జ్ అయిన తర్వాత ఆదివారం ఉదయం ఈ ఫుడ్ పాయిజన్ ఆహారం తిన్న మరో 20 మంది భవానీ భక్తులు, గ్రామస్తులు వాంతులు విరోచనాలకు గురై హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నారు. అస్వస్థకు గురైన వారిలో చిన్న పిల్లలు కూడా ఉన్నారు. ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థత కు గురై వాంతులు, విరేచనాలు కారణంగా భక్తులు నీరసానికి గురయ్యారని, ఇద్దరు భవానీ భక్తులు పరిస్థితి విషమంగా ఉందని మిగిలిన వారికి ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు ద్వారా తెలిసింది.

## గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి జగత శ్రీనివాస్

పాయకరావుపేట అక్టోబర్ 2 ప్రభాతవార్త



గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక పాత పంచాయితీ ఆవరణలో గల గాంధీజీ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జనతా శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్రం సాధించడంలో గాంధీ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీఒక్కరు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పోలవరపు అప్పలరాజు కర్రి హేమంత్ జగన్నాథం, జనక రాజు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి హైస్కూల్‌లో సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



నక్కపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

నక్కపల్లి హైస్కూల్‌లో ఆదివారం దాతలు కూర్మదాసు జియ్యన్న, రాధ దంపతులు సరస్వతీ దేవి విగ్రహ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాలయంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మూలా నక్షత్రం రోజున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలియజేశారు. తాను 74-75లో ఇదే పాఠశాలలో చదువుకున్నట్లు తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో ఆయన ప్రైవేటు డాక్టర్‌గా చేస్తున్నారన్నారు. విగ్రహావిష్కరణ చేసిన దాతలు కూర్మదాసు జియ్యన్న దంపతులను హైస్కూల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. పూర్వవిద్యార్థులు, దాతలను సమీకరించి పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులను పలువురు అభినందించారు. వైస్ సర్పంచ్ వీసం రాజు, టి.డి.పి మండల నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, స్థానిక పెద్దలు మీగడ సత్తిబాబు, కోసూరి శ్రీను, అల్లాడ కొండబాబు, పాఠశాల ఉపాధ్యాయులు చౌదరి, సత్యవతి, రాజు, సుమబిందు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పలు అన్నదాన కార్యక్రమాలు

భీమునిపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మూల నక్షత్రం చదువుల తల్లి సరస్వతి దేవి నవరాత్రులు పురస్కరించుకొని 2 అక్టోబర్ ఆదివారం భీమిలి నియోజకవర్గం పరిధిలో సంగివలస, కల్లివానిపాలెం (గంభీరం), చంద్రంపాలెం, ఇలా పలు ప్రాంతాల్లో నవరాత్రులు కమిటీ సభ్యులు ఆహ్వాన అభ్యర్థన మెరకు పర్యటించి దుర్గాదేవి తల్లిని దర్శించుకుని దీవెనలు పొందుకున్న భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్ పర్యటనలో భాగంగా అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు అన్న సంతర్పణ చేయడం జరిగింది.

## ఘనంగా తాతన్న రెడ్డి వర్ధంతి



భీమునిపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

భీమిలీ జోన్ జీవీఎంసీ 2వ వార్డు కీర్తిశేషులు మాజీ కౌన్సిలర్, చిట్టివలస జ్యూట్ మిల్స్ మాజీ కాంగ్రెస్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిల్ల ఏర్రయ్య రెడ్డి (తాతన్న రెడ్డి) 23వ వర్ధంతి సందర్భంగా చిల్లపేట గ్రామంలో ఆయన విగ్రహానికి కుటుంబ సభ్యులు నడుమ పూలమాలలు వేసి ఘనంగా నివళులర్పించారు. గ్రామ పెద్దలు, కార్మిక సంఘాలు నాయకులు మాట్లాడుతూ కీర్తిశేషులు చిల్ల ఏర్రయ్య రెడ్డి ఒక మంచి క్రీడాకారుడిగా, కార్మిక నేతగా, కౌన్సిలర్‌గా అనేక సేవలు అందించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. కార్మిక నాయకులు జీరు కైలాష్ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, మునకాల ఆదినారాయణ రెడ్డి, గుండెలు అప్పారావు, చిల్ల ఆది నారాయణ రెడ్డి, చిల్లకాశీ విశ్వనాథ రెడ్డి, గిడిజాల రమణ, బోర రామారావు, వైసీపీ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి, చిల్ల బాబాయ్ రెడ్డి, సరగడ శివాంజనేయ రెడ్డి, జీరు వేణుగోపాల్ రెడ్డి, బింగి హరి కిరణ్ రెడ్డి, నేదురి శ్రీనివాస్ రెడ్డి, జీరు రాము రెడ్డి, చిల్ల రామసురి రెడ్డి, చిల్ల సూరిబాబు రెడ్డి, డేక్కతి శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా సరస్వతి పూజలు

మాడుగుల అక్టోబర్ 2 ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాడుగుల బస్టాండ్ ఆవరణలో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ఏడవ రోజైన ఆదివారం దుర్గాదేవి అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మూలపూజ పురస్కరించుకొని ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు సరస్వతి పూజలు ఆలయ అర్చకుడు నున్న శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనేకమంది భక్తులు, భవాని భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సాదాసీదాగా గ్రామసభ

మాడుగుల అక్టోబర్ 2 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని ఆదివారం మాడుగుల మండలంలో అన్ని పంచాయితీల్లోనూ గ్రామసభలు నిర్వహించారు. ఆయా సచివాలయాల కార్యదర్శులు ఆధ్వర్యంలో ఈ గ్రామ సభలో నిర్వహించి స్థానిక సమస్యలపై చర్చించి చేపట్టబోయే పనులపై తీర్మానించారు. అలాగే మాడుగుల గ్రామపంచాయతీ ఆడిటోరియంలో సర్పంచ్ ఎడ్ల కళావతి అధ్యక్షతన జరిగిన సభ సాదాసీదాగా జరిగిపోయింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ వి.రామధర్మజ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయితే ఈ సభలో ప్రభుత్వ ఉద్యోగులు మినహా గ్రామస్తులు పెద్దగా కనిపించకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వరదలుగా ఉంటున్న గ్రామ వాలంటీర్లు తగు త్వరగా తీసుకుపోవటంతో ఈ పరిస్థితి ఎదురైందని మండిపడ్డారు. దీంతో సభ హాజరైన గృహ నిర్మాణ శాఖ ఏ ఈ సత్యనారాయణ తోపాటు పలువురు అధికారులు శాఖా పరమైన అంశాలను సకల దృష్టికి తీసుకువచ్చారు. అయితే ఈ నెల 12వ తేదీన మరోసారి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరయ్యేటట్టు వాలంటీర్లు శ్రద్ధ చూపాలన్నారు. అలాగే మహిళా పోలీసులు కూడా సచివాలయంలో అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులను ముందే పరిశీలించి స్టేషన్కు అందజేయాలని సూచించారు. గ్రామ కార్యదర్శి సిహెచ్ నాయుడు, ఎంపీటీసీలుకే మహేశ్వరి పి.విజయలక్ష్మి, ఉనిస, వార్డు సభ్యులు వైసిపి నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ప్రదర్శన

పీఎం.పాలెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మధురవాడలోని వైజాగ్ కన్వెన్షన్ సెంటర్‌లో 100 పైగా వివిధ రకాల స్టాల్స్‌తో ఏర్పాటైన ఫర్నీచర్ ఎక్స్‌పో నేటితో ముగుస్తుంది. ఆఫర్లతో అతితక్కువ ధరలకు విస్తృత శ్రేణిలో విభిన్న రకాల ఫర్నిచర్ అయిటంలు ఇంటిని అందంగా అలంకరించే ఆకర్షణీయమైన వస్తువులు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని వి2 స్క్వేర్ నిర్వాహకులు చెప్పారు. చివరి సదవకాశం వినియోగించుకుని మీకు నచ్చిన ఇంటిని అందంగా తీర్చి దిద్దే వస్తువులు పండుగలకు విశాఖ ప్రజలు ఈ చివరి సువర్ణ అవకాశాన్ని వినియోగించుకుని దసరా, దీపావళి పండుగలను మరింత శోభాయమానంగా జరుపుకోవాలని నిర్వాహకులు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దారకొండలో గాంధీజీ జయంతి వేడుకలతో గ్రామసభ

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) అక్టోబర్ 2 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం దారకొండ పంచాయితీ సచివాలయం-1లో ఆదివారం స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ నిర్వహించటం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నూతన పనులను గుర్తించటానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను తెలియజేయటం జరిగింది. జగనన్న స్వచ్ఛతా హై సేవ కార్యక్రమం గ్రామ పంచాయితీలో సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించటం జరిగిందని తెలియజేస్తూ ప్రతీ ఇంటికి చేత్తా బుట్టలు పంపిణీ చేయాలని సూచించారు. పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ధారకొండ, గుమ్మిరేవుల, ధుప్పులవాడ్ పంచాయితీ సర్పంచులతో మీటింగ్ ఏర్పాటు చేసి సీలేరు జెన్ కో నుండి కరెంట్ ఈ మూడు గ్రామపంచాయితీలకు సరఫరా చేయు విషయంపై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరడమైనది. స్థానిక ఎంపీటీసీ మాడి రామన్న, సీపీఐ జిల్లా కార్యదర్శి సుంకరి విష్ణుమూర్తి, పంచాయితీ డీడీఓ సెక్రెటరీ శ్రీనివాసరావు, సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, వైస్ సర్పంచ్ దోర నారాయణ, వార్డ్ సభ్యులు పోతురాజు జగన్నాథం, ఎబులు మోహన్ బాబు, కిల్లో మోని, పుల్లయ్య, గ్రామస్థులు మల్లుదొర, మోహనరావు, శెట్టి కసులమ్మ, గ్రామ వాలెంటీర్లు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ జయంతి

భీమునిపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా భీమిలి జీవీఎంసీ 3వ వార్డ్ అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగ రావు ఆధ్వర్యంలో సత్యం, అహింస, సత్యాగ్రహం, అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి విజయం సాధించిన గొప్ప యోధుడు గాంధీజీ అని ఈతరం రేపటితరం గాంధీ జీవన మార్గాన్ని తప్పక అధ్యయనం చేసుకోవాలని మహాత్మునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. 3వ వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకులు బోండా నరసింహమూర్తి, కదిరి ఎల్లాజి, వాసుపిల్లి ఎల్లాజిరావు, అనపర్తి సూర్యప్రకాష్, జి.సన్యాసిరావు, మైలపిల్లి లక్ష్మణరావు, కొంద్రు రామసురప్పడు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, చెల్లూరి గౌరి నాయుడు, బాకి రమణ రెడ్డి, బోని సంజీవ రావు, వి.జగ్గారావు, కొంకి వెంకటేష్, బి.ప్రతాప్, ప్రగడ చంటి, జి.సత్యనారాయణ, కేబుల్ రామకృష్ణ, కె.వెంకన్న, పీతల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కళాత్మకతకు నిదర్శనం

విశాఖపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

సామాజిక సంస్థాగత బాధ్యత రూపంలో మలబార్ గోల్డ్ ఆండ్ డైమండ్స్ వారు ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళాసాధి కారిత పర్యావరణ రక్షణ విభాగాల్లో తమవంతు సాయం అందిస్తున్నామని జోనల్ హెడ్ తహసీల్ అహ్మద్ తెలిపారు. నగరంలో షోరూంలో అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన ప్రారంభించారు. బంగారం వజ్రాభరణాలు, జాతి రత్నా భరణాలు, ఉంటాయని అద్వితీయమైన కళానైపుణ్యంతో హుందాతనంతో కూడిన నగిషీ చెక్కిన ప్రతీ ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకు నిదర్శనంగా నిలుస్తాయని ఈ ప్రదర్శన 9 వరకు ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## వైద్య విద్య విద్యాలయంపేరు మార్పునకు నిరసనగా దీక్ష

విశాఖపట్నం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మునిసిపల్ కార్పోరేషన్ ఎదురుగా వున్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద విశాఖ దక్షిణం ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి ఆధ్వర్యంలో 34 35 36 37 వార్డుల తెలుగు దేశం పార్టీ కుటుంబం సభ్యులతో 3వ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో 34వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి పుక్కల్ల రాజేశ్వరి వార్డు అధ్యక్షుడు వాసుపల్లి రామ్ కుమార్ 35వ వార్డు అధ్యక్షుడు బుచ్చరాము రెడ్డి 36వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఖెదారీ లక్ష్మీ వార్డు అధ్యక్షుడు కల్లిపల్లి గణపతి 37వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి బంగారు రవి శంకర్ వార్డు అధ్యక్షుడు కొనాడ చిన్న తెలుగుదేశం పార్టీ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వార్డు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణ ఉరికిటి గణేష్ డొకర సిఎం రమణ సారిపిల్లి మహేష్ ఐతామదు బంటుపల్లి సూర్యనారాయణ ఎన్టీఆర్ అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ మార్గంలో నడుద్దాం: ఎంపిపి అనూష్ దేవి

చింతపల్లి (నర్సీపట్నం) అక్టోబరు 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మ గాంధీ చూపిన అహింస మార్గంలో నడుద్దాం అని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. మహాత్మా గాంధీ 153వ జయంతిని పురస్కరించుకొని స్థానిక పాత బస్టాండ్ కూడలి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి ఆదివారం ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్యలతో కలిసి ఆమె మహాత్మునికి నివాళి అర్పించారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు రొట్టెలు అందజేశారు. స్వచ్ఛభారత్ డైరెక్టర్ షేక్ మీరా, స్థానిక ఎంపీటీసీ సభ్యులు దాసరి ధారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వలి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సందక తాతాలు, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, వైస్ సర్పంచ్ నూరు బాబు ఎస్సీ నాయకుడు చిందాడ అప్పారావు (చిన్న) తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

మాడుగుల అక్టోబర్ 2 ప్రభాతవార్త

మాడుగుల వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్బు దత్తత పాఠశాల అయినా మాడుగుల ప్రాథమిక పాఠశాలలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మూలపూజ పురస్కరించుకొని సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ సూర్యనారాయణ మాట్లాడుతూ స్వతంత్ర సమరంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి అందించిన సేవలను వివరించారు. క్లబ్ అధ్యక్షుడు పి బలరాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జోన్ చైర్మన్ పుట్టా మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుగా, క్లబ్ సభ్యులు మామిడి శ్రీనివాసరావు, శ్రీనాథ్ రవి, పుట్ట నారాయణమూర్తి, శ్రీనాథ్ సతీషు, పాలకుర్తి సతీష్, జగన్ కామేష్, జెకె పార్వతీశం, పి శ్రీనివాసరావు, బి అరుణ, కుక్కర అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల గాంధీ జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. గాంధీపార్కు ఆవరణలో గల గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కౌన్సిలర్లు మధుమూర్తి, నీలాపు లక్ష్మి, టెంక లోకేష్, తదితరులు పాల్గొన్నారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎస్.విశ్వనాథం, జాడు ప్రకాష్, దడ్డ శ్యాం తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లక్ష్మీపురం గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బుద్దాల నిర్మలారెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జనసేన పార్టీ కార్యాలయం ఆవరణలో జనసేన నాయకులు గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. జనసేన నాయకులు దాసరి రాజు, సంతోష్ మహర్ణ, ఢిల్లీ బిసాయి, కలియా శేఖర్, దుర్యోధనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు కూడా నిర్వహించారు. ఇరువురు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పూరి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. మునిభద్ర గ్రామంలో జరిగిన వేడుకల్లో బోరుభద్ర లోహిదాసు తదితరులు పాల్గొన్నారు. మాజీ సైనికోద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. రామకృష్ణ, బిఎల్.నారాయణ, దక్కత విశ్వనాధరెడ్డి, ప్రసాదరావు, పట్నాయక్, ఈశ్వరి, పాపారావు, డిసిరెడ్డి, బిపిరెడ్డి, తదితరులు గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.

## వైభవంగా సామూహిక అక్షరాభ్యాసాలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. సరస్వతిదేవి జన్మనక్షత్రం మూల నక్షత్రం కావడంతో అక్షరాభ్యాసాలతో పాటు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు స్వేచ్ఛావతి అమ్మవారు కాళరాత్రి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బూర్జపాడులో రాధాకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో సరస్వతిపూజ పంచరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అర్చకులు సురేంద్రపా డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. పెద్దఎత్తున పరిసర గ్రామ ప్రజలు పూజల్లో పాల్గొన్నారు.

## నిరుపేద చదువుల తల్లికి విద్యార్థుల ఆర్థిక వితరణ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయురాలు ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసి పూర్వపు విద్యార్థులు ఆర్థికసాయం చేశారు. చదువుల తల్లి సరస్వతిదేవి జన్మనక్షత్రం రోజు గాంధీ జయంతి సందర్భంగా బెల్లుపడ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆర్థికసాయం అందించారు. స్థానిక నీలకంఠేశ్వర స్కూల్‌లో ఉపాధ్యాయు రాలిగా పని చేసిన కె.కామేశ్వరి అనే ఉపాధ్యాయురాలుకు 5వేల రూపాయల నగదు, 3 బస్తాల బియ్యం అందజేశారు.

## స్వప్నకు ఘన సన్మానం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన టెట్ ఫలితాల్లో 150మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సంపాదించిన లండపుట్టుగ గ్రామానికి చెందిన స్వప్నను ఘనంగా సన్మానించారు. గ్రామ ఆవరణలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌లు స్వప్నను ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిరాజ్ దంపతులను గ్రామస్తులు సన్మానించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, కంచిలి ఎంపిపి పైల దేవదాసురెడ్డి, స్వచ్ఛకార్పోరేషన్ డైరెక్టర్ తదితరులుపాల్గొన్నారు. కొఠారి పంచాయతీ పత్రిపుట్టుగ గ్రామంలో పంచాయతీ నిధులతో నిర్మించిన తాగునీటి వాటర్ ట్యాంక్ మరియు పైపులైన్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కారంగి మోహనరావు, పిట్ట ఆనంద్, దక్కత నూకయ్యరెడ్డి, ఆశి పురుషోత్తం, యలమంచి నీలయ్య, బీన ఢిల్లీరావు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనానికై బారులు తీరిన భక్తజనం

### సొమ్మసిల్లిపోతున్న భక్తులు -దేవాదాయశాఖ ఏర్పాట్లపై సర్వత్రా విమర్శలు

పాలకొండ, అక్టోబర్ 2 ప్రభాతవార్త



ఉత్కళాంధ్ర ఆరాధ్యదైవం, పాలకొండ పట్టణంలో వెలసియున్న శ్రీ కోటదుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు ఆదివారం బారులు తీరారు. తమ ఇష్టదైవానికి మొక్కులు తీర్చుకునేందుకు తండోపతండాలు తరలివచ్చారు. ఆదివారం అందులోను అమ్మవారి ఇష్టమైన రోజు కావడంతో పాలకొండ పట్టణంలోని అమ్మవారి సంబరాలు అంబరాన్నంటాయి. కోటదుర్గమ్మ ఆలయం ఎన్నడూ లేని విధంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. ఘటాలు, ముర్రాటలతో వందలాది మంది సంబరాలు నిర్వహించారు. అయితే అమ్మవారి దర్శనానికై వచ్చిన భక్తులకు సరైన సదుపాయం కల్పించడంలో దేవాదాయ శాఖ అధికారులు విఫలమయ్యారన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఆదివారం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తుల్లో ముగ్గురు సొమ్మసిల్లి పోవడం వారికి పోలీస్, దేవాదాయ శాఖ అధికారులు సపరియలు చేయడం కనిపించింది. ముఖ్యంగా సీతంపేట ఎస్ఐ ప్రభావతి సొమ్మసిల్లిపోయిన భక్తులకు సపరియలు చేసి వారికి నీడపట్టున మంచినీరు పట్టి జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే పాలకొండ [illegible] పోలీసుయంత్రాంగం గాని కట్టడి చేయలేని పరిస్థితి ఏర్పడింది. గతంలో సంబరాలు చేసే ఘటాలు కోటదుర్గమ్మ ఆలయం ముందునుండి లోపలికి ప్రవేశం కల్పించేవారు. ప్రస్తుతం ఈ ఘటాలు తీసుకొని భక్తులను ఏర్పాటు చేసే క్యూలైన్లో నుండి పంపుతుండడంతో భక్తులు సొమ్మసిల్లి తీవ్ర అస్వస్థత లోనవుతున్నారని, ఇప్పుడే ఇలాంటి పరిస్థితి వుంటే దసరా రోజు భక్తులు తీవ్ర ఆటంకాలు ఏర్పడే దుస్థితి కలుగుతుందని, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

### ఆదాయానికి గండి

పాలకొండ కోటదుర్గమ్మ ఆలయంలో భక్తులకు దర్శనార్థమై రెండు క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. వీటిలో ఒకటి ఉచిత దర్శనమైతే వేరొకటి టిక్కెట్ రూపంలో వసూలు చేస్తున్నారు. అయితే పాలకొండ పట్టణంలో అక్కడి సిబ్బంది, పోలీస్‌వర్గం వారికి తెలిసిన వారు, సుపరిచితులు రావడంతో ఉచితదర్శనం కాకుండా ఈ టిక్కెట్టు కౌంటరు ద్వారా లోపలకు ప్రవేశించి దర్శనం చేసుకొని వెళ్లిపోతున్నారు. దీంతో ఆలయానికి రావాల్సిన ఆదాయం సన్నగిల్లిపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అలాంటి సమయంలో టిక్కెట్ కౌంటరు ఎందుకని పేద, ధనిక భేదభావాలు చూపించకుండా ఉండాల్సిందని భక్తులు పెదవి విరుస్తున్నారు. అలాగే విఐపి పేరుతో ఎంతో మంది అమ్మవారి దర్శనానికి వెళ్లిపోవడం కనిపిస్తోందని, దీంతో గంటల తరబడి భక్తులు క్యూలో నిలబడాల్సి వస్తోందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయశాఖ అధికారులు రానున్న మూడు రోజులు తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం రావాలి : ఎంఎల్సీ పాలవలస విక్రాంత్

పాలకొండ, అక్టోబర్ 2 ప్రభాతవార్త



గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం వచ్చినపుడే బాపూజీ ఆత్మకు శాంతి చేకూరుతుందని, అదే మహాత్మునికి మనం ఇచ్చే ఘన నివాళి అని శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ పునరుద్ఘాటించారు. ఆదివారం గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక నగరపంచాయితీ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగం, పోరాట స్ఫూర్తి ఎంతో ఆదర్శనీయమన్నారు. గాంధీజీ ఆశయాలు, ఆదర్శాలతో ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలని ఎంఎల్సీ కోరారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ యందవ రాధాకుమారి, వైస్ చైర్మన్ లోతు హనుమంతరావు, కొన్నిల్ల వెలమల మన్మధరావు, కిల్లారి మోహనరావు, తుమ్మగుంటి శంకరరావు, కడగల వెంకటలక్ష్మి, పల్లా భాను, కొంచాడ అరుణ్‌కుమార్, కె.చిట్టిబాబు, నగరపంచాయితీ సిబ్బంది సురేష్ తదితరులున్నారు.

### జనసేన ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి

పాలకొండ నియోజకవర్గం పరిధిలో జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు. నాగవంశపు వీధి జంక్షన్ వద్ద వున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం గర్భాన మాట్లాడుతూ శాంతి, అహింస మార్గాలను ఎన్నుకొని స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయుడు గాంధీ అన్నారు. కార్యక్రమంలో మిడితాన ప్రసాద్, దొంక శ్రీప్రసాద్, సతివాడ వెంకటరమణ, గర్భాపు నరేంద్ర, జల్లు సోంబాబు, రమేష్, సుమన్, అమల, సంతోష్ తదితరులున్నారు. అలాగే పాలకొండ శ్రీ కోటదుర్గమ్మ అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జనసేన నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం విశేషం. భక్తులకు మంచినీటి సదుపాయం, అలాగే మజ్జిగ అందించడం, వృద్ధులకు క్యూలైన్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరించడం వంటి సేవలను చేశారు. పోట్నూరు రమేష్, గొర్లె మన్మధరావు, పొరెడ్డి ప్రశాంత్, జామి అనిల్, షేక్ అజార్, వారాడ సతీష్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

పాలకొండ, అక్టోబర్ 2 ప్రభాతవార్త

పాలకొండ మండలం వీరఘట్టం రహదారి మార్గంలో విపి రాజుపేట వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కల్లేపల్లి పుష్పనాధం(49) ఆదివారం చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యవర్గాలు తెలిపారు. శ్రీకాకుళం రిమ్స్ తరువాత విశాఖపట్నం కెజిహెచ్ కుటుంబీకులు తీసుకువెళ్లారు. అక్కడ తీవ్రంగా గాయం కావడంతో రక్తస్రావం తీవ్రమవడంతో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు వున్నారు. ఈ సంఘటనపై పాలకొండ ఎస్ఐ బి. శివప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## సందడే..సందడి



సీతంపేట,ప్రభాతవార్త సెప్టెంబర్ 2

మన్యంలోని పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల తాకిడితో సందడే..సందడి వాతావరణం నెలకొంది. వీకెండ్ ఆదివారం సీతంపేట ఏజెన్సీ ప్రాంతంలోని సున్నపుగెడ్డ,మెట్టుగూడ జలపాత అందాలను తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తారు.అలాగే ఆడలి వ్యూ పాయింట్,ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్‌కు సైతం మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో వచ్చారు.ఇటీవల కురిసిన వర్షాలకు జలపాతం నుండి నీరు జాలువారుతుండడంతో పర్యాటకులు ఉత్సాహంగా స్నానాలు చేసారు.అలాగే పార్క్‌లో బోటింగ్,హ్యాంగింగ్ బ్రిడ్జ్, షూటింగ్, డ్రిజడీ దిజయేటర్ వంటి సాహసోపేతమైన క్రీడల్లో చిన్నారులకు ఎంతో ఆనందంగా గడిపారు.

## గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి : ఏపీవో రోస్‌రెడ్డి

సీతంపేట,ప్రభాతవార్త సెప్టెంబర్ 2

జాతిపిత,మహాత్మగాంధీని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఐటిడిఎ ఏపీవో రోస్‌రెడ్డి అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ఐటిడిఎ కార్యాలయ ఆవరణలో ఆదివారం జయంతి వేడుకలను నిర్వహించారు.గాంధీజీ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానంద్,ఐటిడిఎ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్యంలో లంపీ వైరస్ కలకలం .. ఆందోళనలో గిరిజన రైతులు

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 2

సీతంపేట మన్యంలో పశు సంపద పై వింతవ్యాధి పంజా విసురుతోంది.మండలంలోని మారుమూల పంచాయతీ అయినా కడగండి పంచాయతీ కడగండి గ్రామంలో ఆవులకు శరీరం పై చిన్నపాటి పొక్కులు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.గడచిన కొద్ది రోజులుగా పశువులపై లంపీ వైరస్ పంజా విసురుతున్న నేపథ్యంలో తమకు చెందిన ఆవులకు కూడ లంపీ వైరస్ వచ్చిందని రైతులు భయపడుతున్నారు.లంపీ వైరస్ మాదిరిగానే ఆవులకు శరీరం పై పొక్కులు వస్తుండడంతో మన్యంలో కలకలం మొదలైంది.దీని పై పశుసంవర్ధకశాఖ ఏడి శ్రీనివాసరావు వద్ద ఈ అంశం పై ప్రభాతవార్త ప్రస్తావించగా లంపీ వైరస్ ఈ ప్రాంతంలో వచ్చే అవకాశాలు తక్కువని అయినప్పటికి వ్యాధితో బాధపడుతున్న ఆవులకు వ్యాక్సిన్‌లు వేస్తామని తెలిపారు.మరో ప్రక్క గిరిజన రైతులను మాత్రం లంపీ వైరస్ భయం వెంటాడుతోంది.అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని గిరిజన రైతులు కోరుతున్నారు.

## గేమర్స్ కోసం నెక్స్ట్ లెవెల్ టాలెంట్ హంట్ నిర్వహణ

అరసవిల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ట్రినిటీ గేమింగ్ ఇండియా, ఫేస్‌బుక్ గేమింగ్ భాగస్వామ్యంతో నెక్స్ట్ లెవల్ టాలెంట్ హంట్, గేమర్ ఆన్ బోర్డింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు ట్రినిటీ గేమింగ్ ఇండియా సహ వ్యవస్థాపకుడు అభిషేక్ తెలిపారు. పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపాల్, కొచితే 9వ దశ కార్యక్రమంలో అక్టోబర్ 1వ తేదీన చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్ ఆదాయ మార్గాలు, కేరీర్‌ల అవకాశాలతో ప్రొఫెషనల్ గేమర్‌లుగా మారడానికి కళాశాల స్థాయి నెక్స్ట్ లెవెల్ ప్రోగ్రామ్ సెప్టెంబర్ 5న ప్రారంభమైందన్నారు. డిసెంబర్ 2 వరకు అనగా వచ్చే మూడు నెలల్లో 23 నగరాల్లో కొనసాగుతుందన్నారు.

## సప్తమి అమ్మవారి పూజలు

సంతకవిటి, అక్టోబర్2 ప్రభాతవార్త



మండలంలో శేషాద్రిపురం గ్రామంలో గల సంతోషి స్కూల్‌లో దసరా నవరాత్రుల్లో భాగంగా 7వ రోజైన ఆదివారం (సప్తమి) అమ్మవారు సరస్వతిదేవిగా అవతరించిన దినం కావున సరస్వతిదేవి పూజా కార్యక్రమం శ్రీసంతోషి స్కూల్ ఆవరణలో వైభవంగా పిల్లలు, పాఠశాల మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయులు జరిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ తమ్మినేని సింహాచలం, డైరెక్టర్ ఝాన్సీ, ప్రిన్సిపాల్ సీపాన సూర్యనారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పాఠశాలల్లో గాంధీ జయంతి



సంతకవిటి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలంలో శ్రీహరినాయుడుపేట, మందరాడ, కొండగూడాం తదితర పాఠశాలల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి దీపారాధన చేయడం జరిగింది. అలాగే విద్యార్థులకు మహాత్మాగాంధీ మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తీరు, ఆయన ప్రజలపై చూపించిన ప్రేమ గురించి చెప్పడం జరిగింది. అలాగే మందరాడలో జిఎంఆర్ వలంటీర్ చిన్నంనాయుడు విగ్రహానికి పూలమాల వేశారు. గాంధీజీ గూర్చి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మునికి తూట్లు...!

### -విచ్చలవిడిగా మద్యం, మాంసం విక్రయాలు -చోద్యం చూస్తున్న అధికారులు

ఆమదాలవలస, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నాయకులతో మహాత్మాగాంధీ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పిస్తుంటే మరోపక్కా రెస్టారెంట్ నిర్వాహకులు, దాబా నిర్వాహకులు మద్యం విపరీతంగా విక్రయాలు చేపట్టారు. దాబా నిర్వాహకులు ముందు రోజు మద్యం నిల్వలు చేసుకుని దాబాకు వచ్చేవారికి విక్రయాలు అధిక రేట్లుకు అమ్మచూపారు. బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు వెనుక నుంచి మద్యం విక్రయాలు జోరుగా సాగించారు. రైల్వేస్టేషన్ ఆవరణలో ఉన్న బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో ముందు రోజు నిల్వలు చేసుకుని అధిక రేట్లుకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఆ మహాత్ముని జయంతి రోజు అధికారులు తూట్లు పొడిచారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ మహాత్ముని రోజు కూడా అక్రమ మద్యం అమ్మకాలు ఏమిటని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే చేపల విక్రయాలు, చికెన్‌షాపులు, మటన్ షాపులు ఎక్కడ మూసివేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని పురజనులు ఆరోపిస్తున్నారు. ముందురోజే వ్యాపారస్తులతో అధికారులు కుమ్మక్కై చూసి చూడనట్లు వ్యవహించారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటు ఎక్సైజ్ అధికారుల, అటు మున్సిపల్ అధికారులు మద్యం విక్రయాలపై అటు దాబాల్లో విక్రయించే మద్యంపై, చేపలు, చికెన్, మటన్ షాపులపై కన్నెత్తి చూడకపోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది.

## మాజీమంత్రి చేతుల మీదుగా రైస్‌మిల్ ప్రారంభం

వంగర, అక్టోబర్ 2 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గం వంగర మండలంలోని అరసాడ గ్రామంలో శ్రీరామ మినీ మోడ్రన్ రైస్ అండ్ ఫ్లోర్ మిల్లును ఆదివారం రాజాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ప్రజలంతా మార్పు కోసం ప్రయత్నించి ఈ వైసీపీ పాలనకు స్వస్తి చెప్పడానికి ఇప్పటి నుంచి సిద్ధంగా ఉండి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఘన విజయంతో గెలిపించుకుని మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గద్దె ఎక్కించడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. రాష్ట్రం ఇప్పటికీ వైసిపి పాలన, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన వలన పూర్తిగా రాష్ట్రం అధోగతి పాలు అయ్యిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, పెద్దలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్ముని జయంతి వేడుకలు

వంగర, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మహాత్మాగాంధీజీ జయంతి సందర్భంగా మండల కేంద్రం వంగర శాఖా గ్రంథాలయం ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ జెడ్పీటిసి సభ్యులు బొత్స వాసుదేవరావునాయుడు. న్యాయవాది యలకల రమేష్‌లు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్ముని గురించి వివరించారు. కార్యక్రమంలో జనహిత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు కంబోతుల రమణ, బెవర పోలినాయుడు, బెవర సాయిరాం, దేవకివాడ సూర్యనారాయణ, సిన్నయ్యసాయి, సిర్లిరాజు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## బలదలో ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు

కొత్తూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త



అహింసాయుత మార్గంలోనే సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహానేత పూజ్య బాపూజీ అని మండల వైకాపా అధ్యక్షులు, బలద ఎంపిటిసి సారిపల్లి ప్రసాదరావు అన్నారు. మండలానికి చెందిన బలద గ్రామంలో స్థానిక సర్పంచ్ సారిపల్లి భారతి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు ఆధ్వర్యంలో ఆదివారం జాతిపిత గాంధీజీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితమే నా సందేశం అని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు. ప్రపంచానికి ఆయన అందించిన పదునైన ఆయుధం అహింసావాదమన్నారు. మహాత్మాగాంధీ అందించిన అహింసా ఉద్యమం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందని ఈ సందరభంగా సారిపల్లి గుర్తు చేశారు. ఆయన ఎంచుకున్న బాట ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఓ పాఠ్యాంశంగా మారిందన్నారు. గాంధీ జీవితం ఆయన నమ్మిన సిద్ధాంతాలు, నడిపిన ఉద్యమాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయన్నారు. అక్టోబర్ 2 మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సూక్తులను సారిపల్లి గుర్తు చేయడం విశేషం. అంతకంటే ముందు బలద సర్పంచ్ ఎస్.భారతి, ఎంపిటిసి మండల పార్టీ అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు గ్రామస్తులతో కలిసి బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు, ఎంపిటిసి సారిపల్లి ప్రసాదరావు, సర్పంచ్ సారిపల్లి భారతి,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు. దీంతో పాటు మండలంలోని ఓండ్రుజోల, గురండి సచివాలయాల పరిధిలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో ఆయా సర్పంచ్‌లు గంధవరపు ఈశ్వరి, బోర సింహాద్రినాయుడు, గంధవరపు నాగేంద్ర, సచివాలయ సిబ్బంది హాజరై ఆ మహనీయుని జయంతి వేడుకలను ఘనంగా చేపట్టారు.

శ్రీకాకుళం వార్త 25



## జనసేన పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

రేగిడి, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాజాం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ఉర్లాపు పోలరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం నందు మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజాం మండలం బుచ్చింపేట గ్రామంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆ గ్రామ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గొర్లె గోవిందరావు మాట్లాడుతూ యువత అంతా గాంధీ మార్గంలో నడవాలని సూచించారు. రాజాం మండల నాయకులు సామంతుల రమేష్ మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్యం జనసేన పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నమ్మి దుర్గారావు, ఎన్ని సత్యం, హరిబాబు, ఈశ్వర్, ఉర్లాపు ఆదినారాయణ, దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



సంతబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సంతబొమ్మాళి మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వేడుకలు ఘనంగా జరిగాయి. సంతబొమ్మాళి మేజర్ పంచాయతీలో ఖాదీ బండారు, డంపింగ్‌యార్డ్ వద్ద జెడ్పీటిసి పాల వసంతరెడ్డి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే సీతానగరం, నౌపడ, భావనపాడు, ఉమిలాడ గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. సర్పంచ్ బుద్ధా మోహన్‌రెడ్డి, ఎంపిటిసి రాజ్యలక్ష్మి, రిక్క బాబ్జి, సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు, వైస్ సర్పంచ్ ప్రతినిధి అట్టడ రమణ, వాదాల దుర్గారావు, కూచెట్టి కాంతారావు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సెబీ వద్ద డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ఎయిరాక్స్ టెక్నాలజీస్

ఎల్ఎన్‌పేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త

నిర్వహణలోని ప్రైవేటు హాస్పిటల్ పిఎస్ఎ మెడికల్ ఆక్సిజన్ మార్కెట్‌లో అగ్రగామిగా ఎయిరాక్స్ టెక్నాలజీస్ లిమిటెడ్ తమ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి)ను మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వద్ద సమర్పించింది. ఈ కంపెనీ యొక్క తొలి పబ్లిక్ ఆఫరింగ్‌లో భాగంగా 10రూపాయల ముఖ విలువ కలిగిన 7500 మిలియన్ రూపాయల షేర్లను విక్రయించనున్నారు. ఈ ఆఫర్‌లో భాగంగా విక్రయించే షేర్లలో 5250 మిలియన్ షేర్లను సంజయ్ భరత్‌కుమార్ జైశ్వాల్, 2250 మిలియన్ షేర్లను అషిమా సంజచ్ జైశ్వాల్ కలిగి ఉన్నారు. భారతీయ హాస్పిటల్స్‌లో పిఎస్ఎ ఆక్సిజన్ జనరేటర్లు చొచ్చుకుపోవడంలో ఎయిరాక్స్ టెక్నాలజీస్ అత్యంత కీలకంగా వ్యవహరిస్తుంది. దాదాపు 872 ఇన్‌స్టాల్డ్, ఆపరేషనల్ పిఎస్ఎ ఆక్సిజన్ జనరేటర్లను సంస్థ మార్చి 31, 2022 నాటికి కలిగి ఉంది.

## మీడియాటెక్ డైమెన్సిటీ ప్రాసెసర్‌తో టెక్నో పోవా నియో 5జీ

బలగ, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ట్రాన్సిషన్ ఇండియాకు చెందిన ప్రీమియం స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ టెక్నో మొబైల్ నేడు తమ పనితీరు ఆధారిత ఉత్పత్తి శ్రేణి పోవా సిరీస్‌ను బలోపేతం చేయడంతో పాటుగా మరింత శక్తివంతమైన స్మార్ట్‌ఫోన్ అనుభవాలను తమ తాజా టెక్నో పోవా నియో 5జీ విడుదలతో అందించనున్నట్లు వెల్లడించింది. పోవా సిరీస్‌లో నూతన 5జీ జోడింపు గురించి టెక్నో మొబైల్ సీఈఓ అర్జీత్ తాలపత్ర మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ విభాగంలో 5జీ మీడియాటెక్ డైమెన్సిటీ ఈ810 6ఎన్ఎం 5జీ ప్రాసెసర్, ఆక్టాకోర్ ఆర్మ్ కోర్టెక్స్ ఎ76 సీపియుతో 13 5జీ బ్యాండ్లకు మద్ధతు అందిస్తుంది. పోవా నియో 5జీ విప్లవాత్మక ఫీచర్లను కలిగి ఉందన్నారు. ఈ విభాగంలో అత్యుత్తమంగా 6000 ఎంఏహెచ్ బ్యాటరీ, 50 మెగా పిక్సెల్ డ్యూయెల్ రియర్ కెమెరా, స్పైరల్ టెక్చర్‌తో ఉండడంతో పాటుగా 120 హెర్జ్ రిఫ్రెష్ రేట్, 6.8 అంగుళాల ఎఫ్‌హెచ్‌డి ప్లస్ డాట్ ఇన్ డిస్‌ప్లే కలిగిన ఈ స్మార్ట్‌ఫోన్ డిజైన్, శక్తి, కెమెరా డిస్‌ప్లే పరంగా అత్యుత్తమంగా ఉంటుంది. ఈ బ్యాటరీ గరిష్ట భద్రతకు భరోసా అందించడంతో పాటుగా ఎస్‌టిఎస్ సేఫ్ టెక్నాలజీ కలిగి ఉందని చెప్పారు.

## భక్తిశ్రద్ధలతో దసరా నవరాత్రి పూజలు

కోటబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని పెద్దహరిశ్చంద్రపురంగ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో దసరా నవరాత్రి పూజలు నిర్వహించారు. ఆదివారం 7వ రోజు అమ్మవారు సరస్వతిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. చదువుల తల్లిగా పూజలు అందుకున్నారు. ఈ పూజల్లో తెలుగుదేశం పార్టీ టెక్కలి నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు పూజారి శైలజతో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోదండరామ ఆలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి సత్యన్నారాయణ పురోహితులు బంకుపల్లి సుబ్రహ్మణ్యశర్మ (శర్మబాబు), పిడుగు రమణమూర్తి, భక్తులు, విద్యార్థులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## మహాత్ముని అడుగుజాడల్లో పయనిద్దాం

కోటబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

బ్రిటిష్‌వారితో శాంతియుతంగా పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మాగాంధీ అడుగుజాడల్లో పయనిద్దామని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, మండలపార్టీ అధ్యక్షులు హేమసుందరరాజు, సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, నేతింటి సింహాచలం, మండల బూత్ కమిటీ ఇన్‌చార్జ్ వినోద్, మెట్ట సింహాచలం, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ప్రపంచ దేశాలతో గౌరవించబడిన వ్యక్తి గాంధీజీ

కోటబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ప్రపంచ దేశాలతో గౌరవించబడిన వ్యక్తి మహాత్మాగాంధీ అని అంతకంటే గొప్పగా మనందరం ఆయనను గౌరవించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. మహాత్ముని జయంతిని పురస్కరించుకుని కోటబొమ్మాళి ప్రధాన కూడలిలోఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్యం సాధనకు ప్రస్తుత ప్రభుత్వాలు, రానున్న ప్రభుత్వాలు గాని ఆ దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ 73వ రాజ్యాంగం ద్వారా పంచాయతీలకు అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చుకునేందుకు పంచాయతీరాజ్ ద్వారా తీసుకు వచ్చారన్నారు. ఇందిరాగాంధీ ఆర్థిక సమానత కోసం అందరూ సమానంగా ఉండాలని బ్యాంకులను జాతీయ కరణం చేయడం జరిగిందన్నారు. కోరాడ పెద్ద గోవింద, చిన్నగోవింద, బోయిన సత్య శ్రీనివాస్, బోయిన రుత్విక్, రాంకుమార్, సింహాద్రన్న తదితరులు ఉన్నారు.

## రక్తదాత ప్రాణదాత

కంచిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

రక్తాన్ని దానం చేసేవాడు ప్రాణదాత అని రిటైర్డ్ డిఎస్‌పి శమళ్ల వరప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కంచిలి మండలం తలతంపర గ్రామం వద్ద సీతయ్య ఫౌండేషన్ వానప్రస్థాన వృద్ధాశ్రమంలో గాంధీ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 50 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీతయ్య ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. నేటి సమాజంలో కొంత మంది కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా వదిలి వేయడంతో రోడ్డున పడుతున్న వారికి మేమున్నామని అక్కున చేర్చుకుంటున్న సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుల్ల రమేష్, గుల్ల మోహనరావులనుఅభినందించారు. సీతయ్య ఫౌండేషన్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని పలువురు కొనియాడారు. ఈ రక్తదాన శిబిరంలో శ్రీకాకుళం, పలాస ప్రాణదాత బ్లడ్‌బ్యాంక్ సభ్యులు, డాక్టర్ పి.రమేష్, దాసరి రాజు, దుర్యోధనరెడ్డి పాల్గొన్నారు.

## ఉమిలాడలో ఉచిత మెగా వైద్య శిబిరం

సంతబొమ్మాళి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని ఉమిలాడ గ్రామంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ఎంపీపీ మేరుగు రాజేశ్వరి ప్రారంభించారు. ఆర్ వ్యయ హెల్త్ సెంటర్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు కెల్లి చిన్నబాబు, కె.అనూష, మాధవి, సిహెచ్.వాసుదేవరావు, యశస్విని, ఉమామహేశ్వరరావులు రోగులకు చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, సర్పంచ్ కెల్లి లక్ష్మి, కెల్లి ధనుంజయరావు, ఉప్పాడ లోకనాథం, నక్కిట్ల అప్పన్న, అట్టాడ అప్పలనాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యపాన వ్యతిరేక ఉద్యమం పుస్తకావిష్కరణ

వీరఘట్టం, అక్టోబర్ 2 ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ప్రచురించిన రేపటి తరం కోసం మద్యపాన వ్యతిరేక ఉద్యమం అనే పుస్తకాన్ని జిల్లా శాఖ అధ్యక్షులు కొండపల్లి గౌరునాయుడు ఆవిష్కరించారు. ఆదివారం గాంధీ జయంతి సందర్భంగా స్థానిక బిఎంఆర్ థియేటర్ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద పుస్తకావిష్కరణ గావించారు. మద్యపాన నిషేదాన్ని ఒక ఉద్యమంగా చేపట్టాలని, పాలకులు మద్యం విక్రయాన్ని ఆదాయ వనరులుగా చూడరాదని అన్నారు. మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సార్తి మహేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బి.ఎం.గౌరీశ్వరరావు, జిల్లా యూత్ కన్వీనర్ ఎం.కృష్ణారావు, కోకన్వీనర్ ఎస్.గణేష్, మండల కార్యదర్శులు బొశెట్టి రామారావు, బి.నాని, సంఘ నాయకులు కెటివి పోలినాయుడు, శంకరుడు, చంద్రమౌళీశ్వరరావు, గోవిందరావు, వాసునాయుడు పాల్గొన్నారు.

3-10Pg8:Layout 1 10/3/22 12:12 AM Page 1





# అల్లు రామలింగయ్య చిరస్మరణీయుడు : చిరంజీవి

ప్రముఖ నటుడు, నిర్మాత, స్వాతంత్ర సమయోధుడైన పద్మశ్రీ అల్లు రామలింగ్యగారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా అల్లు ఫ్యామిలీ పలు కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా గత రాత్రి రిగిన శతజయంతి వేడుకలకి మెగా పవర్‌స్టార్ రామ్‌చర్, ఆయన సతీమణి ఉపాసన, చిరంజీవి సతీమణి సురేఖ (అల్ల రామలింగ్య కుమార్తె), అల్లు అరంఇంద్, అల్లు అర్జున్, అల్లు శిరీష్, అల్లు బీ, సాయిధరమ్ తేజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అల్లు రామలింగయ్యపై రాసిన పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించి, తొలి ప్రతిని మెగాస్టార్ చిరంజీవికి అందించారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంయక్యనాయుడు సహా పలువురు ప్రముఖులు సర్వాయ అల్లు రామలింయ్య సినీ రంగానికి చేసిన సేవల గురించి కొనియాడారు.

శతజయంతి వేడుకలో బ్రహ్మానందం గారు మాట్లాడుతూ.. ముందుగా మెగాస్టార్ చిరంజీవిగారి గరించి మాట్లాడుతూ, అల్లు రామలింగయ్య గారితో తనకు ఏర్పడిన పరిచయాన్ని లిపారు. అల్లు రామలింగయ్య గారికి బ్రతుకు విలువ, మెతుకు విలువ తెలిసిన వాఉ కాబట్టి ఆ కష్టం ఏంటో, ఆ బాద ఏంటో ఆయనకి తెలుసు. అల్లు అరవింద్ లాంటి బిడ్డను కన్నందుకు ఆయన తో ఆనందిస్తారు. ఆయన ఎప్పటికి మన మధ్యలోనే ఉంటారు. అల్లు రామలింగయ్య గారి గరించి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు అన్నారు.

అల్లు అర్జున్ మాట్లాడుతూ..

అల్లు రామలింగయ్యగారికి సినీ పరిశ్రమలో అవకాశం ఇచిచన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు అల్లుడుగా వచ్చిన ఆయన స్థాయిని ఎన్నో రెట్లు పెంచిన చిరంజీవికి ప్రత్యేక కృతజ్ఞతలు. పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంయ్యనాయుడుగారికి, పుస్తకాన్ని రాసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ..ఆయనతో నాకు ఉన్న అనుబంధం ఇంకెవిరితోనూ లేదు. ఆయనకంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. అల్లు రామలింగయ్యగారిని మొదటిసారి చేసిన సమయంలోనే ఆయన తీరును చూసి ఆశ్చర్యపోయాను. షూటింగ్ సమయంలో చాలా మంది ఉండగా ఆయన నావైపే పదే పదే చూస్తూ నన్ను గమనించడం చేసేవారు. ఆ సమయంలో నాకు ఆయన ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కాలేదు కానీ ఆ తర్వాత అర్థమైంది. అల్లు రామలింగయ్య గారు ఒకసారి షూటింగ్ పూర్తి చేసుకొని రైలులో వెళుతున్న నన్ను తన పక్కన కూర్చోబెట్టుకొని మందు తాగుతావా అంటూ నన్ను అడిగాడు. అప్పటికి నాకు అలవాటే లేదండి అని హనుమాన్ భక్తున్ని అంటూ అక్కడి నుంచి వెళ్లాను. అలా నాగురించి పలుసార్లు ఆనకు పాజిటివ్‌గా అనిపించింది. ఆ తర్వాత నా వద్దకు నిర్మాత వచ్చి పెళ్లి ప్రస్తావన తీసుకు వచ్చారు. నేను మాత్రం కెరియర్‌లో ఇప్పుడే నిలదొక్కుకుంటున్నాను. కనుక ఇప్పుడే పెళ్లి చేసుకోను అని చెప్పేశాను. అయినా డా వినకుండా మెల్లగా మా నాన్నగారి దగ్గరికి వెళ్లి ఇండస్ట్రీలో చిరంజీవి ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నాడు. అమ్మాయిలు చాలా మంది ఆయన్ని లాక్కొనే ప్రయత్నం చేస్తారు. కనుక ఇప్పుడే పెళ్లి చేస్తే బాగుంటుంది అన్నట్లుగా మా నాన్నగారితో చెప్పడంతో మా నాన్నగారు నన్ను ఒప్పించారు. ఇష్టం లేకుండానే అల్లు రామలింగయ్యగారింటికి పెళ్లి చూపులకు వెళ్ళాము. అక్కడ సురేఖని చూసిన తరువాత నో చెప్పలేక పోయాను. ఇప్పుడిప్పుడే సినిమాలు చేస్తున్నాను, ముందు ముందు మరింత భవిష్యత్తు ఉంటుంది. పెళ్లికి ఎస్ చెప్పాలా నోచెప్పాలా అని సంశయిస్తూ ఉండగా సురేఖని చూసి నో చెప్పలేక ఒకే చెప్పాను, పెళ్ళయింది అంటూ సరదాగా అప్పటి విషయాలను చిరంజీవి గుర్తు చేసుకున్నారు. అల్లు రామలింగయ్యగారిని ఆయనొక నిరంతర విద్యార్థి, చిరస్మరణీయుడు ఆయన మరణించలేదు మన మధ్యే ఉన్నారని కొనియాడారు.

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. అల్లు రామలింగయ్యగారి పుస్తకావిష్కరణలో పాల్గొనడం మనసుకి ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. ఆయన పిల్లలందరికి నా ఆశీర్వచనాలు, ఆయనకు నా నివాళులు. సినిమాలలో ఉన్నత విలువలు, కొన్ని సంప్రదాయాలు నిలబెట్టిన వాళ్లలో అల్లు రామలింగయ్య అగ్రగణ్యుడు. ఏ విధమైన అసభ్యత లేకుండా, కేవలం తన హావభావాలతో నవ్వించగల నటుడు అల్లు రామలింగయ్య అని కొనియాడారు.

ఆ సందర్భంగా మాటల మాత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ అల్లు రామలింగయ్యగారి గొప్పతనంను మరియు వారి కుటుంబ సభ్యుల విజయాలను గురించి అద్భుతంగా మాట్లాడి అందరి దృష్టిని ఆకర్షించారు. అల్లు రామలింగయ్యగారి వారసత్వం ఎక్కడివరకు ఉంటుంది అనేది ఊహించడం కూడా వృధా, వారి వారసత్వం ఎక్కడి వరకు ఉంటుందనేది ఊహించడం కూడా వృధా, వారి వారసత్వం రాబోయే తరాలు నిలిచి పోతుందని. రాబోయే తరాలు కూడా ఆయన గొప్పతనాన్ని నిలుపుతాయంటూ త్రివిక్రమ్ శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# చిరంజీవిగారి వల్లనే 'గాడ్‌ఫాదర్' చేశా

## గాడ్ ఫాదర్ హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సల్మాన్ ఖాన్



భారతీయ చిత్ర పరిశ్రమలోని ఇద్దరు మెగాస్టార్‌లు చిరంజీవి, సలామన్‌ఖాన్ కలిసి నటించిన ఆల్ టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాడ్‌ఫాదర్', మోహన్‌రాజా దర్శకత్వం వహిస్తున్నారు. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదల ప్రొడక్షన్స్ సూపర్ గుడ్ ఫిలింస్ బ్యానర్‌లపై ఆర్‌బివి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. అక్టోబర్ 5న దసరా కానుకగా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీలో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ముంబైలో గ్రాండ్‌గా జరిగింది.

ఈ ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. 'గాడ్ ఫాదర్'లో ఒక బలమైన పాత్ర ఉంది. లూసిఫర్‌లో ఆ పాత్రని చిత్ర దర్శకుడు పృథ్వీరాజ్ సకుమారన్ చేశాడు. గాడ్‌ఫాదర్‌లో ఈ పాత్రని సల్మాన్ భాయ్ చేస్తే బావుంటుందని భావించాం. మేము కోరగానే నేను చేయాలని మీరు కోరినట్లయితే మరో ఆలోచన లేకుండా చేస్తాను. మీరు ఇంకేం ఆలోచించకండి. నేను చేస్తాను" అని మాపై ఎంతో ప్రేమ చూపించారు సల్మాన్ భాయ్. సల్మాన్‌భాయ్ ఒకే చేసిన తర్వాత ఈ సినిమా ఆరా మరింత పెరిగింది. షూటింగ్‌లో మాకు ఎంతగానో సహకరించారు. సల్మాన్ భాయ్ గాడ్ ఫాదర్‌లోకి రావడం.. ఈ నిమా తప్పకుండా విజయం సాదిఇస్తుందని చెప్పడానికి తొలిమెట్టు. మాపై ఎంతో ప్రేమ, ఆప్యాయతతో ఈ సినిమా చేశారు. సల్మాన్ భాయ్‌తో కలిసి ఈ సినిమాని లా జోష్ ఫుల్‌గా చేశాను. ఆ జోష్‌ని తెరపై చూస్తారు' అన్నారు.

సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. చిరంజీవిగారు ఈ సినిమా గరించి చెప్పగానే మరో ఆలోచన లేకుండా ఒకే చెప్పాను. సినిమాల పట్ల చిరంజీవిగారికి, మాక్కున్న ప్రేమ దీనికి కారణం. చిరంజీవిగారితో నటించడం మంచి అనుభవం. ఇందులో చాలా కంఒత్త పాత్ర చేశాను. మల్టీ స్టారర్లు యడానికి నెనెప్పుడే సిద్ధంగనే వుంటాను.

మల్టీ స్టార్ చిత్రాలు చేయడం పరిశ్రమకు మంచిది. సినిమాలని నార్త్, సౌత్ అనే తేడా లేకుండా ప్రపంచమంతా చూస్తారు. నెంబర్స్ పెరుగుతాయి. గాడ్‌ఫాదర్ నా తొలి తెలుగు సినిమా. ప్రేక్షకులని కచ్చితంగా అలరిస్తుంది" అన్నారు.

సత్యదేవ్ మాట్లాడుతూ.. ఇద్దరు మెగాస్టార్లు చిరంజీవి, సల్మాన్‌ఖాన్ ముందు నిలుచుని మాట్లాడడం గొప్ప అనుభూతి. అన్నయ్యగారిపై ప్రేమతో నటుడిని అయా ్యను. అన్నయ్యే ఈ సినిమా కోసం నన్ను ఎంపిక చేశారు. అన్నయ్యకి ఎదురుగా నటించడం పెద్ద సవాల్. సల్మాన్‌కాన్‌గారి రూపంలో మరో సవాల్ వచ్చింది. ఇద్దరు మెగాస్టార్లుకి ఎదురుగా నిలబడే పాత్ర చేసేఅవకాశం వచ్చింది. ఈ అవాకాశాన్ని ఎప్పుడూ ఊహించలేదు. నా బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించాను. మోహన్‌రాజా గారు సినిమాని చాలా కూల్‌గా డీల్ చేశారు. సినిమా అద్భుతంగా వచ్చింది. అక్టోబర్ 5న మీ అందిరినీ అలరిస్తుంది" అన్నారు.

దర్శకుడు మోహన్ రాజా మాట్లాడుతూ.. ఇద్దరు మెగా స్టాలర్లని డైరెక్ట్ చేయడం నా కల నెలవేరినట్లయింది. ఈ సినిమా అన్ని వార్గల ప్రేక్షకులని ఆకట్టుకుం టుంది. ఈ సినిమాలో పనిచేసిన అందరికి కృతజ్ఞతలు. నిర్మాతలు ఆర్‌బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్‌గారికి కృతజ్ఞతలు. ఈ సినిమా ప్రేక్షకులకు గొప్ప థ్రిల్‌ని ఇస్తుంది. సినిమా అందరూ తప్పకుండా థియేటర్లో చూడాలి' అని కోరారు. ఈ వేడుకల్లో నిర్మాతలు ఆర్‌బి చౌదరి, విఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'ది ఘోస్ట్' పక్కా మాస్ సినిమా

## డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు

కింగ్ అక్కినేని నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారుల భారీ అంచనాల యాక్షన్ థ్రిల్లర్ 'ది ఘోస్ట్'. పవర్‌ఫుల్ పవర్‌ఫుల్ ఇంటర్‌పోల్ ఆఫీసర్‌గా ఈ చిత్రంలో కనిపించబోతున్నారు నాగుర్జున. సోనాల్ చౌహాన్ కథానాయిక. నారయణ్ దాస్‌నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెకంటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సునీల్ నారంగ్‌తో కలిసి పుస్కూర్ రామ్ మోహన్‌రావు, శరత్ మరార్ ఈ చిత్రాన్ని భారీగా నిర్మిసున్నారు. భారీ అంచనాలున్న ఈ చిత్రం దసరా కనుకగా అక్టోబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న నేపథ్యంలో దర్శకుడు ప్రవీణ్ సత్తారు విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.



**'ది ఘోస్ట్' టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

ఘోస్ట్ అనేది ఊహాతీతమైన పదం. రా, ఇంటిలిజెన్స్ ఫీల్డ్‌లో ఈ పదానికి ఒక పవర్ వుంది. ఘోస్ట్ ప్రొటోకాల్ అని అంటారు. ఇందులో కథానాయకుడి కోడ్ ఘోస్ట్. అండర్ వరల్డ్ అతనికి పెట్టిన పేరు ఘోస్ట్.

నాగార్జున గారిని కలిసి కథ చెప్పడం ఎలా అనిపించింది?

నిర్మాతలు సునీల్, శరత్ మరార్‌లని ముందు కలవడం జరిగింది. ఒక ప్రాజెక్ట్ చర్చ నడుస్తున్నపుడు.. వేరేది చేద్దామని నాగ్ అన్నారు. నాగార్జునగారంటే నా మనసులో ఒక ప్రేత్యకమైన ఇమేజ్ వుంది. ఆ రకంగా చూపించాలని కథ రాయడం జరిగింది. నా కెరేర్‌లో హీరోకి కథ రాయడం ఇదే తొలిసారి. ఆయన ఇంటన్సిటీ, స్లయిల్, గ్రేస్ ఉపయోగించుకొని, ఆయన్ని ఎలా చూడాలనుకుంటున్నానో ఆ విధంగా డిజైన్ చేయడం రిగింది. తక్కువగా మాట్లాడి బలమైన యాక్షన్స్‌తో ఇంపాక్ట్ చేపే విధంగా వుంటుంది. చాలా పవర్‌ఫుల్ కార్యక్టెర్. ప్రతి యాక్షన్ సీన్ వెనుక బలమైన ఎమోషన్ వుంటుంది.

**తొలిసారి హీరో అనుకోని కథ రాశారు కదా? ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి?**

నిజానికి హీరోకి కథ రాయడం ఈజీ. మనకి ఒక స్పష్టమైన క్లారిటీ, డైరెక్షన్ వచేచస్తుంది. మన బౌండరీలు మనకి తెలిసిపోయినప్పుడు ఆ పరిధిలోనే ఆలోచిస్తాం. నాకు అడిగితే ముందు కథ రాసుకొని తర్వాత అందులో నటులని ఫిట్ చేయడమే కష్టం.

**ది ఘోస్ట్‌లో తమహగనే లాంటి ఆయుధాలు కూడా డిజైన్ చేశారు కదా?**

కథ రాసుకున్నప్పుడు ప్రతి పాత్రకు ఒక బ్యాక్ స్టోరీ రాస్తాం. అలాంటి బ్యాక్ స్టోరీ ఉన్నప్పుడే పాత్రకు బలం చేకూరుతుంది. నాగార్జునగారు ఇందులో 40 ఏళ్ల ఇంటర్‌పోల్ ఆఫీసర్‌గా కనిపిస్తారు. అయితే ఈ జర్నీలో ఆయన చాలా మిషన్స్‌లో పాలంగ్గని వుంటారు. అలా తన జర్నీలో జపాన్ వెళ్లినపుడు అక్కడ ఒక వ్రి ఇచ్చే మెటల్ తమహగనే. ది ఘోస్ద్ కంప్లీట ఫిక్షన్ స్టోరీ. 12 యాక్షన్ సీక్వెన్స్‌లు వుంటాయి.

**హీరోయిన్ సోనాల్ చౌహాన్ గరించి?**

సోనాల్ చౌహాన్ చాలా అంకితభావంతో పనిచేసే నటి. మీకు చాలా సమయం ఇచ్చి చాలా హార్డ్‌వర్క్ చేసి బ్రిలియంట్ పెర్‌ఫార్మ్ చేసింది.

**మీ తొలి మూడు చిత్రాలు సొంత ప్రొడక్షన్‌లో చేశారు కదా.. ఇప్పుడు వేరే ప్రొడక్షన్.. ఈ విషయంలో ఎలాంటి తేడాలు.. సవాళ్లు వుంటాయి?**

క్రియేటివ్‌గా ఆలోచిస్తే సొంత ప్రొడక్షన్ నిర్ణయాలు త్వరగా తీసుకోవచ్చు. సొంత ప్రొడక్షన్ చేయడం వలన నిర్మాత కష్టాలు కూడా తెలుసు. ఎంతవరకూ రాజీ పడోలో తెలుసు. అయితే సొంత ప్రొడక్షన్‌లో రిలీజ్ సమయంలో సమస్య వస్తుంది. సినిమాని రిలీజ్ చేయడం అంత తేలిక కాదు. మంచి ప్రొడక్ట్‌ని రెడీ చేసిన తర్వాత దాన్ని జనాల దగ్గరికి తీసుకెళ్ళాలి. ఇది చాలా ముఖ్యం. నా ప్రొడక్షన్‌లో వచ్చిన చిత్రాలకు రిలీజ్ దగ్గర ఇబ్బందిపడ్డా. అయితే వేరే నిర్మాణ సంస్థలో చేస్తున్నప్పుడు కూడా నిర్మాత సెట్‌లో వుంటే బావుంటుంది. నా వరకూ నిర్మాతని ప్రతి రోజు9 సెట్‌కి రమ్మని చెబుతాను. నిర్మాత సెట్‌లో వుంటే పనులు త్వరగా జరుగుతాయి.

**ది ఘోప్ట్ విషయంలో మీరు ఎదుర్కొన్న పెద్ద సవాల్ ఏంటి?**

కొవిడ్ సెకండ్ వేవ్, థర్డ్‌వేవ్ వలన షూటింగ్ షెడ్యూల్ కొంచెం డిస్టర్బ్ అయ్యాయి. దుబాయిలో షూట్ అనుకున్నాం. రెండు రోజుల ముందు క్యాన్సిల్ అయ్యింది. తర్వాత అక్కడికి వెళితే ముందు రెక్కీకి వెళ్లిన యాక్షన్ కొరియోగ్రాఫర్ అందుబాటులోకిరాలేదు. కొత్త వాడితో చేయాల్సి వచ్చింది. కొవిడ నిబంధనలు కారణంగాషూటింగ్ అనుమతులు కూడా కష్టమయ్యాయి.

**ఎక్కువ నార్త్ నటీనటులు వున్నారు కదా?**

పాత్రలకు తగ్గట్టుగనే ఎంపిక చేశాం, నార్త్ అయినప్పటికీ డబ్బింగ్ వారే చెప్పారు.

**ది ఘోస్ట్ ఎలా వుండబోతుంది?**

హై ఎమోషనల్స్ హీరోయిజం వున్న చిత్రమిది. చాలా గూస్‌బంప్స్ మూమెంట్స్ వుంటాయి. విజిల్ వేసే మూమెంట్స్ కూడా వుంటాయి. క్లాసస్గఆ తీసిన పక్కా మాస్ ఫిల్మ్ ఇది. థియేటర్లో ప్రేక్షకులు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. సినిమా మంచి విజయం సాధిస్తుం దనే నమ్మకం వుంది.

**ది ఘోస్ట్ విడుదలైన రోజునే చిరంజీవి గాడ్‌ఫాదర్ విడుదలౌతుంది కదా? పోటీ ఎలా వుండవడబోతుందని భావిస్తున్నారు?**

ఇందులో పోటీ లేదు. రెండు భిన్న మైన సినిమాలు. బావున్న ప్రతి సినిమాని ప్రేక్షకులు ఖచ్చితంగా చూస్తారని నమ్ముతాను.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**

వరుణ్‌తేజ్‌తో సినిమా అక్టోబర్ 10 నుండి యుకెలో మొదలౌతుంది. ఒక వెబ్ సిరీస్‌ప్లాన్ కూడా వుంది.

# వినోదంతో కూడిన విభిన్న చిత్రం స్వాతిముత్యం

## నిర్మాత సూర్యదేవర నాగవంశి



ఈ ఏడాది ప్రారంభంలోనే 'డీజే టిల్లు', 'భీమ్లా నాయక్' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తోన్న తాజా చిత్రం'స్వాతి ముత్యం' యువ ప్రతిభను పరిచయం చేస్తూ సూర్యదేవర నాగవంశి నిర్మించిన ఈ వినోదభరితమైన కుటుంబ కథా చిత్రంలో గణేష్, వర్ష బొల్లమ్మ జంటగా నటించారు. లక్ష్మణ్ కె. కృష్ణ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విజయదశమి కానుకగా అక్టోబర్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత నాగవంశీ తాజా విలేకర్లతో ముచ్చటించి చిత్ర విశేషాలను పంచుకున్నారు.

**స్వాతిముత్యం ఎలా ఉండబోతోంది?**

ఫన్ ఫిల్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. థియేటర్ నుంచి నిస్సందేహంగా నవ్వుకుంటూ బయటకు వస్తారు. అద్భుతంగా తీశాం, అవార్డులు వచ్చే సినిమా తీశామని చెప్పను. పండగ రోజు థియేటర్‌కి వస్తేమాత్రం గ్యారంటీగా నవ్వుకునే బయటకు వస్తారు. అయితే ఇప్పటిదాకా ఎవరూ టచ్ చేయని పాయింట్‌ని ఇందులో టచ్ చేశాం. ఒక కాంట్రవర్షియల్ టాపిక్‌ని ఫన్ టోన్‌లో చెప్పాం.

**కొత్త డైరెక్టర్‌కి మీరేమైనా సూచనలు చేశారు?**

ఇప్పుడొస్తున్న కొత్త డైరెక్టర్లు చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటున్నారు. లక్ష్మణ్ కూడా చాలా కాన్ఫిడెంగ్‌గా తాను అనుకున్నది తీశాడు. మేం చిన్న చిన్న సలహాలు మాత్రమే ఇచ్చాం.

**గాడ్‌ఫాదర్, ఘోస్ట్ సినిమాలతోపాటు విడుదల చేసున్నారు కాన్ఫిడెన్సా? ఓవర్ కాన్ఫిడెన్సా?**

కాన్ఫిడెన్స్, ఓవర్ కాన్ఫిడెన్స్ అలాంటిదేం లేదండి. నేను మొన్న కూడా చెప్పాను. కోవిడ్ తర్వాత ప్రతివారం కనీసం రెండు మూడు సినిమాలు వస్తున్నాయి. పైగా దసరా సీజన్ కాబట్టి రెండు సినిమాలున్నా రిస్క్ తీసుకుంటున్నాం.

**చిరంజీవిగారు మీ సినిమా గరించి కూడా ప్రస్తావిస్తూ అభినందనలు తెలిపారు కదా.. మీరెలా ఫీల్ అయ్యారు?**

అందుకే ఆయన చిరంజీవి అయ్యారు. చిన్న సినిమాలను ఆదరించమని కోరతారు. చిన్న సినిమాలను అభినందిస్తారు. అందుకే ఆయన ఇండస్ట్రీ పెద్ద అయ్యారు.

**ఈ టైటిల్ పెట్టడానికి కారణమేంటి? టైటిల్ పెట్టేముందు బాగా ఆలోచించారా?**

హీరో క్యారెక్టర్ అమాయంకగా ఉంటుంది కాబట్టి స్వాతిముత్యం టైటిల్ సరిగ్గా సరిపోతుందని పెట్టాం. పైగా చిన్న సినిమాకి క్లాసిక్ ఫిలిం టైటిల్ పెడితే మా సినిమా ప్రేక్షకులలోకి త్వరగా వెళ్తుందన్న ఉద్దేశంతో పెట్టాం. అయితే సినిమా చూశాక ఇది యాప్ట్ టైటిల్ అని అందరికి అనిపిస్తుంది.

**స్వాతిముత్యం అంటే అమాయకుడా? పిచ్చోడా?**

పిచ్చోడు కాదు అమాయకుడు. ఈ జనరేష్‌లో ఉండాల్సిన వాడు కాదు. చాలా మంచోడు. శేఖర్ కమ్ములగారి సినిమాల్లో హీరోలా ఉంటాడు.

**కొంతకాంగా ప్రేక్షకులు వైవిధ్యమైన చిత్రాలనే ఆదరిస్తున్నారు? మీ చిత్రం ఆదరణ పొందుతుంది అనుకుంటున్నారా?**

బింబాసార, సీతారామం, కార్తికేయ-2 వేటికవే విభిన్న చాత్రాలు. అన్నీ ఆదరణ పొందాయి. అలాగే ఇటీవల ఎంటర్‌టైన్‌మెంట్ సినిమాలు పెద్దగా రాలేదు. డీజే టిల్లు తర్వాత ఇదే అనుకుంటున్నాం. అలా అని కేవలం ఎంటర్‌టైనర్ మాత్రమే కాదు కొత్త కాన్సెప్ట్ కూడా ఉంటుంది.

**వర్షబొల్లమ్మ హీరోయిన్‌గా ఎంపిక చేయడానికి కారణం?**

మిడిల్ క్లాస్ మెలోడీస్‌లో ఆమె నటన చూసి ఎంపిక చేశాం. దీనిలో కూడా ఒక స్మాల్ టౌన్ అమ్మాయి క్యారెక్టర్. ఆ పాత్రకి ఆమె సరిపోతుందని ఎంపిక చేయడం జరిగింది.

**స్వాతి ముత్యం నుంచి ఇంకా సితారలో ప్రయోగాత్మక చిత్రాలు ఆశించ వచ్చా?**

డిజె టిల్లు నుంచే చేశాం కదా? అన్ని రకాల చిత్రాలు చేస్తాం. టిల్లు, వరుడు కావలెను, స్వాతిముత్యం ఇలా చిన్న చిత్రాలతో ప్రయోగాలు చేస్తున్నాం. అలాగే నెక్స్ట్ బాలకృష్ణ, రవితేజ, వైష్ణవ్‌తేజ్, నవీన్ పోలిశెట్టి వంటి హీరోలతో పక్కా కమర్షియల్ సినిమాలు చేస్తున్నాం. అలాగే ఓ కాలేజ్ బ్యాక్‌డ్రాప్ మూవీతో తార్‌గారు బావమరిదిని లాంచ్ చేస్తున్నాం.

**చిరంజీవిగారితో ఎప్పుడు ఉండొచ్చు ప్రాజెక్ట్?**

నేను కూడా చాలా ఎదురు చూస్తున్నాను ఆయనతో త్వరగా సినిమా చేయాలని.

**మహేష్ బాబుగారి సినిమా గురించి చెప్తారా?**

త్రివిక్రమ్, మహేష్ కాంబినేషన్‌లో వచ్చిన అతడు, ఖలేజా సినిమాలకు థియేటర్స్‌లో రావాల్సినంత ఆదర్ణ రాలేదు. కానీ టీవీల్లో పిచ్చి పిచ్చిగా చూసి ఆ కాంబినేషన్‌పై విపరీతమైన అంచనాలు ఉన్నాయి. ఏ స్థాయిలో అంచనాలు పెట్టుకొని థియేటర్‌కి వచ్చినా అంతకు మించి మెప్పించేలా ఈ సినిమా ఉంటుంది.0

# ఐక్యూ టీజర్ విడుదల



కాలేజ్ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఐక్యూ'. కాయగూరల సాయిశరణ్, పల్లవి, ట్రాన్సీ హీరో హీరోయిన్లు. శ్రీనివాస్ జిఎల్‌బి దర్శకత్వంలో కాయగూరల లక్ష్మీపతి నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేశారు. హైదరాబాద్, అనంతపూర్‌లో చిత్రీకరణ జరిగాయి. ఈ సినిమా టీజర్ ఫస్ట్‌లుక్, పోస్టర్ విడుదల వేడుక విజయవాడలో ఘనంగా జరిగింది. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వీటిని ఆవిష్కరించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అద్భుతంగా నటించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బోండా ఉమామహేశ్వరరావు, బూరగడ్డ వేదవ్యాస్, అమ్మిశెట్టి వాసుతో పాటుగా చిత్ర బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంది. 'ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, నవంబర్‌లో సినిమా విడుదల చేస్తామని' శ్రీనివాస్ జిఎల్‌బి ఈ సందర్భంగా తెలిపారు. యువ ప్రేక్షకులు మెచ్చే విధంగా సినిమా రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఇతర పాత్రల్లో సుమన్, సత్యప్రకాశ్, సూర్య గీతాసింగ్, బెనర్జీ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు, సంగీతం ఘటికాచలం, ఛాయాగ్రహనం టి.సురేంద్రరెడ్డి.

## ఘనంగా గాంధీ మహాత్ముని విగ్రహావిష్కరణ



గరుగుబిల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

తోటపల్లిలో గల ఆంధ్రప్రదేశ్ వికాస్ బ్యాంకు (ఎపిజివి) ఆవరణలో గాంధీ మహాత్ముని జయంతి సందర్భంగా విగ్రహ విష్కరణ కార్యక్రమంలో ఏపి గాంధీ స్మారక నిధి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ డి.పారి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారినాయుడు మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు, గ్రామ స్వరాజ్య సాధనకు గాంధీజీ సూచించిన మార్గాలు, అనుసరించిన అంశాలు స్ఫూర్తిదాయకమని, గాంధీజీ ఆచరించిన అహింసా విదానం ప్రపంచానికే ఆదర్శమైందని అందుచేతనే అక్టోబర్ 2వ తేదీన ప్రపంచ అహింసా దినంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని తెలిపారు. సత్యమేవ జయతే అంటూ సత్యాన్ని అన్వేషిస్తూ భారత ప్రజానీకానికి ఉద్యమంలో పాల్గొనేలా చేశారని, ఈ రోజు బ్యాంకు ఆవరణలో మహాత్ముని విగ్రహాన్ని ఆవిష్కరించడం శుభప్రదమని, ప్రతి బ్యాంకులో గాంధీ మహాత్ముని కొటేషన్‌లు ప్రదర్శిస్తారు. ఖాతాదారులను దైవంగా బావించాలని వారి సేవ కోసమే బ్యాంకు సిబ్బంది పని చేయాలని స్ఫూర్తి రగిలించే గాంధీజీ మాటలు చదవడంతో పాటు గాంధీ మహాత్ముని విగ్రహాన్ని కూడా దర్శించుకునే అవకాశం బ్యాంకు ఖాతాదార్లకు కలుగుతుందని, గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ మనసులో నింపుకుని వాటి ఆచరణ దిశగా అడుగులు వేయాలని తద్వారా మాత్రమే సమసమాజ స్థాపన జరుగుతుందని, మనమంతా ఇందుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మార్కొండ వాసుదేవరావు, దేవాలయ విశ్రాంత కార్యనిర్వహణ అదికారి మార్కొండ సీతంనాయుడు, మాజీ సర్పంచ్ మార్కొండ పకీరు నాయుడు, మాజీ ఉప సర్పంచ్ డొల్లు సింహాచలనాయుడు, జట్టు ట్రస్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, కళింగ వైశ్య సంఘ సభ్యులు, జగదీష్ మెండికల్ షాప్ నిర్వాహకులు గెంబలి రాజేంద్రప్రసాద్, ఎం.గౌరునాయుడు, జట్టు ట్రస్టు గాయకుడు సన్యాసిరావు, దేవస్థానం సిబ్బంది, జట్టు ట్రస్టు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం జట్టు ట్రస్టు కార్యాలయంలో గాంధీ మహాత్మునికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జట్టు ట్రస్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరజ్ మాట్లాడుతూ అన్ని పత్రాలు కులాలు వారు ఆదర్శంగా తీసుకునే ఒకే ఒక్క దేశ నాయకుడు గాంధీ మహాత్ముడు అని ఇలాంటి మహానీయుని ఆదర్శాలను పుణికి పుచ్చుకుని మనమంతా భవిష్యత్ తరాల బగు కోసం కృషి చేయాలని గాంధీ మహాత్ముని జయంతి ఉత్సవాలు జరుపుకుని గాంధీయ మార్గాన్ని అనుసరించేలా ఉత్తేజాన్ని నిలపాలని వాసుదేవరావు అన్నారు.

## గాంధీజీ వ్యక్తికాదు శక్తి -ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట, అక్టోబర్ 2 ప్రభాతవార్త



సత్యం, మానవత్వం మార్గాన్ని అనుసరించాలని మహాత్మగాంధీ అందించిన అహింసా ఉద్యమం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. ఆదివారం జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఎస్.కోటలో మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, ఆర్టీసీ కాంప్లెక్స్, గాంధీ పార్క్ బాపూజీ భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని ముందుగా బాపూజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ అహింసా మార్గంలోనే నడుస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత గాంధీ వ్యక్తిగాని ఒక శక్తి అని ఆయన తెలిపారు. గాంధీ అఉగు జాడలను అందరూ నడవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి సుధారాజు, పినిశెట్టి వెంకటరమణ, సర్పంచ్ సంతోషికుమారి, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మనుషుల్లో దేవుడు మహాత్మాగాంధీ : డిప్యూటీ సిఎం



సాలూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త

భారతదేశానికి స్వాతంత్ర్యం అందించడం కోసం మహాత్మాగాంధీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. ఆదివారం 153వ గాంధీ జయంతి సందర్భంగా పట్టణ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ బొమ్మకు పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ ఎవరు ఆదికారంలో ఉన్న ఎవరు మంచి పనులు చేసిన వారిని సమర్థించాల్సిన బాధ్యత అవసరం మనందరిపైన ఉందన్నారు. మహాత్మాగాంధీ మంచి కోసమే జీవించారని మంచి కోసమే మరణించారని అలాగే త్యాగమూర్తిగా నిలిచిపోయారని, భారతీయులందరిని ఒకటిగా చేసి అహింసా మార్గం తన ఆయుధంగా చేసుకుని స్వాతంత్ర్యం కోసం పోరాడారన్నారు. బాపూజీ కలలుగనాన గ్రామరాజ్యం రామరాజ్యం నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా ఏపిలో సిఎం జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. అనంతరం రాజన్నదొర చేతుల మీదుగా వృద్దులకు దుప్పట్లును అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, ఎఎంసి వైస్ చైర్మన్ బంకురు శ్రీనివాసరావు, వైకాపా నాయకులు జరజాపు సూరిబాబు, గిరిరఘు, పప్పల లక్ష్మణ, పిరిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

గరివిడి, అక్టోబర్ 2 ప్రభాతవార్త



జాతిపిత మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ జయంతి వేడుకలు ఆదివారం గరివిడిలో ఘనంగా జరిగాయి. యుటిఎఫ్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి యుటిఎఫ్ నాయకులు మీసాల అప్పలనాయుడు, ఎ.సత్యశ్రీనివాస్, బి.బంగార్రాజు వై.ఈశ్వరరావు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుమరాం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల మద్య హెచ్.ఎం గొర్లె పద్మావతి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గరివిడి పోలీస్టేషన్‌లో ఎ.ఎస్.ఐ కృష్ణమూర్తి మదు, హరి, రమాదేవి, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీ చిత్రపటానికి ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షులు వి.వి.ఎస్.ఎస్.ఎన్.గుప్తా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొంపాలెం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పి.ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మండలంలోని పలు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



పాచిపెంట, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలంలో కోటికి పెంట గ్రామంలో సర్పంచ్ ఇజా ుడ అప్పలనాయుడు, ఆధ్వర్యంలో ఆదివారం గాంధీ జయంతి పురస్కరించుకుని జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు శ్రమించి నిద్రాహారాలు మాని భారతవానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం అందించడమే ఆయన చేసిన పోరాటానికి ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని ఆయన అన్నారు. తదుపరి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గాంధీజీ కలలుగన్న గ్రామరాజ్యం, రామరాజ్యం నేడు ఆంధ్రప్రదేశ్‌లో వలంటీర్ల వ్యవస్థ ద్వారా, గ్రామ/వార్డు సచివాలయం వ్యవస్థ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆయన సచివాలయ వ్యవస్థను ప్రారంభించారు. తద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయ సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు స్పందన రద్దు

విజయనగరం (ప్రభాతవార్త)

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారం వారం నిర్వహించే స్పందన వినతుల కార్యక్రమాన్ని దుర్గాష్టమి (సెలవు) పర్వదినం కారణంగా సోమవారం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

## మహాత్మా మీరైనా మా గోడు వినండి

విజయనగరం (ప్రభాతవార్త)



గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులకు గత ఆరు నెలల నుంచి 13 నెలల వరకు వేతనాలు బకాయిలు ఉన్నాయని, ఇచ్చే 6000 సకాలంలో చెల్లించకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నిస్తూ ఆదివారం ఉదయం కలెక్టరేట్ వద్ద గల గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు పి.రమణ, ఎ.జగన్మోహన్, నాయకులు సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డికి గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు పట్టడం లేదని, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర అని గొప్పగా ప్రచారం చేసుకుంటూ అందుకు కష్టపడుతున్న గ్రీన్ అంబాసిడర్లను నెలలు తరబడి పస్తులు ఉంచుతున్నారన్నారు. జీతాలు చెల్లించాలని ఎన్నిసార్లు మొరపెట్టినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా మీరైనా మా గోడు వినండి అని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్ల న్యాయమైన సమస్యలపై స్పందించకుంటే అక్టోబర్ 20 నుంచి రాష్ట్ర వా ్యప్తంగా సమ్మెకు సిద్ధం కాబోతున్నామని హెచ్చరించారు. ప్రతినెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించాలని, 10000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, పని భారం రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు తాతారావు, శంకరరావు, రాము, రామారావు, అచ్చోడు, పెద్ద రాజారావు, ముసలయ్య, గురువులు పాల్గొన్నారు.

## గాంధీజీ విగ్రహానికి గ్రీన్ అంబాసిడర్ల వినతిపత్రాల సమర్పణ



వేపాడ (ప్రభాతవార్త)

సమస్యల పరిష్కారానికై గ్రీన్ అంబానిడర్లు ఆదివారం వినూత్నంగా విరసన చేపట్టారు. గ్రీన్ అంబాసిడర్లు అంతా ఉదయం పని ముగించుకొని గ్రామంలోని జెడ్పి హైస్కూల్‌కు తరలివచ్చి ముందుగా గాంధీ జయంతి కార్యక్రమం సందర్భంగా నివాళులు అర్పించి, గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్ల సంఘ ప్రతినిధి కడారి రామకృష్ణ మాట్లాడుతూ ఐకమత్యంతో ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేసేందుకు ఈనెల 7న మండల కమిటీ ఏర్పాటు, 8, 9 తేదీల్లో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాల సమర్పణ, 11వ తేదీన మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టడం జరుగుతుందన్నారు. 1,2 13, 14 తేదీల్లో ప్రచార జాతాలు జరుపుతామన్నారు. 18, 19 తేదీల్లో జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద వంటా వార్పు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అప్పటికి సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ తర్వాత సమ్మెలోకి వెళ్లే అవకాశం ఉంటుందని రామకృష్ణ తెలిపారు.

## గాంధీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి

రామభద్రపురం (ప్రభాతవార్త)



స్వాతంత్ర్య సమర యోధుడు, శాంతియుత పోరాటంతో ఈ దేశ సమైక్యతను చాటి స్వాతంత్ర్యాన్ని సాధించిన మహాత్ముడు గాంధీ ఆశయాలను తుచ తప్పకుండా పాటించడమే ఆయనకు మనమిచ్చిన ఘన నివాళి అని రాష్ట్ర లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిధిలోని కొండకెంగువ గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ మాతృభూమి సేవా సంఘం, సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిధిగా భీశెట్టి బాబ్జీ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను ఆచరిస్తే సమాజం దానంతట అదే అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా అభివృద్ధి కోసం ప్రభుత్వం చేసే కార్యక్రమాలు కన్నా స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కార్యక్రమాలు చాలా అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. మరో అతిధి జిల్లా స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు మాట్లాడుతూ మనం గాంధీ జయంతి నాడు మాట్లాడుకొని వెంటనే మరిచిపోయే ఈ రోజుల్లో జిల్లాలో అనేక ప్రాంతాల్లో మాతృభూమి సేవా సంఘం గాంధీ విగ్రహాలు ఏర్పాటు చేయడం, కర్తదాన శిబిరాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. బొబ్బిలి బ్లడ్ బ్యాంక్, ఎన్‌విఎన్ బ్లడ్ బ్యాంక్‌ల ఆధ్వర్యంలో సుమారు 100 మంది రక్తం దానం చేశారు. అందులైన ముగ్గురు స్వచ్ఛందంగా హాజరై రక్తం దానం చేయడం విశేషం. విజయనగరం వి.డెంటల్ కేర్ రమేష్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం, పుష్పగిరి వారి కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 350 మంది పరీక్షలు నిర్వహించుకున్నారు. మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.సుజాత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బెల్లాన ప్రసాద్, సర్పంచ్ కంచుపల్లి సుజాత, హెల్పింగ్ హాండ్స్ హిజ్రా సొసైటీ కార్యదర్శి దవడ కొండబాబు, సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం జిలాల అధ్యక్ష, కార్యదర్శులు గెద్ద చిరంజీవి, ఎఎన్ శర్మ, రాష్ట్ర ఇసి మెంబర్ వాళ్లే గౌరినాయుడు, జిల్లా నాయకులు ఉమాశంకర్, కనకాచారి, అల్లాడ త్రినాధరావు, నాగరాజు, సునీల్, తాతాజీ, వెంకటనాయుడు తదితరులతో పాటు స్థానిక నాయకులు చుక్క శ్రీరాము, శివ, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు కంచుపిల్లి కోటేశ్వరరావు,మమ్ముల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా మేకకోడి మాంసం విక్రయాలు

కొత్తవలస, అక్టోబర్ 2 ప్రభాతవార్త




అటువైపు కన్నెత్తి చూడని మండలంలో గల అధికారులు జీవహింస చేయరాదని జాతిపిత మహాత్మగాంధీ పిలుపు మేరకు ప్రతి యేడాది అక్టోబర్ 2వ తేదీన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యం, మాంసం విక్రయించరాదని పక్క ఆదేశాలు జారీ చేసిన కొత్తవలస మండలంలో మాత్రం దానికి విరుద్ ్ధంగా గాంధీజయంతి అయితే మాకెంటి మందేసి ముక్క కోరిక అనే విధంగా యథేచ్ఛగా బెల్ట్‌షాపులు మాంసం విక్రయాలు చేశారు. మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంనకు కూతవేటు దూరంలోని విజయనగరం రహదారిలో విశాఖ అరకు ప్రదాన రహదారిలో వ్యాపారాలు సాగించిన వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు గాని దిగువస్థాయి సిబ్బంది గాని వాటిని ఆపి ప్రయత్నం చేయకపోగా అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం. రాబోయే రోజుల్లో ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

మెంటాడ, అక్టోబర్ 2 ప్రభాతవార్త



నిరుపేదల అభ్యున్నతే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. ఆదివారం చల్లపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి సంక్షేమ ఫలాలు అందుతున్నాయో లేదా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. నవరత్నాలు పేరిట అమ్మఒడి, జగనన్న చేయూత విద్యాదీవెన, వసతి దీవెన, రైతుభరోసా, జగనన్న చేదోడు, జగనన్న ఆసరా తదితర పథకాలు పార్టీలకతీతంగా కులమతాల కతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించిన ఘనత వై.ఎస్.జగన్‌కే చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన లబ్దిదారుల సమస్యలను తెలుసుకుని అటువంటివారిని గుర్తించి సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని, వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బందికి అదికారులకు సూచించారు. అదేవిధంగా రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని తద్వారా పేదవారికి సొంతింటి కల సాకారం చేసి ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. ఉద్యోగులకు జీతాలు ఆలస్యం అవుతుందేమోకాని వృద్దులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఒకటో తేదీన వేకువజామున తలుపు తట్టి ఇచ్చిన ఘనత జగన్‌కే సాధ్యమన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి వారికి అందించిన పథకాలను చదివి వినిపించి కరపత్రంను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, జడ్పీటీసీ అదికార ప్రతినిధి లెంక రత్నాకర్‌నాయుడు, గ్రామ సర్పంచ్ వెంపడాపు తనూజ, ఎంపిటిసి చప్ప సూర్యకుమారి, మెంటాడ పిఎసిఎస్ అధ్యక్షుడు తాడ్డి రామచంద్రరావు, సర్పంచ్ రేసింగ్ అధ్యక్షుడు రేగిడి రాంబాబు, పిట్టాడ, చింతలవస గ్రామాల సర్పంచ్‌లు కాపారపు పైడిపునాయుడు, కలిశెట్టి సూర్యనారాయణ, పాండ్రింకి తివ్రిక్రమరావు, తహశీల్దార్ ఆదిబాబు, గృహ నిఆర్మణశ్శాఖ ఎఇ దేవిడ్ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం వార్త

25 Glorious years

## జాతి పిత మహాత్మాగాంధీకి నివాళులర్పించిన టీడీపీ నాయకులు

విజయనగరం (ప్రభాతవార్త)



జాతిపతి మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా టీడీపీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీ చిత్రపటానికి మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఆదివారం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి, ప్రపంచానికి అందించిన అహింస, శాంతి ఆయుదాల శక్తి ఏమిటో గుర్తు చేసుకున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో ఆర్థికాభివృద్ధికి కృషి చేద్దామని అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర పార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాదుల ప్రసాద్, సీనియర్ నాయకులు విజ్జపు ప్రసాద్, మండల పార్టీ నాయకులు గంటా పోలినాయుడు, పట్టణ నాయకులు రొంగలి రామారావు, గంటా మోహనరావు, గంటా రవి, రాజశేఖర్, భరత్, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా పేదలకు వస్త్రాల పంపిణీ



విజయనగరం (ప్రభాతవార్త)

స్వాతంత్ర సమరయోధులు, జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిలా ్ల సీనియర్ నాయకులు పిల్లా విజయ్ కుమార్, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు అవనాపు విజయ్‌లు స్థానిక కన్యాకా పరమేశ్వరి కోవెల వద్ద గాంధీ, శాస్త్రిల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తోందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న వైఎస్ఆర్ పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయనగరం నియోజకవర్గాన్ని బీసీలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నియోజకవర్గంలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నందున బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వైఎస్ఆర్ పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను నెరవేర్చాలని ఉద్దేశంతో ఆయన మర్గాంలో నడుస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాల మేరకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలు నెరవేరే దిశగా మా వంతు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. నిత్యం పేదల సంక్షేమం కోసం ఆలోచించే మేము గాంధీ ఆశయాలకు అనుగుణంగా పేదలకు బట్ట వస్త్రాలర్లు గాడు అప్పారావు, పొట్నూరు పద్మ, చందక్ రమణ, రాష్ట్ర యువ కార్పొరేషన్ డైరెక్టర్ గొంప అప్పలరాజు, పార్టీ నాయకులు రౌతు చంటి, కరోతి రామేశ్వరరావు, అప్పారావు, గుమ్మడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడి ఆశయసిద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి : కోలగట్ల

విజయనగరం (ప్రభాతవార్త)



మహాత్మాడి ఆశయసిద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా నగరంలోని 4వ డివిజన్ బాబామెట్ట గాంధీ పార్కులో గాంధీజీ చిత్రపటానికి, మాజీ ప్రధాని దివంగత లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపాటానికి, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జోహార్ గాంధీ, జోహార్ లాల్ బహుదూర్ శాస్త్రి అనే నినాదాలు మధ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టి, భారతమాత దాన్య శ్రుంకలాలను తెగ నరికి, దేశ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం తీసుకురావాలని అందుకు తన జీవితాన్ని వినియోగించాలని నిశ్చయించుకున్న గొప్ప నాయకుడు జాతిపిత గాంధీ గాంధీ అని కొనియాడారు. ఉద్యమాలు దేశ ప్రజల్లోనే కాకుండా, ప్రపంచ ప్రజల్లో కూడా ఎంతో మార్పును, ఒర్పును తీసుకురావడానికి దోహదపడ్డాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అనేక దేశాధి నేతలు గాంధీ విధానాలను ఆదర్శంగా తీసుకున్నారన్నారు. గాంధీజీ కన్న కలలను సాకారం చేసే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. నాలుగో డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గాదం మురళి, ప్రముఖ కాంట్రాక్టర్ కె.ఎ.పి.రాజు, ఆకుల సురేష్, ఎ.రవికుమార్, పి.గణేష్, నాయుడు, ఆకుల రవి, బలివాడ రమామహేశ్వరరావు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మహాత్ముని మార్గంలో పయనించడమే ఆయనకు నివాళి



విజయనగరం (ప్రభాతవార్త)

జాతిపతి మహాత్మా గాంధీ చూపిన మార్గంలో పయనించి ఆయన ఆలోచనలు సాకారం చేయడమే మహాత్మునికి గొప్ప నివాళి కాగలదని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. బాపూజీ జయంతి సందర్భంగా జిల్లాపరిషత్ కార్యాల యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి తరం గాంధీజీ ప్రవచించిన అహింస, శాంతి మార్గాన్ని అనుసరించడం ద్వారా భారతదేశం గొప్పతనం చాటాలని పేర్కొన్నారు. తన అహింస సిద్ధాంతం ద్వారా యావత్ ప్రపంచానికి గాంధీజీ మార్గదర్శనం చేశారని పేర్కొంటూ ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ సిఇఓ అశోక్ కుమార్, డిప్యూటీ సిఇఓ రాజ్ కుమార్, జెడ్పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జన్మదినం

బొబ్బిలి, అక్టోబర్ 2 ప్రభాతవార్త



మన జాతీపిత మహాత్మాగాంధీ 153వ జయంతి సందర్భంగా ఎంపిపి ,శంబంగిలక్ష్మి, జెడ్పటీసి సంకిలి శాంత కుమారి పూలమాలవేసి అంజిలి ఘటించారు. ఆదివారం స్థానిక మండల పరిషత కార్యాలయాంలో ఎంపిడిఓ అల్లు భాస్కరరావు ఆద్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడుతూ ఆహింంసా మార్గంలో ఆంగ్లేయిల కబంద మాస్తాలలో ఉన్న మన దేశంను కూకటవేళ్ళతో పారిపోయనట్లు చేసిన ఘనంత మన జాతి పిత మహాత్మా గాంధీదే అన్నారు.. ప్రజలను స్వాతంత్ర్యం కోసం ఎంతో కాలం ఉద్యమం చేసి నేడు మనం ఇంత స్వేచ్ఛగా తిరుగుతున్నామంటే ఆయన చేసికృషి జరామరణమన్నారు.జెడ్పీటీసి సంకిలి శాంతకుమారి మాట్లాడుతూ మన జాతి పిత మహాత్మాగాంధి జయంతి జరుపు కొవడం చాలానందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిడి ఓ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ ఆదర్శాలను ప్రతి ఒక్కరు అనుసరించాలి

### నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు

నెల్లిమర్ల, అక్టోబరు 2 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మాగాంధీ ఆదర్శాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. జరజాపుపేట ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన గాంధీ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. తొలుత రామారావు, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ గాంధీ అనుసరించిన అహింసా పద్దతి వల్లనే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. గాంధీ అహింసా పద్దతిని ఇప్పటికీ ప్రపంచ దేశాల నేతలు మెచ్చుకుంటున్నారని అన్నారు. గాంధీ చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవ ంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి,కనకల హైమావతి,పాఠశాల తల్లిదండ్రుల కమిటి చైర్మన్ కాళ్ల విజయకుమార్, కమిటి సభ్యుడు అవనాపు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# సఫారీలను బెంబేలెత్తించిన టీమిండియా

## రెండో టి20లో 16 పరుగుల తేడాతో గెలుపు



**గువాహతి:** గెలుపేలక్ష్యంగా గౌహతి వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టి20 మ్యాచ్‌లో భారత్ 16 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలిచింది. చివరివరకూ ఉత్కంఠగా సాగిన ఈ పోరులో దక్షిణాఫ్రికా మూడు వికెట్ల నష్టానికి 221 పరుగులుచేసి ఓవర్లు పూర్తికావడంతో ఇక భారత్ 16 పరుగుల తేడాతో విజయం సాధించేందుకు మార్గం వేసింది. సఫారీలతో సిరీస్ ఆధిక్యంతోనిలిచింది. 2:0 తేడాతో ప్రస్తుతం టీమిండియా మూడో మ్యాచ్‌నుసైతం గెలిచేవిధంగా ఉరకలు వేస్తోంది. గెలుపేలక్ష్యంగా టీమిండియా బ్యాటర్లు దూకుడు చూపించారు. మొదటినుంచే చొరంవగా సాగిన టీమిండియా బ్యాటర్లు ఫోర్లు, సిక్సర్లతో స్కోరుబోర్డును పరుగులుపెట్టించారు. రాహుల్, సూర్యకుమార్ యాదవ్, కోహ్లీలు చెలరేగి ఆడటంతో 20 ఓవర్లకు 3 వికెట్లనష్టానికి 237 పరుగులు చేసి భారీ లక్ష్యం దక్షిణాఫ్రికాకు ఉంచింది. ఓపెనర్లుగా వచ్చిన రోహిత్ రాహుల్‌లు దూకుడుతో సాగారు. తర్వాత క్రీజులోకి వచ్చిన సూర్య కుమార్ యాదవ్ ఫోర్లు, సిక్సర్లతో రెచ్చిపోయాడు. కోహ్లీకి దినేశ్‌కార్తీకజత కావడంతో 20 ఓవర్లు ముగిసేసరికే భారత్ భారీ స్కోరుచేసి సఫారీలకు భారీ లక్ష్యం ముందుంచింది. 9.5 ఓవర్లలోనే భారత్ 96 పరుగులుకు చేరింది. వీరిద్దరిని కేశవ్‌మహారాజ్ వేరుచేయగా భారీ షాట్‌కు ప్రయత్నించి కెప్టెన్ రోహిత్‌శర్మ, ట్రిస్టన్ స్టబ్స్ చేతికి దొరికిపోయి పెవిలియన్‌కు చేరుకున్నాడు. 37 బంతుల్లో 43పరుగులుచేసిన రోహిత్ తృటిలో అర్థసెంచరీ మిస్ అయ్యాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన కోహ్లీ కాసేపటికే అర్థసెంచరీపూర్తిచేసుకున్న రాహుల్‌కూడా కేశవ్‌మహారాజ్ బౌలింగ్‌లోనే ఔట్ అయ్యాడు. 28 బంతుల్లోనే 57 పరుగులుచేసి ఎల్బీ డబ్ల్యు అయ్యాడు. తర్వాత సూర్యకుమార్ ఎంట్రీతో సౌతాఫ్రికా బౌలర్లకు చుక్కలు కనిపించాయి,. వచ్చినబంతిని వచ్చినట్లు బౌండరీకి తరలించడంతో సఫారీ బౌలర్లకు దిమ్మదిరిగింది. 18 బంతుల్లోనే సూర్యకుమార్ అర్థసెంచరీపూర్తిచేసాడు. 22 బంతుల్లోనే ఐదుఫోర్లు, ఐదు సిక్సులతో 61 పరుగులుచేసి స్కోరు బోర్డును పరుగులుపెట్టించాడు. 18 ఓవర్లలో మొదటి బంతికి అవసరమైన పరుగుకు ప్రయత్నించి రనౌట్‌గా క్రీజును వీడాడు. కోహ్లీకూడా దూకుడుగా ఆడి 28 బంతుల్లోనే ఏడుఫోర్లు ఒక సిక్స్‌తో 49 పరుగులుచేసాడు. సూర్యకుమార్ వికెట్‌తోక్రీజులోకి వచ్చిన దినేశ్‌కార్తీక్ రెండుసిక్సులు ఒక ఫోరుతో 17 పరుగులుచేసాడు. 20 ఓవర్లుపూర్తి చేసేసరికే 237 భారీ పరుగులతో టీమిండియా సఫారీలకు పనిచెప్పింది. బ్యాటింగ్‌లోదూకుడుచూపించిన టీమిండియా సభ్యులు మొత్తం బౌలింగ్‌లోను తమ సత్తాచూపించి సఫారీ జట్టుసభ్యులకు ఊపిరాడనీయకుండా కట్టడిచేసారు. లక్ష్యఛేదనకు వచ్చిన సఫారీ బ్యాటర్లు తొలినుంచే తడబడ్డారు. ఓపెనర్లుగా క్వింటన్ డీకాక్, టెంబా బువమా క్రీజులోకి రాగా తొలి ఓవర్‌ను దీపక్‌చాహర్ మెయిడిన్‌చేసాడు. తర్వాత బౌలింగ్‌చేసిన అర్షదీప్‌సింగ్ రెండో బంతికే దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమా కోహ్లీచేతికి క్యాచ్ ఇచ్చి డకౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన రొసోవ్, అదే ఓవర్‌లో నాలుగో బంతికి దినేశ్‌కార్తిక్‌కు చిక్కాడు. ఒక్కపరుగుకే సఫారీజట్టు రెండు వికెట్లు నష్టపోయింది. భారత్ బౌలర్ల ధాటికి 47 పరుగులవద్ద సఫారీలజట్టు మూడో వికెట్ నష్టపోయింది. జట్టును ఆదుకునే బాధ్యత డీకాక్, డేవిడ్‌మిల్లర్లపైనే పడింది. పది ఓవర్లకు 70 పరుగులు మాత్రమే ఉన్న స్కోరును వీరిద్దరూ 17వ ఓవర్‌ముగిసే సమయానికి 175 పరుగులకు చేర్చారు. చివరి ఓవర్‌లో మూడో బంతికి భారీ సిక్స్ కొట్టి మిల్లర్ తన సెంచరీపూర్తిచేసాడు. డేవిడ్ మిల్లర్ సెంచరీచేసినా జట్టు విజయం సాధించలేకపోయింది.



# ఒడిఐ కెప్టెన్‌గా శిఖర్‌ధావన్

## వైస్‌గా శ్రేయస్ అయ్యర్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ ఆడుతున్న భారత ద్వితీయ శ్రేణిజట్టును బిసిసిఐ వెల్లడించింది. 16 మంది సభ్యులతోకూడిన జట్టు వివరాలను వెల్లడించింది. శిఖర్ దావన్ జట్టుకు కెప్టెన్‌గా ఉంటాడు. సంజూశాంసన్‌కు వైస్‌కెప్టెన్సీ ఇస్తారని భావించినా సెలక్టర్లు శ్రేయస్ అయ్యర్‌ను ధావన్ డిప్యూటీగా ఎంపికచేసారు. యువ ఓపెనర్లు రుతురాజ్ గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్ ఛాన్స్ దక్కించుకోగా ఇండియా ఎ జట్టు తరపున చెలరేగిన ఆర్సీబి స్టార్ బ్యాటర్ రజత్ పటీదార్‌కు తొలిసారి టీమిండియా పిలుపు వచ్చింది. షమీ తప్ప స్టాండ్‌బై ఆటగాళ్లంతా ఉన్నారు. రాహుల్‌త్రిపాఠికి మరోసారి అవకాశం దక్కింది. వికెట్ కీపర్లుగా ఇషాన్ కిషన్, సంజుశాంసన్‌కు అవకాశం దక్కితే స్పిన్ ఆల్‌రౌండర్లు షాబాజ్ అహ్మద్, పేస్ ఆల్‌రౌండర్‌గా శార్దూల్ ఠాకూర్ జట్టులోకి వచ్చారు. స్పెషలిస్టు స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, రవిబిష్ణోయ్‌లను తీసుకున్నారు. దేశవాలీ క్రికెట్‌లో సత్తాచాటిన ముకేష్‌కుమార్‌కు తొలిసారి టీమిండియా పిలుపు అందింది. ఇక వరల్డ్‌కప్ టీమ్ స్టాండ్‌బైలో ఉన్న మహ్మద్ సిరాజ్, దీపక్ చాహర్‌లను కూడా ఈసిరీస్‌కు ఎంపికచేసారు. ఆసియా కప్‌లో దారుణంగా విఫలమైన ఆవేశ్‌ఖాన్ మళ్లీజట్టులోకి వచ్చాడు. ఇక తెలుగు క్రికెటర్ తిలక్‌వర్మకు మరోసారి మొండి చెయ్యి చూపించారు. టి20 ప్రపంచకప్ స్టాండ్‌బైగా ఉన్న అందరినీ సిరీస్‌కు ఎంపికచేసారు. మూడు వన్డేల సిరీస్‌లోభాగంగా తొలిమ్యాచ్ లక్నో వేదికగా దసరా పండుగ మరుసటిరోజే జరుగుతుంది. రెండోమ్యాచ్ రాంచీ వేదికగా తొమ్మిదిన జరుగుతుంది. చివరిమ్యాచ్ ఢిల్లీ వేదికగా ఈనెల 11న జరుగుతుంది. చివరిగా వన్డేసిరీస్‌కు కెప్టెన్‌శిఖర్‌ధావన్, వైస్‌గా శ్రేయస్ అయ్యర్, రుతురాజ్‌గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్, రజత్ పటీదార్, రాహుల్‌త్రిపాఠి, ఇషాన్‌కిషన్, సంజూశాంసన్, షెహబాజ్ అహ్మద్, శార్దూల్‌ఠాకూర్, కుల్దీప్‌యాదవ్, రవిబిష్ణోయ్, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్, మహ్మద్‌సిరాజ్, దీపక్‌చాహర్‌లున్నారు.

# ప్రపంచంలో బుమ్రా లాంటి పేసర్లు ఎవ్వరూలేరు!





### ఆసీస్ మాజీ ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్

**న్యూఢిల్లీ:** జస్‌ప్రీత్‌బుమ్రా లాంటి భారతపేస్‌బౌలర్‌ప్రపంచంలో మరొకరు లేరని, మిగిలిన ఎవ్వరూ ఆతడిస్థానం భర్తీచేయలేరని ఆసీస్‌మాజీ ఆల్‌రౌండర్ షేన్‌వాట్సన్ పేర్కొన్నాడు. అటాకింగ్, డిఫెన్సివ్ బౌలర్ అయిన బుమ్రా లేకపోతే ప్రపంచకప్ గెలవడం భారత్‌కుకష్టమేనన్నాడు. అద్భుతనైపుణ్యం కలిగిన బుమ్రాఅటాకింగ్, డిఫెన్సివ్‌గా బౌలింగ్‌చేయడంలో ప్రపంచంలోనే ఉత్తమం అని అన్నాడు. పిట్‌గా లేక ఆతడు ఈ ప్రపంచకప్‌లో ఆడలేకపోతే టీమిండియాకు తీవ్రనష్టం అన్నాడు. డెత్‌ఓవర్లలో విజయవంతంగా బౌలింగ్‌చేసే బౌలర్లు దొరకడమే అదృష్టమని, అదే పెద్ద ఛాలెంజ్ అన్నాడు. టోర్నీలో భారత్‌చివరివరకూ నిలవాలంటే జట్టులోని పేసర్లు ఆతడి పాత్రను పోషించాలని అన్నాడు. బుమ్రాగాయంపై కోచ్ ద్రవిడ్ ఇప్పటికే స్పందించాడు. పరీక్షలకోసం జాతీయ క్రికెట్ అకాడమికి వెళ్లాడని, అక్కడ వైద్య బృందం పరిశీలించి పరిస్థితి ఏంటనేది వెల్లడిస్తుందని తెలిపాడు. ఇప్పటివరకూ అధికారిక ప్రకటన ప్రకారం బుమ్రా దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌కుమాత్రమే అందుబాటులోలేడని, జాతీయ క్రికెట్ అకాడమీకి వెళ్లాడని అక్కడవైద్యబృందం పరిశీలించిస్పష్టంచేస్తుందన్నాడు. బుమ్రాను దక్షిణాఫ్రికాతోసిరీస్‌కు మాత్రమే తప్పించారని, సానుకూల నిర్ణయం వస్తుందనే భావిస్తున్నట్లు చెప్పాడు.

# అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్




**ముంబై, అక్టోబరు 2:** మీరు వంట గ్యాస్ వాడకం నుంచి ఆదాయపు పన్ను దరఖాస్తు చేసే వరకు ఎన్నో మార్పులు జరుగుతుంటాయి. ఎందుకంటే అక్టోబరు 1 నుంచి దేశంలో కొన్ని పెద్ద మార్పు లు జరగబోతున్నాయి. దీని కారణంగా మీకు మరింతగా ఖర్చు పెరిగే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసే పన్ను చెల్లింపుదారులు, అటల్ పెన్షన్ యోజన ప్రయోజనాన్ని అక్టోబరు 1 నుంచి పొందలేవు. దీనితో పాటు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి నియమాలు కూడా మారుతాయి. నామినేషన్ ప్రక్రియ కూడా అవసరమవుతుంది. అదే సమయంలో ఎన్‌పిఎస్ లో ఇ-నామినేషన్ తప్పనిసరి చేయబడుతుంది. ఇది కాకుండా ఆన్‌లైన్ కొనుగోళ్లకు కార్డులకు బదులుగా టోకెన్లను ఉపయోగించబడుతుంది. మీరు ఎల్‌పిజిని ఉపయోగిస్తుంటే గ్యాస్ సిలిం డర్ల ధరలు ప్రతి నెల 1వ తేదీన సమీక్షించబడ తాయనే విషయం తెలిసిందే. ఈ సారి గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలు తగ్గుతాయని భావించినా, వాణిజ్య సిలిండర్‌పై రూ.25 మేర తగ్గించాయి చమురు కంపెనీలు. దీంతో కొంత ఊరట లభించినట్లయింది. ఆర్‌బిఐ సూచనల మేరకు అక్టోబర్ 1 నుంచి కార్డు చెల్లింపులకు టోకెన్ విధానం అమల్లోకి రానుంది. దీని అమలు తర్వాత, వ్యాపారులు, చెల్లింపుల అగ్రి గేటర్లు, చెల్లింపు గేట్‌వేలు కస్టమర్ల కార్డ్ సమా చారాన్ని రక్షించలేరు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసా లను అరికట్టడమే దీని ప్రధాన లక్ష్యం. ఈ విధా నం ఏర్పాటుతో మీరు మోసాల బారినుంచి కాపాడుకోవచ్చని అంటున్నారు నిపుణులు. ఇంతకుముందు కస్టమర్ తన క్రెడిట్ కార్డు, డెబిట్‌కార్డ్ వివరాలను చెల్లింపు కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌తో పుంచుకోవాల్సి ఉండేది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు ఈ సమాచారాన్ని తమ వద్ద సురక్షితంగా ఉంచడానికి, తదుపరి ఏదైనా లావాదేవీ కోసం ఈ సమా చారాన్ని ఉపయోగించేందుకు ఉపయోగించబడ తాయి. దీంతో సమాచారం చోరీకి గురయ్యే ప్రమాదం ఉంది. దీన్ని నివారిం చేందుకు రిజర్వ్ బ్యాంకు టోకనైజే షన్ నిబంధనను రూపొందించింది. వాస్తవానికి మీ క్రెడిట్, డెబిట్ కార్డు వివరాలకు బదులుగా టోకెన్ జారీ చేయబడుతుంది. మీరు ఆన్‌లైన్ చెల్లింపు చేసి నప్పుడు వ్యాపారి ఈ టోకెన్ నంబర్‌ను మాత్రమే పొందుతారు. ఆదాయపు పన్ను రిటర్న్నులు దాఖలు చేసే వారు అక్టోబరు 1 నుంచి అటల్ పెన్షన్ యోజన ప్రయోజనాన్ని పొందలేరు. అంటే రూ.2.50 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు అటల్ పెన్షన్ యోజనలో పెట్టుబడి పెట్టలేరు. ప్రస్తుత నిబంధ నల ప్రకారం, 18సంవత్సరాల నుంచి 40సంవ త్సరాల మధ్య వయస్సు గల భారతీయ పౌరుల ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లించినా చెల్లించక పోయినా ఈ ప్రభుత్వ పెన్షన్ పథకంలో చేర వచ్చు. ఈ పథకం కింద ప్రతి నెలా రూ.ఐదు వేల ఫించన్ అందచేస్తారు. అక్టోబర్1 నుంచి మ్యూచు వల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే వ్యక్తులు నామినే షన్ సమాచారంఇవ్వడం తప్పనిసరి. ఇలా చేయడంలో విఫలమైన పెట్టుబడిదారులు డిక్లరేషన్ ఫారమ్‌ను పూరించాలి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపోరేటును పెంచిన తర్వాత బ్యాంకు లు పొదుపు ఖాతా, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీని పెంచాయి.

# వ్యాపార వృద్ధిలో డిజిటల్ మార్కెటింగ్ కీలకం

ముంబై, అక్టోబరు 2: ప్రపంచీకరణ విస్తరిస్తున్న తరుణంలో కాలానుగుణంగా మనం మారాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే వాణిజ్య సంస్థలన్నీ కొత్తదారులు వెతుక్కుంటూ వ్యాపార విస్తరణ చేసుకుంటున్నాయి. శాస్త్రీయ సంప్రదాయ మార్కెటింగ్‌ను పక్కను నెట్టి డిజిటల్ మార్కెట్‌పై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. డిజిటల్ మార్కె టింగ్‌లోకి ప్రవేశించకపోతే భవిష్యత్తులో వ్యాపా రం వృద్ధి చెందకుండా మన పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుంది. దానికి ఉదాహరణే నోకియా సెల్ ఫోన్ల తయారీ కంపెనీ. ఒకప్పుడు మార్కెట్‌లో ఒక ఊపు ఊపున నోకియా కంపెనీ నేడు దాదాపు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిం ది. దానికి కారణం మారుతున్న కాలానుగుణంగా నోకియా మారకపోవడమే. డిజిటల్ మార్కెటింగ్ వ్యాపారానికి ఎన్నో అవకాశాలను, వృద్ధిని తీసు కొస్తుంది. కంపెనీ వస్తువులను ప్రపంచానికి తెలియచేసి అమ్మకాలు పెంచుతోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.